ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

★★★★★

సోమవారము, 4 సెప్టెంబర్, 2000

వాల్యూం –VI నంబరు –5

శకసంవత్సరము – 1922, భాద్రం – 13

MONDAY, THE 4th SEPTEMBER, 2000

VOL --VI, NO. --**5**

13 - BHADRA, 1922 - S.E.

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | : | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# అధికార నివేదిక

( మూడవ సమావేశము ః పదిహేడవ రోజు )

**సోమవారము, 4 సెప్టెంబర్, 2000**

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము

2. ప్రకటన

ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిపాదించుట గురించి

3. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

4. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

5. జీరో అవర్

6. సభాసమక్షంలో పెట్టిన పత్రము

7. ప్రభుత్వ తీర్మానం

   ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు తదితర అంశాలను క్రమబద్ధీకరించే అధికారం పార్లమెంటు కలిగి ఉండాలని

8. అర్జీల సమర్పణ

9. 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

   1. నాగార్జునసాగర్ ఆనకట్టకు సంబంధించిన వి విధ అంశా ల గురించి
   2. ఎ.సి.బి. వారు నమోదు చేసిన కేసుల గురించి

10. చట్టబద్ధ తీర్మానము

    1. 2000, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థలు మరియు దేవాదాయాల (సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

11. ప్రభుత్వ బిల్లు

    1. 2000, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థలు మరియు దావాదాయాల (సవరణ) బిల్లు

       (ఎల్.ఎ.బిల్లు 28/2000)

12. చట్టబద్ధ తీర్మానము

    2. 2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

13. ప్రభుత్వ బిల్లులు

2. 2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు 30/2000)

3. 2000, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) బిల్లు
(ఎల్.ఎ.బిల్లు 25/2000)

****

## సభా కార్యక్రమము

(కాంగ్రెస్‌పార్టీకి చెందిన సభ్యులు ఒక్కసారిగా మాట్లాడడానికి ప్రయత్నించారు.)

శ్రీ డి. నాగేందర్(ఆసిఫ్‌నగర్): మేడమ్, మేము వాయిదా తీర్మాన ఇచ్చాము. మన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల మీద సవతి తల్లి ప్రేమ వున్నది. కనీసం ప్రంచబ్యాంకు అయినా మనప్రజలను కనికరిస్తున్నది.

మేడమ్ స్పీకర్:- వాయిదా తీర్మానాలనుచదువుతాను వినండి. I have revceived two notices of Adjournments Motions.

The first notice of Adjournement Motion was given by Dr. Y.S. Rajasekhar Reddy and others regarding the " Resentment of public over the intreference of the World Bank in the affairs of the State and also with regard to the dissatisfaction expressed by its ( World Bank) President on electricity reforms and the extraction of electricity charges from the consumers for the investment made towards power generation in the State."

The Second notice of Adjournement Motion was given by Dr. Y.S. Rajasekhar Reddy and others regarding the " Resentment of public over the inteference of the World Bank in the affairs of the State and also with regard to the dissatisfaction expressed by its ( World Bank) President on electricity reforms extraction of electricity charges from the consumers for the investment made towards power generation in the State."

శ్రీ ఎన్. నరసింహయ్య(నక్రేకల్) : చాలా ముఖ్యమైన ఇష్యూ అధ్యక్షా.

శ్రీ డి. నాగేందర్:- చాలా ముఖ్యమైనది మేడమ్. ఈ క్షణంలోనే చర్చ ప్రారంభంకావాలి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి(మడకసిర) : మేడమ్, వాయిదా తీర్మానం ఇచ్చామంటే దానిలో చాలా ప్రాముఖ్యత వున్నది. అది గమనించండి.

మేడమ్ స్పీకర్:- వేరే రూపంలో వస్తే ఎలా చేస్తాను.

శ్రీ ఎన్. నరసింహయ్య:- ప్రపంచ బ్యాంకు అసమ్మతి తెలుపుతున్నది.

శ్రీ డి. నాగేందర్:- క్లారిఫికేషన్ మేడమ్.

మేడమ్ స్పీకర్:- డిజ్ ఎలా చేసిన తరువాత ఇంకా క్లారిఫికేషన్స్ ఎక్కడ వుంటాయి?

డా. ఎం.వి. మైసూరారెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్.

మేడమ్ స్పీకరు:- ఏమి పాయింట్ ఆఫ్ ఆర్డరు? ఏ రూల్ క్రింద ?

Dr.M.V.MYSOORA REDDY: Madam Speaker, I am quoting Rule 67 (2), which says " If objection to leave being granted is taken, the Speaker shall request those Members who are in favour of leave being granted to rise in their places and if not less than one tenth of total membership of the Assembly rise accordingly the Speaker shall intimate that leave is gra nted. If less than one-tenth of total membership of the Assembly rise, the Speaker shall inform the member that he has not the leave of the House. ఎందుకంటే ఇదిఅత్యంత ప్రాధాన్యత గల ఇష్యూ. మన రాష్ట్ర ప్రభుత్వం మీద ప్రపంచ బ్యాంకు యజమాయిషీ చేసే విషయం ప్రపంచ బ్యాంకు అధినేతే చెప్పారు కాబట్టి ఇది ప్రాధాన్యతగల ఇష్యూ. అందుచేత వాయిదా తీర్మానాన్ని చర్చకు తీసుకుంటే బాగుంటుంది. దీని మీద one tenth శాసన సభ్యులు ఒప్పుకున్నా చర్చకు అనుమతంచండి.

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, before the Hon'ble Member would quote Rule-67, I would request him to read out Rule-63. That will make the position clear. రూలు 63 కాటగారికల్‌గా వున్నది. మిగతా ప్రొసీజర్ అంతా చాలా క్లియర్‌గా వున్నది. తమరు వాయిదా తీర్మానాన్ని రిజక్ట్ చేశారు. మరల రూల్ 63, 67కు వెళ్లవలసిన అవసరం లేదు. రెండవది ఈ సబ్జక్ట్ ఆల్‌రడీ చాలాసార్లు చర్చకు వచ్చింది.

( ప్రతిపక్షం నుంచి అంతరాయం)

మేడమ్ స్పీకర్:- వాయిదా తీర్మానాలను డిజ్ఎలో చేశాను. వేరే రూపంలో వస్తే ఎలా చేయడంజరుగుతుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. నరసింహయ్య:- ఆనేక సందర్భాలలో ప్రపంచ బ్యాంకు షరతులను సభ ముందు పెట్టమని చెప్పాము. ఇప్పటికయినా సభ ముందు పెట్టమనికోరుతున్నాము.

శ్రీ డి. నాగేందర్:- ప్రపంచ బ్యాంకు అధినేత ఒప్పుకున్నారు. దయచేసి సభ ముందు ఓపన్‌గా చెప్పమనండి.

మేడమ్ స్పీకర్:- వేరే రూపంలో వస్తే ఎలా చేస్తాను.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ప్రపంచ బ్యాంకు చాలా క్లియర్‌గా చెప్పింది.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- ఇంత ప్రాముఖ్యత సంతరించుకున్న ఇష్యూ పైన చర్చకు అనుమతించండి.

శ్రీ డి. నాగేందర్:- కనీసం రేపటికి అయినా పోస్ట్‌పోన్ చేయండి.

మేడమ్ స్పీకర్:- ఇంకొక రూపంలోరండి. ఆల్‌రడీ మీ ఆపర్చ్యునిటీ మీకు వచ్చిందిగదా? మరల ఎందుకు అడుగుతున్నారు.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- చర్చకు అనుమతిఇవ్వకపోవడానికి కారణాలు ఏమిటి?

శ్రీ ఎన్. నరసింహయ్య:- ప్రపంచ బ్యాంకుకు దేశాన్ని కుదవపెడుతున్నారు. మేముదీని మీద చర్చ చేయాలి. ఇప్పుడు చర్చకు అవకాశం ఇవ్వండి మేడమ్.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- మేడమ్, మాకు అవకాశం ఇవ్వండి. మిమ్ములను కన్‌విన్స్ చేస్తాము. చాలా ముఖ్యమైన విషయం. ఫైనాన్స్ మినిష్టరు చెప్పినది చాలా అప్రోప్రియేట్‌గా వున్నది.

## ప్రకటన

## ప్రభుత్వ బిల్లులకు సవరణలను ప్రతిదించుట గురించి

MADAM SPEAKER : I have an announcement to make.

" I am to announce to the House that the amendments to the bills listed in the agenda taken for 4-9-2000 will be received upto 1-30 PM i.e, 4 September 2000."

## సభా కార్యక్రమము (కొనసాగింపు)

శ్రీ ఎన్. నరసింహయ్య:- ఆంధ్ర దేశాన్ని కుదవపెడుతున్నారు. ఎ.కె. 47 మరియు ఎస్.ఎల్.ఆర్. సొంత ప్రజల మీద ఉపయోగిస్తున్నారు. ప్రపంచ బ్యాంకు షరతులను సభముందు వుంచమనండి.

మేడమ్ స్పీకర్:- వేరే రూపంలో రమ్మని చెబుతున్నాను. ఇప్పుడుడిజ్ఎలౌ చేయడంజరిగింది.

(గౌరవ సభ్యులు సున్నం రాజయ్య వెల్‌లోకి వచ్చారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- మేడమ్, మూడు సంవత్సరాలు ఈ ప్రభుత్వం నిజాన్ని త్రొక్కి పెట్టింది. కానీ ప్రపంచ బ్యాంకు ఈ రోజు నిజాలను బయట పెట్టింది.

శ్రీ ఎన్. నరసింహయ్య:- ఎ.కె. 47తోటి, ఎస్.ఎల్.ఆర్.తోటి ప్రజలను భయపెడుతున్నది. అందుకోసం దయచేసి ఆ ప్రపంచ బ్యాంకు షరతులను ప్రభుత్వాన్ని బయట పెట్టమనండి.

శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి:- వాయిదా తీర్మానాన్ని ఎందుకు ఎలౌ చేయడం లేదు?

మేడమ్ స్పీకర్:- వేరే రూపంలో వస్తే ఎలౌ చేయడంజరుగుతుందని చెబుతున్నాను. ప్రతి రోజు ఇలా క్వశ్చన్ అవర్ లేకుండా చేస్తే ఎలా? ఎప్పుడు ఇదే పనా? మీకు క్వశ్చన్ అవర్ అవసరం లేదు.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- మేము చెప్పేది కాదు మేడమ్. ప్రపంచ బ్యాంకు అధినేతే చెప్పారు.

మేడమ్ స్పీకర్:- వేరే రూపంలో వస్తే నేను ఎలౌచేస్తానని చెప్పినా వినిపించుకోకపోతే ఎలా?

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ప్రపంచ బ్యాంకు అధినేత చెప్పిన దాని మీద తమరు చర్చకు అనుమతిఇవ్వకపోతే ఎలా మేడమ్.

మేడమ్ స్పీకర్:- వేరేరూపంలోరండి.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి:- ఈరాష్ట్రాన్ని అమ్మడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

ఉ.8.40

శ్రీ ఎస్.రాజయ్య: ప్రపంచ బ్యాంక్ షరతులను సభ ముందు పెట్టండి....

మేడమ్ స్పీకర్: మీరు మీ సీటు దగ్గరకు వెళ్లండి. ప్రతి రోజు పోడియం దగ్గరకు రావడం అలవాటు అయిపోయింది.

(అంతరాయం)

SRI Y. RAMAKRISHNUDU: Madam, Speaker through you I would appeal to all the Members to resume their seats and co-operate with the Chair, so that the business could be transacted as per the schedule.

శ్రీ నోముల నరసింహయ్య: అధ్యక్షా, దయచేసి మా మనవి వినండి . ప్రపంచ బ్యాంక్ షరతులు లేవన్నారు. జనవరిలో తగ్గిస్తామన్నారు. ప్రపంచంలో ఏ పాలకుడు చేయని విధంగా పోలీసులతో కాల్పించారు. ఇంతకంటే హేయమైన చర్య ఇంకొకటి ఉంటుందా?

MADAM SPEAKER : You please come in another form. I will allow you. మీరు ఇంకొక రూపంలో వచ్చినట్లయితే నేను తప్పకుండా అలా చేస్తానని చెప్పాను. దయచేసి కూర్చోండి. మినిస్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్.

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: అధక్షా ఏ ప్రశ్నకు సమాధానం అవునండి...

(అంతరాయం)

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, ఏ సబ్జెక్టును డిస్కస్ చేయడానికి అయినా ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు . మనకు అనేక రకరకాలైన రూల్స్ ఉన్నాయి. 304 ఉంది. ప్రతి దానికి అడ్జర్న్‌మెంట్ మోషన్ కావాలనడం సబబు కాదు. ఇంకొక రూపంలో రమ్మనమని చెప్పారు . కాబట్టి అందులో పోస్ట్ చేసినట్లయితే ప్రభుత్వం ఆన్సర్ చెపుతుంది.

(అంతరాయం)

శ్రీ నోముల నరసింహయ్య: ప్రపంచ బ్యాంక్ షరతులను సభ ముందు ఉంచండి.

MADAM SPEAKER : You please come in another form. I have already told that I will allow you. మీరు దయచేసి కూర్చోండి. మినిస్టర్ ఫర్ మేజర్ ఇరిగేషన్.

(అంతరాయం)

ఇప్పటికే 15 నిమిషాలయిపోయింది . దయచేసి కూర్చోండి.

శ్రీ నోముల నరసింహయ్య: ప్రపంచ బ్యాంక్ మనల్ని శాసిస్తున్నది. ఆ షరతులను సభ ముందు ఉంచమనండి .

శ్రీ ఎం .వెంకటేశ్వరరావు: అధ్యక్షా ఏ ప్రశ్నకు సమధానం అవునండి...బి ప్రశ్నకు సమధానం అవునండి....

( కాంగ్రెస్ సభ్యులు 'నో ' 'నో' అనడం జరిగింది.)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

<u>పెదనందిపాడు, ప్రత్తిపాడు మండలాల్లో వరదలను నివారించుట</u>

ప్రశ్న నెం .91 (112)

శ్రీ ఎం .పెద రత్తయ్య ( ప్రత్తిపాడు) పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1993–94లో సి.ఇ.ఆర్.పి నిధులతో మేకలవాగుకు మరమ్మతుల్తను చేసిన తరువాత జిల్లాలోని పెదనందిపాడు, ప్రతిప్తాడు మండలాలలో వరద తీవ్రత పెరిగినదను విషయం వాస్తవమేనా?

(ఆ) వరదల నివారణకు తీసికొన్న చర్యలేవి, మరమ్మత్తు పనుల అంచనా వ్యవయమెంత?

(ఇ) అయినచో ఎప్పటిలోగా ఆ పనులను చేపట్టి పూర్తి చేస్తారు?

**పెద్దతరహా, మధ్యతరహా నీటిపారుదల శాఖ మంత్రి:(శ్రీ ఎం .వెంకటేశ్వరరావు):**

(ఎ) అవునండీ .

(బి) అవునండి. తక్షణ సహాయాన్ని అందించడానికి రూ.2.00 లక్షల అంచనా వ్యయంతో 1999–2000లో గండ్లను మూసివేసి, ఇసుకమేటలను తొలగించడమైంది. పై వాటికి అదనంగా శిథిలావస్థలో వున్న లేదా డ్రైయిన్ల మీద తగనన్ని తూము మార్గాలు లేకుండా వున్న 4 కల్వర్టులన్నిటినీ మెరుగుపరచడమవుతుంది. అంతేకాక, ఎపిఇఆర్పి క్రింద , రూ.33.40 లక్షల అంచనా వ్యయంతో డ్రెయిన్లను మెరుగుపరచడమవుతుంది.

(సి) అవునండి. పనులను త్వరలోనే పూర్తి చేయాలని ప్రతిపాదించడమైంది.

మేడమ్ స్పీకర్: ఎం .పెదరత్తయ్య ...

శ్రీ డి.నాగేందర్: హౌజ్ ఆర్డర్లో లేకుండానే మంత్రిగారు సమధానం చెపితే ఎట్లా మేడమ్?

శ్రీ కె.ఆర్ సురేష్రెడ్డి: మేము ఏమి చెప్పదలచుకున్నామో మీరు వినండి మేడమ్.

మేడమ్ స్పీకర్: మీరు వేరే రూపంలో వస్తే తప్పకుండా నేను అలౌ చేస్తాను. క్వశ్చన్ నంబర్ 539 మినస్టర్ ఫర్ మేజర్ ఇండస్ట్రీస్:

(అంతరాయం)

## పరిశ్రమల అభివృద్దికై ఏక గవాక్ష పద్దతి

LAQ NO. (92) 539.

SRI G. APPALA SURYANRAYANA (Srikakulam) : Madam Speaker, will the Minister for Major Industries be pleased to state :

a) Whether it is a fact that the State Government is implementing single window system for the development of industries ; and

b) If so, the steps being taken by the Government ?

MINISTER FOR MAJOR INDUSTRIES ( Sri K. Vidyadhara Rao ) :

a) Yes Sir.

b) 1. The State Investment Promotion Board (SIPB) headed by the Chief Minister regularly reviews the progress in Single Window clearances.

2. The Department of Industries arranges pre-scrutiny of applications received from entrepreneurs for expediting clearances.

3. Department of Industries provides Escort Officers to various projects under implementation.

4. e-Clearance application facility.

శ్రీ జి.అప్పలసూర్యనారాయణ: అధ్యక్షా , రాష్ట్రంలో ఏదైనా ఇండస్ట్రీ పెట్టాలంటే . ...

(అంతరాయం)

ఇదేమిటండీ?ప్రతిరోజు మా రైట్స్ వయలేట్ అవుతున్నాయండి.

(అంతారాయం)

మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక రూపంలో వస్తే అలా చేస్తాను. నెక్స్ట్ వీక్ వస్తుంది కదా. నేను తప్పకుండా అలా చేస్తాను . మైసూరారెడ్డిగారు కూర్చోండి.

డా. ఎం .వి.మైసూరారెడ్డి: రేపు పోస్ట్ చేస్తారా?

మేడమ్ స్పీకర్: రేపటి అజెండా పూర్తయిపోయింది. కాబట్టి మీరు ఇంకొక రూపంలో వచ్చినట్లయితే మీకు అపర్చునిటీ వస్తుంది. డెఫినట్లీ ఐ విల్ పోస్ట్.

డా.ఎం .వి.మైసురారెడ్డి: ఒక చిన్న సూచన. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క సార్వభౌమాధికారానికి సంబంధించిన ప్రశ్న. కాబట్టి మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాం . మీరు డిస్అలౌ చేస్తున్నారు. కాని మేము రూల్ 67ప్రొవిజ్ చెప్పాం . దానికి మీరు మమ్మల్ని వేరే ఫార్మ్‌లో రమ్మంటున్నారు.కాబట్టి రేపు పోస్ట్ చేయండి.

మేడమ్ స్పీకర్ : మీరు ఇంకొక రూపంలో రండి. నేను తప్పకుండా అలౌ చేస్తాను..

(అంతరాయం)

శ్రీ జి .అప్పలసూర్యనారాయణ: మా రైట్స్ మాకు కావాలండీ . మీరు మా రెస్క్యూకి రావాలి. Madam Speaker, you have given me an assurance and the Members are expected to respect it.

శ్రీ నోముల నరసింహయ్య: మీరు డిస్అలౌచేశారు. కాబట్టి ఒక్క నిమిషం మాట్లాడేందుకు నాకు మైక్ ఇవ్వండి ...

మేడమ్ స్పీకర్: నో . . కూర్చోండి... You please come in another form. You will get it tomorrow. I will definitely allow it.

శ్రీ జి.అప్పలసూర్యనారాయణ: అధ్యకా, ఈ రాష్ట్రంలో ఏ దెనా ఇండస్ట్రీ కావాలనుకొన్నప్పుడు .

ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, తమరు డిస్అలౌ చేశారు. మా వాదన ఏమిటో చెప్పుకోవడానికి ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి.

మేడమ్ స్పీకర్: మీ మెంబర్‌ను కూర్చోమనండి, మీరు కూర్చోండి . 8.45 అయిపోయింది.

శ్రీ జి.అప్పలసూర్యనారాయణ: అధ్యక్షా, రాష్ట్రంలో ఏదైన ఇండస్ట్రీ పెట్టాలనుకొన్నప్పుడు ....

( అంతరాయం)

మీరు మా రైట్స్‌ను వయలేట్ చేస్తున్నారు. They have given respect to the Chair. దయచేసి నాకు అవకాశం ఇవ్వండి. ఇంతకు ముందు పెద్దలు రాఘవరెడ్డిగారు, రాజేశ్వరరావుగారు ఎంతోడిసిప్లేన్‌గా ఉండేవాళ్లు. But this is not the way.

( Interruptions )

I have been permitted by the Chair. Why are you obstructing me? This is not the way. Kindly allow me to complete my question.

ఉ.8.50

శ్రీ ఎన్.నరసింహయ్య: దయచేసి నాకు ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి .విద్యుత్ ఛార్జీల పెంపు విషయంలో ప్రభుత్వం ఇంకా ఏది పణంగా పెట్టబోతున్నదో చెప్పమని కోరుతున్నాను.`మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే నేను అడ్మిట్ చేస్తాను.

(అంతరాయం)

శ్రీ జి.అప్పలసూర్యనారాయణ: అధ్యక్షా, ఏదైన ఇండస్ట్రీ పెట్టాలనుకొన్నప్పుడు......

(అంతరాయం)

అధ్యక్షా, గతంలో రాఘవరెడ్డిగారిని, రాజేశ్వరరావుగారిని చూసి మేము అనేక విషయాలు నేర్చుకునేవాళ్లం . కాని ఈ విధంగా వాళ్లు ఏనాడు అంతరాయం కల్గించలేదు. మీరు నాకు పర్మిషన్ ఇచ్చారు. ..

శ్రీ ఎన్.నరసింహయ్య: పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్....మా గొంతు నొక్కేస్తున్నారు. మా గొంతు ఆరిపోతున్నది ...

మేడమ్ స్పీకర్: మీరు ఇంకొక ఫార్మ్‌లో వస్తే అలా చేస్తానని చెప్పాను.

శ్రీ ఎన్.నరసింహయ్య: జస్ట్ పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్...అధ్యక్షా, ఈ రోజు ప్రపంచ బ్యాంక్ అధ్యక్షుడు విద్యుత్ ఛార్జీల పెంపుదల చాల స్వల్పంగా ఉంది, దాని విషయంలో తాను అసంతృప్తిగా ఉన్నానని చెప్పడం జరిగింది. ఇంకా ప్రజల మీద భారం వేయాలని చెప్పాడు. ప్రభుత్వం ఏ రకంగా ప్రపంచ బ్యాంక్‌తో ఒప్పందం చేసుకున్నారు, ఆ ఒప్పందం ప్రకారం ఇంకా ఎంత పెంచవవలసి ఉంది దయచేసి ఇప్పటికైనా సభ ముందు ఆ షరతులేమిటో ఉంచండి. సభను పరిగణనలోకి తీసుకొంటారా లేదా చెప్పమనండి. మేము ఈ విద్యుత్ ఛార్జీల విషయంలో ముందు నుండి చెపుతూనే ఉన్నాం .

మేడమ్ స్పీకర్: మినిస్టర్ ఫర్ మేజర్ ఇండస్ట్రీస్.

శ్రీ ఎన్. నరసింహయ్య: ఇదేమిటి అధ్యక్షా, మా రైట్స్ కాపాడండి...

మేడమ్ స్పీకర్: అవకాశం ఇచ్చాను కదా, ఇక కూర్చోండి..అప్పలసూర్యనారాయణగారు...

శ్రీ జి.అప్పలసూర్యనారాయణ: అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఏదైన ఇండస్ట్రీ పెట్టాలనుకొన్నప్పుడు ఇండస్ట్రీ డిపార్టుమెంట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. తరువాత ఫ్యాక్టరీస్ డిపార్టుమెంట్ నుండి పర్మిషన్ తీసుకోవాలి. ఆ తరువాత పొల్యూషన్ కంట్రోలు బోర్డు నుండి క్లియరెన్స్ తీసుకోవాలి . ఆ తరువాత ఎస్.ఎఫ్.సి. వంటి ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి ఫైనాన్స్ తీసుకోవలసి ఉంటుంది. కాబట్టి వీటన్నింటిని కోఆర్డినేట్ చేయడానికి డిస్ట్రిక్ట్ లెవెల్‌లో ఒక్కొక్క డిపార్టుమెంట్ ఫలానా టైమ్‌లో ఆ ఫైల్‌ను క్లియర్ చేయాలని చెప్పి స్పెసిఫిక్‌గా మీరు ఏమైన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారా? రెండవది, విజన్––2020లో మీరు కొన్ని ఇండస్ట్రీస్‌ను థ్రస్ట్ ఇండస్ట్రీస్‌గా ఐడెంటిఫై చేశారు. అవి మన స్టేట్‌లో వస్తే చాల బాగుంటుందని చెప్పారు. అటువంటి ఇండస్ట్రీస్‌కు మీరు ఇచ్చే ఇన్సెంటివ్స్ ఏమిటో తెలియచేయవలసిందిగా మీ ద్వారా మినిస్టర్‌గారిని అడుగుతున్నాను.

శ్రీ కె.విద్యాధరరావు: అధ్యక్షా, నేను ఇంతకుముందే నా జవాబులో చెప్పాను . పరిశ్రమల శాఖ అమలులో ఉన్న అనేక ప్రాజెక్టులకు ఎస్కార్టు ఆఫీసర్స్‌ను ప్రొవైడ్ చేయడం జరిగింది. కాబట్టి ఏదైన ఇండస్ట్రీను రిజిస్ట్రేషన్ చేయడానికి, వాటిని మానిటర్ చేయడానికి , వారికి సహాయపడడానికి, సమన్వయపరిచేందుకు ఎస్కార్ట్ ఆఫీసర్స్‌ను మేజర్ అండ్ మైనర్ ఇండస్ట్రీ విషయమై కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ ద్వారా ఇవ్వడం జరుగుతుంది . అదే విధంగా ఏదైనా మైనర్ ఇండస్ట్రీ కాని, కాటేజ్ ఇండస్ట్రీ కాని పెట్టాలనుకొన్నప్పుడు ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్స్ అని చెప్పి డిస్ట్రిక్ట్ లెవెల్‌లో కోఆర్డినేట్ చేయడానికి ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా సింగిల్ విండో క్లియరెన్స్ సిస్టమ్ పెట్టిన ఉద్దేశ్యం ఏమిటంటే మీరు చెప్పిన విధంగా నే మున్సిపల్‌అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ గాని, పొల్యూషన్ కంట్రోలు బోర్డు గాని, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ గాని, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిపార్టుమెంట్ గాని, ఎ .పి . ట్రాన్స్‌కో గాని ఇటువంటి డిపార్టుమెంట్లు నుండి అనుమతి ఇవ్వడం కోసం సెంట్రలైజ్డ్ డిపార్టుమెంట్ అయిన కమీషనర్ ఆఫ్ ఇండస్ట్రీస్ దగ్గర అప్లికేషన్ పెట్టుకున్నట్లయితే, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్ వారు 15 రోజుల్లో పొల్యూషన్ కంట్రోలు డిపార్టుమెంట్ వారు 10 రోజుల్లో, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ వాళ్లు 7 రోజులు , టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డిపార్టుమెంట్ వాళ్లు 7 రోజుల్లో , అదే విధంగా ట్రాన్స్‌కో వాళ్లు ఎక్కడ ట్రాన్స్‌ఫార్మర్లు అవసరమో అక్కడ వాటిని ఎరక్టు చేయడం కోసం ఒక టైమ్ లిమిట్ పెట్టడం జరిగింది. వీటిని సక్రమంగా వెంటనే క్లియర్ చేస్తున్నారా లేదా అని నెలకు ఒకసారి ఛీఫ్ మినిస్టర్ అధ్యక్షతన గల స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు వెరిఫై చేయడం జరుగుతున్నది అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియచేస్తున్నాను . అదే విధంగా గౌరవ సభ్యులు అడిగిన రెండవ ప్రశ్నకు, 7 థ్రస్ట్ ఇండస్ట్రీస్‌ను ఐడెంటిఫై చేశారు, వాటికి ఇస్తున్న ఇన్సెంటివ్స్ ఏమిటి అని అడిగారు. 7 ఇండస్ట్రీస్‌ను థ్రస్ట్ ఇండస్ట్రీస్‌గా ఐడెంటిఫై చేసిన మాట వాస్తవమే. వీటిని ప్రమోట్ చేయడానికి గాను ఇంటర్నేషనల్ ఫేమ్ అయిన ఒక కన్సల్టెన్సీని అపాయింట్ చేయడం జరిగింది. వీటికి ఏయే ప్యాకేజీలు కావాలో గవర్నమెంట్ కు సలహా ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. వారి సూచనల మేరకు ఇన్సెంటివ్స్ ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ కె.ఆర్ సురేష్‌రెడ్డి: మేడమ్ స్పీకర్, రాష్ట్రంలో ఇండస్ట్రీస్ డెవలప్ చేయడానికి సింగిల్ విండో సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తే, రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను డెవలప్ చేయడానికి ఫెసిలిటేట్ అవుతుందనే ఆలోచనతో పెట్టారని మినిస్టర్‌గారు చెప్పారు. ఈ సింగిల్ విండో సిస్టమ్‌ను ఎప్పటి నుండి అమల్లోకి తీసుకొనివచ్చారు? అమల్లోకి వచ్చిన తరువాత, ఈ రాష్ట్రంలో మీకు ఎన్ని అప్లికేషన్స్ వచ్చాయి? వచ్చిన అప్లికేషన్స్‌ల్లో ఎన్ని ఇండస్ట్రీస్ గ్రౌండ్ అయ్యాయి? గ్రౌండ్ అయిన ఇండస్ట్రీస్‌కు సంబంధించి విదేశాల నుండి ఎంత ఫారెన్ ఇన్‌వెస్ట్ మెంట్ వచ్చింది?

రెండవది, రాష్ట్రంలో ఇండస్ట్రీయల్ పాలసీ –2000 అనే ఒక టార్గెట్ పెట్టుకున్నారు . మరి ఆ పాలసీ కొనసాగుతున్నదా? లేకుంటే, ఆ పాలసీలో ఏదైనా మార్పులు వచ్చాయా?

మూడవది, ఈ రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌ను అట్రాక్ట్ చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా విదేశాల్లో గాని, వివిధ రాష్ట్రాల్లో గాని ఏదైనా సెమినార్స్ ఏర్పాటు చేసి, ఈ రాష్ట్రంలో ఉన్న వనరుల గురించి చెప్పే ప్రయత్నం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా చేసిందా? చేసే ఆలోచనలో ఉందా?

శ్రీ కె.విద్యాధరరావు: అధ్యక్షా, సింగిల్ విండో సిస్టమ్‌ను 1993లో పెట్టడం జరిగింది. ఇప్పటివరకు మేజర్ అండ్ మైనర్ ఇండస్ట్రీస్‌కు సంబంధించి 225 యూనిట్స్‌ను ఈ సిస్టమ్ ద్వారా ఇవ్వడం జరిగింది. 10,974 కోట్ల రూపాయాలకు టోటల్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. ఫారెన్ ఇన్వెస్ట్‌మెంట్ విషయానికి వస్తే సంబంధించి, ఇప్పటివరకు 108 యూనిట్స్ కు సంబంధించి 1,113.81 కోట్ల రూపాయాలను వీ హేవ్ అట్రాక్టెడ్.

ఉ. 9.00

SRI ASADUDDIN OWAISI(Charminar): It relates to the main question. Let the Minister say as to how many incentives have been given to the industries under the "Single Window System".

SRI K.VIDYADHARA RAO: Please go through the question. " Whether it is a fact that the State Government is implementing the " Single Window System " for the development of industries; " For this I have said "yes". Second part of the question is " if so, steps being taken by the Government ". I have given answer to this part also. The Hon'ble Member wanted to know details regarding "Target 2000" and the quantum of investment attracted.

SRI ASADUDDIN OWAISI: The Hon'ble Minister is accepting that they have received applications from the entrepreneurs. I wanted to know as to how many applications have been received, how many units have been grounded and what sort of incentives have been given to them by the Government. In regard to "Target 2000" the Minister can send us a note.

SRI K.VIDYADHARA RAO: Till now, two hundred and sixty nine applications have been received, out of which two hundred and twenty five applications have been cleared with an investment of Rs.10,974-00 crores. In regard to the Incentives, upto 31-3-2000 under "Target 2000" there was an investment subsidy of Rs.20-00 lakhs upto a maximum of 20% of the investment. Similarly, sales tax on 135% of the investment deferment for fourteen years or waiver of seven years sales tax and 25% subsidy on power tariff are there. A series of incentives are there. Today, the "Target 2000" scheme is over and we have to announce fresh industrial policy falling in line with the policy of the Government of India where a uniform decision has been taken. I have already said that we have appointed Consultants and as soon as they give their advice on thrust sectors, we propose to have a different package for different thrust sectors.

డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మినిస్టరు గారు సత్యదూరమైన విషయాలు చెప్పడానికి ఏ మాత్రం జంకడం లేదు అధ్యక్షా. ఇన్‌సెంటివ్స్ మార్చి 2000 వరకూ ఉన్నాయి, అవి మార్చి 2000 లోపు ప్రొడక్షను లోకి వచ్చిన యూనిట్సుకి యూనిఫాం గా ఇవ్వాలి, అంతకు ముందు 5 సంవత్సరాల నుంచి ఇన్‌వెస్టుమెంటు పోలసీ, ఇండస్ట్రీస్ పాలసీ ఉన్నాయి, 7 సంవత్సరాలు టోటల్ సేల్సుటాక్సు హాలిడే, 135 పర్సంట్ ఇన్‌వెస్టుమెంట్ ఆన్ ద ఇండస్ట్రీస్ 14 సంవత్సరాల డిఫర్‌మెంటుగాని ఉన్నాయంటున్నారు. కాని నిజంగా జరుగుతోంది ఏమిటంటే, ఈ రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమలు తెరవాలని ఎవరూ ముందుకు రావడం లేదు. ఈ రాష్ట్రానికి సంబంధించిన పారిశ్రామికవేత్తలు మరో రాష్ట్రానికి తరలిపోతున్నారు. ఇక్కడున్న పవర్ ఛార్జీలకు భయపడి పోతున్నారు. ఇటువంటి పరిస్థితులలో కనీసం చేస్తున్నదైనా అందరికీ ఒకే విధంగా చేస్తున్నట్లుగా లేదు. పోయిన నవంబరులో కొత్తగా ఒక జీవో తెచ్చారు. ఈ రాష్ట్రంలో ఎవరైనా కొత్తగా ఇండస్ట్రీ పెట్టాలంటే, వారు క్యాప్టివ్ పవర్ జనరేషను పెట్టుకోడానికి అవకాశం లేకుండా ఆ జీఓ తెచ్చారు. ఇదే కాకుండా వాళ్లకు కావలసిన వారికి, అంబుజా సిమెంట్సు వంటి వారికి ఇస్తున్నారు. అవి, పోయిన 2000

మార్చికి ఇండస్ట్రియల్ ప్రొడక్షను లోకి రాలేదు. అంతకు ముందున్న 135 శాతం సేల్సుటాక్సు డిఫర్మెంటు గాని, 7 సంవత్సరాల సేల్సు టాక్సు హాలిడే గాని వారికి వర్తించవు. అయినా అంబుజా సిమెంట్సు వారికి, మరో రెండు మూడు యూనిట్సుకు పూర్తిగా సెలక్టివ్ బేసిస్ మీద, వాళ్లకు కావలసివారికి at the cost of the entire industry ఇస్తున్నారు. ఏదైనా ట్రాన్స్‌పరెంట్‌గా ఉండాలి, యూనిఫాంగా ఉండాలి, అందరికీ సమానంగా ఇన్‌సెంటివ్సు గాని రూల్సు గాని వర్తించాలి. ఈ ప్రభుత్వం అర్బన్ ల్యాండ్ సీలింగ్ యాక్టులో గాని, బిల్డింగ్ రూల్సు ఎగ్జంప్షను లో గాని, పూర్తి ట్రాన్స్‌పరెన్సీ ఉండాలని అంటారు. ఈ ప్రభుత్వం వీటికి సంబంధించి ఎవరికీ డిస్క్రిషన్ లేదు అంటున్నారు. దీనిలో డిస్క్రిషన్ ఉండాల్సిన అవసరం ఏమిటి? వీరికి కావలసిన ఇండస్ట్రియలిస్టులకు వీరు మేలు చేసే ఉద్దేశ్యం ఉందా? లేక మొత్తం ఇండస్ట్రీకి యూనిఫాంగా ఒక పోలసీ తెచ్చే ఉద్దేశం ఉందా?

శ్రీ కె . విద్యాధరరావు :- అధ్యక్షా, క్లియర్‌కట్‌గా నేను చెప్పాను. మార్చి 31 వరకూ we had an industrial policy which was open to every body. గౌరవ ప్రతిపక్ష నాయకులు చెప్పినట్లు those who have gone into production by 31st March were eligible as per our original incentive scheme of "Target 2000", గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అటువంటి పోలసీ చేసినపుడు they have given a cut off date as 31st December, 1999. ఆ రోజుకు ఏ ఇండస్ట్రీస్ ఉన్నాయో వాటికి ఇన్‌సెంటివ్సు ఇచ్చి, తర్వాత ఫైనాన్సు ఇన్వెస్టుమెంటు ఉండటానికి వీలు లేదని, ఇన్‌సెంటివ్సు ఇవ్వడానికి వీలు లేదని, ఈ కాంపిటీషను వల్ల రాష్ట్ర ఆర్థిక వనరులు దెబ్బ తింటాయని, ఒక విధానాన్ని నిర్ణయిస్తూ, they have given four clauses. ఈ నాలుగు క్లాజుల్లో ఏవి అప్లయి అయినప్పటికీ పైప్‌లైన్ ఇండస్ట్రీస్‌గా భావించి వారికి ఇవ్వవచ్చునని చెబుతూ, 2002 లోపు ప్రొడక్షనులోకి వస్తే, ఇవ్వవచ్చునని those who have acquired land, those who have got financial tie up after being registered. ఇటువంటి అంశాలు, పైప్‌లైన్ ఇండీస్ట్రీస్ ఏవైతే ఉన్నాయో అవి 2002 జనవరికల్లా ప్రొడక్షనులోకి వస్తే you can give them incentives అని చెప్పి, మనల్ని పైప్‌లైన్ ఇండస్ట్రీస్ లిస్టు అడిగేరు. We have yet to decide and send the list of pipeline industries. Very shortly we will prepare the eligible list of pipeline industries and send the same to the Government of India. అంతేకాని, అంబుజాకి ఇచ్చామంటున్నారు, కానీ ఇప్పటికీ దాని విషయంలో ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు.

డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి :- అధ్యక్షా, పైప్‌లైన్ ఇండస్ట్రీస్ అన్నింటికీ యూనిఫాం గా వర్తింపచేస్తారా?

SRI K.VIDYADHARA RAO: I have categorically said that our incentive policies are open book and even for the pipeline industries it will be a uniform policy. There shall be no discrimination

శ్రీ ఎన్. నరసింహయ్య :- అధ్యక్షా, మంత్రిగారు సింగిల్ విండో సిస్టం ద్వారా పరిశ్రమలు అభివృద్ధి చెందుతున్నాయంటున్నారు. దయచేసి, మీద్వారా మంత్రి గారిని కోరేదీ, సింగిల్ విండో సిస్టంను ఇంట్రడ్యూస్ చేద్దామనే ఆలోచన వచ్చాక, అది అమలు చేశాక పారిశ్రామికాభివృద్ధి రేటు తిరోగమునంలో ఉందా లేక పురోగమునంలో ఉందా? బహుళ జాతి కంపెనీలు సింగిల్ విండో సిస్టం ద్వారా ఎంటరైనాక మొత్తం కార్మికులు బజారుపాలయ్యారు. ఇది నిజమా కాదా?

శ్రీ డి. నాగేందర్ :- అధ్యక్షా, రాష్ట్రప్రభుత్వం ఇండస్ట్రీస్‌ను సింగిల్ విండో సిస్టం ద్వారా ఎట్రాక్ట్ చేస్తున్నామన్నారు. నేను తమ ద్వారా కోరేది, చాలామంది ఇండస్ట్రియలిస్టులు ఆంధ్ర రాష్ట్రంలో ఇండస్ట్రీస్ పెడితే ఈ *★ ప్రభుత్వం ఎప్పుడు మూసి వేస్తుందో తెలియదని అంటున్నారు.

---

* Expunged as ordered by the Chair

( ట్రెజరీ బెంచీల నుంచి తీవ్ర అభ్యంతరాలు)

మన రాష్ట్రంలో ఉన్న ఎన్నో ఇండస్ట్రీస్ మూతపడ్డాయి. కొత్తవాటిని ఎట్రాక్ట్ చేస్తామని అంటున్నారు. వీళ్లు పెట్టే విధానాల ద్వారా కొత్త ఇండస్ట్రీస్‌ను ఎట్రాక్టు చేస్తారా? కర్ణాటక రాష్ట్రంలో వారు పెట్టే విధానాలకు ఇండస్ట్రియలిస్టులు ఎట్రాక్ట్ అయి అక్కడకు పోతున్న మాట వాస్తవమా?

శ్రీ కె. విద్యాధరరావు :- అధ్యక్షా, గౌరవనీయులు నరసింహయ్య గారు, సింగిల్ విండో సిస్టం ఇంట్రడ్యూస్ చేశాక ఇండస్ట్రీస్ గ్రోత్ రేట్ పెరిగిందా లేక వెనుకబడ్డామా అనడిగేరు. మల్టీ నేషనల్స్ వచ్చాయంటున్నారు. I do not want to give my own statistics. I am quoting from the "Centre for Monitoring Indian Economy" గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు పబ్లిష్ చేస్తారు.

**ఉ.9.10**

SRI ASADUDDIN OWAIS: They have given figures. What about ...

MADAM SPEAKER: Let him complete his reply.

SRI K. VIDHYADHARA RAO: Sri Owaisi's voice is very loud. I will answer him in detail when we discuss on various subjects. Then he can raise whatever he wants. I will give him very good answer and I am sure he will be able to get convinced. ఇప్పుడు చూచినట్లయితే, ఒకప్పుడు 22వ స్థానంలో వున్నవాళ్లము, ఈరోజు ఇండస్ట్రీస్ రిజిస్ట్రేషన్‌లో గానీ, ఎంక్వయిరీ విషయంలో గానీ నాలుగవ స్థానంలోకి వచ్చామని క్లియర్‌గా వాళ్లు ప్రింట్ చేసిన తరువాత కూడా they have not taken the recent L&T Firm which has come up in Kakinada. Still we stand 4th. There is a requirement of Rs.1.38 lakh crores. We are now in fourth position. After L&T takes registration, we come second. Regarding implementation also, again this statistics New Delhi September, 1999. As per that policy, if we see, in respect of production and implementation we stand second. First is Tamil Nadu with 72% and we are second with 71%. These are the figures. It is for them to decide whether there is a development and there is a growth rate in the industrial registration in Andhra Pradesh after introduction of Single Window System and Incentive policy. అధ్యక్షా, వారు ఇటీవల ఆమరణ నిరాహారదీక్ష చేశారు . ★★*

**మేడమ్ స్పీకర్** : నాగేందర్‌గారు అన్న మాటలను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను .

శ్రీ **డి . నాగేందర్** : మేడమ్, ఏమిటండీ ఇది ?

**మేడమ్ స్పీకర్** : ఇది రికార్డుల నుండి తొలగిస్తున్నాను . మీరు వారిని అంటారు . వారు మిమ్ములను అంటారు . ఇదే వచ్చింది బాధ . మీరు అంటారు వాళ్లు అంటారు . కూర్చోండి .

* Expunged as ordered by the Chair

శ్రీ పై . **రామకృష్ణుడు** : మేడమ్, పాయింట్ ఆఫ్ సబ్మిషన్ . మనం బిఏసి మీటింగ్‌లో కశ్చన్స్ ఏవయితే పోస్ట్ చేస్తున్నారో వాటిని ఒక గంటలోగా పూర్తి చేయాలని గౌరవసభ్యులు ఎవరయితే బిఏసిలో పార్టిసిపేట్ చేశారో వారంతా, గౌరవ ప్రతిపక్ష నాయకులు దివాకర రెడ్డిగారు కూడా ఒప్పుకున్నారు . అన్ని ప్రశ్నలు కంప్లీట్ చేస్తే అందరికి సమానంగా అవకాశం వస్తుందని భావించాము . ఒక క్వశ్చన్‌కే ఇంతసమయం తీసుకొంటే మిగతా ప్రశ్నలు రాకుండా పోయే అవకాశం ఉంది . తరువాత ప్రశ్న కు వెళితే అన్ని క్వశ్చన్స్‌కు సమాధానం వస్తుంది .

శ్రీ **డి. నాగేందర్** : నా ఉద్దేశ్యం ఏమిటంటే మేడమ్ స్పీకర్, మన రాష్ట్రంలో ఎన్ని విధానాలు పెట్టాము ? ఇండస్ట్రీస్ పెట్టడానికి . . . .

శ్రీ **ఎస్ . ఇంద్రసేనా రెడ్డి** (మలక్‌పేట్) : పాయింట్ ఆఫ్ ఆర్డర్ మేడమ్ .

**మేడమ్ స్పీకర్** : మీకు పాయింట్ ఆఫ్ ఆర్డర్, ఆయనకు పాయింట్ ఆఫ్ సబ్మిషన్, నాగేందర్ గారికి క్లారిఫికేషన్, సభలో డీసెన్సీ అండ్ డెకొరం మెయిన్‌టెయిన్ చేయవలసిన బాధ్యత మన అందరిమీద ఉంది . I am going to the next question.

శ్రీ డి **నాగేందర్** : మేడమ్ స్పీకర్ , నాకు మైక్ కట్ చేస్తారేమిటి మేడమ్ ?

**మేడమ్‌స్పీకర్**:కూర్చోండి .

శ్రీ **డి. నాగేందర్** : లేకపోతే నేను మీ పోడియం వద్దకు వస్తాను మేడం, నాకు అవకాశం ఇవ్వండి . ఇదంతా లైవ్ టెలిక్యాస్ట్ అవుతున్నది మేడమ్.

శ్రీ **డి. నాగేందర్** : లేకపోతే నేను మీ పోడియం వద్దకు వస్తాను మేడం, నాకు అవకాశం ఇవ్వండి . ఇదంతా లైవ్ టెలిక్యాస్ట్ అవుతున్నది మేడమ్.

**మేడమ్ స్పీకర్** : విద్యాధర రావుగారు నాగేందర్ పైన చేసిన కామెంట్‌ను, అలాగే నాగేందర్‌గారు చేసిన కామెంట్‌ను ఎక్స్‌పంజ్ చేస్తున్నాను . లైవ్ టెలిక్యాస్ట్‌లో మీరు చెప్పింది కూడా వచ్చింది . వారు చెప్పింది వచ్చింది . కూర్చోండి .

శ్రీ **డి . నాగేందర్** : మేడమ్, ముందు ఇది తేల్చండి . నేను సస్పెండయినా సరే, ఏమిటి మేడమ్ ఇది . నేను చాలా డిసిప్లిన్‌గా వున్నాను . He named me. What is this?

శ్రీ **డి . నాగేందర్** : మేడమ్, ముందు ఇది తేల్చండి . నేను సస్పెండయినా సరే, ఏమిటి మేడమ్ ఇది . నేను చాలా డిసిప్లిన్‌గా వున్నాను . He named me. What is this?

శ్రీ **పై . ఎస్ . రాజశేఖర రెడ్డి** : సమస్య ఏమిటంటే, నాగేందర్‌గారికి మైక్ ఇచ్చి, మరల ఇంద్రసేనా రెడ్డి గారికి ఇచ్చినపుడు అయిన తరువాత మార్చి మళ్లీ వెనక్కు పోవాలి . ఒకసారి ఇచ్చి పూర్తి కాకుండా ఎందుకు కట్ చేస్తారు ? మాకు మైక్ ఇచ్చినపుడే ఇటువంటి సమస్య వస్తున్నది . అటువైపు ఇచ్చినపుడు కాదు మీరు మైక్ ముందే ఇవ్వకుండా వుంటే సరిపోతుంది . ఇచ్చిన తరువాత మధ్యలో కట్ చేస్తే ఎలా ?

**మేడమ్ స్పీకర్** ః నాగేందర్‌గారూ, వినండి, మీకు క్లారిఫికేషన్లకు గానీ , సప్లిమెంటరీలకు గాని అవకాశం ఇచ్చినపుడు క్లారిఫికేషన్లకు పోకుండా డైవర్ట్ అవుతున్నారు . దానితో వస్తుంది ఈ సమస్యంతా .

**శ్రీ డి నాగేందర్** ః మేడమ్, ఒక సిస్టం పెట్టుకుందాము . ఒక ప్రశ్నకు రెండు సప్లిమెంటరీలకు మాత్రమే అవకాశం ఇవ్వండి . తమరి ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . పచ్చకామెర్ల విషయానికి పోను .. మీరు పెట్టిన విధానాల వలన ఎన్ని పరిశ్రమలను మీరు ఎట్రాక్ట్ చేశారు ? మన ఇండస్ట్రీస్ పాలసీ కంటే కూడా కర్ణాటక రాష్ట్రం వారు చాలా ముందున్నారు . వారు చాలా ఇండస్ట్రీస్‌ను ఎట్రాక్ట్ చేయగలుగుతున్నారు . ఇది వాస్తవమా కాదా చెప్పండి ? మేము చెప్పింది ఏమిటంటే, ఆమరణ నిరాహార దీక్షలో నీరసించామని అంటున్నారు . నేను మొన్ననే చెప్పాను . ఇది ఐరన్‌బాడీ . మాకు ఎలాంటి ఇబ్బంది లేదు . నిరాహారదీక్షలో ఆయనను పదిరోజులు కూర్చోమనండి, నేను కూర్చుంటాను నేను పోతానో, ఆయన పోతారో చెప్పమనండి . వీటన్నింటికీ పోకుండా, మైక్ మిస్‌యూజ్ చేయకుండా సభ్యులడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పమనండి . ఇంతవరకు ఏ ఇండస్ట్రీని ఎట్రాక్ట్ చేయలేకపోయారు . అన్ని ఇండస్ట్రీస్ క్లోజ్ చేసిన ఘనత వారికే దక్కింది .

**శ్రీ కె . విద్యాధర రావు** ః అధ్యక్షా, నాది ఐరన్‌బాడీ అని నేను ఎప్పుడూ చెప్పలేదు . ఆయన ఐరన్‌బాడీ అని చెప్పుకొని తలకు, చేతికి కట్టు కట్టుకొని ఎందుకు తిరిగారు ?

నేను ఇంతకుముందే స్పష్టంగా జవాబు చెప్పడం జరిగింది వారు నేను చెప్పింది విన్నట్లయితే, he would not have raised this again. ఎన్ని ప్రొడక్షన్‌లో వున్నాయి ? ఎన్ని అండర్ ప్రొడక్షన్‌లో వున్నాయి అనే విషయం వారు మానీటర్ చేసి ఫిగర్స్ ప్రింటవుట్ చేస్తున్నారు . First is Maharashtra with Rs.1.54,293 crores, second is Tamil Nadu with Rs.1,54,049 crores, third is Gujrat with Rs.1,38,279 crores, 4th is Andhra Pradesh with Rs.1,38,021 crores. ఇది కూడా రీసెంట్‌గా ఎల్ అండ్ టి నుండి మనకు వచ్చింది . ఇది కూడా కాకుండా I will read out. ప్రొడక్షన్‌లో కూడా First is Tamil Nadu with 72%. Second is Andhra Pradesh with 71% whereas Karnataka is below us with Rs.1.03 lakh crores.
ఉ.9.20

నేను ఈ విధంగా క్లియర్‌గా మీకు డిటెయిల్స్ ఇచ్చినా కూడా వినకుండా ఏదేదో మాట్లాడుతుంటే నేనేమి చెయ్యను?

## కొత్త పశు వైద్య కళాశాలలను ఏర్పాటు చేయుట

ప్రశ్న నెం . 93 (430)

*సర్వశ్రీ **వై.ఎస్.రాజశేఖర రెడ్డి, పి.జగన్‌మోహన రావు (బొబ్బిలి), డి.నాగేందర్, కె.ఆర్.సురేష్ రెడ్డి (బాలకొండ) కె.లక్ష్మీ నారాయణ (పెదకూరపాడు), డి.ఎస్.రెడ్యా నాయక్ (డోర్నకల్), టి.జీవన్ రెడ్డి (జగిత్యాల), ఆర్.వెంకట రెడ్డి సుజాతా నగర్), బి.సారయ్య (వరంగల్):** గౌరవనీయులైన పశు సంవర్ధన, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

(ఎ) రాష్ట్రంలోని వివిధ పశు వైద్య కళాశాలలలో చేర్చుకునేవారి సంఖ్య రాష్ట్రంలోని పశుగణ సంఖ్యకు అనుగుణంగా లేదనే విషయం వాస్తవమేనా?

(బి) రాష్ట్రంలో క్రొత్త పశు వైద్య కళాశాలలను ప్రారంభించే ప్రతిపాదన ఏదైనా వుందా?

(సి) అయితే, అందుకోసం ఎంపిక చేసిన ప్రాంతాలేమిటి?

**గౌరవనీయులైన పశు సంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి శాఖా మంత్రి (శ్రీ ఎస్. కిష్టప్ప)**

(ఎ) అవునండీ, రాష్ట్రంలోని వివిధ పశు వైద్య కళాశాలలలో చేర్చుకునే వారి సంఖ్య రాష్ట్రంలోని పశుగణ సంఖ్యకు అనుగుణంగా లేదనే విషయం వాస్తవమే.

(బి) లేదండీ. 1997-98 సంవత్సరంలో కృష్ణా జిల్లాలో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం క్రింద 3వ పశు వైద్య కళాశాలను ప్రభుత్వం ఇదివరకే ప్రారంభించింది. రాష్ట్రంలో లభ్యంగా వున్న ప్రైవేటు డాక్టర్లు, పారా వెటరినరీయన్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలో ప్రైవేటు రంగంలో మరిన్ని పశువైద్య కళాశాలల ఏర్పాటు అవసరాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

(సి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పి.జగన్మోహన రావు : అధ్యక్షా, 'బి' ప్రశ్నకు సమాధానం 'లేదండీ' అని ఇచ్చారు. ఇందులోనే ప్రైవేటు రంగంలో మేము అనుమతించడానికి పరిశీలిస్తామని చెప్పారు. ఇది 'కాంట్రావర్షియల్' గా వుంది. మేము ప్రభుత్వ పరంగా అడగలేదు. ప్రైవేటు పశువైద్య కళాశాలలు ప్రారంభిస్తారా అని అడిగాము. 1994 లో మీ ఎలక్షన్ మానిఫెస్టోలో వుంది. ఉత్తరాంధ్ర ప్రాంతానికి, అందులో వైజాగ్‌లో వెటర్నరీ కాలేజ్ ఇవ్వాలని. అలాగే కోట్ల విజయభాస్కర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు వెటర్నరీ యూనివర్సిటీ ఒకటి ఏర్పాటు చేయాలని ప్రపోజ్ చేసారు. ఎక్కువ కాలేజీలను తీసుకుని రావాలని ముందే మీరు సమాధానం చెప్పారు. ఇప్పుడు వున్న పశువుల సంఖ్యకు, మనకు వస్తున్న డాక్టర్ల, పారావెటర్నరీ స్టాఫ్ సంఖ్య అనుగుణంగా లేదు. కాబట్టి మనం ఆ నిష్పత్తిని మెయన్‌టెయిన్ చేయాలంటే అది అవసరం. కొత్త కాలేజీలు కూడా రావడం అవసరం . అదేవిధంగా దీనితోపాటు పారా వెటర్నరీ కాలేజీలు కూడా రావాలి. డిప్లమా, డిగ్రీ కోర్సులు రావాలి. తుమ్మూరులో డిగ్రీ కాలేజ్ ఒకటి స్టార్ట్ చేసారు. పాలిటెక్నిక్ ఒకటి స్టార్ట్ చేసారు. అలాగే ఇప్పుడున్న మిల్క్ ప్రొడక్షన్‌లో 67 శాతం వీకర్ సెక్షన్స్ నుంచి వస్తోంది. నా అభిప్రాయం, మీరు యూనివర్సిటీ గురించి పరిశీలన చేయాలి. అలాగే పశు వైద్య కళాశాల ప్రైవేటు పరంగా ఏర్పాటు చేయాలంటే చాలా కష్టం . దానికి ప్రభుత్వం ఏమైనా రాయితీలు కల్పించాలి. ఉదాహరణకు విశాఖపట్నంలో డెయిరీ వుంది. అక్కడ కొంత స్థలాన్ని కేటాయించి, లెక్చరర్లకు ప్రభుత్వపరంగా డబ్బులు ఇచ్చి, గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఇస్తే అవి పెట్టడానికి అవకాశం వుంటుంది. కాని వాటిని మామూలుగా మెడికల్ కాలేజీలలాగా నడపాలంటే చాలా కష్టమవుతుంది కాబట్టి ఈ విషయాన్ని మీరు పరిశీలిస్తారా?

శ్రీ ఎస్. కిష్టప్ప : అధ్యక్షా, ఏ విధంగా ప్రైవేటు పశువైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలనే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుంది. పరిశీలించిన తరువాత అవసరమైన మేరకు ఏర్పాటు చేయడానికి చర్య తీసుకొంటుంది. ఈ రోజున మీ అందరికీ తెలుసు. గతంలో ఎన్నడూ లేని విధంగా మన నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత జన్మభూమిలో, ప్రతి గ్రామంలో కూడా పశువులకు ఏ విధంగా సదుపాయాలు ఏర్పాటు చేసామనే విషయం మీకందరికీ తెలుసు. ప్రస్తుతం, సౌకర్యం లేదని నేను చెప్పిన విషయాన్ని కూడా మీకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి.జగన్మోహన రావు ః అధ్యక్షా, మా ప్రాంతానికి ఇస్తామని ఒక్క మాట కూడా మినిస్టర్‌గారు చెప్పలేదు. అది చెబుతారా లేదా? ఇది మంచి సబ్జక్ట్ . ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పమనండి. తమరి ద్వారానేను రిక్వస్ట్ చేస్తున్నాను. నన్ను కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ ఎన్. కిష్టప్ప ః అధ్యక్షా, నందమూరి తారక రామారావుగారు ముఖ్యమంత్రిగా వున్నపుడు 29-11-86న వీటి సంఖ్య అనుగుణంగా లేదనే విషయం తెలుసుకున్న తరువాత ఒక పశు వైద్య కళాశాల ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ఒక కమిటీని కాన్స్టిట్యూట్ చేసారు. కమిటీ రిపోర్టు వచ్చిన తరువాత 1989లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినపుడు, ఏమాత్రం చర్య తీసుకోనప్పటికీ నారా చంద్రబాబు నాయుడుగారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తరువాత 1997-98లో ఒక కళాశాల ఏర్పాటు చేసాము. అయినప్పటికీ కూడా ఇంకా కొన్ని కళాశాలలు ఏర్పాటు చేస్తే తప్ప అనుగుణంగా వుండే అవకాశం లేదనే ఉదేశ్యంతోనే ప్రైవేటు కళాశాలలను ఏర్పాటు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం పరిశీలిస్తుందనే విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్.సురేష్ రెడ్డి ః మేడమ్ స్పీకర్, మినిస్టర్‌గారు, ప్రైవేటు రంగంలో ఈ కళాశాలల ఏర్పాటుకు అనుమతిస్తామనే మాట చెబుతున్నారు. మేము అడిగేది, యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వున్నాయా? యూనివర్సిటీలు ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేయడానికి అవకాశాలు వున్నాయా? లేవు కాబట్టి యూనివర్సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు వున్నాయా అనేది ఒకటి. రెండో విషయం మినిస్టర్‌గారు మాట్లా డుతూ జన్మభూమిలో క్యాంప్స్ ఏర్పాటు చేసామని అన్నారు. అలా ఏర్పాటు చేసినపుడు ఈ యానిమల్ హజ్బెండరీకి సంబంధించి, వెటర్నరీ హాస్పిటల్స్‌లో అక్కడ కావలసిన మందుల వసతులు కాని, ఇతర సదుపాయాలు కాని ఎంత అవసరం వుందనేది మీకు స్పష్టంగా కన్పించాలి. కాబట్టి ఆ సమస్యను తీర్చడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటున్నారు? అన్ని హాస్పిటల్స్‌లో డాక్టర్లను ఏర్పాటు చేసే కార్యక్రమాలు ఏమైనా తీసుకుంటున్నారా? కొత్త వెటర్నరీ ఇన్స్టిట్యూట్స్‌ను ఏర్పాటు చేసే కార్యక్రమాలు తీసుకుంటున్నారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. కిష్టప్ప ః అధ్యక్షా, 1997-98 లో ఒక వెటర్నరీ కాలేజ్‌ను ఏర్పాటు చేసాము. ఎందుకంటే, ఈ రోజు ప్రాథమిక విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, ఉన్నత విద్యకు తదుపరి ప్రాధాన్యతను ఇవ్వాలనే ఆలోచనతో ఈ రోజు ప్రైవేటు రంగంలో కళాశాలలను ఏర్పాటు చేయాలనే ఆలోచనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఇది వరకే చెప్పాను. ఇక యూనివర్సిటీ ఏర్పాటు గురించి మీరు వేసిన ప్రశ్నలో లేదు, కేవలం పశు వైద్య కళాశాలలను గురించి మాత్రమే క్వశ్చన్ వేశారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి ః అధ్యక్షా, ఇప్పుడు వెటర్నరీ కాలేజీలలో ఫెసిలిటీస్ ఎక్కువగా వున్నాయి. దానికి ప్రపోర్షనేట్‌గా సీట్లు తక్కువగా వున్నాయి. కాబట్టి సీట్లు పెంచే ప్రతిపాదన ఏమైనా వుందా? ఆ రకంగా సీట్లను పెంచినట్లయితే మనం పశు సంపద తో ప్రపోర్షనేట్‌గా ఫెసిలిటీస్‌ను పెంచుకోడానికి వీలుంటుంది. విలేజెస్‌లో పశువులకు కావలసిన ట్రీట్‌మెంట్ గురించి అందరికీ డిగ్రీలు, పి.జి.లు అవసరం లేదు కాబట్టి డిప్లమా కోర్సును యానిమల్ హజ్బెండరీలో పెట్టే ఆలోచన చేస్తారా? ఇంతకు ముందు డెయిరీలో డిగ్రీ కోర్సును పెట్టారు. అదే విధంగా యానిమల్ హజ్బెండరీలో డిప్లమా కోర్సును పెడతారా? స్పెసిఫిక్‌గా రెండు క్వశ్చన్స్ అడిగాను కాబట్టి దీనికి సమాధానం చెప్పమనండి.

శ్రీ టి.జీవన్ రెడ్డి ః అధ్యక్షా, గౌరవ మంత్రిగారు రాష్ట్రంలో పశు సంపదకు అనుగుణంగా వైద్య సదుపాయం లేదని చెప్పడం జరిగింది క్లియర్‌గా. అందులో ముఖ్యంగా వెనుకబడ్డ తెలంగాణా ప్రాంతానికి సంబంధించి పశు వైద్య

కళాశాలలు కేవలం హైదరాబాదు నగరం మినహా మరెక్కడా లేవు. తెలంగాణా ప్రాంతంలో, పశు సంపదను ప్రోత్సహించడానికి ఏదైనా పశు వైద్య కళాశాలలను ప్రారంభించడానికి ప్రతిపాదన పరిశీలనలో వుందా? శ్రీరాం సాగర్ ప్రాజక్ట్ ఆయకట్టు ప్రాంతమైన కరీంనగర్ జిల్లా, జగిత్యాలలో పశువైద్య కళాశాలను ప్రారంభోత్సవం చేయడానికి కావలసిన వసతులు అక్కడ వున్నాయి కాబట్టి అక్కడ ప్రారంభం చేయడానికి ప్రభుత్వం అనుమతినిస్తుందా?

శ్రీ ఎన్. కిష్టప్ప : అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంద్రసేనా రెడ్డిగారు అడుగుతూ డిప్లమా కోర్సుల గురించి అడిగారు. వెటర్నరీ కౌన్సిల్ నిబంధనల ప్రకారం ఇప్పుడున్న వసతులు సరిపోతాయని చెప్పారు. ఆ ప్రకారంగా ఇప్పుడున్న వసతులతోనే కార్యక్రమాన్ని నడపడానికి ముందుకు పోతున్నాము. అదే విధంగా జీవన్ రెడ్డిగారు అడిగారు.

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, నా ప్రశ్నకు జవాబు వచ్చిందని మీరు శాటిస్ఫై అయ్యారా? ఇప్పుడు వున్న వసతులను బట్టి సీట్లు ఇ పెంచుతారా అని అడుగుతున్నాను.

శ్రీ ఎన్. కిష్టప్ప : అదనపు సీట్లు పెంచే అవకాశం లేదు. ఎందుకంటే, ఐ.సి.ఎ.ఆర్. పర్మిషన్ తీసుకోవాలి. ఐ.సి.ఎ.ఆర్. పర్మిషన్ ప్రకారం వున్న సీట్లను భర్తీ చేసుకుంటున్నాము. అదనంగా సీట్లను పెంచే అవకాశం వుంటే, ఐ.సి.ఎ.ఆర్. పర్మిషన్ తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.
ఉ.9.30

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, వెటర్నరీ కాలేజీల్లో అన్ని ఫెసిలిటీలు ఉన్నాయి. ఉన్న సీట్లను పెంచడానికి అవకాశం ఉంది. ఫైనాన్షియల్ బర్డెన్ ఏమీ లేదు కాబట్టి సీట్లు పెంచాలని లోరుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారు స్పందించాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Mr. Chief Minister, would you like to say anything in this regard?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు :- ప్రస్తుతమున్న నార్మ్స్ ప్రకారంగా వెటర్నరీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ తీసుకోవాలి. మేము వారికి వ్రాస్తాము. ఏమాత్రం అవకాశం ఉన్నా తప్పకుండా సీట్లు పెంచడానకి ప్రయత్నం చేస్తాము.

MADAM SPEAKER: Question Nos. 94 (89) and 96 (810) are postponed at the request of the Members.

## చలన చిత్ర రంగ అభివృద్ధికై ప్రోత్సాహకాలు

ప్రశ్న నెం. 97 (504)

సర్వశ్రీ చల్లా రామకృష్ణారెడ్డి (కోయిలకుంట్ల), ఎ.వి. సూర్యనారాయణరాజు (రాజోలు), గద్దె బాబూరావు (చీపురుపల్లి), శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), కె. కోటేశ్వరరావు (మధిర) : గౌరవనీయులైన హోం, సినిమాటోగ్రాఫీ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

( అ ) రాష్ట్రంలోని సినిమా పరిశ్రమను అభివృద్ధి చేయడం కోసం ఏమైనా ప్రోత్సాహకాలను ఇస్తున్నారా ?
( ఆ ) అయితే, ఇచ్చిన ప్రోత్సాహకాల స్వభావం ఏమిటి ?

**హోం, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి ( శ్రీ టి. దేవేందర్‌గౌడ్ )**

( అ ) అవునండి
( ఆ ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫిల్మ్, టి.వి థియేటర్ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు ద్వారా ఈ క్రింది ప్రోత్సాహకాలను కల్పించడంజరుగుతున్నది.

1. వినోదపు పన్ను రాయితీ.
2. తక్కువ బడ్జెటుతో తీసిన మంచి సినిమాలకు రూ. 10.00 లక్షల నగదు సబ్సిడి.
3. పిల్లల సినిమాలం తీసిన నిర్మాతకు రూ. 5.00 లక్షలు, ప్రింట్లను విడుదల చేసే నిమితం లేబొరెటరీ కి రూ. 5.00 లక్షల నగదు సబ్సిడి.
4. యూనిట్లను నెలకొల్పేందుకు మౌలిక సదుపాయాల యూనిటు ఔత్సాహికులకు ఆర్థిక సహాయాన్ని రాయితీపరమైన వడ్డీ రేట్లకు సమకూర్చడం జరుగుతున్నది.
5. జూబ్లీహిల్సు వద్ద, సిని పరిశ్రమ కార్మికులకు, హడ్కో సహాయంతో రాయితీ రేట్లకు గృహ నిర్మాణ సౌకర్యాలను కల్పించడం జరుగుతున్నది.

**శ్రీ గద్దె బాబూరావు :-** అధ్యక్షా, చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందాలంటే సినిమా థియేటర్లతో లింక్ ఉంది. థియేటర్లు బాగుంటేనే తప్ప, మీరిచ్చే రాయితీతో చిత్ర పరిశ్రమ అభివృద్ధి చెందదు. ఈ చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిన తరువాత ప్రొడక్షన్ తగ్గిందన్న మాట వాస్తవమా? కాదా ? చిన్న పిల్లల సినిమాలు తీసిన నిర్మాతకు రూ. 5.00 లక్షల రాయితీ ఇస్తున్నాము. అలాగే, హెల్త్ ఎడ్యుకేషన్ గురించి, 'ఎయిడ్స్ ' మరియు 'సెక్స్ ఎడ్యుకేషన్ ' ఇతివృత్తంగా తీసే సినిమాలకు మీరేమైనా రాయితీలు ఇస్తారా ? ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు కొంత వరకు దుర్వినియోగమౌతున్నాయని ఆ అసోసియేషన్ అధ్యక్షులు ముఖ్యమంత్రిగార్కి స్వయంగా చెప్పడం జరిగింది. ఈ విషయమై ఏదైనా కమిటీ వేసి విచారణ జరిపించారా ? లేక త్వరలో జరిపిస్తారా ? ప్రభుత్వ స్థలాల్లో షూటింగ్స్ ఏర్పాటు చేసుకోడానికి ఇబ్బందులు ఉన్నాయని పత్రికల ద్వారా చెప్పారు. ఇబ్బందులను తొలగించి, ఇందుకు వీలు కల్పిస్తారా ? విడియో, కేబుల్ టి.వి.లు రావడం వల్ల రాష్ట్రములో 24% థియేటర్లను మూసేశారు. థియేటర్ల యాజమాన్యం చాలా ఇబ్బందుల్లో ఉంది. ఆఖరి క్లాసు రేటు గత 8 సంవత్సరాల నుంచి అట్లాగే ఉంది. థియేటర్ల అభివృద్ధి కోసం మీం కృషి చేస్తారా ? తెలియజేయండి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ :- చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిన తరువాత ప్రొడక్షన్ తగ్గిందన్న మాట గౌరవ సభ్యులు చెప్పారు. అటువంటిది ఏమీ లేదు. కేబుల్ టి.వి. లు పోటి రావడం వల్లనూ, ఇతర కార్యక్రమాల వల్లనూ సినీ పరిశ్రమలో సమస్యలు వచ్చిన మాట వాస్తవమే. చిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కి వచ్చిన తరువాత ప్రొడక్షన్ తగ్గిందన్న మాట మాత్రం వాస్తవం కాదని తెలియజేస్తున్నాను. కొన్ని కన్‌సెషన్స్ విషయమై అడిగారు. 14% నుండి 12% లో బడ్జెటు సినిమాలకు ఎంటర్‌టేన్‌మెంట్ ట్యాక్స్ తగ్గించడం జరిగింది. థియేటర్స్ ఓనర్లు ట్యాక్స్ ఫ్రీ మెయింటెనెన్స్ 50 పైసల నుండి రూపాయికి పెంచామని తెలియజేస్తున్నాను. ఇక్కడ షూటింగ్స్ చేరానకి కొన్ని రాయితీలు ఇచ్చాము. బయట తీసిన చిత్రాలకు కూడా 30% ప్రింటు రాయితీ వర్తించే విధంగా ఇవ్వడం జరిగిందని తెలియజేస్తున్నాను. థియేటర్ల యాజమాన్యంకి సంబంధించినంతవరకు వారు ఒక రిప్రజంటేషన్ ఇవ్వడం జరిగింది. దానిని పరిశీలిస్తాము.

# గౌతమి, వశిష్ఠ నదుల గట్టులను పటిష్ఠం చేయుట

ప్రశ్న నెం. 98 (732–జడ్.)

సర్వశ్రీ బి. సత్యానందరావు (కొత్తపేట), టి. త్రిమూర్తులు (రామచంద్రాపురం), శీతంశెట్టి వెంకటేశ్వరరావు : గౌరవనీయులైన భారీ, మధ్యతరహా, సాగునీటి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ?

(ఎ) ప్రభుత్వం, 1986 వరద గుర్తు మట్టానికి పైబడి గౌతమినది, వశిష్ఠనదికి ఇరువైపులా నది గట్టులను పటిష్టపరిచిందా ?

(బి) సందరపల్లి, నార్కెడిమిల్లిలల నది గట్టులు గండ్లకు గురవుతున్నాయనే విషయం ంప్రభుత్వం దృష్టికి వచ్చిందా ?

(సి) అయితే, దానిని నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి ?

**భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ ఎం.వెంకటేశ్వరరావు)**

(ఎ) లేదండి.

(బి) అవునండి.

(సి) సుందరపల్లి గ్రామ సరిహద్దులలోని గౌతమి ఎడమగట్టును 1995 వరద స్థాయి ప్రమాణాలకు పునరుద్ధరించడానికై, 2000, మే లో రూ.41.21 లక్షల ఖర్చుతో ఆ గ్రామం సమీ పంలో 40.600 కి.మీ. వద్ద గ్రోయన్‌ను నిర్మించడమైంది. నార్కెడిమిల్లి గ్రామ సరిహద్దులలోని వరద గట్టుత సహా, వశిష్ట ఎడమ వరద గట్టులో 3,600 కి.మీ. నుండి 25.00 కి.మీ. వరకు పపునరుద్ధరణ పనులను, రూ.22.25 లక్షల అంచనా ఖర్చుతో ఎ.పిహెచ్.ఎం., ఇ.సి.ఆర్.పి. క్రింద చేపట్టాలని ప్రతిపాదించడమయింది. ఇందుకోసం, ఏజన్సీలను నిర్ణయించడమయింది. ఈ పనులను ప్రస్తుత వరదల కాలం తర్వాత చేపట్టడమౌతుంది.

శ్రీ బి. సత్యానందరావు :– అధ్యక్షా, వశిష్ట నది లెఫ్ట్ బ్యాంక్‌కి, గౌతమీ నది రైట్ బ్యాంక్‌కి రెంటి మధ్యలో నా నియోజకవర్గం 'కొత్తపేట' ఉంది. ఏటి గట్టులు బలహీనంగా ఉండడం వల్ల, వరదల సమయంలో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. వశిష్ట లెఫ్ట్ బ్యాంక్ క్రింద వచ్చే రాజవరం, వసంతవాడ, కట్టుంగ, నార్కెడిమిల్లి, అంకంపాడు గ్రామాలు, గౌతమి రైట్ బ్యాంక్ క్రింద పేరవరం, మద్దివర్రు, పించేరు, ఆత్రేయపురం వంటి అనేక గ్రామాలు వరదలొచ్చినప్పుడు కొట్టుకుపోయే ప్రమాదకర పరిస్థితులు అక్కడ ఉన్నాయని తెలియజేస్తున్నాను. నది గట్టులు పటిష్టపరచడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకొంటోందా ? వరదల సమయంలో ఏటి గట్లు ఏవైతే బలహీనంగా ఉన్నాయో, వాటిని తాత్కాలికంగా మరమ్మత్తులు చేస్తున్నారే తప్ప, పూర్తి స్థాయిలో మెయింటెనెన్స్ సక్రమంగా చేయడం లేదు. వర్షాలవల్ల గండ్లు పడ్డ వాటి మరమ్మత్తుల నిమిత్తం ప్రభుత్వం ఏదైనా చర్యలు తేసుకొంటోందా ?

ఉ.9.40

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు:– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పినట్లు 1986 వ సంవత్సరంలో బ్యాంక్స్ వద్ద సుమారు 37 లక్షల క్యూసెక్స్ మాగ్జిమమ్ డిస్చార్జ్ చేయడం జరిగింది. దానిని దృష్టిలో పెట్టుకుని కాటన్ బ్యారేజ్ పై అఖండ గోదావరి పైనున్నటువంటి బ్యాంక్స్‌ను, 1986 లెవల్ వరకు తీసుకు రావడం జరిగింది. తరువాత, మాగ్జిమమ్ డిస్చార్జ్ 1953లో బ్యారేజి

కింద సుమారు 30 లక్షల క్యూసెక్కు. అయినా గౌరవ సభ్యులు చెప్పినట్లు ఇంకా ఎక్కడెక్కడ వల్నరబుల్ పాయింట్స్ ఉన్నాయో గుర్తించి, వాటి డీటెయిల్స్ అన్నిటినీ సర్వే చేసి మేము తెప్పించుకున్నాము. ఆ ప్యాచెస్ నన్నిటినీ సరి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు చెప్పినట్లు 1953 నుంచి 1986 స్థాయి వరకు ' అప్ టు సీ ' వరకు కట్టలను పెంచడానికి ఒక అంచనాను తయారు చేసి, సుమారు రూ. 64 కోట్లతో ఎస్టిమేషను తయారు చేసి, సెంట్రల్ గవర్నమెంటుకు గానీ, లేక ఫండింగు ఏజన్సీలకు గాని పంపే ప్రయత్నం జరుగుతోంది.

MADAM SPEAKER: Question No. 99 (483) is postponed at the request of the Member.

## చిత్తూరు జిల్లాలో బాహుదా నదిపై ఆనకట్ట నిర్మాణం

ప్రశ్న నెంబర్ః100 (182)

సర్వశ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి (వాయల్పాడు), డి.శివరామ్ (కందుకూరు), పి.రఘునాథ రెడ్డి (నల్లమడ), ఎన్. ఆంజనేయులు (ఎల్లారెడ్డి) ః దయచేసి చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రిగారు ఈ క్రింది సమాచారం చెపుతారాః

ఎ) చిత్తూరు జిల్లా కలిగిరి మండలంలోని మెదికుర్తి క్రింద వున్న బహుదా నదిపై డ్యాం నిర్మాణం చేపట్టే ప్రతిపాదన ఏదైనా వుందా?

బి) ఆర్.ఐ.డి.ఎఫ్.- 5 క్రింద ఆ పథకానికి నిధులు ఇవ్వడానికి నా బార్డు నుండి ఆర్థిక సహాయం కోసం ఏదైనా ప్రతిపాదనను ప్రభుత్వానికి పంపారా?

సి) అయితే, ఆ పనులను ప్రభుత్వం ఎప్పటి లోపల చేపడుతుంది?

**చిన్న తరహా సాగునీటి శాఖ మంత్రి (శ్రీ కె.ఇ.ప్రభాకర్) ః-**

ఎ. అవునండీ.

బి. ఆర్.ఐ.డి.ఎఫ్.-5 క్రింద ఆ పథకానికి నిధులు ఇవ్వడానికి నాబార్డు అంగీకరించింది.

సి. ఆ పనిని 2000-2001లో ప్రారంభించడమవుతున్నది. ఆ పనిని ప్రారంభించిన తేదీనుండి 18 నెలలలోగా పూర్తి చేయడమవుతుంది.

SRI N. KIRANKUMAR REDDY: Madam Speaker, this project has been sanctioned by NABARD on 20th December, 1999. 8 months have already elapsed and we don't yet know the stage of this project. In the answer given by the Hon'ble Minister, it is said that after starting the works, within 18 months, the project will be completed. I would like to know, through you Madam Speaker, as to when the works are going to be initiated because nearly in three mandals i.e. Kaligiri, Kammavari Pally and Kalakada which are drought affected mandals, nearly 1800 hectares of kariff and 900 hectares of rabi

crops are going to be cultivated under this project. Therefore, let the Hon'ble Minister categorically state as to when the works are going to be initiated.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః– మేడం స్పీకర్, ఈ ప్రాజెక్టుకు జి.ఓ.ఎం.ఎస్. నెం. 49 ప్రకారం అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ 29.3.2000 నాడు వచ్చింది. తొందరలోనే పూర్తి చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. సాంకేతిక పరమైన అనుమతి రావలసి వుంది. అది వచ్చిన వెంటనే పని ప్రారంభించడం జరుగుతుంది. 18 నెలల్లో దీనిని పూర్తి చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

SRI N. KIRAN KUMAR REDDY: Madam Speaker, this project has been sanctioned by NABARD on 20th December, 1999. Already 8 months have elapsed. My simple question is that when the works are going to be started? ఇన్వెస్టిగేషన్ అయిపోయిందా? లేకపోతే ఫైనల్ ఇన్వెస్టిగేషన్ జరపాలా? నెలా, రెండు నెలలా? ఎప్పటిలోగా మొదలు పెడతారో ఖచ్చితంగా చెప్పాలి.

శ్రీ కె.ఇ.ప్రభాకర్ః– గౌరవ సభ్యులకు తెలియజేసేదేమంటే, ఇది రూ. 12 కోట్ల 24 లక్షలతో మొదట శాంక్షను అయింది. నాబార్డ్ ఇచ్చిన గైడ్‌లైన్స్ ప్రకారం రూ.50 లక్షలు తగ్గించాలని చెప్పడం జరిగింది. దాని ప్రకారం అనవసర ఖర్చులు తగ్గించి, జీపులు, షెడ్స్ వంటి వాటికి 50 లక్షల రూపాయలకు తగ్గించాము. 29.3.2000 తేదీన దీనికి అడ్మినిస్ట్రేటివ్ అప్రూవల్ అయింది. పనిని ప్రారంభించిన 18 నెలల్లో పూర్తి చేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. సాంకేతిక పరమైన అనుమతి వచ్చిన తరువాతనే దీనిని ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. తొందరలోనే అనుమతి వస్తుందని తెలియజేస్తున్నాను.

## నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానము ( అనుబంధము – 1)

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డిః– అధ్యక్షా, ఇప్పుడు బి.ఎ.సి. పేపర్లు మన ముందు వున్నాయి. ఇందులో ఒక చిన్న క్లారిఫికేషనును నేను తమ నుండి కోరుతున్నాను. ఇందులో మనం 11 వ తారీకున హాలిడేగా తీసుకున్నాము. అయితే వినాయక నిమజ్జనం మనం 11 వ తారీకున అనుకున్నాము. అయితే ఈ రోజు లేటెస్ట్ సమాచారం ప్రకారం, వినాయక నిమజ్జనం 12 వ తారీకున ఔతుందని వుంది. కనుక మనం కూడా హాలిడేని 11 వ తారీకుకు బదులు, 12వ తారీకున పెట్టుకుంటే బాగుంటుందని మనవి. 11 వ తారీకున వర్కింగ్‌డే గా పెట్టండి.

శ్రీ వై. రామకృష్ణుడుః– 12న హాలిడే యివ్వవచ్చు. అయితే 11 వ తేదీన వర్కింగ్‌డేగా పెట్టుకోవాల్సి వుంటుంది.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్ః– ముందుగా మనం వినాయక నిమజ్జనం 11 వ తేదీన అనుకున్నాము. అందువల్ల దానిని ఇప్పుడు వారన్న విధంగా 12 వ తేదీకి ఇచ్చి, 11వ తేదీన వర్కింగ్ డే గా పెట్టుకోవచ్చు.

డా.ఎం .వి.మైసురా రెడ్డి (కమలాపురం) ః అధ్యక్షా, మీరు యిచ్చిన బిజినెస్ ప్రకారం, సన్డేలలో కూడా బిజినెస్ వుంది.

మేడమ్ స్పీకర్ః– బి.ఎ.సి.లో దానిని డిసైడ్ చేశారు.

డా. ఎం.వి. మైసూరారెడ్డిః– బి.ఎ.సి.లో డిసైడ్ చేసినా సన్డేలు హాజరు కావాలంటే కష్టమండీ. కావాలంటే ఎక్స్టెండ్ చేసుకోవచ్చు.

మేడమ్ స్పీకర్ః– మైసురా రెడ్డిగారూ, అన్నీ ఆలోచించి చేశారు. దివాకర రెడ్డిగారు కూడా అప్పుడు అక్కడ వున్నారు. ఆయనకు తెలుసు ఈ విషయాలు.

శ్రీ జె.సి. దివాకర రెడ్డిః–(తాడిపత్రి) మేడం, మీరు ప్రస్తావన తెచ్చారు. నేను ఆనాడు ముసలమ్మ, కోడి, కుంపటి కథ చెప్పాను. సైలెంటుగా కూర్చుంటే ఒప్పుకున్నట్లవుతుందా?

శ్రీ వై. రామకృష్ణుడుః–వారు ఒప్పుకోవడం జరిగింది. అదేవిధంగా , వారు బయట నాకు ఒక సజెషను కూడా యిచ్చారు. అవసరం అయితే సన్డేలు పెట్టుకోండి, 17 వరకూ అడిషనల్‌గా పెట్టుకోమని కూడా అన్నారు. బి.ఎ.సి. డెసిషన్‌ను మనం క్వశ్చన్ చేయడం మంచిది కాదు.

శ్రీ జె.సి.దివాకర రెడ్డిః– మేము అబ్జెక్ట్ చేశాము. మీరు ఇన్‌సిస్ట్ చేశారు. అంటే మేము ఒప్పుకున్నామని కాదే. రాబోయే రోజులలో దీనిని సంప్రదాయంగా కానీయకండి.

మేడమ్ స్పీకర్ః– రాబోయే రోజుల గురించి మనం తరువాత మాట్లాడదాము.

## జీరో అవర్

శ్రీ ధర్మాన ప్రసాదరావు(నర్సన్నపేట)ః అధ్యక్షా, నేను ప్రస్తావించే విషయం ట్రాన్స్‌పోర్టు మంత్రిగారికి సంబంధించింది. సుమారు 2 లక్షల మంది ఆటోలు, జీపులు, టెంపోలు, కార్లు నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారు. వారి మీద వారి కుటుంబాలు ఆధారపడి వున్నాయి. నిరుద్యోగులైన యువకులు ఈ విధంగా డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. అందులో హరిజన, గిరిజన, బలహీన వర్గాలకు సంబంధించిన వారు, మైనారిటీ వర్గాలకు సంబంధించిన వారూ ఉన్నారు. వారంతా కొద్దోగొప్పో సేవింగ్స్ చేసుకుని, ప్రభుత్వం వద్ద నుంచి రకరకాల సంస్థల ద్వారా, అంటే ఎస్.టి, ఎస్.సి, మైనారిటీ సంస్థల ద్వారా, బి.సి కార్పొరేషన్ ద్వారా, ఐ.టి.డి.ఎ.ల ద్వారా, స్వయం ఉపాధి పథకం క్రింద రుణాలను పొందుతున్నారు. గతంలో సబ్సిడీలను ఎంకరేజ్ చేసేవారు. అయితే దురదృష్టవశాత్తు 6 మాసాల నుంచి, ఈ రెండు లక్షల కుటుంబాల వారు అప్పులు తీసుకున్న సంస్థలకు అప్పులు తీర్చలేక పోతున్నారు. ఆ కుటుంబాల వారు ఒక పూట కూడా భోజనం చేయలేని పరిస్థితిలో వున్నారు.

ట్రాన్స్‌పోర్ట్ మంత్రి గారి ఆదేశం మేరకు, ఉక్కు పాదం పెట్టి ఈ రెండు లక్షల కుటుంబాల వారిని అణచివేయాలని, ట్రాన్స్ పోర్ట్ అధికారులు పోలీసు డిపార్టుమెంటు వారికి చెప్పడం జరిగింది.

ఉ.9.50

ఆటో నడుపుతున్న డ్రైవర్‌లను దాని మీద ఆధారపడినటువంటి కార్మికులను అణిచివేస్తున్నారు. ఆ వెహికల్సును ఎక్కడ కూడా తిప్పుకొనేటటువంటి పరిస్థితి లేదు. ఈ హౌస్‌లో ఉన్న శాసన సభ్యులందరికి తెలుసు. ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల నుంచి భారీ మొత్తంలో నిధులు వసూలు చేస్తున్నటువంటి అధికారులకు అవార్డులు, రివార్డులు, సన్మానాలు , ఈ రాష్ట్ర ప్రభుత్వం, ఈ కార్మికులు సంఘటితంగా లేకపోవడంవలన వారి కుటుంబాలను తొక్కివేస్తున్నారు. ఈ కార్మికులు మీకు కాని లీడర్ ఆఫ్ ది హౌస్‌కు కాని చెప్పుకొనేటటువంటి పరిస్థితి లేదు. వీరి గురించి పట్టించుకొనే అధికారం శాసన సభ్యులకు లేదు, ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న అధినేతకు చెప్పేటటువంటి పరిస్థితి లేదు. ఇది అన్యాయమని అందరూ భావిస్తున్నా అణిచివేసే చర్యలు జరుగుతున్నాయి. పోలీసులు ఆపుచేసి ఇష్టానుసారంగా పెనాల్టీస్ రాస్తున్నారు. ట్రాన్సుపోర్టు అధికారులు , పెద్ద ,పెద్ద నేరాలు చేసిన వారికి కోర్టులు కూడా విధించని పెనాల్టీస్ వీరు విధిస్తున్నారు. ఒక ఆటో నడుపుకొనే వాడికి 10 వేల రూపాయలు పెనాల్టీ వేస్తే అతను ఎన్ని నెలలు కష్టపడి సంపాదిస్తే ప్రభుత్వానికి ఆ ఫైను చెల్లించగలడు? యువజనులకు స్వయం ఉపాధి పథకాలు కల్పించే ఈ ప్రభుత్వం వెహికల్సు తిప్పుకొనే వారి పని తాలూకు శక్తిని దోచుకొంటుంది. ఇది మంచి పద్ధతి కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన చట్టాలను యధాతథంగా అన్నీ వర్గాల మీద అమలు చేయండి. ఈ నాడు రాష్ట్రంలో అందరు ధనవంతులు ఇష్టానుసారంగా దోచుకొనే పరిస్థితులు ఉన్నా అధికారులు కాని మంత్రులు కాని స్పందించడం లేదు. వీరి ప్రయోజనాలను రక్షించడానికి ఎవరు ప్రయత్నం చేయడం లేదు. ఈ ప్రభుత్వం కేవలం ఇలాంటి వారి మీదనే భారీ మొత్తాలను వసూలు చేయాలనే ప్రయత్నం చేస్తున్నది. 2 లక్షల కుటుంబాలకు సంబంధించిన విషయం కాబట్టి మంత్రిగారు జీరో అవర్‌లో సమాధానం చెప్పమని కోరడం లేదు. వీరు సమాజంలో దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఈ వెహికల్సు తిప్పుకొని బ్రతుకుతున్న వీరి జీవనం గురించి ప్రభుత్వం వారు ఆలోచన చేయండి.,కేవలం వీరి రక్తాన్ని పీల్చడానికి ప్రయత్నం చేయకండి. వీరి నుంచి పెద్ద మొత్తంలో వసూలు చేసినటువంటి డబ్బుతోనే ఈ ప్రభుత్వ నడపాలి, పెద్దలకు అవసరమైనటువంటి సౌకర్యాలు కల్పన చేయాలనే ఆలోచన విరమించుకోండి. ఈ సమాజంలో బ్రతుకుతున్న బలహీన వర్గాలు, మైనారిటీస్, షెడ్యూలు తెగలు, తరగతుల వారికి అందరితో సరిసమానంగా గౌరవంగా బ్రతికేదానికి వీలు కల్పించండి. డెమోక్రటిక్ సిష్టమ్‌లో ఉక్కు పాదాలతో అణచివేసేటటువంటి ఆలోచన ప్రభుత్వానికి ఉండకూడదు. ఈ సందర్భంగా మంత్రిగారు ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో ఈ వర్గాలను ఉక్కుపాదంతో అణిచివేయండి అని చెప్పిన మాట నేను విన్నాను, దానిని మేము ఖండిస్తున్నాము. ఈ రెండు లక్షల కుటుంబాలు చేస్తున్నటువంటి ఆందోళనను, వాళ్ల పరిస్థితులను సానుభూతితో ప్రభుత్వ వారు బాధ్యతగా గుర్తించాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి వి మోహన్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోటు చేసుకొన్నాను.

శ్రీ కె హరిబాబు: అధ్యక్షా, గుంటూరు , ప్రకాశం జిల్లాలో వ్యవసాయానికి పనికి వచ్చే విధంగా నీటిని అందించడానికి రెండు ప్రధాన కాలవలు ఉన్నాయి.ప్రకాశం బ్యారేజ్ దగ్గర పారేటటువంటి కొమ్మమూరు కాలువ, నాగార్జునసాగర్ కుడి కాలువ , ఈ రెండు కాలువలు గుంటూరు , ప్రకాశం జిల్లాలో ని వ్యవసాయ భూములకు నీరు అందిస్తున్నాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కొమ్మమూరు కాలవకు అనేక చోట్ల గండ్లు పడ్డాయి. అదే విధంగా నాగార్జునసాగర్ కుడికాలవ 79/1 కిలోమీటరు వద్ద అండర్ టన్నల్ ధ్వంసం అయిపోయింది. వీటికి రిపేరు చేయకపోయినట్లయితే ఈ రెండు జిల్లాల్లో

ఉన్నటువంటి దాదాపుగా 3 1/2 ఎకరాలకు నీరు అందించే అవకాశం లేదు. కొమ్మమూరు కాలవ గండ్లు కనుక పూడ్చనట్లయితే ఈ సంవత్సరం పంటవేసుకొనే దానికి అవకాశం లేదు. నేను నిన్న ప్రకాశం జిల్లాలో పర్యటించినప్పుడు కొన్ని విషయాలు నా దృష్టికి రావడం జరిగింది. 1997లో వచ్చిన తుఫాను సందర్భంగా గండ్లు పూడ్చినటువంటి కాంట్రాక్టర్లకు ఇప్పటివరకు బిల్లులు చెల్లించలేదు. ఆ బిల్లులు చెల్లించక పోయినట్లయితే ఈ గండ్లు పూడ్చే కార్యక్రమానికి మేము ముందుకు వచ్చే అవకాశం లేదని వారు చెప్పడం జరిగింది. కొత్తగా పడినటువంటి గండ్లు పూడ్చే దానికి ప్రభుత్వం చర్యలు తీసుకోకపోయినట్లయితే ఎంతో నష్టం జరుగుతుంది. ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వారు వెంటనే చర్యలు తీసుకోవాలి. నీరు లేకపోవడంవలన, వరదవల్ల మిగిలి పోయిన నారు మళ్లలో నాటువేసుకొనే దానికి లేక నారు పీక్కొనే దానికి తడిలేని పరిస్థితులు ఈ రెండు జిల్లాల్లో ఉన్నాయి. అట్లాగే అండర్ టన్నల్ రిపేరు చేయకపోయినట్లయితే రైతులు నష్టపోతారు. ఈ ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని వ్యవసాయదారులను ఆదుకొనడానికి కాంట్రాక్టర్ల డబ్బుల చెల్లించి వెంటనే గండ్లకు మరమత్తులు చేయించాలని నేను ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎం వెంకటేశ్వరరావు: అధ్యక్షా, గౌర వ సభ్యులు చెప్పినటువంటి విషయాన్ని నోటు చేసుకోవడం జరిగింది. ఇప్పటికే కార్యక్రమాలు రిస్టోర్ చేయడం జరిగింది . ఆ విధంగా చర్య తీసుకోవడం జరుగుతోంది.

جناب سید سجاد- محترمہ اسپیکر صاحبہ 23 اور 24 اگسٹ کو رات میں بارش ہوئی ہے اس کی وجہ سے شہر حیدر آباد میں تباہ کاریاں ہوئی ہیں اس سے حکومت بھی واقف ہے- رسول پورہ جو سکندر آباد کے حلقہ میں آتا ہے وہاں پر 3000 لوگوں کو پینے کا پانی نہیں مل رہا ہے- ان کے مکانات ابھی بھی پانی میں ڈوبے ہوئے ہیں- وہاں کے تین ہزار لوگ کاروبار نہیں کرنے کی وجہ سے کافی پریشان ہیں- وہاں پر بلدیہ کی جانب سے کوئی کام نہیں ہو رہا ہے- حیدر آباد کلکٹر کی جانب سے وہاں کے لوگوں کو ایک کیلو چاول بھی نہیں جاری کیا جا رہا ہے- وہاں پر حکومت کی جانب سے کوئی بھی ریلیف جاری نہیں کی جارہی ہے- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ کلکٹر حیدر آباد کو ہدایت کریں کہ وہاں کہ لوگوں کو ریلیف دی جائے- نارائن گوڑہ اور وارثی گوڑہ کے علاوہ میرے حلقہ ندیم کالونی میں ابھی بھی پانی گھروں کے سامنے ٹھہرا ہوا ہے- لوگ کافی پریشان ہیں وہاں پر کسی قسم کی کوئی حکومت کی جانب سے ان لوگوں کی مدد نہیں کی جارہی ہے- کیوں؟ وہاں پر رہنے والے مائنارٹیز ہونے کی وجہ سے حکومت کوئی ریلیف جاری نہیں کر رہی ہے- کوئی مدد نہیں دے رہی ہے وہاں کے غریب لوگ کاروبار بھی کرنے کے لئے نہیں جا رہے ہیں- میں حکومت سے مطالبہ کرتا ہوں کہ وہ فوری کلکٹر حیدر آباد کو ہدایت جاری کریں تو وہاں پر فوری ریلیف دی جائے- فوری کلکٹر حیدر آباد کو وہاں پر ریلیف جاری کرنے روانہ کریں اور انہیں ہدایت بھی کریں کہ تین ہزار لوگ کافی پریشان ہیں- انہیں فوری ریلیف دی جائے۔

**ఉ.10.00**

**శ్రీ ఎస్. నరసింహయ్య:** అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం 1970లో రంగారెడ్డి జిల్లాలోని మామిడిపల్లిలో లార్జ్‌స్కేల్‌లో గొర్రెలు, మేకలు పెంపకానికి సంబంధించి ఒక బ్రీడింగ్ సెంటర్‌ను ఏర్పాటుచేయటం జరిగింది. 6,265 ఎకరాలలో నెలకొల్పిన ఈ క్షేత్రం ద్వారా గొర్రెలలో మేలురకం జాతిని ఉత్పత్తిచేయటమే కాకుండా అనేక మందికి ట్రెయినింగ్ ఇవ్వడం కూడా జరిగింది. ఈ ప్రభుత్వం ఏప్రిల్ నెలలో ఒక మెమో ఇష్యూ చేయటం ద్వారా ఈ స్థలాన్ని హార్డ్‌వేర్ పార్క్‌కు కేటాయించటం జరిగింది. వెనుకబడ్డ కులాల్లో మెజారిటీ వర్గాలు గొర్రెల పెంపకందార్లే. ఇప్పటికే ప్రభుత్వం గొర్రెలకు సంబంధించిన 200 పైచిలుకు వెటర్నరీ సెంటర్స్ ఎత్తివేసింది. రూ.8 కోట్లు గొర్రెల అభివృద్ధికి ఖర్చుచేస్తామని ఒక ప్రక్క చెబుతూ ఉన్న క్షేత్రాన్ని ఊడపీకే దుర్మార్గం మరొకవైపు చేస్తున్నారు. దయచేసి ఈ క్షేత్రాన్ని కాపాడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ ఎస్. క్రిష్టప్ప:** నోట్ చేసుకున్నాను, పరిశీలిస్తాను.

**శ్రీ బి. పార్థసారథిరెడ్డి: (పాణ్యం)** అధ్యక్షా, రేషన్ కార్డ్స్ విషయంలో జన్మభూమిలో గ్రామసభల్లో చాలామంది ప్రజలు అడగుతున్నారు. ముఖ్యంగా పేద ప్రజలు ఈ రేషన్ కార్డ్స్ లేక చాలా ఇబ్బందులుపడుతున్నారు. రేషన్ డీలర్స్ ఒక్కొక్క గ్రామంలో 100 నుండి 200 వరకు ఈ రేషన్ కార్డ్స్ సృష్టించుకుని దాని మీద లాభార్జనచేస్తున్నారు. కనుక మంత్రివర్యులు తగుచర్యలు తీసుకుని పేదవారికి రేషన్ కార్డ్స్ ఇవ్వాలని కోరుతున్నాను. అలాగే ప్రభుత్వం ఇస్తున్న వృద్ధాప్యపు పింఛన్ల విషయాన్ని పరిశీలిస్తే చనిపోయినవారి పేరు మీద కూడా పింఛను డ్రా చేసుకునిపోతున్న సందర్భాలూ చాలా ఉన్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి చనిపోయినవారి పేర్లు తీసివేసి ఎవరైతే వృద్ధాప్యపు పింఛనుకు లేదా వితంతువు పింఛనుకు అర్హులో వారికి మాత్రమే అందచేయాలని కోరుతున్నాను.

నకిలీ విత్తనాలు, ఫెర్టిలైజర్స్, పెస్టిసైడ్స్‌వల్ల రైతులు చాలా నష్టపోతున్నారు. బహిరంగ మార్కెట్‌లోనే నకిలి విత్తనాలు, నకిలి మందులు అమ్ముతున్న సంఘటనలు ఉన్నాయి. ఈ విషయంలో మంత్రివర్యులు సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాను.

**శ్రీ పి. అశోక గజపతిరాజు:** అధ్యక్షా, గౌరవసభ్యులు కొన్ని సమస్యలు లేవనెత్తారు. అవన్నీ నోట్ చేసుకోవటం జరిగింది. త్వరలోనే పరిశీలించటానికి ప్రయత్నిస్తాను.

**శ్రీ కె. అచ్చంనాయుడు:(హరిశ్చంద్రాపురం)** అధ్యక్షా, ఇది ఆర్ అండ్ బి మరియు పంచాయతీరాజ్ మంత్రివర్యులకు సంబంధించినది. గత రెండు రోజులు శాసనసభకు శెలవు ఉన్నందువల్ల నేను శ్రీకాకుళం జిల్లాకు వెళ్లాను. గత కొన్ని రోజులుగా కురిసిన భారీవర్షాలవల్ల జిల్లాలోని జాతీయ రహదారి, ఆర్ అండ్ బికి సంబంధించిన రోడ్లు, అదేవిధంగా పంచాయతీ రోడ్లు బాగా దెబ్బతిన్నాయి. ప్రజలందరూ రవాణా విషయంలో చాలా ఇబ్బందులుపడుతున్నారు. వెంటనే నిధులు మంజూరుచేసి అధికారులకు ఆదేశాలు ఇచ్చి జిల్లాలో ఉన్న జాతీయ రహదారి, ఆర్ అండ్ బి మరియు పంచాయితీ రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను.

**శ్రీ ఆర్. విజయరామారావు:** రోడ్ల పరిస్థితిగురించి గౌరవసభ్యులు చెప్పిన విషయం నేను వ్రాసుకున్నాను. దీనిపై తగిన చర్య వెంటనే తీసుకుంటామని వారికి తెలియచేస్తున్నాను.

MADAM SPEAKER: The Paper included in the agenda is deemed to have been placed

## సభాసమక్షంలో పెట్టిన పత్రము

"A copy of the Report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 31st August, 2000."

## ప్రభుత్వ తీర్మానము

### ప్రభుత్వ సెక్యూరిటీలు మరియు తదితర అంశాలను క్రమబద్ధీకరించే అధికారం పార్లమెంటు కలిగి ఉండాలని

**SRI Y.RAMAKRISHNUDU :** Madam Speaker,

with your permission, I beg to move:

"Whereas, the A.P.State Legislative Assembly considers that it is desirable to have uniform Law throughout India for the regulation of Public Debt of the States and for all matters connected therewith or ancillary and incidental thereto;

And whereas, the subject matter of such a Law is relatable mainly to the matter enumerated in Entry 43 in List II in the Seventh Schedule to the Constitution of India.

And whereas, Parliament has no power to make such a Law for the State with respect to the matter enumerated in Entry 43 in List II aforesaid except as provided in Article 249 and 250 of the Constitution of India.

And whereas, the Public Debt Act, 1944 is applicable for marketable loans raised by Reserve Bank of India on behalf of both the Union and the State Governments.

And whereas, it is felt desirable to repeal the Public Debt Act, 1944 and replace the same with a new Legislation viz., 'Government Securities Act' in order to enable the Reserve Bank of India to render efficient and improved service to the holders of Government Securities.

Now, therefore, in pursuance of Clause (1) of Article 252, this Assembly hereby resolves that the Parliament be empowered to regulate by law matters relating to Government securities and all other matters connected therewith or ancillary or incidental thereto."

**MADAM SPEAKER:** Resolution moved.

**శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:** వారు ఈరోజు ఈ రిజల్యూషన్ మూవ్‌చేస్తున్నారు. దీని పర్పస్ ఏమిటి? ఇది స్టాట్యుటరీ రిజల్యూషన్ కాదు. ఎందుకు మూవ్‌చేస్తున్నారు? కొంచెం దీనిపై చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: ఇది స్టాట్యుటరీ రిజల్యూషన్. ఎందుచేతనంటే ప్రస్తుతం మనకు పబ్లిక్ డె ట్ స్టేట్ యాక్ట్ ఒకటి ఉంది. దానికి బదులు అన్ని స్టేట్స్‌కు యూనిఫామ్‌గా సెక్యూరిటీస్ యాక్ట్ ఒకటి తీసుకురావాలని గవర్నమెంట్ ఆఫ్ ఇండియావారు ఆలోచిస్తున్నారు. The Union Finance Minister wrote a letter to all the State Legislatures for passing a Resolution by all the State Assemblies or at least 2/3rd of the State Assemblies so that uniform Law can be brought out so as to make it effective throughout the country.

**SRI K.R. SURESH REDDY:** Madam Speaker, if this Resolution is in the interest of the State, we do not have any objection for passing it unanimously. వారు లేచి చదివారు. కాని దీని ఉద్దేశ్యం, దీని వివరాలు, దీన్ని యునానిమస్‌గా పాస్‌చేయటంవల్ల రాష్ట్ర ప్రయోజనాలు ఏవిధంగా కాపాడబడతాయి మొదలగు విషయాలు తెలియచేయాలి. ఈ అంశాలపై సభను కన్విన్స్ చేసే విధంగా మీరు ఒక అరగంట చర్చ జరిపించండి. గవర్నమెంట్ తరపున వివరాలు ఇవ్వండి. Through you Madam Speaker, I would request the Hon'ble Minister to allow a discussion on this because this deals with Public Debt and we know the situation of the Public Debt in our State . The Public Debt has grown from Rs.11,000 crores to Rs.34,000/- crores. Keeping all these factors in view, to convince the Members a discussion is necessary. ఆ తరువాత Congress Legislature Party will have no objection to passing this Resolution unanimously.

**శ్రీ ఎస్. ఇంద్రసేనారెడ్డి:** దీనిపై వారు చిన్న నోట్ ఏదైనా ఇచ్చి డిస్కస్ చేస్తే బాగుంటుంది. సాయంత్రం కూడా సభ జరుగుతుంది కాబట్టి సాయంత్రం ఫస్ట్ అవర్‌లో అరగంట దీనికి కేటాయించి డిస్కస్‌చేయవచ్చు.

**శ్రీ వై. రామకృష్ణుడు:** ఇక్కడి పాయింట్స్ చాలా క్లియర్‌గా ఉన్నాయి. పబ్లిక్ డెట్ ఆఫ్ ది స్టేట్ ఇన్‌సఫిషియంట్‌గా ఉంది. ఈ యాక్ట్ ద్వారా ఇఫెక్టివ్ పబ్లిక్‌గా డెట్ కంట్రోల్ చేయలేము. ఆర్.బి.ఐ. వారు ఇవన్నీ స్టడీ చేసిన తరువాత సెక్యూరిటీస్ యాక్ట్ ఒకటి అన్ని రాష్ట్రాలకు కలిపి తీసుకురావాలని వారు సజస్ట్ చేశారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు ఇది వర్తించే విధంగా చేయమని మనం ప్రపోజ్‌చేస్తున్నాము. This is nothing but a Statutory Resolution. If the Members want to have a discussion on this, we do not have any objection. We can discuss. There is nothing that can go against this Resolution.

**శ్రీ ఎస్. నరసింహయ్య:** అధ్యక్షా, ఈ రిజల్యూషన్‌కు సంబంధించి కనీసం లక్ష్యం ఏమిటనేది చెప్పలేదు. కనీసం నోట్ ఒకటి ఇస్తే ఎందుకోసం ఇది తీసుకువస్తున్నారో అర్థం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేస్తోంది. వీటి పరిణామాలు ముందుగా రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించలేకపోవటం, ముందు జాగ్రత్తచర్యలు తీసుకోలేకపోవటం నిజంగా దురదృష్టకరం. దయచేసి నోట్ ఒకటి ఇవ్వమని చెప్పండి, తరువాత డిస్కస్ చేద్దాము.

ఉ.10.10

శ్రీ వై.రామకృష్ణుడు:- అధ్యక్షా, లాస్ట్ పేరాగ్రాఫ్‌లో దీని లక్ష్యం ఏమిటో చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. అన్ని డీటెయిల్స్ అందులో వున్నాయి. In the last paragraph, it is very clear. Even then if the Members want to discuss, we have no objection. Whenever it is posted, we will be ready with answers.

SRI ASADUDDIN OWAISI: Article 246 categorically says ....

SRI Y. RAMAKRIHNUDU: I will appreciate if he stands and asks questions through mike when the matter is taken up.

SRI K.R.SURESH REDDY: Let the Government give us a Note and then allow us for discussion, so that we will be able to suggest some amendments.

SRI Y. RAMAKRISHNUDU: Because it is the Constitutional obligation, we are empowered to pass Resolution and ask the Government of India. The usual practice is whenever resolution is moved, it should be passed because it is any way related to our debt position.

SRI K.R. SURESH REDDY: We also agree. As suggested by Hon'ble BJP Member, a note may be circulated before passing the resolution.

SRI Y. RAMAKRISHNUDU: I had alredy stated. we have no objection. It is left to the Chair.

SRI K.R. SURESH REDDY: When will it be taken up Madam?

SRI Y. RAMAKRISHNUDU: At any time tomorrow.

MADAM SPEAKER: Tomorrow after 304.

## అర్జీల సమర్పణ

శ్రీ ధర్మాన ప్రసాదరావు :- అధ్యక్షా, 1999వ సంవత్సరం అక్టోబర్ నెలలో శ్రీకాకుళం జిల్లాలో ఒక సైక్లోన్ వచ్చింది. ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి మండలాల్లో విపరీతమైన నష్టం జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వం నష్టపరిహారానికి సంబంధించి కొంతవరకు పేమెంట్స్ చేయడం జరిగింది. ఇందులో విపరీతమైన మాల్‌ప్రాక్టీసెస్ జరిగాయి, నిజమైన రైతులకు నష్టపరిహారం అందకుండా, నష్టం జరగనటివంటి రైతులు పెద్ద ఎత్తున పరిహారం పొందారు. కనుక ఈవిషయంపై చర్యలు తీసుకునే నిమిత్తమై దీన్ని పిటిషన్స్ కమిటీ పరిశీలనుకు పంపవలసిందిగా కోరుతున్నాను.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- అధ్యక్షా, మొన్న 28 వ తారీఖున ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్‌లోగల ఎం .ఎస్ .బ్లాక్-2 దగ్గరకు పోలీసులు మీ అనుమతి లేకుండా వచ్చి నా కారు అద్దాలు పగులగొట్టారు, దానికి ఇన్స్యూరెన్స్ కూడా లేదు. ఆ అద్దాలు వేయడానికి సుమారు రూ.15, 16వేలు అవుతుంది, కావున ఆ మొత్తాన్ని రికవరీ చేయించాలని కోరుతున్నాను. అదేవిధంగా ఎవరైతే పోలీసులు మీ పర్మిషన్ లేకుండా ఆ ప్రాంతంలోకి ట్రెస్‌పాస్ చేశారో వారిమీద కూడా చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఈ రిప్రజెంటేషన్‌ను మీకు పంపిస్తున్నాను.

SRI P. ASHOK GAJAPATHI RAJU: Sri Raghuveera Reddy is breaking the law whether

knowingly or un-knowingly. We don't know. He says that his vehicle is not insured. It is against the law.

(పిటిషన్‌ను గౌరవ సభాపతికి సమర్పించారు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి:- అధ్యక్షా, థర్డ్‌పార్టీ ఇన్సురెన్స్ వుంది. కాంప్రెహెన్సివ్ ఇన్సురెన్స్ లేదు, రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి అల్లర్లను ఉక్కుపాదంతో అణచివేస్తామని ప్రభుత్వం చెబుతోంది, పరిస్థితి బాగుంటుందనే ఉద్దేశ్యంతో కాంప్రెహెన్సివ్ ఇన్స్యూరెన్స్ చేయించలేదు. మీ అనుమతి లేకుండా ట్రెస్‌పాస్ చేసిన పోలీసుల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. దీనికి సమాధానం చెప్పడానికి హోంమంత్రిగారు చొరవ చూపిస్తున్నారు . సమాధానం ఇవ్వవలసింది రెవెన్యూమంత్రి కాదు, హోంమంత్రిగారు ఇవ్వాలి.

MADAM SPEAKER: Now 304 regarding 'Various issues related to Nagarjunasagar Dam.'

## 304వ నియమము క్రింద ప్రస్తావించబడిన అంశములు

### 1. నాగార్జునసాగర్ ఆనకట్టకు సంబంధించిన వివిధ అంశాల గురించి

డా.కోడెల శివప్రసాదరావు:-(నర్సరావుపేట) అధ్యక్షా, నిన్న మొన్నటి దాకా చూశాం, ఒక ప్రక్కన గోదావరి ఉగ్రరూపం, మరొక ప్రక్కన రాష్ట్రంలో 16 జిల్లాల్లో తుఫాను, వరదలు రావడంతో కొన్ని వందల గ్రామాలు, లక్షలాది ప్రజానీకం కోల్పోయిన ఆస్తుల నష్టం, పంటల నష్టం, పోయిన ప్రాణాల ను చూశాం . గౌరవ ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వ యంత్రాంగం అహర్నిషలు కృషి చేసి ఆపదలో వున్న ప్రజానీకాన్ని, ప్రాంతాలను ఆదుకోవడం జరిగింది. అధ్యక్షా, అది ఒక ప్రక్క అయితే, మరొక ప్రక్క ఈరోజు కృష్ణ నదిపై నిర్మించబడిన నాగార్జున సాగర్ ప్రాజెక్టు లో గల నీటిమట్టం 524 అడుగులు మాత్రమే. పోయిన సంవత్సరం ఈరోజు వరకు 575 అడుగుల నీటిమట్టం వున్నది. నాగార్జునసాగర్ క్రింద వున్న ఆయకట్టు రైతాంగం ఇంతవరకు నాట్లు వేయలేదు. సాగర్‌లో నీళ్లు తక్కువగా వున్నాయి, వరి పంటలు వేసుకుంటే నీళ్లు ఇవ్వలేమని అధికారులు చెప్పే పరిస్థితి వుంది. దీనికి కారణమేమంటే, కృష్ణా నదిలోకి వచ్చే నీరు తక్కువైపోవడం ఒకటైతే, మరొకటి మానవ తప్పిదం అని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

1955 వ సంవత్సరంలో, అప్పుడు నాకు ఎనిమిది సంవత్సరాలు, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూగారు నాగార్జున సాగర్‌కు శంఖుస్థాపన చేయడానికి ఒక ప్రత్యేక రైలులో వస్తున్నారని వార్త. రైల్వే లైన్ ప్రక్కన వున్న గ్రామాలవారిమైన మేము ఎంతో సంతోషంగా రంగురంగుల రైలును చూశాం, మాకు ప్రధానమంత్రిగారైతే కనిపించలేదుగాని, ఆయనకు ఎంతో సంతోషంగా చేతులు ఊపాము. ఆరోజు నెహ్రూగారు శంఖుస్థాపన చేశారు. ఆసందర్భంగా నెహ్రూగారు మాట్లాడుతూ, ఈరోజు నేను జరిపే శంఖుస్థాపన ఒక పవిత్రమైన కార్యంగా భావిస్తున్నాను, ఇది భారత ప్రజా సౌభాగ్యానికి శంఖుస్థాపన, ఆసేతు హిమాచల పర్యంతం నిర్మించుకున్న దేవాలయానికి శంఖుస్థాపన అని తన స్పీచ్‌లో చెప్పారు. ఒక్క నాగార్జున సాగరే కాదు, ఈరోజు దేశాభ్యున్నతికోసం, అభివృద్ధి కోసం కట్టే ఏకట్టడమైనా అది ఒక దేవాలయమే . ముఖ్యంగా రైతాంగానికి ఉపయోగపడే ఇరిగేషన్ డ్యామ్స్, మల్టీపర్పస్ డ్యామ్స్ అన్నీ కూడా ఆధునిక దేవాలయాల క్రిందే లెక్క.. అప్పుడు పల్లెల్లో జానపద గేయాలు పాడుకునేవారు . '' వస్తోందోయ్

వస్తోంది నంది కొండ, నాగార్జున సాగర్ వస్తోందోయ్, వస్తోంది, మన పంట పొలాలకు నీరు వస్తోందోయ్, వస్తోంది'' అని అందరూ సంతోషంగా పాడుకునే వారు.

నేను నా చిన్నతనంలో గ్రామాల్లో చూశాను, మెట్టప్రాంతాల్లో వర్షాధారంగా పంటలు పండితే పండేవి, పండకపోతే మన ఖర్మలే అని ప్రజలు కర్మ సిద్ధాంతం గురించే మాట్లాడేవారు. ఆరోజుల్లో వరి అన్నమంటే అపురూపం, పండగలు వస్తేనో, లేకపోతే బంధువులు వచ్చినపుడు మాత్రమే వరి అన్నం వండేవారే తప్ప రోజూ జొన్న అన్నం లేకపోతే సజ్జ రొట్టెలతో కాలం గడిపే వారు. పరిస్థితి ఆవిధంగా వుంటే, మనకు నాగార్జున సాగర్ నుంచి నీరు వస్తుంది, పంటలు బ్రహ్మాండంగా పండుతాయి, వరి అన్నం తినవచ్చు, కాల్వల్లో రవాణాకు పడవలు వుంటాయని శంఖుస్థాపన సందర్భంలో ప్రజలు ఆశించారు. 1967 వ సంవత్సరంలో నాగార్జునసాగర్ పూర్తి అయింది. రూ.93 కోట్ల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టు, పూర్తయ్యేసరికి అది రూ.800 కోట్లు అయింది. అటువంటి మల్టీపర్పస్ ప్రాజెక్టును ఈరోజుల్లో కట్టాలంటే రూ.15వేల కోట్ల నుంచి రూ.20వేల కోట్లు అవుతుంది. దాదాపు 960 మెగావాట్ల విద్యుత్, 22 లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు త్రాగడానికి మంచినీరును అందించే ఈ మల్టీపర్పస్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అరుదైన కట్టడమని మనవి చేస్తున్నాను.

ఉ.10.20

ఒకసారి ఈ ప్రాజెక్టు డీటెయిల్సులోకి వెళితే, పదహారువేల అడుగుల పొడవున్నది ఈ కట్టడం . ఇది ఒక రాతి కట్టడం . దీనొక్క దాని పొడవే 4,700అడుగులు. 26 క్రస్ట్‌గేట్సు ఉన్నాయి. వీటి పొడవు 605 అడుగులు. ఇది ప్రపంచంలోనే అది పెద్దదైన కట్టడం అని మనవి చేస్తున్నాను. కుడి కాలువ 203 అడుగులు, ఎడమ కాలువ 295 అడుగులు. మేజర్, మైనర్, ఫీల్డ్ ఛానల్సు 36 వేల కిలోమీటర్లు ఉన్నది. దురదృష్టమేమంటే, టి.బి.పేషెంటులాగా, ప్రారంభోత్సవం చేసినప్పటి నుండి సరైన మెయింటెనెన్సు లేక క్షీణిస్తున్న పరిస్థితి ఉంది. ఒక్క నాగార్జున సాగరే కాదు, కడెం ప్రాజెక్టు, సింగూరు ప్రాజెక్టు కూడా అలాగే ఉన్నాయి. ముప్పై, నలభై సంవత్సరాల నుంచి చూస్తే, ఒక కొత్త ప్రాజెక్టు కడతామని, శంకుస్థాపనలు చేయటం, డబ్బు ఖర్చు పెట్టడం చేస్తారు. కాని వాటి నిర్వహణను మాత్రం అశ్రద్ధ చేస్తున్నారని చెప్పడం నాకెంతో బాధగా ఉందని మనవి చేస్తున్నాను. కృష్ణ బ్యారేజ్‌లో ప్రమాదం పొంచి ఉన్నది. దాని గురించి శ్రద్ధ తీసుకోకపోతే చాలా ప్రమాదం వస్తుంది. వీటి నిర్వహణ సరిగా లేకపోతే భవిష్యత్తులో చాలా ప్రమాదాలు ఎదుర్కోవలసి వస్తుంది . దీని విషయమై ప్రభుత్వం ఆలోచించాలి. నాగార్జునసాగర్‌లోని మాసినరీ డామ్ విషయానికి వస్తే సీపేజ్ వాటర్ పోవడానికి ఒక మార్గం ఉంది. దీని యొక్క అట్టడుగు ప్రాంతానికి కూడా నేను వెళ్లి ఒకసారి చూశాను. సీపేజ్ వాటర్ లీకవుతున్న క్వాంటిటీ ఆఫ్ వాటర్ పెరుగుతూ ఉంది. దానిని ఎప్పటికప్పుడు కాల్షియం బ్రిక్స్‌తో డ్రిల్లింగ్ చేయవలసిన అవసరం ఉంది. కాని ఇది సరిగా చేయడం లేదని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఇది పెరిగినందువల్ల ప్రమాదం లేదని అధికారులు చెబుతున్నారు. నాసి రకం కాల్షియం బ్రిక్స్ వాడుతున్నారు. డ్రిల్లింగ్ మెషీన్సు కొనకుండానే, కొన్నామని బిల్సు వ్రాస్తున్న పరిస్థితులున్నాయి. ముఖ్యమంత్రిగారి సాంకేతిక సలహాదారు సుబ్బిరామిరెడ్డిగారు, తన ఇన్‌స్పెక్షన్ రిపోర్ట్‌లో కూడా నాసిరకం బ్రిక్స్ వాడుతున్నారని పేర్కొనడం జరిగింది.

క్రస్ట్‌గేట్సు ఓపెన్ చేస్తే, ఆ వరద నీరు పోతూంటే పండుగలాగ ఉంటుంది. దానిని చూడటానికి వందల కిలోమీటర్ల నుంచి బస్సులు, కార్లు వేసుకొని వస్తుంటారు. కాని ఫ్లడ్ వాట ర్ క్రస్ట్ గేట్సు నుంచి పడే మార్గం యాప్రాన్ అనే రాతి పరుపు గురించి శ్రద్ధ తీసుకోకపోవడం వల్ల, ఎరొజన్‌కు గురయ్యే ప్రమాదం ఉంది. బకెట్ పోర్షన్‌లో నీరు పొంగి పొర్లుతుంది. అందువల్ల నేల భాగంలో కోసివేసినట్లయి, డామ్ పునాదులు కోసివేసే ప్రమాదం ఉందని తెలియచేస్తున్నాను. వాటిని సరిగా మెయింటెయిన్ చేయకుండా, అశ్రద్ధ వహిస్తున్నారు. ముఖ్యంగా నాగార్జునసాగర్ డామ్‌లో ఎర్త్ డామ్స్ ఉన్నాయి. వీటిలో రిజర్వాయర్ సైడులో ఉన్న రాతి కట్టడాల రివిట్‌మెంట్సు అన్నీ కాలక్రమేణా రాళ్లు లేచిపోయిన పరిస్థితి ఉంది. ఎండాకాలం సరైన శ్రద్ధ తీసుకోక, రివిట్‌మెంట్సు బలహీన పడి, రాళ్లు లేచిపోతున్నాయి. రైట్ సైడ్ ఎర్త్ డామ్‌లో కావిటీ కొన్ని సంవత్సరాల క్రితం ఏర్పడింది.

అప్పుడు వరదలు కూడా వచ్చాయి. అది నిజం . దానిని పూడ్చాలని ప్రయత్నం చేశారు. అది సాధ్యం కాక, కావిటీ ఉంటే నష్టం లేదని, డామ్‌కు ఎటువంటి ప్రమాదం లేదని వారు తెలిపారు. దీని వల్ల ప్రమాదం ఉందని తెలియచేస్తున్నాను.

గతంలో ఇరవై సంవత్సరాల క్రితం డామ్‌కు డౌన్ స్ట్రీమ్‌లో ఒక వంతెన ఉండేది. అది వరదలలో కొట్టుకుపోతే, ఇంతవరకు దానిని నిర్మించడానికి ప్రయత్నం చేయలేదు. ఇటీవలే దానికి రు.22 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి. దానికి ఎప్పుడు శంఖుస్థాపన చేస్తారో, ఎప్పుడు పూర్తి అవుతుందో? అప్పటి వరకు ఈ డామ్ మీద వెహికిల్సు పది కిలోమీటర్లు మించి పోవడానికి వీలు లేదు. కాని నలభై, యాభై కిలోమీటర్లతో వాహనాలు ప్రయాణం చేస్తున్నా అడిగే వారు లేరు. వాటి యొక్క ప్రకంపనాలన్నీ డామ్ మీద పడుతున్నాయి. పహారా కాయడానికి యాభై మంది ఉంటారు. ఆ స్టాఫ్ అంతా దాని నిర్వహణలో శ్రద్ధ చూపడం లేదని తెలియచేస్తున్నాను. అంతేకాకుండా డామ్ మీద ప్రయాణం చేసేటప్పుడు మంచి విద్యుత్ దీపాలు కాంతులు విరజిమ్ముతూ ఉండేవి. ఇప్పుడు వాటి స్థానంలో మూడు, నాలుగు స్థంబాలకు ఒక నాశిరకం ట్యూబ్‌లైట్సు వచ్చాయి. వాటి వల్ల డామ్ మీద చీకటి నాట్యం చేస్తుంది. అదే విధంగా అప్పట్లో పూలతోటలు, లాన్స్ ఉండేవి. ఇప్పుడు వాటి స్థానంలో పందులు, పశువులు, కుక్కలు కనిపిస్తున్నాయి. తోటమాలులందరూ ఆఫీసర్స్ ఇండ్లలో వర్కర్స్‌గా పనిచేస్తున్న పరిస్థితి. అందుకని అందరూ ఒకసారి ఆలోచించాలి. సంవత్సరముల తరబడి ఉండటమే కాక పని సరిగా చేయని పరిస్థితి ఉంది. కాంట్రాక్టర్సు క్వార్టర్సు ఆక్యుపై చేసుకొని ఉంటూ, వేరే వారికి అద్దెకు ఇచ్చి అద్దెలు తీసుకుంటున్నారు. పనులు నాశిరకంగా చేస్తూ సిండికేటులాగా పనిచేస్తున్న పరిస్థితి ఉంది. తరతరాలనుంచి వారు క్వార్టర్సులో ఉంటున్నారు. డామ్ మెయింటెనెన్సు కొరకు సంవత్సరానికి రు.60 లక్షలు కాలనీ మెయింటెనెన్సుకు రు.6 కోట్లు ఇస్తున్నాము. అక్కడ 3,500 క్వార్టర్సు ఉన్నాయి. వాటిలో 500 క్వార్టర్సులో మాత్రమే ప్రభుత్వ సిబ్బంది, డామ్ సిబ్బంది ఉంటున్నారు. మిగతా వాటిలో బయటి వారు, ఇన్‌స్టిట్యూషన్సు వారు, వ్యాపార సంస్థల వారు ఉంటున్నారు. వారు కరెంటు బిల్లులు, వాటర్ బిల్లులు కట్టరు. నీటి మెయింటెనెన్సు డబ్బు అంతా ఈ బిల్లులు కట్టటానికి వాడుతున్నారు. వీటికి రంగులు వేయడానికి, రిపెయిర్స్‌కు కూడా ఎక్కువగా ఖర్చు అవుతుంది. ఆ విధంగా డబ్బు దుర్వినియోగం అవ్వటం వల్ల, డామ్‌ను చక్కగా మెయింటెయిన్ చేయడానికి వీలు లేని పరిస్థితి ఉంది. క్రస్ట్ గేట్సుకు రబ్బర్ బిడ్డింగ్సు, పెయింటింగ్సు చేయక, గ్రీజ్ ల్యూబ్రికేషన్ చేయకుండా ఎన్నో ఇబ్బందులు పడ్డ పరిస్థితులున్నాయి. డామ్ ప్రాంతంలో మంచి ఖరీదైన యంత్రాలున్నాయి. పనిచేసే వాటిని ఉపయోగించుకోక పాడైపోయాయి, పాడైపోయినవి తుప్పు పట్టి కాలక్రమేణా మాయమయ్యే పరిస్థితి ఉంది. వీటికి సంబందించిన పైపులు ఒక అధికారి అమ్మటానికి పోతే స్థానికులు పట్టుకున్నారు. అనేకసార్లు ప్రభుత్వం కూడా ఉత్తర్వులు కూడా ఇచ్చింది. పనికిరానివి అమ్మి వేసి, పనికి వచ్చే యంత్రాలను మెయింటెనెన్సుకు ఉంటే ఉపయోగించుకొని, మిగతా వాటిని ఆక్షన్ వేయండి. దాని వల్ల డబ్బు అయినా వస్తుంది. వాటి గురించి పట్టించుకున్న నాధుడు లేడు.

అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, నీటి వినియోగ సంఘాలు ఉన్నాయి. గ్రాస్ రూట్ లెవెల్‌లో వాటర్ యూజర్స్ అసోసియేషన్స్ , పై స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ కమిటీలు పెట్టాము.

ఉ.10.30

దాని వల్ల ఈరోజున నీటిసంఘాలు తలకాయలేకుండా మొండెం, కాళ్లు వున్నట్లుగా వుంది . ప్రాజెక్టు కమిటి , డిస్ట్రిబ్యూటరి కమిటి లో అధికారులు వుండాలి . ఈ ప్రాజెక్టు కమిటిలో నియంత్రణకు గాని, మెయిన్‌టెనెన్సుగాని , సలహా ఇచ్చేవారు లేకపోవడం దురదృష్టకరమని ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను . వెంటనే ప్రాజెక్టు కమిటిని ఏర్పాటు చేయాలని కోరుచున్నాను . అతి ముఖ్యమైనది ఇంకొకటి చెప్పాలి . ఈరోజు నాగార్జునసాగర్ డామ్ గురించి ఇటీవల ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వచ్చాయి. ఈ సర్కిల్‌ను నిజామాబాదుకు తరలిస్తున్నారని-- ఈ డామ్ మెయిన్‌టెనెన్సు మిర్యాలగూడ సర్కిల్‌కు అప్పజెప్పుతున్నారని తెలిసింది . ఇంత

సౌందర్యంగా వుంది. దీనిని ఇక్కడ నుంచి మారిస్తే, ఇది అనాధ ఆశ్రయంగా అవుతుందని మనవి చేస్తున్నాను. కాబట్టి, దీనిని మార్చడానికి వీలు లేదు. ఎందుకంటె, రిజర్వాయరుం ఇన్‌ఫ్లో ఎట్లా, మెయిన్‌టెనెన్సు ఎట్లా, అవుతుంది, నీటిని ఎస్.సి. మానిటర్ చేస్తారు. అది స్థానికంగా వుండకుండా, వుంటె అది సరిగా జరగదని మనవి చేస్తున్నాను. కెనాల్ వ్యవస్థ ఒకసారి చూస్తే, ఈనాడు గత ప్రభుత్వాల కన్నా వాటర్ రిసోర్సు ఎసెస్‌మెంటు ద్వారా డిస్ట్రిబ్యూటరి కమిటి ద్వారా కెనాల్స్ శుభ్రంగా రిపేర్ చేయడం జరిగింది. టేల్ ఎండ్ ప్రాబ్లమ్స్ అవన్నీ కూడా రెక్టిఫై చేయడం జరిగింది. చాలావరకు ఇప్పటికి షెట్టర్స్‌గాని, డ్రాప్స్‌గాని, కాలువలపై వంతెనలుగాని సరిగా లేవని మనవిచేస్తున్నాను. అండర్ టన్నెల్స్ ఉన్నాయి. ఇదివరకే కూలిపోతున్నాయి. వినుకొండ దగ్గర జరిగింది. అందుకు జాగ్రత్తపడాల్సిన అవసరం వుంది. ఇటీవల కారంపూడి దగ్గర వరదలకు జరిగిన ప్రమాదానికి సంబంధించిన కారణం ఆలోచిస్తే, నాగులేరుపై వున్న బ్రాంచీలు, నాగులేరు నీరు సరిగా పోకపోవడం వల్ల వెంట్స్ అన్ని కొట్టుకుపోవడం వల్ల జరిగిన ప్రమాదాలు ఏవిధంగా మెయిన్‌టెయిన్ చేయవలసిన అవసరం వుందో, ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. అదేవిధంగా, కృష్ణానదిపై వున్న ప్రాజెక్ట్సు -- జరాల, తుంగభద్ర శ్రీశైలం, నాగార్జునసాగర్, చిట్టచివరకు వున్న కృష్ణా బ్యారేజ్ -- ఈ చేన్ రిజర్వాయర్లు అవన్నీ కూడా సక్రమంగా మెయిన్‌టెనెన్సు చేయగలిగితేనే ఈనాడు 8 జిల్లాలలో వున్న మొత్తం రైతాంగానికి అన్నపానీయాలకు ఇబ్బంధి లేకుండా వుంటుంది. వరదలు వచ్చినప్పుడు, చేన్ ట్యాంక్సు తెగిపోవడం జిరిగింది. అదేవిధంగా రిజౌర్వార్సు దెబ్బతినే ప్రమాదం వుంది అని సభాముఖంగా తెలియచేస్తున్నాను. అన్నిటికి కూ డా తక్కువ ఖర్చు అవుతుంది. చాలా జాగ్రత్తగా చేయాలని ప్రభుత్వానికి తెలియచేసుకుంటున్నాను.

పులిచింతల అనగానే ( బ్యాలెన్సింగు రిజర్వాయరు) ఇది ఏదో గుంటూరు, కృష్ణా, కోస్తా ఆంధ్రకు సంబంధించింది అనే అపోహ ప్రభుత్వాలకు, ప్రజలకు వుందని తెలియచేసుకుంటున్నాను. వాస్తవానికి అది 40 టిఎంసిల నీటిని నిల్వ చేసే బ్యాలెన్సింగు రిజర్వాయరు -- దాని ద్వారా 80 మెగావాట్ల, పవర్ జనరేట్ అవుతూ వుంది. ఆంధ్రప్రాం తం నుంచి తెలంగాణా ప్రాంతానికి షార్టుకట్ రోడ్డు ను ప్రొవైడ్ చేయగలిగిన మంచి ప్రాజెక్టు. 80 మెగావాటు పవర్‌జనరేషన్ కాస్టు చూస్తే, రూ.350 కోట్లు వుంటుంది. ఎస్ఎల్‌బిసి, ఎస్ఆర్‌బిసి, తెలుగుగంగ లాంటివి వున్నాయి. ఏ విధంగా నైనాసరె ఈరోజు ఆయకట్టు 22 లక్షల ఎకరాలు నాగార్జునసాగర్ కింద, 13 లక్షల ఎకారాలు కృష్ణా బ్యారేజ్ కి ంద వుంది. ఇది మంచి ప్రాజెక్టు – ముంపునకు గురయ్యే ప్రాంతం కూడా చాలా తక్కువ. మంచి అవకాశాలున్న ప్రాజెక్టు ఇది దీనిని చేపట్టవలసిన అవసరం వుంది. రైతాంగానికి ఎన్నో సమస్యలు, ఎన్నో ఇబ్బంధులు వున్న పరిస్థితుల్లో కాలువల వ్యవస్థ మీద హైడల్ ప్రాజెక్ట్సు దాదాపు 20 – 25 నాగార్జున సాగర్ కుడి కాలువ మీద వచ్చాయి. కాలువ నీరు చిన్నాభిన్నం అవుతోందని మనవి చేస్తున్నాను.

వినుకొండను కుడా ప్రభుత్వం గుర్తించాలి. డామ్‌లో వచ్చే వాటర్‌ను ఇరిగేషన్‌కు మాత్రమే ఉపయోగించాలి, కాని పవర్ జనరేషన్‌కు కాదని మనవి చేస్తున్నాను. ఇరిగేషన్‌కు గాని, డ్రింకింగు వాటర్‌కు మాత్రమే అని ఉపయాగించాలని కోరుచున్నాను. కాని, మిని హైడల్ ప్రాజెక్ట్సు తీరు చూస్తె, ఇరిగేషన్ ఏమైనాసరె, రైతాంగానికి ఇవ్వకపోయినాసరె మేము పవర్ జనరేట్ చేసుకోవాలి అంటున్నారు. 1 – 2 మె. వాట్స్ జనరేట్ చేసుకుంటున్నారు, కానీ దాని కింద వేలాది రైతాంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారవుతుంది. మంచిదే – పవర్ జనరేషన్ వల్ల పరిశ్రమలు వస్తే మంచిదే.. కాని రైతులుగాని, ఆయకట్టుగాని ఇబ్బంధిపడకుండా వుండాలి. మిని హైడల్ ప్రాజెక్ట్సు కు ప్రభు త్వానికి జరిగిన ఎగ్రిమెంటులో కండిషన్స్ అన్ని టిలో ఒకటి కూడా అమలు జరగడం లేదు. వారు డైవర్షన్ టన్నెల్ తీసుకుంటె, బైపాసు రెగ్యులేటర్ లో ఎంత నీరును తీసుకుంటున్నారో గేజెస్ పెట్టడం లేదు. ఈ బ్యాక్ వాటర్ నిల్వ చేసుకునేటప్పుడు కాలువలో కట్టలు బలహీనపడి నీరు సీపేజ్ అవుతుంది. లైనింగు

చేస్తామన్నారు కాని ఒకటి కూ చేయలేదు. ఆ విధంగా ఇరిగేషన్ అధికారులు -- మిని హైడల్ ప్రాజెక్ట్స్ ను ఇరిగేషన్ అధికారులు మానిటర్ చేయవలసిన అవసరం వుంది. వారు వాటి దగ్గరికి రానీయని పరిస్థితులున్నాయి. ఈ విధంగా మిని హైడల్ ప్రాజెక్ట్స్ వల్ల నష్టాన్ని ముందుగానే గుర్తించి, వాటిని ఆపు చేయవలసిన అవసరం వుంది. ఎగ్రిమెంటులోని టరమ్స్ ఆండ్ కండిషన్స్‌ను సక్రమంగా అమలు చేయకపోవడం వలన వేలాది మంది రైతాంగం ఈరోజు ఇబ్బంధి పడుతున్నారు. ఒక్కొక్కసారి మనం చూస్తున్నాం. మిని హైడల్ ప్రాజెక్ట్స్ వారు ఎక్కువ జనరేషన్ పెంచడానికి హెడ్ లెవెల్ పెంచారు. దాంతో నీ లేని పరిస్థితి వుంది. దాని వల్ల రైతులకు తినడానికి తిండి లేని పరిస్థితులున్నాయి. వాటిని గుర్తించాలి. గౌరవ మంత్రులు కమిటిని ఏర్పాటు చేశారు. కమిటి వారు రిపోర్టు ఇచ్చారు. నష్టం వస్తుందని నివేదిక ఇచ్చారు. ఇది నిజం. వాటి మీద ఏమి చర్య తీసుకున్నారని అడుగుచున్నాను. ఆ విధంగా చెప్పిన అంశాలు అక్షరసత్యాలు. మంత్రిగారిని, ప్రభుత్వాన్ని కోరుచున్నాను. నేను చెప్పిన అంశాలను ,లోపభూయిష్టమైన పరిస్థితులను సరిచేయండి? దానికి సరైన నిధులు కేటాయించి సరిచేయాలి. సీపేజ్ కమిటి ఏర్పాటుచేశారు. రామమూర్తి, చలపతిరావు, తదితరులతో కమిటి ఏర్పాటుచేశారు. నివేదిక తెప్పించుకోండి. అవగాహన చేసుకుని వాటిని అమలు జరిపించండి. నిజంగా ఆధునిక దేవాలయంగా ప్రజలకు ఉపయోగపడేటట్లుగా, చూడాలి. 'అన్నపూర్ణ' గా ఆంధ్రప్రదేశ్ నిలువాలంటె, -- ధాన్యాగారంగా నిలువాలంటె, ఈ చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలి. ఈ ప్రాజెక్టును కాపాడండి అని సక్రమంగా పనిచేసేటటువంటి ప్రభుత్వానికి తెలియచేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

ఉ.10.40

శ్రీ పి. గోవర్ధన రెడ్డిః (మునుగోడు) అధ్యక్షా, నాగార్జున సాగర్ డ్యాం ఏ విధంగా కట్టబడిందీ, ఆ నాడు జవహర్‌లాల్ నెహ్రూ గారు ఏ విధంగా శంఖుస్థాపన చేయడం జరిగింది అనేది కోడెల శివప్రసాద రావు గారు వివరించినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రాజెక్టులను నెహ్రూ గారు ఆధునిక దేవాలయాలుగా పేర్కొనేవారు. ఆ విధంగా నాగార్జున సాగర్ ప్రాజెక్టు రు. 800 కోట్లతో 22.06 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వడానికి ఆ నాడు నిర్మించారు. ఆ ప్రాజెక్టు రిపోర్టులో 11 వేల క్యూసెక్కులు లెఫ్ట్ కెనాల్‌కు, 11 వేల క్యూసెక్కులు రైట్ కెనాల్‌కు ఇవ్వాలనే ఉద్దేశంతో నిర్మించారు. కెనాల్స్ కూడా ఆ రకంగా నిర్మించారు. తరువాత 8,80,000 ఎకరాలకు లెఫ్ట్ కెనాల్ ద్వారా ఇవ్వాలని, వాటిలో 6 లక్షల ఎకరాలకు తెలంగాణాలో ఇవ్వాలని, 1,50,000 ఎకరాలకు ఆంధ్ర ప్రాంతంలో ఇవ్వాలనే ఉద్దేశంతో ఆ నాడు దీనిని నిర్మించారు. తరువాత రైట్ కెనాల్ ద్వారా 11 లక్షల 20 వేల ఎకరాలకు ఫస్ట్ క్రాప్‌కు ఇవ్వాలని నిర్ణయించారు. కానీ దురదృష్టవశాత్తు, ప్రాజెక్టు రిపోర్టులో రూపొందించినట్లు కాకుండా, తెలంగాణా ఏరియాలో 1,50,000 ఎకరాల వెట్‌కు తక్కువ కావడం వల్ల శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ ద్వారా 3 లక్షల ఎకరాలకు ఇర్రిగేటెట్ డ్రైకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. తక్కువ అయిన దానికయినా నీరు వచ్చి, సాగవుతోందా అని ఆలోచిస్తే అది కూడా సరిగ్గా లేదు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. సెకెండ్ క్రాప్‌లో కూడా నల్గొండ జిల్లా మొత్తం వెట్‌కు ఇచ్చి, తరువాత ఖమ్మం, కృష్ణా జిల్లాలకు కొంత భాగానికి ఇర్రిగేటెడ్ డ్రైకు ఇవ్వాలని నిర్ణయించారు. ఆ ప్రకారం గత సంవత్సరాలుగా ఈ ఆయకట్టుకు నీరు ఇస్తూ వస్తున్నారు. కానీ దురదృష్టవశాత్తు ఈ ప్రభుత్వం పోయిన సంవత్సరం నవంబరులో ఒక జి.వోను తెచ్చింది. దాని ప్రకారం వెట్‌కు ఇస్తూనే, నల్గొండ జిల్లాకు ఇర్రిగేటెడ్ డ్రైకు మార్చి, ఫిబ్రవరి నెలాఖరు వరకూ మాత్రమే నీరు విడుదల చెయ్యాలని, రైట్ కెనాల్‌కు మార్చి 15 వరకూ నీరు ఇస్తామని, ఆయకట్టులో లేని కృష్ణా డెల్టాకు ఏప్రెల్ వరకు నీరు ఇస్తామని జి.వో ఇచ్చారు. దాని వల్ల సెకెండ్ క్రాప్‌కు తెలంగాణాలో ముఖ్యంగా నల్గొండ జిల్లాలో వెట్ క్రాప్ సాగవుతున్న దానిని, ఇర్రిగేటెడ్ డ్రైగా చేశారు. తరువాత ఇర్రిగేటెడ్ డ్రై ప్రాంతంలో పూర్తిగా ఇవ్వకుండా, నవంబరు నెలాఖరుకు క్లోజ్ చేయడం జరిగింది. తెలంగాణాకు ఈ ప్రభుత్వం ఇది వరకు జరగని విధంగా తీవ్ర అన్యాయం చేసింది. కాబట్టి ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించాలి. ఇటువంటి నిర్ణయాల వల్ల మనలో తెలంగాణా, ఆంధ్ర ఫీలింగ్స్ వచ్చే అవకాశం ఉంటుంది. దీనిని ఈ ప్రభుత్వం

దృష్టిలో పెట్టుకుని వ్యవహరించవలసిన అవసరం ఉంది. బచావత్ ట్రిబ్యునల్‌లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా, ఎంత వాటర్ ఎక్కడెక్కడ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ట్రిబ్యునల్ ఇచ్చిన నీటిని ఏ విధంగా వాడుకోవాలి అనేది నాగార్జున సాగర్ ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరిచారు. అయినా కూడా ఈ ప్రభుత్వం దానిని విస్మరించి, నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు ఇవ్వకుండా, కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వడం , నాగార్జునసాగర్‌లో నీరు లేకపోయినా విద్యుత్ జనరేషన్ చెయ్యడం చాలా దుర్మార్గం. దాని వల్ల నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఏరియాలకు కావలసిన నీరు అందక ప్రాజెక్టు రైతులు విపరీతంగా నష్టపోతున్నారు. రైట్ కెనాల్ కానీ, లెఫ్ట్ కెనాల్ ద్వారా కానీ నాగార్జునసాగర్ ప్రాజెక్టు రైతులకు అన్యాయం జరుగుతోంది. దీనిని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకోవాలి. కృష్ణా డెల్టాకు ఫస్ట్ క్రాప్‌కు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి 50 వేల ఎకరాలకు మాత్రమే నీరు ఇవ్వాలని ఉంది. తరువాత రెండవ పంటకు 1.5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని ప్రాజెక్టు రిపోర్టులో ఉంది. దానిని కాదు అని కృష్ణా డెల్టాకు 5 లక్షల ఎకరాల వెట్‌కు నీరు ఇస్తున్నారు అదీ రెండవ పంటలో. నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఆయకట్టులో నీరు ఇవ్వడం లేదు. ఆ జి.వొలో చెప్పారు. 5 లక్షల ఎకరాలకు ఇక్కడ ఇర్రిగేటెడ్ డ్రైకు ఇవ్వాలని, అక్కడ 5 లక్షల ఇర్రిగేటెడ్ డ్రైకు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ ఫిబ్రవరి చివరకు ఏ ఇర్రిగేటెడ్ క్రాప్‌కు అందుతోంది? అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, మిగతా సంబంధిత శాఖల వారి అభిప్రాయాన్ని ప్రభుత్వం ఎందుకు తీసుకోవడం లేదు? కృష్ణా డెల్టాకు ఇవ్వవలసిన నీటిని గురించి బచావత్ ట్రిబ్యునల్‌లో క్లియర్‌గా చెప్పారు. ఫస్ట్ క్రాప్‌లో 3 వెట్స్‌కు 5 లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని ఉంది. దానిని వదిలి కృష్ణా డెల్టాకు 5 లక్షల ఎకరాలకు సెకెండ్ క్రాప్‌లో నీరు ఇస్తున్నారు. ఇది చాలా అన్యాయం . నాగార్జున సాగర్‌లో లాస్ట్ టైం జి.వొలో చెప్పారు. జూన్ 15నుంచి నీరు రిలీజ్ చేస్తాము నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతానికి అని చెప్పారు. కానీ ఆ నీరు ఎందుకు వదలలేదని అడుగుతున్నాను. ఈ సంవత్సరం 16 వేల క్యూసెక్కులు పవర్ జనరేషన్‌కు నీరు వదిలారు. 15 జూన్ వరకు నాగార్జునసాగర్ ఆయకట్టుకు నీరు వెట్‌లో ఇస్తామని, ఇప్పటి వరకు ఇవ్వలేదు. నాగార్జునసాగర్‌లో నీరు సరిగ్గా లేదు. వరినాట్లు వేసుకునే అవకాశం లేకుండా పోయింది. నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఈ ప్రభుత్వం పూర్తిగా నష్టం కలుగుచేస్తోంది. అసలు పవర్ జనరేషన్ ఎప్పుడు చెయ్యాలంటే, నాగార్జునసాగర్ ఓవర్ ఫ్లో అవుతున్నప్పుడు చెయ్యాలి. అది కూడా నవంబర్ చివర వరకే చెయ్యాలి. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కట్టింది పవర్ జనరేషన్‌కు కాదు, కేవలం ఇర్రిగేషన్‌కు మాత్రమే. నీరు ఎక్కువగా ఉన్నప్పుడే పవర్ జనరేషన్ చెయ్యాలి. లేనప్పుడు కూడా పవర్ జనర్షన్ చేసి, నాగార్జునసాగర్ ఆయకట్టు ప్రాంతానికి నష్టం చెయ్యడానికి వీలు లేదని హెచ్చరిస్తున్నాను. ఈ ఆయకట్టుదారు జానారెడ్డిగారు ఉన్నారు. వారు కూడా కొంత మాట్లాడతానని అన్నారు. నేను కొన్ని ముఖ్యమైన విషయాలు మాత్రం చెప్పి, 5 నిమిషాలలో ముగిస్తాను. నేను నా సమయం తగ్గించుకుంటాను. వారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. ప్రభుత్వం చేస్తున్న తప్పుడు విధానాల వల్ల నాగార్జున సాగర్ ఆయకట్టుకు తీవ్రమైన నష్టం జరుగుతోంది. ప్రాజెక్టు రిపోర్టులో లేని ఆయకట్టుకు క్రొత్తగా నీరు ఇవ్వడం దురదృష్టకర ం.

పులిచింతల డ్యామ్ విషయంలో సభ్యులు మనవి చేశారు. మున్నేరు నీరు, పాలేరు నీరు, ఇంకా ఇతర వరద నీరు వృధాగా సముద్రానికి పోతున్నది. పులిచింతల డ్యామ్ కట్టాలంటే, రిజర్వాయరు కట్టాలంటే, మున్నేరు నీరు కూడా వచ్చే విధంగా కట్టినట్లయితే అభ్యంతరం లేదు. కానీ నాగార్జున సాగర్ ఆయకట్టును ముంచి, సిమెంటు పరిశ్రమలు గల ప్రాంతాలను, మైన్స్‌ను ముంచి, ప్రాజెక్టును కడతాము అంటే నల్గొండ జిల్లా ప్రజలకు, తెలంగాణా ప్రజలకు ఆమోదయోగ్యం కాదని హెచ్చరిస్తున్నాను. ముత్యాల వద్ద గేటు పెట్టాలి. సఫిషియెంట్ వాటర్ కృష్ణా డెల్టాకు రాకపోతే నాగార్జున సాగర్ నుంచి నీరు ఇవ్వాలని నాగార్జున సాగర్ ప్రాజెక్టు రిపోర్టులో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం కానీ, ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వం కానీ ఎప్పుడూ కూడా దానిని ఫాలో కాలేదు. కాకుండా, వృధాగా పవర్ జనరేషన్ చేసి, ఆ నీటిని కృష్ణా జిల్లాకు వదులుతున్నారు. దీని వలన ఎక్కువ వాటర్ కృష్ణా జిల్లాకు పారాలి అనే దురుద్దేశంతో చేస్తున్నారు. నేను ఒకటే చెబుతున్నాను. నాగార్జునసాగర్ ఆయకట్టు తెలంగాణా ప్రాంతంలో ఉంది. ప్రాజెక్టు రిపోర్టు ప్రకారం ఇక్కడ సఫిషియెంట్ వాటర్ ఇవ్వాలి. బచావత్ ( ట్రిబ్యునల్ ద్వారా నాగార్జునసాగర్ ఆయకట్టుకు ఇచ్చిన నీటిని దాదాపుగా 7 లక్షల 50 వేల ఎకరాల నీటిని ఎక్కువగా వాడుతున్నారు.

ఉ.10.50

కానీ ఈ నీరు తెలంగాణా ప్రాంతానికి రావడం లేదు. ఏమైనా కూడా ఆంధ్ర ప్రాంతానికే పోతూ ఉంది. ఇది ఎంత మాత్రం క్షమించరాని విషయం. ప్రాంతీయ అసమానతలు ఇదివరకే విపరీతంగా ఉన్నాయి. ప్రాంతీయ అసమనాతల పైన ఇదివరకు తీవ్రంగా ఉద్యమాలు జరిగాయి. ఇక ఈ ప్రభుత్వం ఈ ఉద్యమాలు రాకుండా చేయాలంటే దీనికి న్యాయం జరగాలని కోరుతున్నాను. తరువాత నాగార్జున సాగర్ డ్యామ్‌లో ఉన్న సర్కిల్‌ని రిమూవ్ చేశారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. నాగార్జున సాగర్ ప్రాజెక్టు మెయిన్‌టెనెన్స్ అక్కరలేదా? టన్నెల్ మెయిన్‌టెనెన్స్, కెనాల్ మెయిన్‌టెనెన్స్ అక్కర లేదా? జీరో బేస్డ్ బడ్జెటు పేరు మీద డబ్బులు మిగల్చాలని పనికి వచ్చే కార్యక్రమాలు రద్దు చేస్తే ఇది జీరో బేస్డ్ బడ్జెటు ఎలా అవుతుంది? ఏమైనప్పటికీ ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న తెలంగాణా వ్యతిరేక విధానానికి నా తీవ్రమైన నిరశన తెలుపుతూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద ఏ ఆయకట్ అయితే నిర్దేశించబడిందో ఆ ఆయకట్‌కు నీళ్లు ఇచ్చిన తరువాతనే మిగతా వారికి నీళ్లు ఇవ్వాలి తప్ప నాగార్జునసాగర్ ఆయకట్‌ను ఏ మాత్రం ఉపేక్షించడం తగదని మనవి చేస్తున్నాను. మిగతా విషయాలు జానారెడ్డి గారు మాట్లాడతారు కాబట్టి వారికి అవకాశం ఇవ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, నాగార్జునసాగర్‌కు సంబంధించిన ఆయకట్ విషయంలో కానీ చివర ఉన్న భూముల విషయంలో కానీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం నీరు విడుదల చేస్తున్న విషయం ఒకసారి పరిశీలన చేస్తే అధికారులు అతి జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. అందువల్ల రైతులకు అనేక కష్టాలు వస్తున్నాయి. ఉదాహరణకు గత సంవత్సరం జూన్ వరకు 535 అడుగుల నీరు లెవల్ మెయిన్‌టెయిన్ చేయాలి. ఖచ్చితంగా సకాలంలో నీరు ఇవ్వాలని చెప్పి అన్నారు. కానీ సకాలంలో నీరు ఇవ్వనందువల్ల ప్రకాశం జిల్లాకు సంబంధించిన చివర రైతులు కానీ, ఎడమ కాలువకు సంబంధించిన ఎడమ కాలువ క్రింద ఉన్న మొత్తం రైతులు వేసిన వరికి అనేక తెగుళ్లు రావడం వల్ల ఈల్డింగ్ రాక, పెట్టిన పెట్టుబడులు రాక అనేక బాధలకు గురవుతున్న పరిస్థితి ఉంది. ఇది ఎప్పటికీ ప్రభుత్వానికి, రైతులు, రైతు ప్రతినిధులు, ఎమ్.ఎల్.ఏలు చెబుతున్న విషయమే. పోయిన సారి నీటిపారుదల శాఖ మంత్రి గౌరవ నాగేశ్వర రావు గారు ఉన్నప్పుడు ఇచ్చిన ఒక నోట్ చూశాను. ఆ నోట్ ఏమైందో తెలియదు. మళ్లీ ఈ సారి ''ఏమి ఆటరా అంటే ఎప్పటి ఆటే '' అన్నట్లు జూన్ దాటింది, జులై పోయింది. ఆఖరికి నార్లు ఎండిపోయిన దుస్థితి ఏర్పడింది. రైతాంగం వచ్చి అనేక రకాల ప్రాధేయ పడిన తరువాత ప్రభుత్వం కొంత కరుణించింది. అయినా సరే ఈ నీటి పారుదలకు సంబంధించి గత సంవత్సరం ఒకసారి పరిశీలన చేస్తే ప్రభుత్వానికి సబంధించి కాలువ ద్వారా రావలసిన నీరు అక్కడ రావలసిన, ఇవ్వవలసిన పారుదల ఏరియాకు, ఇరిగేటెడ్ ఏరియాకు ఇవ్వనందువల్ల, రైతు ఆందోళన పడి పెట్టిన పెట్టుబడి పోతోంది అని బాధ పడి మోటార్స్‌తో ఇరిగేట్ చేసుకుంటే వారిని నేరగాళ్లుగా చిత్రీకరించారు. ''అమ్మ పెట్టదు – అడుక్కు తిననివ్వదు '' అన్నట్లు ఈ రకంగా ప్రభుత్వం ప్రతిసారీ ఏదో ఒక రూపంగా రైతులను నష్టపెడుతూ, ఇబ్బందులకు గురి చేస్తున్న పరిస్థితి ఉంది. అన్నదాత అంటున్నాము. అందరికీ అన్నం పెట్టండి అంటున్నాము. ఇంత పెద్ద నాగార్జున సాగర్ ఆంధ్రకి బహుళార్థసాదక ప్రాజెక్టుగా పని చేస్తున్నది. ఈ రకమైన ఇబ్బందులు ఉన్నందున రైతాంగం అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు.

ఇది ప్రధానమైన అంశం. ఇది గతంలో అనేక సార్లు చెప్పాము. ఆంధ్ర, మద్రాసు రాష్ట్రాలు ఏర్పడక ముందు ఒక ఒప్పందం ఉంది. రెండు లక్షల ఎకరాలు మాత్రమే ఇరిగేట్ అవుతున్నది. ఇంకో లక్ష ఎకరాలు అదనంగా కావలసి ఉంది కాబట్టి లిఫ్ట్ ద్వారా ఇవ్వడానికి వీలు ఉంది అని ప్రభుత్వం ఒక ఆలోచనకు, అంగీకారానికి వచ్చిన పరిస్థితి. కాబట్టి లక్ష ఎకరాలు లిఫ్ట్ ద్వారా ఇరిగేట్ చేయవలసిన అవసరం ఉంది. వెనుక బడిన జిల్లాల్లో ఉన్న తెలంగాణా ప్రజల కోసం అది పూర్తి కాకుండా 30 వేల ఎకరాలు దాటిందో, లేదో అప్పటికే ఎడమ కాలువ క్రింద ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ చేసుకుంటున్న రైతులు వర్ణనాతీతమైన బాధలకు గురి అవుతున్నారు. ఈ ప్రభుత్వం గురి చేస్తున్నది. అనేక సార్లు అయ్యా, ఈ లిఫ్ట్ మేము భరించలేక పోతున్నాము అని ప్రభుత్వం అనేక రకాల ఆంక్షలు పెడుతున్నదీ అని చెప్పుకున్నది. అయినా సరే ప్రభుత్వం వారు ఏ రకంగా కూడా ఇంకా ఎవరి కంటే

తీసిపోమని అధ్యక్షా, కుడి కాలువ క్రింద 91 లిఫ్ట్ ఇరిగేషన్స్ ఇచ్చారు. వాటిని అన్నిటినీ ప్రభుత్వం నడిపిస్తున్నది. ఇంత కాలం ఏ రకమైన గొడవా లేకుండా ఉంది. కానీ వెనుకబడిన తెలంగాణా ప్రాంతానికి 41 లిఫ్ట్‌లు మాత్రమే ఉన్నా ముప్పు తిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్లు తాపిస్తున్నారు. గత సంవత్సరం విద్యుత్ డిస్‌కనెక్ట్ చేశారు. మీరే చేసుకోమన్నారు. మళ్లీ మేము చేయము అని చెబుతున్నారు. మేము చెప్పాము. మాకు హక్కు ఉంది. మా హక్కును ఎందుకు వాడుకోనివ్వరు? మాకు అన్యాయం జరుగుతున్నదీ అంటున్నాము. ఒకే ప్రభుత్వం వారు, ఒకే ప్రాజెక్టు క్రింద రెండు రకాల విధానాలను అవలంభిస్తే – తల్లే విషం పెట్టినట్లు ఉంది. ప్రభుత్వం వారు గమనించవలసిన అవసరం ఉంది. యూనిఫార్మ్‌గా మెయిన్‌టెయిన్ చేయమని చెప్పాము. యూనిఫార్మ్‌గా మెయిన్‌టెయిన్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. మా జిల్లా మంత్రి గారు ఇనిషియేట్ చేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారిని, సంబంధించిన నీటిపారుదల మంత్రి గారిని అన్ని రకాలుగా కూర్చోబెట్టారు. అప్పటికే పోసిన నారు ఎండి పోయింది. అయినా సరే 96 లో అగ్రిమెంట్‌కు వచ్చాము. ఆ అగ్రిమెంట్ ప్రకారం కనీసం రు.300 లు చెల్లిస్తారు అని చెప్పినా మీరు మొట్టమొదట డబ్బు కట్టండీ తరువాతనే రీ కనెక్షన్ ఇస్తాము అన్నారు.

అధ్యక్షా, తమరి ద్వారా ఈ ప్రభుత్వానికి నా మనవి ఏమంటే ఇవ్వాళ రైతులకు ఒకవైపున వారు పెట్టిన పెట్టుబడి రావడం లేదు. నీరు ఇచ్చినంత మాత్రాన సరిపోవడం లేదు. పండిన పంట పెట్టుబడికి సరిపోని పరిస్థితి ఉంది. ఒకసారి పోయిన సంవత్సరం ఒకసారి నాగార్జునసాగర్ రైతుల ఆందోళన చూస్తే పండిన పంట పెట్టుబడికి కూడా సరిపోలేదు. 15, 20 బస్తాలకు మించి రాలేదు. అంత దయనీయమైన పరిస్థితిలో ఉంది. దీని కోసం ప్రభుత్వానికి అనేక సార్లు చెప్పాను. మాటలు కోటలు దాటుతున్నాయి. కాళ్లు మాత్రం గడప దాటడం లేదు. ప్రజలకు మేలు జరగడం లేదు. అందుచేత దయచేసి నాగార్జున సాగర్ ఎడమ కాలువ క్రింద ఉన్న టేలెండ్‌లో ఉన్న రైతాంగం అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. వారిని ఆదుకుంటాము అని వాగ్ధానాలు చేస్తున్నారు. వాగ్ధానాలు తప్పుతున్నారు. దయచేసి ప్రభుత్వం ఇచ్చిన వాగ్ధానాలను నెరవేర్చవలసిన బాధ్యత ఉందని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పటికీ నాగార్జున సాగర్‌కు సంబంధించిన పనులు ఎక్కడివి అక్కడే ఉన్నాయి. వరద కాలువకు సంబంధించిన వేలాది ఎకరాలు నల్గొండ జిల్లాలో సేద్యం కావడానికి వీలు ఉంది. ఏ ఇబ్బందీ లేదు. దానికి మాత్రం ప్రభుత్వం చేస్తామని మాటలు చెబుతున్నది. చేతలలో చేయడం లేదు. అందు వల్ల వరద కాలువ క్రింద నల్గొండ జిల్లాలో రెండు, మూడు నియోజక వర్గాలలో ఎంతో లాభ పడవలసిన రైతాంగం ఇవ్వాళ అన్నమో రామచంద్రా అని కరువుతో అలమటిస్తున్న పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఏ మాత్రం చెవిన పెట్టని పరిస్థితి ఉంది. రు.800 కోట్లతో పూర్తి అవుతుందని లెక్కలు వేశారు. ఏదో కొంత మేరకు మొక్కుబడిగా ఇస్తున్నారు. మొక్కిన మొక్కులు అక్కడే ఉన్నాయి. ఎడమ కాలువ, వరద కాలువ అందరికీ, పని మాత్రం మరొకరికి అన్నట్లు ఉంది.

ఒక్క విషయం చెప్పి కనక్లూడ్ చేస్తాను. ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రతి సారీ అవసరం ఉన్నా, లేకపోయినా ఫోర్‌కాస్ట్ చేసి సకాలంలో నీరు ఇవ్వడానికి ఏ రకమైన మెజర్స్ తీసుకుంటే బాగుంటుందో ఆలోచించండి.
ఉ. 11–00

గత సంవత్సరం ఆలోచించారు. ఫిబ్రవరిలోనే నీరు బంద్ చేశారు. ఈ సంవత్సరం యథావిధిగానే ఫేల్ అయ్యారు. అదే రకంగా దాని క్రింద వున్న లిఫ్ట్ ఇరిగేషన్ రైతాంగానికి సంబంధించి ఆయకట్టు భాగంలో అంతర్భాగమైన ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం బాధ్యత వహించాలి. ప్రాజెక్టు రైతాంగం మీద ఎంత భారం వేస్తున్నారో అంత మేరకే లిఫ్ట్ ఇరిగేషన్ రైతాంగం మీద కూడా పన్నులు వేసి ఆ రైతాంగాన్ని ఆదుకోవలసిన అవసరం వున్నది. అందుకోసం ప్రభుత్వం తన చిత్తశుద్ధిని ప్రదర్శించవలసిన అవసరం వున్నదని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నాగార్జునసాగర్ ఎడమకాలువ రిపేరీ గురించి కాలువలకు ఫిబ్రవరి నెలలోనే

నీరు బంద్ చేశారు. డబ్బులు మాత్రం మే నెలలో ఇచ్చారు. దీనిని బట్టి ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి వున్నదో అర్థం చేసుకోండి. దగ్గరకేమో కట్టివేస్తున్నారు. దూరంగా నెట్టేస్తున్నారు. ఆ మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువను నెగ్‌లెక్ట్ చేస్తున్నారు. రైతాంగాన్ని అన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వ విధానాల ద్వారా కానీ, లేకపోతే ప్రభుత్వ అధికారులు విధానాల ద్వారా కానీ నష్టం జరుగుతూ వున్నదని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చిన తమరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

డా. డి. శివరాం :- అవకాశం ఇచ్చినందులకు చాలా కృతజ్ఞుడిని. నందికొండ, నాగార్జున కొండలగుండా నీరు వస్తున్నదని 1957వ సంవత్సరంలోనే మా ప్రాంతంలోని ప్రజలు పాటలు పాడుకునే వారు. కానీ ఆ కలలన్నీ చెదిరిపోయాయి. ఒరిజనల్‌గా ఏ ప్రాంతం అయితే ఆయకట్టు క్రింద వుండవలసి వున్నదో, ముఖ్యంగా పాత నెల్లూరు జిల్లా కందుకూరు, కావలి ప్రాంతం అనాదిగా దుర్భిక్ష్యమైన ప్రాంతాలను ఆఖరున సాగర్ డ్యామ్ క్రిందకు తీసుకువచ్చి ఏదో కొంచము వరి అన్నం తినే అవకాశం కల్పిస్తామని ఆ రోజు చెబితే, తరువాత, తరువాత వచ్చిన రాజకీయనాయకులు అనండీ, అధికారులు అనండీ వారి స్వార్థం కోసం పూర్తిగ ఆ ప్రాంతం మొత్తంగా తీసిపారేసి కృష్ణా డెల్టా ఎడమ కాలువ, కుడి కాలువ అని చెప్పి రమారమి 22 లక్షల ఎకరాల ఆయకట్టును తీసుకురావడం జరిగింది. కనీసం ఈ 22 లక్షల ఎకరాలైనా సరే సరైన ఆయకట్టుగా వారు చేసుకోవడానికి నీరు సరైన పద్ధతిలో అందించగలిగితే బాగుంటుంది. పోయిన ప్రాంతం ఎలాగు పోయింది. పారి పోయిన నీటి కోసం మనం చింతిస్తే లాభం లేదు. కనీసం మన రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు అయినా సరైన నీటి సదుపాయం వస్తుందని అనుకుంటూ వుంటే దానికి కూడా తగు జాగ్రత్తలు తీసుకోకుండా ఈ ప్రాజెక్టు ఏరియా మొత్తాన్ని కూడా కకావికలంగా చేసే పనులు జరుగుతున్నాయని చెప్పడానికి చాలా చింతిస్తున్నాను. ఒక ప్రభుత్వ హయాంలో జరిగినది కాదు ఇది. గత 30 సంవత్సరాలుగా మనం చూస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం చాలా కాలం అధికారంలో వున్నది, తరువాత మిగతా ప్రభుత్వాలు కూడా అధికారంలో వున్నాయి. ఇవి పవిత్రమైన దేవాలయాల వంటివని పండిట్ జవహర్‌లాల్ నెహ్రుగారు చెప్పిన పద్ధతిలో వాటిని చేపట్టడానికి సరైన జాగ్రత్తలు తీసుకోలేదనే విషయాన్ని చెప్పుకోవలసి వస్తున్నది. ముఖ్యంగా ఈనాడు కాలువల గురించి కానీ, ఆయకట్టు గురించి కానీ, లేదా హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ స్టేషన్ గురించి కానీ పెద్దలు చాలా మంది చెప్పారు. నేను ముఖ్యంగా డ్యామ్ ప్రాపర్ గురించి మాట్లాడుతున్నాను. ఈనాడు పెద్దలు గోవర్ధనరెడ్డిగారు తెలంగాణా, తెలంగాణా అని మాట్లాడుతూ వుంటారు. మా దృష్టిలో అది ఎప్పుడు లేదు. ఇది పూర్తి ఆంధ్రప్రదేశ్. ఏ ప్రాంతానికి మంచి జరిగినా అది ఆంధ్రరాష్ట్ర ప్రజలకు జరుగుతున్నదనే విషయాన్ని మేము పూర్తి స్థాయిలో విశ్వసిస్తూ వారికి కూడా ఈ విషయాన్ని చెబుతున్నాను. డ్యామ్ సేఫ్టీ విషయానికి వచ్చేసరికి ఆరు కమిటీలను వేయడం జరిగింది. అవి 1989వ సంవత్సరం నుంచీ 2000 సంవత్సరం మార్చి నెల వరకు కూడా అవి ఎన్నో రెకమెండే షన్సను ఇచ్చాయి.

వీటన్నిటిని మేము ఎందుకు చెబుతున్నామంటే హైదరాబాదు నుంచి మా ప్రాంతానికి పోవడానికి ఇదే దారి. కొంత కాలం నుంచీ ఈ హెవీ ట్రాఫిక్‌ను పూర్తిగా అక్కడి నుంచి త్రూ మిర్యాలగూడ డైవర్ట్ చేయడం జరిగింది. తీవ్రమైన వైబ్రేషన్స్‌కు డ్యామ్ దెబ్బతినే అవకాశం వున్నదని నిపుణులు చెబుతున్నారు. 'చీమలు నడుస్తూ, నడుస్తూ వుంటే బండలు కూడా అరిగి పోతాయనే ' సామెతను మనం వింటూ వుంటాము. ముఖ్యంగా అక్కడక్కడ ఈ ఎర్త్ కేవిటీస్ ఫార్మ్ అయిన విషయం సభ దృష్టికి తెస్తున్నాను. వీటన్నిటిని సరిగ్గా చేపడుతున్నారా, లేదా? ఈ ఆరు కమిటీలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎలా వచ్చింది? ఇప్పటికి కూడా ఎస్.ఆర్. రామమూర్తిగారు, చలపతిరావుగారి అధ్యక్షతన లేటెస్ట్ కమిటీ కొన్ని రికమెండేషన్స్ చేయడం జరిగింది. ఎర్త్ డ్యామ్‌లో కేవిటీస్ కానీ లేదా డ్రైనేజ్ హోల్స్‌లో బ్లాకింగ్ అవడం వలన కానీ వీటన్నిటి వలన కూడా డ్యాము డ్యామేజ్ అయ్యే అవకాశం వున్నది. ఇదే గాకుండా ట్రాఫిక్‌ను కూడా ఎప్పటికి డైవర్షన్ చేయడానికి ఈ మధ్యనే 24 కోట్ల రూపాయలతోటి ఆర్ అండ్ బి డిపార్ట్‌మెంట్ వారు ఎ.పి.ఇ.ఆర్.సి. క్రింద ఒక బ్రిడ్జ్ కన్‌స్ట్రక్షన్ కోసం శాంక్షన్ ఇవ్వడం జరిగింది. టెండర్లు, స్ట్రక్చర్లు, టెక్నికల్ శాంక్షన్, అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అని సంవత్సరాల తరబడి ఏ పనిని టేకప్ చేయలేని పరిస్థితి వున్నది. అవుటాఫ్‌దవే పోయి

ప్రైయారిటీ బేసిస్ మీద వెంటనే ఈ  డైవర్షన్ బ్రిడ్జ్‌ని తయారు చేయగలిగితే రాబోయే తరాల వారికి కూడా డ్యామ్‌ను  సేఫ్‌గా ఇవ్వగలిగే అవకాశం వున్నది.  ఇదొక్కటే కాదు పైనుంచి 5, 6 ప్రాజెక్టులు కలిసి వస్తున్నాయని ఇందాకే శివప్రసాదరావుగారు చెప్పారు.  చాలా చోట్ల చూస్తున్నాము.  ఈ చెయిన్ రిజర్వాయర్స్ కానీ,  చెయిన్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ కానీ ఒక్కటి పైన తెగితే ఆ  ప్రెజర్ క్రింద వున్న ఆఖరి రిజర్వాయరు మీద పడే అవకాశం వున్నది.  దాని క్షేమం కోసం అయినా సరే వీలైనంత త్వరగా ఈ డైవర్షన్  బ్రిడ్జ్‌ని వెంటనే  చేయించాలని ఈ ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నాను.   డైవర్షన్ బ్రిడ్జ్‌కి ఇంపార్టెన్స్ ఇచ్చి తగిన జాగ్రత్తలు తీసుకుని చేయాలని  కోరుతున్నాను.  రమారమి 20 కిలోమీటర్ల టన్నల్స్‌కు పోతే అక్కడ ఏ కొండలు లేవు.   కందుకూరు, కావలి ప్రాంతాలలో కొండలు లేవు.  పెద్ద, పెద్ద నదులు కూడా లేవు.  చాల సులభమైన పని.ఆ ప్రాంతానికి కొన్ని బ్యాలెన్సింగ్ రిజర్వాయర్స్ ఇవ్వాలి.  ఎందుకంటే నాగార్జున సాగర్ క్రింద ఒరిజనల్‌గా  వుండే ఆయకట్టులో నీటిని డిడక్ట్ చేయడం జరిగింది.  ఇప్పుడు కూడా ఆ ప్రాంతంలో కరువుకాటకాలు  వున్నాయి.  వేసవి కాలం వస్తే  త్రాగడానికి మంచి నీరు దొరకని పరిస్థితి వున్నది.  ఇలాంటి ప్రాంతాలకు ఏదయినా స్పెషల్ ప్యాకేజ్  ఇచ్చి చేయాలి.   పాలేరు రివర్  మీద బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కట్టమని నేను  శాసన సభ్యుడిగా అయిన ఆరు సంవత్సరాల నుంచీ అడుగుతున్నాను.  మా నాన్నగారు కూడా ఇదే హౌస్‌లో 18 సంవత్సరాలు శాసన సభ్యుడిగా వున్నారు.  ఆయన కూడా 1978వ సంవత్సరములో అడిగారు.  ఎలాగయితే మా ప్రాంతం మొత్తాన్ని ఆయకట్టునుంచి వెలివేయడం జరిగిందో దాని కోసం ఈ స్పెషల్  ప్రాజెక్ట్‌లు ఇచ్చి ఆ ప్రాంతాలను కాపాడితే బాగుంటుందని  ప్రభుత్వాన్ని, ముఖ్యంగా ఇరిగేషన్  శాఖామాత్యులను కోరుకుంటూ  ఆ ప్రాజెక్ట్స్  రిపోర్టు కూడా వారికి సబ్‌మిట్ చేస్తున్నాము.  దయచేసి వాటిని టేకప్ చేయవలసినదిగా కోరుకుంటూ ఎట్టకేలకు  ఈ అవకాశం ఇచ్చినందులకు ధన్యవాదాలు తెలియజేస్తూ  సెలవు తీసుకుంటున్నాను.

ఉ.11.10

(డా.ఎం .వి. కృష్ణారావు అధ్యక్షస్థానంలో ఉన్నారు)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ: అధ్యక్షా, దురదృష్టం ఏమంటే రాష్ట్రమంతటా వర్షాలు పడి ఫ్లడ్స్ వచ్చి వాగులు, వంకలు పొంగి పొర్లుతూ వుంటే, నాగార్జునసాగర్ ఆయకట్టు క్రింద వున్న రైతుల  భవిష్యత్తు అర్థం కాకుండా వుంది.  అక్కడి రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా వుంది.  నాగార్జునసాగర్ రైట్ కెనాల్‌కి వచ్చే నీరు ఆపుతున్నట్లుగా సి. ఇ.  గారు ఒక స్టేట్‌మెంట్ యిచ్చారు. నారు పోసుకొని, నాట్లు వేసుకోవలసిన రైతులు దీనివల్ల అగమ్యగోచరమైన పరిస్థితిలో పడ్డారు.  గత  శాసనసభ సమావేశాల కాలం నుండి మేము చెబుతున్నాము.  కర్నాటకలోని ఆల్మట్టి డ్యాం, కరగోడు డ్యాం  విషయంలో మేము మొదటినుండి చెబుతూనే వున్నాము.  ఈ రెండు డ్యాంల యొక్క క్యాచ్‌మెంట్ ఏరియాలో పడ్డ వర్షాలకు ఆ రెండు డ్యాములు నిండి, ఆ తరువాత శ్రీశైలం డ్యాం నిండి, ఆ తరువాతనే నాగార్జునసాగర్ డ్యామ్‌కు  నీరు రావడం జరుగుతుంది.  ఈ డ్యాం క్రింది రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా వున్నట్లుగా గత మూడు సంవత్సరాలుగా  మొత్తుకుంటున్నాము. మీ ద్వారా మంత్రిగారిని ఒక విషయం అడుగుతున్నాను.  నాగార్జునసాగర్ రైట్ కెనాల్ క్రింద వున్న చంద్రవంక ఆక్విడక్ట్  ప్రతి సంవత్సరం బ్రీచ్ అవుతుంది.  మెయిన్ కెనాల్ క్రింద వున్న బండ్స్ లీక్ అయి  మంచి సీజన్‌లో, రైతుకు పంట చేతికి అందివచ్చే ఫిబ్రవరి నెలలోనే బ్రీచ్ కావడం, 20, 25 రోజులు రైతులు నీరు లేకుండా  వుండే  పరిస్థితి ఏర్పడుతోంది.  గతసంవత్సరం మిర్చి, ప్రత్తి పంటలు వేసుకున్న రైతులు  మునుం ఎప్పుడూ చూడని విధంగా కమర్షియల్ ట్యాంకర్స్‌తో నీరు తెప్పించుకొని  పంటకు పెట్టుకున్నారు.  మంత్రిగారు కూడా వచ్చి చూశారు.  అధికారులు యిచ్చిన స్టేట్‌మెంట్ ప్రకారం చంద్రవంక ఆక్విడక్ట్ మూడు, నాలుగు కిలోమీటర్లు వుంటే తప్ప సరిపోదు. ఈ సంవత్సరం కేవలం రు. 10 లక్షలు మాత్రమే ఖర్చు చేసినట్లుగా చెబుతున్నారు.  11 లక్షల క్యూసెక్కుల నీరు అందులో వదులుతే   మెయిన్ కెనాల్ తెగే పరిస్థితిలో వుంది.   దానికి సంబంధించి ఏమి చర్యలు తీసుకున్నారో మంత్రిగారు తెలియజేయవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.  నాగార్జునసాగర్ రైట్ కెనాల్ క్రింద ప్రపోజ్ చేసిన ప్రాజెక్టులు చాలావరకు మొదలుపెట్టని పరిస్థితి  ఈరోజువరకు వుంది.  మా పొలాలు రాజుపాలెం, బెల్లంకొండ, అమరావతి బ్రాంచ్ కెనాల్ క్రిందకు వస్తాయి.  కానీ అందులో సగం ప్రాంతానికి నీటితీరువా వసూలు చేస్తూ వుండగా, మరొక సగం ప్రాంతానికి నీటితీరువా వసూలు

చేయడం లేదు.   సగం ప్రాంతం టెయిల్ ఎండ్ ఏరియాగా వుంది.  ఈ పరిస్థితిలో  నాగార్జునసాగర్ క్రింద ప్రపోజ్ చేసిన పులిచింత  రిజర్వాయర్ సంగతి 1981లో కీర్తిశేషులు యన్.టి.  రామారావుగారు ఫౌండేషన్ స్టోన్ వేసినా  యింతవరకు పట్టించుకోలేదు.  నేను గోవర్ధనరెడ్డిగారు చెప్పినట్లు చెప్పను.  ముంపు గ్రామాలు నా నియోజకవర్గంలో వుండే పరిస్థితి వుంది. పులిచింతల భవిష్యత్తు ఏమిటి?  2000 సంవత్సరంలో బచావత్ అగ్రిమెంట్ ప్రకారం కృష్ణా వాటర్స్ విషయంలో రీఅగ్రిమెంట్ చేసుకోవలసిన పరిస్థితి వుంది.   ఇటువంటి పరిస్థితుల్లో పులిచింతల ఇంతవరకు మొదలుపెట్టనందున ఎప్పుడు మొదలుపెట్టబోతున్నారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.  పులిచింత రిజర్వాయర్ లేనందున విజయవాడ వద్ద కృష్ణా బ్యారేజ్ నుండి కొన్ని వందల క్యూసెక్కుల వాటర్  సముద్రంలో కలుస్తోంది.  ఆ నీటిని నిల్వ చేయవలసిన ఆవశ్యకత, అవసరం ఎంతయినా వుంది. నీటి గుంటల ద్వారా నీరు నిల్వ చేయాలని అంటున్నారు.  ఎన్ని నీటి గుంటలయితే పులిచింతల అవుతుంది? రిహాబిలిటేషన్ , కాంపెన్‌జేషన్ విషయంలో  ముందే సెటిల్ చేసి పులిచింతల ప్రాజెక్ట్ మొదలుపెట్టవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతయినా వుంది.

ఒక చిన్న సజెషన్.  మాప్రాంతంలో పిల్లేరు వాగు పారుతూ వుంటుంది సంవత్సరం పొడవునా.  మంత్రిగారు ఈమధ్య అక్కడకు వచ్చినప్పుడు రైతులు లారీలలో వచ్చి రిప్రజెంట్ చేశారు.  మంత్రిగారు  ఆలోచిస్తామని, దాని గురించి పరిశీలన చేస్తామని అన్నారు.  పిల్లేరు వాగును బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో కలుపుతే మూడు మండలాలలోని టెయిల్ ఎండ్ భూముల సమస్య తీరుతుంది.  దాన్ని గురించి ప్రభుత్వం ఎంతమటుకు పరిశీలన చేసింది?  పిల్లేరును బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో కలుపుతారా, లేదా?  1993 - 1994 ప్రాంతంలో  భాస్కరరెడ్డి గారు నాగార్జునసాగర్ రైట్ కెనాల్ దగ్గరకు వచ్చినప్పుడు , టెయిల్ ఎండ్ ప్రాంతాలకు నీరు కావాలంటే  సర్వేచేయించడం జరిగింది.  రు. 300 కోట్లు అవుతే కానీ సరిపోదని అప్పుడున్న అధికారులు రిపోర్టు యివ్వడం జరిగింది.  ఇప్పుడు రు. 500 కోట్లు అవుతేగాని పూర్తయ్యే పరిస్థితి లేదు.  ఈమధ్య కాలంలో నీటి సంఘాలు పెట్టారు.  నీటి సంఘాలకు యిచ్చే డబ్బు విషయంలో నోరున్న వాళ్లు కూర్చొని పంచుకునే పరిస్థితి ఏర్పడింది.  దాన్ని నివారించవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతయినా వుంది.  నీటిసంఘాల ద్వారా  చిన్న చిన్న కాల్వల రిపెయిర్స్ అవుతే జరుగుతూ వుండవచ్చు.  కానీ 75 శాతం నిధుల విషయంలో పంచుకునే కార్యక్రమం జరుగుతోంది.  దాన్ని నివారించే విషయం గురించి ప్రభుత్వం ఆలోచన చేయాలి.  నోరు వున్న వాళ్లు, దొంగలు దొంగలు ఊళ్లు పంచుకునే కార్యక్రమం క్రింద జరుగుతోంది. పంచాయతీ, మండల్ ఎలక్షన్స్ కంటే కూడా నీటి సంఘాల ఎన్నికలకు ఎక్కువ ప్రాధాన్యత యిచ్చే పరిస్థితి వుంది.  దీని ద్వారా డబ్బు సులభంగా సంపాదించవచ్చుననే అభిప్రాయం గ్రామీణుల్లో ఏర్పడింది.  దీని విషయంలో ఆలోచన చేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.  పులిచింతల ప్రాజెక్టు భవిష్యత్తు ఏమిటి అని తమ ద్వారా అడుగుతున్నాను.  పిల్లేరును బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌లో కలుపుతారా?  నాగార్జున సాగర్ రైట్ బ్రాంచ్ కెనాల్‌కు సంబంధించి కాంప్రిహెన్సివ్  ప్రాజెక్టును కాంగ్రెస్ పార్టీ అధికారంలో వుండగానే  తయారు చేయడం జరిగింది.  మీరు దాన్ని టేకప్ చేస్తారా?

శ్రీ డి .  ఉమామహేశ్వర రావు:(నందిగామ)  అధ్యక్షా, కృష్ణా వాటర్ ట్రిబ్యునల్  అవార్డ్ ప్రకారం  నాగార్జునసాగర్ రిజర్వాయర్ క్రింద 281 టియంసి  నీరు  ఎలాట్ చేయడం జరిగింది.  లెఫ్ట్  కెనాల్‌కు 132 టియంసి, రైట్ కెనాల్‌కు 132 టియంసి కేటాయించగా  మిగతా 17 టియంసి వాటర్ ఎవాపరేషన్ లాసెస్ క్రింద ఎలాట్ చేయడం జరిగింది.  క్రిందటి సంవత్సరం లెక్కలను గనుక చూసినట్లయితే జోన్ వన్ క్రింద వచ్చే నల్గొండ జిల్లాకు 29.7.99 నుండి 19.3. 2000 వరకు 83.52 టియంసి  యివ్వడం జరిగింది.  జోన్ రెండు క్రింద  నల్గొండ, ఖమ్మం, కృష్ణా జిల్లాలకు  10.8. 99 నుండి  19. 3. 2000 వరకు  42.82 టియంసి నీరు  యిచ్చారు.  జోన్ మూడు క్రింద  ఖమ్మం, కృష్ణా జిల్లాలకు 1.12.99 నుండి 19.3.2000 వరకు 10.70 టియంసి నీరు యిచ్చారు.  132 టియంసిల నీటిలో ఖమ్మం, కృష్ణా జిల్లాలకు 10 టియంసి నీరు యిచ్చారు.  ఆయకట్టు క్రింద 2 లక్షల 37 ఎకరాల భూమి వుంటుంది.  జోన్ ఒకటిలో  3 లక్షల 73 వేల ఎకరాల ఆయకట్టు, జోన్ రెండులో 3 లక్షల 71 వేల ఎకరాల ఆయకట్టు  వుంటుంది.  ఈ రకంగా యిచ్చిన తరువాత  కూడా ఆంధ్ర, తెలంగాణా అని మాట్లాడడం చాలా

బాధాకరంగా వుంది. మేమంతా అన్నదమ్ముల్లాగా బ్రతుకుతున్నాము. కాకపోతే సమస్య ఏమంటే, ఈ కాల్వలను వదలినప్పుడు నాగార్జునసాగర్ డ్యామ్‌లో రోజూ 11 వేల క్యూసెక్కుల నీటిని వదలుతున్నారు. ఇరవై సంవత్సరాల క్రితం మెయిన్ కెనాల్ లైనింగ్‌కు సంబంధించి షాబాద్ బండలు వేశారు కాంట్రాక్టర్లు . రైతుల అమాయకత్వం వల్లనో , నిర్లక్ష్యం వల్లనో, లేదా రాజకీయ నాయకుల నిర్లక్ష్యం వల్లనో , కాంట్రాక్టర్ల దోపిడీ వల్లనో , వేసిన లైనింగ్ స్లాబ్స్ కారణంగా వదలిన 11 వేల క్యూసెక్కుల నీటిలో 30 శాతం వరకు అంటే రెండు వేల క్యూసెక్కుల నుండి మూడు వేల క్యూసెక్కుల వరకు , మైనర్‌లో, మేజర్‌లో తూముల దగ్గరకు వెళ్లేవరకు వేస్ట్ కావడం జరుగుతోంది. ఈరోజు నాగార్జునసాగర్ డ్యామ్ క్రింద లెఫ్ట్, రైట్ కెనాల్స్‌లో 20 లక్షల ఎకరాల భూమికి నీటిని యిస్తున్నాము. మొత్తం 20 లక్షల ఎకరాల్లో ఆథరైజ్డ్ , అనాథరైజ్డ్ అన్నీ లెక్కలు తీసి ఆయకట్టు రైతులందరికీ న్యాయం చేయవలసిన అవసరం వుంది. నల్గొండ ప్రాంతంలోని కొన్ని ఏరియాస్‌లో ముఖ్యంగా ముత్యాల, జానపాడు, నందిగామ, ఏటూరు, మద్దిలేరు, మైలవరం మొదలైన ప్రాంతాలలోని టెయిల్ ఎండ్ ప్రాంతాల రైతులు, వారు ఆంధ్ర ఏరియాలో వున్నా, తెలంగాణా ఏరియాలో వున్నా నష్టపోతున్నారు. జోన్ వన్‌లో వారాబంది సక్రమంగా అమలు చేసినప్పుడు 40 బస్తాల వరకు ధాన్యం సక్రమంగా వస్తోంది. నీరు ఎక్కువ పెట్టుకుంటే 20 బస్తాల ధాన్యమే వస్తోంది. నాగార్జున సాగర్ డ్యాంకు సంబంధించి మంత్రిగారు శ్రద్ధ తీసుకొని కనీసం మూడు సంవత్సరాలు వుండే విధంగా సి. ఇ. గారిని నియమించవలసిందిగా కోరుతున్నాను. రైట్ కెనాల్‌కు బ్రీచ్ పడితే మంత్రిగారితో మేము కూడా వెళ్లాము. మెయిన్ కెనాల్ మీద జీప్స్ కూడా తిరగని పరిస్థితి వుంది. మా నందిగామ దగ్గర మైనర్, మేజర్‌లో మేము జీప్స్‌లో తిరుగుతాము. బ్రీచెస్‌కు సంబంధించి తక్షణమే చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఉ.11.20

ఎక్కడ తప్పు జరిగితే అక్కడ యాక్షన్ తీసుకోండి . అదే విధంగా టేయిల్ ఎండ్ దగ్గర ట్యాంక్ బండ్‌ను ఒక దానిని నిర్మించాలని ప్రతిపాదన చేశారు. అది వచ్చినట్లయితే వాటర్ అంతా రివర్సబుల్ పంపింగ్ ద్వారా పవర్ జనరేట చేసుకోవచ్చు. అప్పుడు ఆ వాటర్ సముద్రంలోకి పోకుండా , ఆ వాటర్‌నంతా వాడుకోవడానికి అవకాశం ఉంటుంది . ఇందాక సభ్యులు నీటి సంఘాల గురించి మాట్లాడారు. మా ప్రాంతంలో అయితే బ్రహ్మాండంగా అధికారులు, నీటి సంఘాల అధ్యక్షులు పనిచేయడం వల్ల 20 ఏళ్ల తరువాత ఇబ్రహీంపట్నం, మైలవరం ప్రాంతాల్లో ఆయకట్టు చివర భూముల వరకు నీళ్లు ఇవ్వడం జరిగింది. ప్రస్తుతం మా దగ్గర 24,25 డిస్ట్రిబ్యూటరీ కమిటీలయితే ఉన్నాయి, కాని ప్రాజెక్టు కమిటీ లేదు. దానిని ఏర్పాటు చేయవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే విధంగా డ్యామ్ ద్వారా నీటిని వదిలేముందు మీరు ఒక యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోండి . ఏయే ప్రాంతాలకు ఎప్పుడెప్పుడు నీళ్లు ఇస్తారు, అదే విధంగా టేయిల్ ఎండ్ ప్రాంతాలకు ఎప్పుడు నీళ్లు ఇస్తారో చెప్పండి. ఇందాక గోవర్ధన్‌రెడ్డిగారు, శివప్రసాద్‌గారు మాట్లాడుతూ,ప్రాంతీయ అసమానతల గురించి చెప్పడం జరిగింది. వాటన్నింటిని ప్రక్కన పెట్టవలసిన అవసరం ఉంది. నాగార్జునసాగర్ క్రింద 22 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. ఒక్కొక్క రైతు దగ్గర నుండి ఒక బ్యాగ్ ధాన్యం చొప్పున వసూలు చేసే విధంగా మోటివేట్ చేయగల్గితే, మనకు దాదాపు 100 కోట్ల రూపాయాల వరకు వస్తుంది. దానిని మేయిన్ కెనాల్ లైనింగ్ కొరకు వినియోగిస్తే, 30 శాతం సీపేజ్ వాటర్‌ను మనం ఆదా చేసుకొంటే, 30 టి.ఎం .సి.ల వాటర్‌తో అనాథరైజ్డ్ ఆయకట్టును సాగులోకి తీసుకొనిరావచ్చు. తద్వారా అన్ని ప్రాంతాల రైతులకు న్యాయం చేయగల్గుతామని ఈ సందర్భంగా మంత్రిగారి దృష్టికి తీసుకొని వస్తూ, సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె.జానారెడ్డి:(చలకుర్తి) అధ్యక్షా, నా పేరు లేకపోయినప్పటికీ అధ్యక్షుల వారు అనుమతించినందుకు నా కృతజ్ఞతలు అధ్యక్షా, ఇప్పుడే గౌరవ సభ్యులు చెప్పినట్లుగా, నాగార్జునసాగర్ చాల ప్రత్యేకమైనటువంటి ప్రాజెక్టు. జవహర్‌లాల్‌నెహ్రూ తెలియచేసినట్లుగా ఆధునిక దేవాలయం . చారిత్రాత్మక కట్టడం . ఆంధ్రప్రదేశ్‌కు అన్నపూర్ణ. 20 లక్షల ఎకరాలకు డ్యామ్ నీరు ఇస్తూ, కోట్లాది మందికి జీవనోపాధి కల్పిస్తూ, సుమారు 5 జిల్లాల్లోని ప్రజలకు ఉపయోగపడుతున్న ఈ ప్రాజెక్టులోని లోపాల్ని సరిచేసి, ప్రాజెక్టు నీటి సదుపాయాన్ని సక్రమంగా వినియోగపడడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇప్పుడే సభ్యులు వారి వారి అనుభవాల్లో ఉన్న అనేక సూచనలు అందచేసి ఉన్నారు. నేను ఒకటి, రెండు సూచనలు చేసే ముందు ప్రభుత్వానికి ఒకటి రెండు విషయాలను గుర్తు చేస్తున్నాను. ముఖ్యంగా ఇందాక సభ్యులు ఒకరు మాట్లాడుతూ, తెలంగాణ, ఆంధ్ర అనే భావన రావద్దని అన్నారు. ఇక్కడ తెలంగాణ, ఆంధ్ర అనే సమస్య కాదు మనం నాగార్జునసాగర్‌ను ఒక ప్రాజెక్టుగా నే భావిస్తూ, దానిని ఉదాహరణగానే తీసుకోవాలే తప్ప వేరే కాదు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే అంశం మీద వేసిన కమిటీలు గాని, వాటి తాలూకు రికమెండేషన్స్ కోట్ చేసిన పరిస్థితులను కాని ఉదాహరణలుగానే తీసుకోవాలని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

ముఖ్యంగా ఈ ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఈ సంవత్సరం నాగార్జునసాగర్ నీటి పారుదల క్రింద ఉన్న రైతాంగానికి చాల ఇబ్బంది కల్గింది. ఈ సంవత్సరం జూన్ 15వ తేదీ లోపల నీళ్లు ఇస్తామని చెప్పిముందుగానే ప్రకటన ఇచ్చి, ప్రజలను, రైతులను నమ్మించినప్పటికీ, అందుకు అవసరమైన చర్యలను ఈ ప్రభుత్వం తీసుకోకపోవడం చాల బాధాకరమైన విషయం . ఇది ప్రభుత్వ నిర్లక్ష్యమని చెప్పి నేను గుర్తు చేస్తున్నాను. ఆనాడు నాగార్జునసాగర్‌లో నీళ్లు ఉన్నప్పటికీ, వాటిని నిలువచేసుకోలేకపోయారు. దానికితోడు మాన్‌సూన్స్ సక్రమంగా రాకపోవడం జరిగింది. అది ప్రకృతి వైపరీత్యం అయితే, ప్రభుత్వం ముందుచూపుతో ఆలోచించకుండా, దూరదృష్టి లేని కారణంగా సకాలంలో రైతులకు నీటిని అందించలేకపోయింది ఈ ప్రభుత్వం . ఆఖరకు జూలై 1వ తేదీన నీళ్లను ఇవ్వడం జరిగింది. అంటే దాదాపు 1 నెల రోజుల తరువాత ఇవ్వడం వల్ల నార్లు అన్నీ ఎండిపోయాయి, కొన్ని చోట్ల వేసిన నారు పనికి రాకుండా పోయింది. దాని వల్ల ఎకరానికి 40 బస్తాల ధాన్యం రావలసింది, 20,30 బస్తాల ధాన్యం రావడం, ఖర్చులు ఇబ్బడిముబ్బడిగా పెరగడం, ఆ పెనుభారం అంతా ఆఖరికి రైతాంగం మీద పడింది. ఇది ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం కాదా అని అడుగుతున్నాను.

ఇంతకు ముందే మిత్రులు చెప్పారు నాగార్జునసాగర్ బహుళార్థసాధక ప్రాజెక్టు అని. అయితే దీని ప్రధానోద్దేశ్యం వ్యవసాయరంగానికి నీటిని అందించడం . దాని తరువాతే మిగులు జలాలను విద్యుత్ ఉత్పత్తికి వినియోగించాలి. విద్యుత్ ఉత్పాదనకు ప్రాధాన్యం ఇచ్చి రైతాంగాన్ని సఫర్ చేసే పరిస్థితి దాపురించకూడదని అనేకసార్లు మేము తెలియచేయడం జరిగింది . అయినప్పటికీ విద్యుత్ ఉత్పాదనకు ముందు నీళ్లు ఇవ్వడం వల్ల ఈ సంవత్సరం రైతాంగం నష్టాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది. దానిని ప్రభుత్వం గుర్తించాలని చెప్పి తెలియచేస్తున్నాను.

రెండవది, లిఫ్ట్ ఇరిగేషన్ గురించి చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద నిర్మించిన లిఫ్ట్ ఇరిగేషన్స్ టేయిల్ ఎండ్ రైతుల అవసరాల్ని తీర్చలేకపోతున్నాయి. నల్గొండ, ఖమ్మం జిల్లాల్లో ఏర్పాటు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్స్ అవసరమైన మేరకు నీటిని అందించలేకపోతున్నాయి, దానికి కారణం డిజైన్స్‌లో లోపాలే. ఒక లక్ష ఎకరాల వరకు నీటి వసతి కల్పించాలని ప్రాజెక్టు రిపోర్టులో పొందుపరిస్తే, ఈనాడు, 60,70 వేల ఎకరాల వరకు మాత్రమే నీటి సదుపాయం కల్గుతున్నది. ఇంకా 30 వేల ఎకరాలకు నీటివసతిని కల్పించవలసి ఉంది. అయితే ఇప్పుడు నీటి వసతి అందుతున్న 60,70 వేల ఎకరాలకు కూడ వివిధ కారణాల చేత పూర్తిగా నీరు అందక, కేవలం 20,25 వేల ఎకరాలకు మాత్రమే నీరు పారుతున్నది. అంచేత ఈ లిఫ్ట్ ఇరిగేషన్స్‌ను నాగార్జునసాగర్ ప్రాజెక్టలో అంతర్భాగమే అనే అంశాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం వల్ల రైతులు అప్పుడప్పుడు బాధలు పడుతున్నారు. వారు పడుతున్న బాధలు ఇంతా అంతా కాదు. దాని వల్ల తెలంగాణా ప్రాంత రైతుల పట్ల వివక్షత చూపబడుతున్నదనే ప్రమాదం తలెత్తుతున్నది. లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద నీటిని వాడుకుంటున్న టేయిల్ ఎండ్ రైతుల నుండి రూ.200 లు వసూలు చేస్తున్నట్లు,గా చెప్పారు. అయితే ఈ లిఫ్ట్ ఇరిగేషన్స్ అనేవి నాగార్జునసాగర్‌లోని అంతర్భాగముగా చూడాలని ప్రభుత్వానికి తెలుసు . అయినా వసూలు చేస్తున్నారు. ఈ విషయమై మేము అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకొనివచ్చాం . తాత్కాలిక ఉపశమనం కొరకు ప్రభుత్వం వెంటనే కరెంట్ ఇచ్చి సేద్యానికి నీళ్లు వదిలిపెట్టినందుకు కృతజ్ఞతలు . కాని ఇది తాత్కాలిక పరిష్కారం మాత్రమే. అందుచేత, రెండు ప్రాంతాల్లో వివక్షతకు అవకాశం లేకుండా శాశ్వత పరిష్కార చర్యలను

తీసుకనే ప్రయత్నం చేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద ఉన్న ఆయకట్టు ప్రాంతంలో ఒక లక్ష ఎకరాల టేయిల్ ఎండ్ ప్రాంతాలకు నీటిని అందించేందుకు గాను కొంత డబ్బు ఇచ్చి, ఫేజ్డ్ మ్యానర్‌గా పూర్తి చేయాలని చెప్పి 1983–84లో ప్రయత్నం చేశారు . అయితే కేవలం 40 వేల ఎకరాలకు మాత్రమే నీటిని అందించారు ఇంకా 40,50 వేల ఎకరాలు అట్లాగే ఉండిపోయింది. ఆ విధంగా మిగిలిపోయిన భూమికి ఎత్తి పోతల పథకాల ద్వారా గాని, మళ్లింపు చర్యల ద్వారా కాని, లేదా చిన్న, చిన్న రివర్స్ ద్వారా కాని పూర్తి చేయడానికి అనేక పథకాలున్నప్పటికీ, అవన్నీ మూలపడి ఉండటం వల్ల , ఇప్పటివరకు పూర్తి కాకపోవడం వల్ల,ఆ భూములన్నీ బీడు భూములుగా ఉండిపోయాయి. ఒక్క నా నియోజకవర్గంలోనే 20,30 వేల ఎకరాల టేయిల్ ఎండ్ భూములున్నాయి అని ప్రభుత్వానికి గుర్తు చేస్తున్నాను. ఈవేళ లక్ష ఎకరాలకు నీటిని అందించే ప్రాజెక్టు కట్టాలంటే, 600,700 కోట్ల రూపాయాలు కావాలి. కాని 5,10 కోట్ల రూపాయాలు ఎస్టిమేట్‌తో ప్రాజెక్టులు ఆమోదిస్తే, టేయిల్ ఎండ్ గ్రామాలకు నీటి వసతి కల్పించలేము. కనీసం 50,60 కోట్లరూపాయాలు అయినా కేటాయిస్తే, బీడు భూములుగా మారుతున్న టేయిల్ ఎండ్ ప్రాంతాన్ని సేద్యంలోకి తీసుకొనిరావడానికి అవకాశం ఉంటుంది.

ఉ.11.30

అందుకనే, ఆఖరుగా నేను ప్రభుత్వానికి వివరించేది, ప్రతి సంవత్సరం జూన్ 15 – జులై 1 నాటికి నీళ్లు వదలిపెట్టడానికి చర్యలు తీసుకోవాలని. అవసరమైతే ఎలక్ట్రిసిటీకి నీరు ఆపుజేయాలి. ఈవేళ 524 అడుగుల నీరు అక్కడ ఉందంటే, ఎంత ప్రమాదకరమైన పరిస్థితి ఉందో ఆలోచించండి. అదృష్టవశాత్తు నిన్న మొన్న పైనుంచి నీరు వచ్చింది, లేకపోతే 10 రోజుల క్రితం 15 – 20 రోజులకు సరిపడే నీరు మాత్రమే ఉంది. అంటే 15 –20 రోజులకు నీరు పోతే, మొత్తం నాగార్జునసాగరు క్రింద 5 - 6 జిల్లాలకు కరవు కాటకాలు వచ్చే ప్రమాదం ఉండేది. అంటే అదృష్టవశాత్తు ప్రకృతి సహకరించింది తప్ప, ప్రభుత్వానికి మాత్రం దూరదృష్టి లేదని గమనించవచ్చు. ముందుముందైనా సరే, టెయిల్‌ఎండ్‌కు నీరు ఇవ్వడానికి జూన్ 15 – జులై 1 నాటికి నీళ్లు వదలి, అక్కడున్న లక్షా, రెండు లక్షల ఎకరాలను మోడర్నయిజ్ చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా వజీరాబాద్, ముదిమాణిక్యం, జానపాడు, మట్టంపల్లి, ఖమ్మం ప్రాంతం, కృష్ణా ప్రాంతాలలో ' ముత్యాల మేజర్' వంటి లాంగెస్ట్ కెనాల్సు 30–35 కిలోమీటర్లు పోవాలంటే గుట్ల మీదనుంచి, గట్ల మీద నుంచి, రిడ్జ్‌ల మీద నుంచి పోవాలంటే, నీరు సీపేజ్ అవుతుంది. అటువంటి కెనాల్సుకు లైనింగు చేయాల్సిన అవసరం ఉంది. ఎ.ఐ.బి.పి. స్కీము నుంచి గాని, మోడర్నయిజంగ్ ద్వారా గాని మేజర్సును అభివృద్ధి చేసి, టెయిలెండ్‌లో సఫర్ కాకుండా, లక్ష రెండు లక్షల ఎకరాల నాగార్జునసాగరు ఆయకట్టుకు న్యాయం చేయాలి.

అలాగే చారిత్రాత్మక కట్టడం నాగార్జున సాగరు గురించి మిత్రులు శివప్రసాదు గారు వివరించారు. దానికి బ్యూటిఫికేషను లేదు. రోడ్సు లేవు. లైన్సు లేవు. టూరిస్టు ప్లేస్‌గా ఈ చారిత్రాత్మక కట్టడానికి సవ్యమైన సౌకర్యాలు లేవు. కాబట్టి, ప్రత్యేకమైన నిధులు విడుదల చేసి, నాగార్జునసాగరును అందమైన ప్రాంతంగా తీర్చిదిద్దాలని మనవి చేస్తున్నాను. చాలా విషయాలున్నాయి. ఆఖరుగా చెప్పేది, 'కాడా ' మీటింగ్సు తరచుగా ఏర్పాటు చేసి, ఆయా ప్రాంతాల శాసనసభ్యులను, అన్ని పక్షాల వారిని సీజనుకు ముందుగా రెండేసి నెలల కొకసారి సమావేశపరచి, ఆ సమస్య లన్నింటినీ తీసుకుని చూస్తే వాటిని ఏ మేరకు చేస్తామనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకోడానికి వీలవుతుంది. కనుక అఖిలపక్షంతో 'కాడా' మీటింగ్సును తరచు ఏర్పాటు చేయాలని, అవసరమైన నిధులను కేటాయించడానికి, నాగార్జున సాగరు ప్రత్యేకతను నిలపడానికి ప్రయత్నం చేయాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం . వెంకటేశ్వరరావు :– అధ్యక్షా, సభ్యు లందరూ ఒకే మాట మీద ఈప్రాజెక్టులను నూతన దేవాలయాలుగా భావిస్తూ, చాలా సూచనలు చేశారు. ఆ విధంగా కొన్ని ఆవేదనలు కూడా వారు వెలిబుచ్చారు. ప్రత్యేకించి నాగార్జున సాగరు పూర్తి అయిందనే అభిప్రాయం అందరికీ ఉన్నప్పటికీ, ఇంకా కొన్ని ప్రాంతాలు డెవలప్ కావలసి ఉంది. లెఫ్ట్ బ్రాంచి కెనాల్ క్రింద దాదాపు థర్డ్ జోన్‌లో 70 వేల ఎకరాలలో పైనుంచి ఉన్న మేజర్లో గాని, మైనర్లో గాని అక్కడక్కడ టెయిలెండ్స్ మిగిలిపోయాయన్న వాస్తవంతో

సభ్యులతో ఏకీభవిస్తూ, ప్రత్యేకించి, దానికోసం ఎ.ఐ.డి.పి. నిధుల ద్వారా డబ్బులు మొబిలైజు చేసుకుని, దాదాపు రూ.85 కోట్లతో ఈ రోజు నాగార్జునసాగరును పూర్తి చేసుకోవాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందని గుర్తు చేస్తున్నాను. పెద్దలు చెప్పినట్లు, మిగిలిపోయిన గ్యాప్స్‌ను తీసుకుని ఈ ప్రాజెక్టు ఆయకట్టు క్రింద సంపూర్ణంగా చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని సభ్యులకు తెలియజేస్తున్నాను. అలాగే, ప్రత్యేకించి, ప్రాజెక్టు విషయానికొస్తే, చాలా విషయాలు చెప్పారు. మెయింటెనెన్సు సరిగా జరగడం లేదని వారు చెప్పారు. సభ ద్వారా ఒక మాట గుర్తు చేస్తున్నాను. కట్టిన ప్రాజెక్టులన్నింటికీ ఓ

అండ్ ఎం కింద నిధులు గాని, ప్రత్యేకమైన నిధులు గాని గతంలో ఇవ్వలేదని చెప్పవలసిన అవసరం లేదు. ఎకరానికి రూ.40 చొప్పున గతంలో ఏ నిధులైతే ఇచ్చేమో అందులో రూ.39 వరకూ శాలరీస్‌కు, ఎస్టాబ్లిష్‌మెంటుకూ సరిపోయేది. అటువంటి వాటిని బయట పెట్టాలని, మొత్తం సమూలంగా పాత విధానాలను మార్చి సక్రమమైన విధానంలో ప్రభుత్వం నిధులను కేటాయిస్తోంది. దాదాపు ఎకరానికి రూ. 100 చొప్పున కనీసం ఇవ్వాలని, వచ్చే రోజులలో రైతులనుంచి ఎంత శిస్తు వసూలు చేస్తున్నామో దానిలో నుంచి మేజర్ పోర్షను, అనగా రూ.100 చొప్పున ప్రతి క్రాపుకి ఇచ్చి, సగం క్రాపు వస్తే దానిలో 50 శాతం ఓ అండ్ ఎం కింద తీసుకుని అమలు చేస్తున్నాము. వాటర్ యూజర్సు అసోసియేషన్‌కి గాని, డి.సి.సి. గాని, ప్రాజెక్టు కమిటీకి గాని నిధులు కేటాయించి, అటు ప్రాజెక్ట్సు నుంచి మొదలు పెట్టి కెనాల్సు, డిస్ట్రిబ్యూటరీకి ఓ .అండ్ ఎం ద్వారా చేయాలని, సిస్టంను రెగ్యులేట్ చేయాలని ముందుకు పోతున్నామని సభ్యులందరూ గమనిస్తున్నారు. గత 3 సంవత్సరాలలో చాలా నిధులు ఇవ్వడం జరిగింది. ఈ లెక్క ప్రకారం ఒక్క నాగార్జున సాగరు ప్రాజెక్టు తీసుకుంటే ఈ 3 సంవత్సరాలలో దాదాపు రూ.100 కోట్లు దాకా ఇస్తున్నాము. 1998-99 లో దాదాపు రూ.89 కోట్లు , 1999- 2000లో రూ.80 కోట్లు తీసుకోవడం జరిగింది. వచ్చే రోజులలో ఈ ప్రాజెక్టు మెయింటెయిన్ చేయడానికి ఈ ఏర్పాటు చేయడం జరిగింది. నిధులు ప్రాజెక్టుతో బాటు కెనాల్సుకి, డిస్ట్రిబ్యూటరీకి ఇస్తున్నాము. ఇందాక పెద్దలు చెప్పినట్లు, ప్రాజెక్టు వద్ద కార్యక్రమాలకు, గార్డెన్ బ్యూటిఫికేషనుకు, గేట్సుకు, స్పిల్‌వేకు నిధులు ఇచ్చే విషయం గుర్తు చేస్తూ, సభ్యులు చేసిన సూచనల విషయమై కూడా వివరిస్తాను.

ప్రాజెక్టుకు ఇచ్చే నిధులతోబాటు అక్కడున్న మొత్తం డ్యాంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుంది. ఇందాకా పెద్దలు చెప్పినట్లు డ్యాం సేఫ్టీ గురించి గతంలో కూడా ఎన్నోకమిటీలు సూచనలు చేయడం జరిగింది. ఇందాకా చెప్పినట్లు, 1998లో హైలెవెల్ కమిటీ ఒకటి వేయడం జరిగింది. వారి సూచనల మేరకు కొన్ని కార్యక్రమాలు చేయడం జరిగిందని గుర్తు చేస్తున్నాను. ప్రత్యేకంగా డ్యాం సేఫ్టీ విషయంలో ప్యానల్‌కొన్ని సూచనలు చేసింది. అయితే దాదాపు 76 వ బ్లాకులో ఊటనీరు సీపేజీ వస్తోంది, దానిని అరెస్టు చేయాలని చెప్పారు. అలాగే రబ్బరు సీల్సు,గేట్సు, వైర్సు సరి చేయాలని, తగు చర్యలు తీసుకోవాలని చెప్పారు. అయితే స్పిల్‌వే దగ్గర 2వ బ్లాకులో గుంటలు పడినప్పుడు వాటికి కాంక్రీటు వేయడం జరిగిందని చెప్పారు.

ఉ.11.40

దానికి కూడా రూ.5,30,000 వెచ్చించటం జరిగింది. బ్లాక్ 53లో జాయింట్ ఎక్స్‌కవేషన్, పెయింటింగ్ చేపించటానికి సుమారు రూ.8,30,000 కేటాయించటం జరిగింది. అలాగే 43, 44, 45 బ్లాకులలో గేట్స్ అన్నీ కూడా ఎక్స్‌కవేట్‌చేయటం, వాటన్నింటికీ స్పిల్‌వేస్ బిగించటం కోసం రూ.6,75,000 ఖర్చుపెట్టటం జరిగింది. 33, 34 బ్లాకులలో స్పిల్‌వేస్ మరియు బకెట్స్ పోర్షన్ కొరకు రూ.1,00,000 వారు సూచించారు. అంత మొత్తం కేటాయించి ఆ పనిని చేయించటం జరిగింది. రిట్రిగేషన్ సర్వే పనులు ఉన్నాయి. రూ.3,10,000 పెట్టి వాటిని కూడా తీసుకోవటం జరిగింది. పెద్దలు శివప్రసాదరావుగారు మాట్లాడుతూ వాటర్ ఫోర్స్‌గా వచ్చేచోట, హెడ్ లెవెల్‌వద్ద కాంక్రీట్ వేయాలని చెప్పారు. ఆ పనిని ప్రతి సంవత్సరం తీసుకోవటం జరుగుతోంది. నిపుణులు చెప్పిన కార్యక్రమాలు స్పష్టంగా తీసుకుంటున్నాము. వారు మరో రెండు, మూడు సూచనలు చేశారు. ఇది ఎంతో ప్రాధాన్యం కలిగిన డ్యామ్ కాబట్టి దీని మీద ట్రాఫిక్ ఎలవౌ చేయకూడదన్నారు. డ్యామ్‌పై ట్రాఫిక్‌ను వెళ్లనీయటంవల్ల డ్యామ్ సేఫ్టీకి భంగం కలుగుతుందన్న మాట గతంలో కూడా చెప్పారు. అందువలననే ఈ రోజు నాగార్జునసాగర్ డ్యామ్‌పైనుండి ఏ హెవీ వెహికిల్‌ను పంపించటంలేదు. లైట్ వెహికిల్స్‌కు మాత్రమే పర్మిషన్ ఇస్తున్నాము. అక్కడే ఒక వాచ్ అండ్ వార్డ్ కూడా ఉంది. ఈ

విషయంలో మేము స్పష్టమైన చర్యలు తీసుకున్నాము. బ్రిడ్జి విషయంలో ఆర్ అండ్ బి వారితో మేము ఇప్పటికే మాట్లాడాము. రూ.22 కోట్లతో బ్రిడ్జ్ తీసుకోవటం జరుగుతుంది. ఈ సంవత్సరం ఆఖరు లోపల టెండర్స్‌వేసి ఈ కార్యక్రమం తీసుకునేవిధంగా యాక్షన్‌ప్లాన్ తయారుచేస్తున్నాము. గార్డెన్ విషయంలో, లైటింగ్ విషయంలో శివప్రసాదరావుగారు, జానారెడ్డిగారు చెప్పటం జరిగింది. నిజమే, గతంలో డ్యామ్‌పై బల్బులు కూడా లేని పరిస్థితులు ఉండేవి. హెడ్‌క్వార్టర్స్‌లో ఉన్న జానారెడ్డిగారు గతంలో ఇవన్నీ చూశారు. లైటింగ్‌తోపాటు మిగిలిన కార్యక్రమాలనుకూడా మేము ఓ అండ్ ఎమ్ క్రింద తీసుకుంటున్నాము. ఈ విషయం స్పష్టంగా వారికి కూడా తెలుస్తోంది.

ప్రాజెక్ట్‌వద్ద ఉన్న క్వార్టర్స్ విషయంలో కూడా చాలా సలహాలు ఇచ్చారు. క్వార్టర్స్ విషయం పరిశీలించటానికి ఇప్పటికే ఒక కమిటీని వేశాము. చాలా క్వార్టర్స్ అదనంగా ఉన్నాయి. క్వార్టర్స్‌లో అనాథరైజ్డ్ పర్సన్స్, రిటైరైనవారు ఉంటున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ క్రింద సుమారు 10,775 క్వార్టర్స్ ఉన్నాయి. అందులో ప్రాజెక్ట్‌వద్ద సుమారు 4,751 క్వార్టర్స్ ఉన్నాయి. అందులో తీసివేసినవి, ఇతర డిపార్ట్‌మెంట్స్‌కు హాండోవర్ చేసినవి సుమారు 1500 వరకు ఉన్నాయి. ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌వద్ద అదనంగా సుమారు 3000 క్వార్టర్లు ఉన్నాయి. క్వార్టర్స్ మెయింటైన్ చేయటంలో కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. వాటన్నింటి మెయింటెనెన్స్ ప్రాజెక్ట్ నుండే చేయాల్సి వస్తోంది. అందువలననే ఈనాడు ఈ విషయాలన్నీ పరిశీలించటానికి ఒక కమిటి వేసి ఆ కమిటి సూచనలు తూచా తప్పకుండా అమలుచేయటానికి ప్రయత్నంచేస్తున్నాము. రాబోయే రోజుల్లో ప్రాజెక్ట్‌వద్ద ఉన్న క్వార్టర్స్‌లో ఏవైతే అవసరం ఉన్నాయో వాటిని అట్టిపెట్టుకుని మెయింటైన్ చేస్తాము. అదనంగా ఉన్న క్వార్టర్స్‌ను ఏవిధంగా చేయాలనేది కూడా ఆలోచించి ఒక నిర్ణయం తీసుకుంటాము. శివప్రసాదరావుగారు చెప్పినట్లు ప్రాజెక్ట్ మెయింటెనెన్స్‌లో కరెంట్ బిల్లు సుమారు రూ.7 కోట్లు వస్తుంది. అక్కడ ఉన్న వారందరికి కూడా పవర్ సప్లై ప్రాజెక్ట్ నుండే ఇవ్వటం జరుగుతోంది. ఎలక్ట్రిసిటీ బోర్డ్‌కు టారిఫ్ కట్టినట్లయితే అదనపు భారం దీనిపై పడేసినట్లు అవుతుంది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని, ప్రాజెక్ట్ కమిటి సిఫారసులు గమనించి అవసరమైన చర్యలన్నీ తీసుకుంటాము. వచ్చే రోజులలో దీనిని అంతటినీ స్ట్రీమ్‌లైన్‌చేసి మరింత మెరుగ్గా మెయింటైన్ చేయటం జరుగుతుందని తెలియచేస్తున్నాను.

ఇంకా రెండు, మూడు విషయాలు చెప్పారు. అక్కడ ఉన్న పైప్‌లైన్స్ అమ్మటంలో కొంత అవినీతి జరిగిందని చెప్పారు. అక్కడ ఉన్న ఎక్స్‌ట్రా మెటీరియల్‌ను అమ్మటంలో కొన్ని అవకతవకలు జరిగాయని చెప్పారు. వాటి విషయంలో మేము డీటెయిల్స్ తెప్పించుకోవటం జరిగింది. అక్కడ ఉన్న పరికరాలను దాదాపు అయిదుసార్లు అమ్మటం జరిగింది. అందులో మొదటిసారి 42 మెషిన్స్ రూ.18,60,000కు, రెండవ సారి 32 యంత్రాలను సుమారు రూ.1,04,000కు, మూడవసారి 42 పరికరాలను రూ.9,86,000ను, నాల్గవసారి 114 పరికరాలను రూ.9,55,000కు, అయిదవసారి రూ.2,62,000కు అమ్మటం జరిగింది. మరికొన్ని పరికరాలు ఇంకా అమ్మకానికి రాలేదు. వాటికి ఇంకా టెండర్స్ పిలువలేదు. ఇవన్నీ దృష్టిలో పెట్టుకుని అమ్మకం జరుగుతుంది. మేము అంతా మానిటర్ చేస్తున్నాము. పైప్‌లైన్స్ విషయంగురించి చెప్పారు. అవన్నీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పైప్‌లైన్స్ కావు. అక్కడ ఉన్నవి ప్రాజెక్ట్‌కు సంబంధించిన పైప్‌లైన్స్ కావని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

మెయింటెనెన్స్ విషయంలో రెండు, మూడు సూచనలు చేశారు. పొరపాట్లు జరుగుతున్నాయనే మాట చెప్పారు. అవన్నీ నేను నోట్‌చేసుకున్నాను. అవన్నీ చిన్నచిన్నవి, వాటిపై తగిన చర్యలు తీసుకుంటానని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ముఖ్యంగా మౌళికమైన రెండు, మూడు విషయాలు గౌరవసభ్యులందరూ చెప్పారు. అందులో ఒకటి సర్కిల్స్ రీఆర్గనైజేషన్. డ్యామ్ సర్కిల్ తీసి వేశామనే మాట చెప్పారు. దానిని ఉంచితే బాగుంటుందని గౌరవసభ్యులు చెప్పారు. మీ ద్వారా గౌరవసభ్యులకు తెలియచేసేదేమంటే ప్రాజెక్ట్‌లకు ప్లాన్ మరియు నాన్‌ప్లాన్‌లలో నిధులు ఇవ్వటం జరుగుతోంది. ఈరోజు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ లేక ఏ ప్రాజెక్ట్ తీసుకున్నా నిధులలో 80, 90 శాతం శాలరీస్‌కే అనగా ఎస్టాబ్లిష్‌మెంట్‌కే సరిపోతుందని వేరే చెప్పవలసిన అవసరంలేదు. ఈ విషయం సీనియర్ సభ్యులు శివప్రసాదరావుగారికి కూడా తెలుసు. కాబట్టి ఈ రోజు

నిధులలో ఎస్టాబ్లిష్‌మెంట్‌కంటే వర్క్స్ కాంపొనెంట్‌కు ఎక్కువ కేటాయించాలనే ఉద్దేశ్యంతోనే ప్రాజెక్ట్ పనులను రీఆర్గనైజ్ చేయటం జరుగుతోంది. నాగార్జునసాగర్ క్రింద 8 సర్కిల్స్‌లో ఉన్నందువల్ల సుమారు రూ.56 కోట్లు సంవత్సరానికి జీతాలకే సరిపోతున్నాయి. వివిధ ప్రయత్నాల ద్వారా మనం మొత్తం ఖర్చులో రూ.60 కోట్ల నుండి రూ.70 కోట్ల వరకు తగ్గించుకోగలుగుతున్నాము. కనుక జీరో బేస్డ్ బడ్జెట్‌లోచేసింది మంచిదని మీరు అర్థంచేసుకోవాలి. ఈ రోజు మెకానికల్ సర్కిల్స్ పేరుమీద ఎన్నో కోట్ల రూపాయలు ఖర్చవుతున్నాయి కాబట్టి రీఆర్గనైజ్ చేసుకుని అక్కడ ఉన్న స్టాఫ్‌ను రాష్ట్రంలో వచ్చే క్రొత్త ప్రాజెక్ట్‌లపై ఉపయోగించుకునే విధంగా చర్య తీసుకున్నాము. డ్యామ్ సర్కిల్ విషయంలో కూడా ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నాము. దీనిని ప్రక్కనే ఉన్న మిర్యాలగూడా ఎస్.ఇ.కి హేండోవర్ చేయాలని అన్నారు. డ్యామ్‌లో ఉన్నవారందరినీ ఏమీ డిస్టర్బ్ చేయటంలేదు. అవసరమైతే మరో డివిజన్ పెట్టైనా సరే డ్యామ్ సేఫ్టీ చూస్తాము. ఒక్క ఎస్.ఇ.నే వేరే తీసుకుంటున్నాము. ఆవిధంగా రీఆర్గనైజ్ చేసుకుని డ్యామ్‌ను స్ట్రెంగ్థెన్ చేస్తామని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను. ఇంత పెద్ద సభలో గౌరవసభ్యులు మాట్లాడారు కాబట్టి గౌరవసభ్యుల ఆవేదనను అర్థంచేసుకుని డ్యామ్ సర్కిల్స్ విషయంలో క్షుణ్ణంగా ఆలోచించి డ్యామ్ సేఫ్టీ విషయంలో తగిన చర్యలు తీసుకుంటామని, గౌరవసభ్యుల సూచనలు పరిశీలిస్తామని తమరిద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

ఉ.11.50

అలాగే గౌరవ సభ్యులు ప్రత్యేకించి వాటర్ అలోకేషన్ విషయం గురించి కూడా చెప్పారు. చాలా సీనియర్ సభ్యులు, ఎంతో అనుభవం వున్న వారు, గోవర్ధన రెడ్డిగారు కూడా చెప్పారు. నేను గతంలో కూడా వారికి క్లారిఫై చేయడం జరిగింది. నాగార్జున సాగర్‌కు సంబంధించి, బచావత్ అవార్డ్ క్రింద కాని, ప్రాజక్ట్ అవార్డ్ క్రింద కాని, ఎడమ కాలువకు మీరు చెప్పినట్లుగా 132 టి.ఎం.సి.ల ప్రొటెక్షన్ వుంది. కుడికాలువకు 132 టి.ఎం.సి.ల ప్రొటెక్షన్ వుంది. కృష్ణా డెల్టాకు 181.2 టి.ఎం.సి.ల వాటర్ ఈ అవార్డ్‌లో అలోకేషన్ వుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. గత సంవత్సరంలో విడుదల చేసిన నీటి వివరాలను గౌరవ సభ్యులకందరికీ తెలియజేయడం జరుగుతుంది. ఏ సంవత్సరం కూడా లెఫ్ట్ బ్రాంచ్‌కు ఇచ్చిన వాటర్ మిగతా వాటికి ఇచ్చిన వాటర్ అలోకేషన్ కంటె తగ్గలేదు, ఆ విషయం కూడా వారికి వివరంగా తెలియజేయడం జరిగింది. కావాలంటే, వారికి ఎప్పుడెప్పుడు ఎన్నెన్ని టి.ఎం.సి.ల నీరు ఇచ్చింది, ఆ వివరాలను కూడా ఇవ్వడం జరుగుతుంది.

ఇక పవర్ జనరేషన్ విషయంలో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కొన్ని ప్రత్యేకమైన ఇబ్బందులలో, మార్చి నెలలో, రాష్ట్రంలో వున్న రైతులు, ఫిబ్రవరి 'ఎండ్' అయ్యేలోగా ఐ.డి.క్రాప్ మాత్రమే వేసుకోవాలని ప్రభుత్వం, ఎలక్ట్రిసిటీ బోర్డు ఎంత ఘోషించినా, రైతాంగం 'ప్యాడీ' వేసుకోవడం జరిగింది. వారి పంట కాపాడడం కోసం, ఇంకా కొన్ని అనుకోని ఇతర ఒత్తిళ్లవల్ల, పవర్ జనరేషన్ కోసం నీటిని కొద్ది రోజులు ఒదిలిన మాట వాస్తవమే. ప్రత్యేకించి, ఈ విషయంలో మేము ఎలక్ట్రిసిటీ బోర్డుతో మాట్లాడినపుడు, ఒక ప్రక్కన పంటలు ఎండిపోతున్నాయి, ఆ రకంగా రైతులు నష్టపోతున్నారు కాబట్టి మీరు ఇక్కడ కొంత కాంప్రమైజ్ కావాలని గత సంవత్సరంలో కొంత రిలీజ్ చేయడం జరిగింది. ఈ సంవత్సరం కూడా నాగార్జున సాగర్ నుంచి కాని, శ్రీశైలం నుంచి కాని వచ్చే వాటర్ లెవెల్‌ను దృష్టిలో పెట్టుకుని జూన్ నెలలోనే వాటర్ రిలీజ్ చేయడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

దురదృష్ట వశాత్తు, అనుకోకుండా ఈ సంవత్సరం, ఈనాడు రాష్ట్రమంతటా భారీ వర్షాలు, ఉప్పెనలు వచ్చి నిండుతున్నప్పటికీ, శ్రీశైలంలో కాని, నాగార్జునసాగర్‌లో కాని నీళ్లు లేవు. అటువంటి ప్రత్యేకమైన పరిస్థితి చాలా సంవత్సరాల తరువాత చూస్తున్నాము. ఈ విషయం దృష్టిలో పెట్టుకుని, కొన్ని ఇబ్బందులు వచ్చిన మాట చెబుతున్నాను. శివప్రసాద్‌గారు మాట్లాడుతూ నాట్లు వేసుకోవద్దని అన్నారనే మాట చెప్పారు. ఆ రోజున నాగార్జునసాగర్‌లో కాని,

శ్రీశైలంలో కాని వున్న నీటిని చూసి, అక్కడ వున్న ఇంజనీరింగ్ విభాగం వారు రోజూ 3 టి.ఎం.సి.ల నీటిని వాడే పరిస్థితి వుంది కాబట్టి, అక్కడ పరిస్థితి చాలా బాధాకరంగా వుంది కాబట్టి ఎంకరేజ్ చేయలేదు తప్ప, నాట్లు వేసుకోవద్దని ఎక్కడా చెప్పలేదు.

ఈ రోజు 1.65 లక్షల క్యూసెక్కుల నీరు పైనుంచి వస్తోంది. అదృష్టవశాత్తు అక్కడా, ఇక్కడా వున్న నీటితో ఈ సంవత్సరం ఒక పంట ఖచ్చితంగా పండే పరిస్థితి వుంది కాబట్టి జోన్-1, జోన్-2 లలో పంట వేసుకోవడానికి అవకాశం వుంది, ఆ వేసుకున్న పంటను కూడా రక్షించడానికి అవకాశం వుంది. రెగ్యులేషన్‌లో మాత్రం గౌరవ సభ్యుల సహకారం మాత్రం అప్పుడప్పుడు కావలసివస్తుందని మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను.

అలాగే, లిఫ్ట్ స్కీమ్స్ విషయంలో సభ్యులు ఒక మాట చెప్పడం జరిగింది. ప్రభుత్వానికి లెఫ్ట్ బ్రాంచ్ అని కాని, రైట్ బ్రాంచ్ అని కాని ఏ విధమైన విచక్షణ లేదు. కాకపోతే, ఇచ్చిన ఆనకట్ట విషయంలో, ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వున్నపుడే, తెలంగాణాలో వున్న లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్‌కు ఇరిగేషన్ రావడంలేదు కాబట్టి లెఫ్ట్ స్కీమ్ క్రింద నీరు ఇవ్వాలనే మాట స్పష్టంగా అక్కడ వుంది. మొన్న ఈ మధ్యనే ఆ ప్రాంతంలో వుండే పెద్దలతోటి, గౌరవ శాసన సభ్యులతోటి ఒక మీటింగ్ పెట్టి ప్రతి జి.ఒ. కూడా వారికి చూపించడం జరిగింది. దాంట్లో ఎక్కడా ఫ్రీగా ఇవ్వాలని లేదు. ఆ రోజున గోవర్ధన రెడ్డిగారు రాలేదు. జానారెడ్డిగారు, ఎం.పి. జైపాల్‌రెడ్డిగారు, ఇంకా అందరు గౌరవ సభ్యులు వచ్చారు.

దాంట్లో మోటార్లు కాని, మెయిన్టెనెన్స్ కాని రైతులే పెట్టుకోవాలని వుంది. తరువాత సబ్‌సీక్వెంట్‌గా ఆ జి.ఒ.ను మార్చి ఆ విషయం మీద సైలెంట్ అయిపోయిన విషయాన్ని కూడా గుర్తుచేస్తున్నాను. గతంలో ఏమి జరిగినప్పటికీ, ఈ రోజున ప్రభుత్వం విచక్షణ లేకుండా గతంలో జి.ఒ.లో ఏమి వుందో, దానిని ఏ విధంగా దాటవేయాలనే ఆలోచన లేకుండా లిఫ్ట్ స్కీమ్‌లను సమాన ఉద్దేశ్యంతో అందరికీ నీళ్లు ఇస్తున్న విషయాన్ని వారికి గుర్తు చేస్తున్నాను. మొన్న ఒక మీటింగ్ అందరితో పెట్టుకున్న సందర్భంలో రెండు విషయాలను మీ దృష్టికి కూడా తీసుకురావాలి.

నోముల నరసింహయ్యగారు కాని, మిగతా సభ్యులు కాని మాట్లాడేటపుడు ఒక విషయాన్ని ఆలోచించుకోవాలి. ఎందుకంటే, వారు రైతాంగానికి నీరు ఇవ్వకుండా బాధ పెడుతున్నారనే మాట చెబుతున్నారు. రైతాంగానికి నీరు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ముందుకు వెళుతుంటే, అక్కడ కనీసం నిర్ణయించిన శిస్తులు కూడా కట్టని పరిస్థితి వుంది. మీరు 'పాసివ్'గా రైతులను మోటివేట్ చేసి డబ్బులు కట్టించి గవర్నమెంట్‌కు సహకారం అందిస్తే, రైతాంగానికి సహాయం చేసే పరిస్థితి వస్తుంది. అలా కాకుండా మేము పోరాటానికే, బాధ్యతకు కాదనే మాట గౌరవ సభ్యులకు భావ్యం కాదని మొన్న కూడా వారికి స్పష్టంగా చెప్పడం జరిగింది. ఈ రోజు లిఫ్ట్ స్కీమ్‌లో రు.6.00 కోట్లు రైతాంగం నుంచి రావలసి వుంది. మొన్న కూడా కనెక్షన్స్ ఇచ్చేటపుడు 1, 2 కోట్ల రూపాయలు మీరు కట్టండి, మీకు ఇప్పించడం జరుగుతుందనే మాట చెబితే రైతులందరూ సంతోషంగా ఒప్పుకోవడం జరిగింది. తరువాత అక్కడకు వెళ్లి మీ సలహాలు విన్నారేమో, అంత ఫాస్ట్‌గా రాలేదనే అనుమానం వచ్చింది.

అందుకని ఈ విషయంలో మీరందరూ సహాయం చేయాలి. రైతాంగానికి ఎటువంటి విచక్షణా లేకుండా సహాయం చేయాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి వుంది. రైట్ బ్రాంచ్ కెనాల్ విషయంలో మాత్రం, సప్లిమెంటరీ స్కీమ్స్ ఇచ్చిన ఏరియాలలో నీరు అందడం లేదు కాబట్టి, అదనంగా కాలువ ప్రక్కన ఉన్న వాటిలో లిఫ్ట్ స్కీమ్స్ శాంక్షన్ చేయడం జరిగింది. అందులో 91 స్కీమ్స్ వుంటే, 51 మాత్రం లిఫ్ట్ స్కీమ్స్ కాగా, మిగిలినవి అన్నీ డైవర్షన్స్ అని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. అదే విధంగా కరెంటు బిల్లు చూస్తే, రు.300, రు.400/- కరెంటు బిల్లు అవుతుంటే,

మనకు మెయింటైనెన్స్ ఛార్జెస్ మాత్రం రు.500, రు.600 అవుతోంది. అయినా కూడా ఒక నిర్ణయం తీసుకుని, రైతాగం అందరితో మాట్లాడి, వారికందరికీ కూడా బాలెన్స్ చేసే విధంగా ఒక నిర్ణయం తీసుకోవాలని, అక్కడ అందరూ ఒప్పుకున్న మీదట ఎక్కువా, తక్కువా అని కాకుండా వారందరి అంగీకారంతో ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఆ విధంగా ముందుకు వెళుతున్నాము, ఇప్పటికే కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఎటువంటి వివక్షత లేకుండా రెండవ వైపు వారికి కూడా ఇవ్వడం జరుగుతుంది.

గోవర్ధన రెడ్డిగారికి చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. ప్రభుత్వ ఆలోచనలో ఏ విధమైన వ్యత్యాసం లేదు. అందరికీ ఒకే దృష్టితో ఈ కార్యక్రమాన్ని వర్తింపజేయడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. ఇక మినీ హైడల్స్ విషయం గురించి గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. ఈ రోజున నాగార్జున సాగర్ ప్రాజక్ట్ మీద చాలా మినీ హైడల్స్ ఇవ్వడం జరిగింది. వీటిలో ఇప్పటికే కొన్ని పనిచేయడం కూడా ప్రారంభించాయి. దాదాపు 71 స్కీమ్‌లను కుడి కాలువ మీద మంజూరు ఇవ్వడం జరిగింది. అందులో 15 స్కీమ్‌లను ఇప్పటికే ప్రారంభించడం జరిగింది. 8 నిర్మాణ దశలో వున్నాయి. ప్రాసెస్ దశలో ఇంకా 40 వున్నాయి. లెఫ్ట్ బ్రాంచ్ కెనాల్ మీద ఇంకా 2 స్కీమ్‌లు నిర్మాణ దశలో వున్నాయి. పెద్దలు చెప్పినట్లు, గతంలో కూడా ఏదైతే మినీ హైడల్స్ వున్నాయో, వాటిని ఎంకరేజ్ చేయాలని, రాష్ట్రంలో వున్న షార్టేజ్‌ను కొంతవరకు అవి ఆదుకుంటాయనే వుద్దేశ్యంతో పర్మిషన్ ఇచ్చారు. అయినా ఆ పర్మిషన్ ఇచ్చిన దాంట్లో కొంత స్పీడ్‌గా ఇచ్చారు.

వాటినన్నిటినీ రెగ్యులేట్ చేయాలనే ఉద్దేశ్యంతో మొన్న రైతాంగం చేసిన సూచనల మేరకు, గౌరవ సభ్యులు చేసిన సూచనల మేరకు ఒక కమిటీని వేయడం జరిగింది. ఆ కమిటీ కూడా మనకు కొన్ని స్పష్టమైన సూచనలను ఇవ్వడం జరిగింది. వాటిని అనుసరించి అక్కడ వున్న ప్రాజక్టులను రెగ్యులరైజ్ చేయడం, వచ్చే రోజులలో వాటర్ మేనేజ్‌మెంట్ చేయడం జరుగుతుంది. ఉన్న ప్రాజక్ట్‌ల విషయంలో లైనింగ్ బాగా చేయాలని, వాటర్ రెగ్యులేషన్ మొత్తం డిపార్ట్‌మెంట్ కంట్రోల్‌లో వుండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. ఈ సంవత్సరమే వచ్చింది కాబట్టి టోటల్ లైనింగ్ అంతా చేయలేకపోతున్నాం . కొంత సీపేజ్ వున్న మాట కూడా వాసవ్తవమే. సీపేజ్‌తోపాటు అన్ని ప్రాజక్ట్‌లు టోటల్‌గా రెగ్యులేట్ చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేసుకుంటున్నాను.

మ. 12.00

పులిచింతల విషయమై సభ్యులు శ్రీ శివప్రసాద్ గారు, గోవర్ధనరెడ్డి గారు ప్రస్తావించారు. నేడున్న పరిస్థితుల్లో ఒక్కో ప్రాజక్టు నిర్మాణములో కొన్ని కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. గతంలో సి.డబ్ల్యు.సి., ఆర్. అండ్ ఆర్ , ఇన్‌వెస్ట్‌మెంట్ క్లియరెన్స్, ప్లానింగ్ కమీషన్ క్లియరెన్స్‌లలో జాప్యం జరిగేవి. నేడు కియరెన్సులు త్వరగా తెచ్చుకొని మనం ముందుకు పోతున్నాము. ఈ పులిచింతల ప్రాజక్టు ఆంధ్రాకనో, మరొకదానికనో అనే విషయం కాకుండా, అక్కడ 50 టి.ఎమ్.సి. లు నిర్మాణములోకి తెచ్చి, స్టోరేజీ చేయగల్గితే అటు పవర్ తోబాటు, లోకల్ క్యాచ్‌మెంట్ పై ఆధారపడి ఉన్న వారు, ఎస్.ఆర్.బి.సి. పైన ఉన్న వారు, తెలుగు గంగ, ఎస్.ఎల్.బి.సి.ని ఉపయోగించుకొనే మాట వాస్తమని మనకు తెలుసు. వచ్చే రోజులలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజిని అక్కడ ఉన్న ప్రజలందరితో కన్‌సల్ట్ చేసి, నిర్మాణం చేయడానికి ముందుకు వెళుతునామని తెలియజేస్తున్నాను.

**శ్రీ పి. డేవిడ్‌రాజు (సంతనూతలపాడు):** అధ్యక్షా, నాగార్జునసాగర్ కుడి కాల్వకి సంబంధించి, ప్రకాశం జిల్లా రైతాంగానికి జరుగుతున్న అన్యాయాన్ని మీ ద్వారా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రకాశం జిల్లాలోని ఆరు నియోజకవర్గాలు (దర్శి, సంతనూతలపాడు, ఒంగోలు, పర్చూరు, అద్దంకి, మార్టూరు) నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా లక్షలాది ఎకరాలు

సాగౌతున్నాయి. అయితే, ప్రతి సంవత్సరం చివరన ఉన్న భూములలో ఆయకట్టు ఉన్నందువల్ల మాకు సక్రమంగా నీరందక అన్యాయం జరుగుతోంది. కొన్ని ప్రాంతాల వారు రెండు పంటలు వేసుకొంటుంటే వారికి పుష్కలంగా నీరందుతోంది. మా ప్రాంతములో రైతాంగానికి అన్యాయం జరుగుతోంది. మీరు రెండు పంటలకు నీరు అందించే ప్రాంతాల విషయంలో మేము వ్యతిరేకించడం లేదు. కనీసం ఒక పంటకైనా, మా జిల్లాకి సక్రమంగా నీరు అందించి, రైతాంగానికి న్యాయం చేయాలని కోరుతున్నాను. ప్రతి సంవత్సరం ముఖ్యమంత్రి గారు, ఇరిగేషన్ శాఖామంత్రి గారు ప్రత్యేక శ్రద్ధతో వీడియో కాన్ఫరెన్సులు, టెలీకాన్ఫరెన్సులు నిర్వహించి పరిస్థితులను సమీక్షిస్తున్నందువల్ల, మా జిల్లా రైతాంగానికి న్యాయం జరుగుతోంది. సాగునీటి వ్యవస్థలో జరుగుతున్న అసమానతలను తొలగించారు. మా ఆయకట్టు చివరి భూముల్లో ని రైతాంగానికి నీరు సక్రమంగా అందించాలని కోరుతున్నాను. ఈ విషయమై స్పష్టమైన హామీ ఇవ్వాలిని కోరుతున్నాను. ప్రకాశం జిల్లాకి సంబంధించి 83వ మైలు రాయి వద్ద ఈ సాగర్ నీరు ప్రవేశిస్తున్నది. ఒంగోలు బ్రాంచ్ కెనాల్ ప్రారంభమయ్యే దగ్గర నుండి మధ్య భాగం వరకు 36 తూములు ఉన్నాయి. ఇవన్నీ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు ఇచ్చిన అనుమతులకు, డిజైన్స్‌కి విరుద్ధంగా, దొంగ తూములను, రైతాంగం డిపార్ట్‌మెంటు వారి సహకారంతో వేసుకొంటోంది. నీరు ఎక్కువగా డిస్‌ఛార్జీ చేస్తున్నారు. క్రింది భాగాన ఉన్న వారికి నీరు రావడం లేదు. ఈ దొంగ తూముల ద్వారా అనాథరైజ్డ్‌గా ఆయకట్టు సాగౌతోంది. వందలాది ఆయిల్ ఇంజనులు అనమతి లేకుండా ఈ కాలువపై ఏర్పాటు చేస్తున్నారు. ఈ సమస్య వల్ల ప్రతి సంవత్సరం మేము ఇబ్బందులకు గురి కావాల్సి వస్తోంది. వీటి విషయమై వెంటనే చర్య తీసుకోవాలి. ఈ సమస్యని శాశ్వతంగా పరిష్కారం చేయడానికి నిపుణులతో కమిటీని వేసి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మాజిల్లాలో అతివృష్టి , అనావృష్టి పరిస్థితులు ఏర్పడుతున్నాయి. త్రాగు, సాగు నీటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను.

గతంలో, ముఖ్యమంత్రి గార్కి, సంబంధిత శాఖా మంత్రులకు చీమకుర్తి మండలంలో రామతీర్థం వద్ద ఒక జలాశయాన్ని నిర్మాణం చేయాల్సినదిగా అనేక పర్యాయాలు విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ రామతీర్థం జలాశయాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ప్రభుత్వం వద్ద అసలు ఉందా ? లేదా ? చెప్పాలి. ఇటీవల వచ్చిన వరదల వల్ల నాగార్జునసాగర్ కుడి కాలువకు గండ్లు పడ్డాయి. వీటికి ఎప్పటిలోపు మరమ్మత్తులు చేస్తారో మంత్రిగారు చెప్పాలి.

శ్రీ ఎమ్. పెదరత్తయ్య :- అధ్యక్షా, కాల్వల క్రింద ప్రతి బ్రాంచ్‌కి అనాథరైజ్డ్‌గా పైప్స్ వేసుకోవడం జరుగుతోంది. దీనివల్ల, ఆయకట్టు లేని ఏరియాల్లో, ఈ విధంగా సాగు చేయడం వల్ల, టెయిలెండ్ ఏరియాల్లో ప్రాబ్లమ్స్ ఎక్కువగా వస్తున్నాయి. చాలా చోట్ల ఈ విషయాలపై చెప్పినా దీనికి సరైన సొల్యూషన్ రావడం లేదు. పొలిటికల్ ప్రజర్స్, ఫైటింగ్స్ వరకు వెళ్లే పరిస్థితి వస్తోంది. దీనికి ఆయకట్టు పరిధిలో ఉన్న ల్యాండ్ మొత్తానికి నీరిచ్చే విధంగా చర్యలు తీసుకొంటారా ? మంత్రి గారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి :- అధ్యక్షా, గుంటూరు జిల్లాలో పర్యటించినప్పుడు పిల్లేరు వాగుని, బెల్లంకొండ బ్రాంచ్ కెనాల్‌తో కనెక్ట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఇది చేస్తారా ? లేదా ? చంద్రవంక అక్విడెక్ట్ వద్ద సుమారు ముడు కి.మీ. వరకు బండ్ బ్రీచ్ అయ్యే పరిస్థతి ఉంది. దీనిని స్ట్రెంథెన్ చేయడానికి ఏమైనా ప్రతిపాదనలు ఉన్నాయా ? తెలియజేయాలని కోరుతున్నాను.

డా. కోడెల శివప్రసాదరావు :- అధ్యక్షా, నాగార్జునసాగర్ ఆయకట్టు ద్వారా ఖరీఫ్ పంటకు జూలై మాసంలో నీరు ఇస్తున్నాము. ఆగస్టు మాసములో నారుమళ్లు వేసుకొనే ఆనవాయితీ ఉంది. అధికారులందరూ నాగార్జునసాగర్‌లో నీరు లేదని, నాట్లు వేయకండని, నాట్లు వేస్తే మా బాధ్యత ఏమీ లేదని చెప్పారు. ఇప్పుడు మంత్రిగారేమో అలా చెప్పలేదనీ, ఎంకరేజ్ మాత్రం చేయలేదని అంటున్నారు. ఇదెట్లా ఉందంటే 'ఆంజనేయుడు కాదు హనుమంతుడు' అన్న చందంలో ఉంది. నాట్లు

వేయవద్దని అధికారులు స్పష్టము గా చెప్పారు. ఖరీఫ్ పంట లేటైతే నవంబరులో తుఫాను తాకిడికి ఈ పంటలు పోయే పరిస్థితి వస్తుంది. ప్రస్తుతం, త్వరగా నాట్లు వేయడానికి నీరు సరిపోతుంది. కాబట్టి మీరు నీటిని ఇవ్వాలని కోరుతున్నాను.

నాగార్జునసాగర్‌లో ఉన్న డ్యాం సర్కిల్ కార్యాలయాన్ని నిజమాబాద్‌కి తరలించడం జరగదేమో అంటూనే , ఇప్పుడు ఉత్తర్వులు ఇచ్చాము, కాబట్టి అమలు చేస్తామని అంటున్నారు. దీనివల్ల వేల కోట్ల రూపాయలు సాగర్ డ్యామ్ రక్షణ విషయంలో ఖర్చౌవుతుంది. కాబట్టి, నాగార్జునసాగర్ డ్యామ్ సర్కిల్ అక్కడే ఉంచాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.
మ.12.10

ఇదెలా వుందంటే, గుమ్మడికాయలు పోయే తూమును వదలి, ఆవాలు పోయే రంధ్రాన్ని పూడ్చడానికి మీరు ప్రయత్నిస్తున్నట్లు వుంది. అవసరం అయితే డ్యామ్‌ను ప్రొటెక్టు చేయవలసి వుంది . అయితే ఆ సర్కిలులోని ప్రాజెక్టు యొక్క ప్రాపర్టీలు, రూ. 100 కోట్ల విలువగల, స్థలాలు, భవనాలు, యంత్రాలు,పరికరాలు అవసరం లేనివి ఏవైతే వున్నాయో వాటిని అమ్మేస్తే, నాన్ ప్లాన్‌లో కూడా సేవ్ అవుతుంది. వాటి వల్ల కోట్లాది రూపాయల ఆదాయం కూడా వస్తుంది. దానితో సర్కిల్‌ను మెయిన్‌టైన్ చేయవచ్చు. కనుక సర్కిల్‌ను షిఫ్ట్ చేయవద్దని కోరుతున్నాను. అలాగే ప్రాజెక్టు కమిటీని ఒకదానిని ఏర్పాటు చేయాలి. దానిని ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

డా. ఎం.వి. మైసురా రెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ, పులిచింతల ప్రాజెక్టు గూర్చి బాధపడవలసిన అవసరం, ఆందోళన చెందవలసిన అవసరం లేదన్నారు. అలాగే అక్కడ వచ్చే సేవింగ్స్ వాటర్ 40 టి.ఎం.సి లను , ఇతర క్యాచ్‌మెంట్ నుంచి వచ్చే నీటిని , ఇతర ప్రాజెక్టులకు కేటాయించే అవకాశం వుందన్నారు. ఇప్పుడు పర్మిషను వచ్చింది కాబట్టి ఈ 40 టి.ఎం .సి. ల నీటిని కొత్త ప్రాజెక్టులకు యిస్తామన్నారు. ఎస్.ఆర్.బి.సి క్లియర్డ్ ప్రాజెక్టు. దానికి మీరు నీరు యివ్వవలసిన అవసరం లేదు. మరి గాలేరు, నగరి ప్రాజెక్టులకు , మీరు నీరు యివ్వడానికి యిక్కడ నుంచే , ఇప్పుడే నీరు కేటాయిస్తున్నట్లుగా ప్రపోజల్ ఆర్డరును సి.డబ్ల్యు.సికి యివ్వవచ్చు కదా? మీరు అక్కడ వచ్చిన నీటిని ఆదా చేసి , గాలేరు, నగరి ప్రాజెక్టులకు పంపిస్తారా?

శ్రీ ఎం .వెంకటేశ్వర రావు:- అధ్యక్షా, కేటాయింపుల విషయంలో ఇప్పుడిలా చెబితే మనకు కొంత యిబ్బంది కలుగ వచ్చు. వారు చెప్పినట్లు అటువంటి అవకాశం వుంది. రేపు కొత్తగా ట్రిబ్యునల్ రాబోతున్నది. అందులో మీరు చెప్పినట్లు, గాలేరు, నగరి; హంద్రీ,నీవాలకు మనం చేసుకోడానికి అవకాశం ఉంటుందన్న ఉద్దేశంతో నేను చెబుతున్నాను. మైసూరారెడ్డి గారు చెప్పినవి క్లియర్ చేయడానికి, దీనిని ఉపయోగించుకోకూడదని వారంటున్నారు. రేపు ట్రిబ్యునల్ వారు ఎలాగూ రివ్యూకు వస్తున్నారు. ఈ విషయాలన్నింటినీ ఆలోచించి, ఏ విధంగా ఉపయోగకరంగా వుంటుందో చూసి, ఆ విధంగా చేస్తే బాగుంటుందని, గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

డా. ఎం .వి.మైసురా రెడ్డి:- వారు చెప్పేదంతా మోసం. పచ్చి దగా, మోసం చేస్తున్నారు.

శ్రీ ఎం . వెంకటేశ్వర రావు:- మాకు అలాంటి అలవాటు లేదు. పచ్చి దగా, మోసం చేసే అలవాటు మాకు లేదు. మేము ఒక ఇంటెన్షనుతో చెపుతున్నాము. రాబోయే రోజుల్లో ట్రిబ్యునల్ వస్తుంది. కాబట్టి, దానిని ఏ విధంగా ఉపయోగిస్తే బాగుంటుందో సలహాలు తీసుకోవాలని ఇక్కడ చెపుతూ వుంటే దానిని కూడా వారు పచ్చి దగా మోసం అంటే నేనేం చేయలేను. దానిని మీకే వదిలేస్తాను. అలాగే నాగార్జునసాగరుకు కూడా బ్రీచెస్ అయ్యాయి, అక్కడక్కడ కొన్ని డామేజెస్ అయ్యాయి. వాటన్నింటినీ సరి చేయడానికి చర్యలు తీసుకుంటున్నాము. ఇప్పటికే లెఫ్ట్, రైట్ బ్రాంచి కెనాల్సులో మెయిన్ కెనాల్స్‌లోనూ వాటర్ రిలీజ్ చేస్తున్నాము.

చిన్న చిన్న డ్యామేజెస్ అన్నింటినీ తొందరలో పూర్తి చేసి, ఆయకట్టుకు నీరు ఇస్తామని తెలియజేస్తున్నాను. వారు చెప్పినట్లు, గత సంవత్సరం కొంత అనుభవం వచ్చింది. దాని ప్రకారం దాదాపు నెల, రెండు నెలలు 'డ్రై స్పెల్ ' రావడం వల్ల, టెయిలెండ్ ఏరియాలకు వాటర్ రెగ్యులేషనులో కొంత ఇబ్బంది కలిగింది. కాబట్టి ఈ నిర్ణయం తీసుకున్నాము. పోయినసారి, రబీ పంట వేయడంలో కొంత రెస్ట్రిక్ట్ చేయడం జరిగింది. కాబట్టి ఈసారి అవసరం ఉన్నంతమటుకు, టెయిలెండ్స్‌కు నీరు ఇచ్చి, లభ్యతని బట్టి సెకండ్ క్రాప్‌కి కూడా అవసరమైనంత వరకు నీళ్లు ఇవ్వడానికి నిర్ణయం చేయడం జరుగుతుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శివప్రసాదు గారు అడిగినట్లు నిజామాబాదు గురించి మరో దృక్పధంతో ఆలోచించాలి. నేను మంత్రినని సర్కిల్‌ను తీసుకుని వెళ్లాననే పరిస్థితి ఉంది. నా ఉద్దేశం అది కాదు. నేను స్పష్టంగా చెప్పేదేమిటంటే, రీఆర్గనైజేషను చేసే ఉద్దేశంతో తీసుకోవడం జరిగింది. దానినే హౌసులో చెప్పను. మరొకసారి థరోగా దీనిని పరిశీలించి, అవసరం అయిన మేరకు డ్యాం సర్కిల్‌ని అక్కడ అట్టేపెట్టడం జరుగుతుంది. రీఆర్గనైజేషనులో నిజామాబాదును వేరే దగ్గరకు తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియజేస్తున్నాను. వాటర్ రిలీజు గురించి చెప్పారు. గవర్నమెంటు నుంచి ఈ విషయమై ఎక్కడా ఆదేశం ఇవ్వలేదు. ఖరీఫ్ సీజనులో నీళ్లు ఇవ్వడం లేదని అనలేదు. ఇప్పుడు నాగార్జునసాగరు, శ్రీశైలంలలో ఉన్న వాటర్ లభ్యతని బట్టి నాట్లువేయడంలో కొంత ఆలోచించడం జరుగుతుంది తప్ప మరొకటి కాదు. ఇక్కడ ఉన్నటువంటి నీరు ఈ సంవత్సరం జోన్ 1, 2 లకు తప్పకుండా సరిపోతాయని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

CHAIRMAN: Now we shall take up the second matter poster under Rule 304, i.e. regarding the Cases Booked by A.C.B.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, సమాధానం ముఖ్యమంత్రి గారు చెబుతారా మరి ఎవరు చెబుతారు?

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am prepared to answer.

## 2. ఎ.సి.బి. వారు నమోదు చేసిన కేసుల గురించి

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- అధ్యక్షా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి రోజు రోజుకు ఇబ్బందుల పాలవుతోంది, దిగజారిపోతోంది. దీనికి కారణా లనేకం ఉన్నాయి. వీటిలో ప్రముఖమైనది అవినీతి. ఈ రాష్ట్రంలో రాజ్యమేలుతున్నది అవినీతి. " దీనిని అరికట్టేందుకు మనం అనేక చర్యలు తీసుకున్నాము, కంట్రోల్ చేస్తున్నాము " అని ప్రభుత్వం అనేకసార్లు ప్రకటించింది. ఆ మాటలు, గొప్పలు ఏ విధంగా ఉన్నాయంటే," మాటలు కోటలు దాటేయి గానీ, కాలు గడప దాటడం లేదు". అనేకసార్లు అవినీతి గురించి మాట్లాడుతున్నారు గానీ, అవినీతిని రూపుమాపడానికి మనం ఏవిధమైన చర్యలూ తీసుకోలేదన్నది నా అభిప్రాయం . అందువల్ల నేను ఈ ప్రభుత్వాన్ని స్పష్టంగా రెండు మూడు విషయాలు అడిగి తెలుసుకోవాలనుకుంటున్నాను. అవినీతి విషయంలో ఎన్ని కేసులు పెట్టారు? ఎన్ని కేసులలో ఎంత మందికి శిక్ష పడింది? వాటిలో రికవరీ చేయడానికి మనం ఏం చేశాం? రికవరీ చేశారా? ఈ విషయాలను తెలియజేయవలసిందిగా నేను మనవి చేస్తున్నాను. అసలైన అవినీతిని అదుపు చేయడానికి కనీసం ఈ ప్రభుత్వం ఆలోచిస్తున్నదా? ఏ దిశలో ప్రయత్నం చేస్తున్నదన్న అనుమానం కూడా ఉంది. ఎందుకంటే, గత అసెంబ్లీ సమావేశాలలో కూడా దీనిని గురించి మనం చెప్పుకున్నాం. ఏ విధంగా అవినీతి నిర్మూలనను తీవ్రతరం చేస్తారో స్పష్టంగా చెప్పలేదు. ఆ రోజు మాట్లాడటం తప్ప మళ్లీ ఈ రోజు వరకూ దానిని మరచిపోయాం. దానిని గురించి ప్రభుత్వం నోట్ చేసుకుందా? 'పర్స్యూ' చేస్తున్నదా? ఏ విధమైన చర్యలు తీసుకున్నదీ తెలియడం లేదని తెలియజేస్తున్నాను. రాష్ట్ర హితాన్ని దృ

ష్టిలో పెట్టుకుని, మన ప్రభుత్వం జీరో బేస్డ్ బడ్జెటును పెట్టింది. అది సక్సెస్ కావాలంటే, ప్రముఖమైన ఆర్థిక సంస్కరణలు సఫలం కావాలి. అవి కావాలంటే రాష్ట్రంలో ప్రముఖంగా ఉన్న అవినీతిని రూపుమాపేటట్లు మీరు ప్రవేశపెట్టిన సంస్కరణలలో ముందుకు పోవాలని మనవి చేస్తున్నాను. ఈ ప్రభుత్వం అవినీతిని రూపుమాపడం కొరకు నామ మాత్రపు చర్యలు తీసుకోవడం చాలదు. ఖచ్చితంగా సరైన చర్యలు తీసుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

CHAIRMAN: If the Government of India gives permission, we will do it.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :- గవర్నమెంటాఫ్ ఇండియా పర్మిట్ చేయడం లేదంటున్నారా?

CHAIRMAN: If the Government of India is going to give a lien in eliminating corruption, we will follow it.

మ.12.20

సెంట్రల్ విజిలెన్సు కమీషన్ కరప్ట్ ఆఫీసర్సు మీద యాక్షన్ తీసుకోవడమే కాకుండా వాళ్ల పేర్లు పబ్లిష్ చేస్తుంది, ఇంటర్‌నెట్‌లో, వెబ్‌సైట్‌లో పెడుతోంది. కరప్ట్ ఆఫీసర్సు పేర్లు ఇంటర్‌నెట్‌లో పెడతామని, పేపర్లో పబ్లిష్ చేస్తామని, సెక్రటేరియట్‌లో నోటీస్ బోర్డులో పబ్లిష్ చేస్తామని అనేకసార్లు ఈ ప్రభుత్వం ప్రకటించింది. కేసులతో సంబంధం ఉన్న వాళ్లకి ప్రమోషన్స్ ఇచ్చారు. పనిష్మెంటు పేరు మీద మంచి ప్లేసెస్‌కి ట్రాన్సఫర్ చేస్తున్నారు. ఈ కరప్షను అరికట్టడం కోసం మరో డిపార్టుమెంటును ఏర్పాటు చేసుకొని, దానికి యాంటీ కరప్షన్ బ్యూరో అని పేరుపెట్టాము. పొలిటికల్ కరప్షన్, అఫీషియల్ కరప్షన్, ఇన్‌స్టిట్యూషనల్ కరప్షన్, ఇండివిడ్యువల్ కరప్షన్ మొదలైన రకాలుగా ఈ కరప్షన్ ఉన్నది. వీట న్నిటి మీద చర్చించడానికి సమయం లేదు. ఈ కరప్షన్ విషయమై మనం ఆలోచించినప్పుడు, మనిషి చట్టానికి వ్యతిరేకంగా పోడు. కాని పని నిమిత్తం వచ్చినటువంటి మనిషిని హెరాస్ చేయడంతో అతనికి డబ్బులు వస్తాయి. శ్రీకాకుళం నుంచి వచ్చిన వ్యక్తి పర్మిట్ తీసుకుపోవాలంటే ఇక్కడ ఉన్నటువంటి వ్యక్తి కి డబ్బులు ఇస్తే తప్ప ఆర్డరు కాగితం ఇవ్వడు. ఇంకోక రెండు రోజులు ఇక్కడ ఉంటే బోర్డింగ్, లాడ్జింగ్ ఖర్చులు తగ్గుతాయని డబ్బులు ఇచ్చేటటువంటి పరిస్థితి ఉంటుంది. ఒకవేళ మాపంటి వాళ్లు పలుకుబడి ఉపయోగిస్తే, స్పెలింగ్ మిస్టేక్‌గో, తప్పోకొట్టి వాళ్లు మళ్లా ఇక్కడికి వచ్చే పరిస్థితిని కల్పిస్తారు. ఈ జి.ఒ. ప్రకారంగా నీకు డబ్బులు ఇవ్వడానికి వీలులేదంటారు. కాని డబ్బులు ఇచ్చినట్లయితే, ఆ జి .ఒ.కి కౌంటర్‌గా ఇంకో జి ఒ. తీసుకొనివచ్చి ఇస్తారు. మనం పలుకుబడి ఉపయోగిస్తే అవసరం లేని జి.ఒ. ముందు పెట్టి దాని ప్రకారం తీసివేస్తాడు. జి.ఒ.లు అన్నీ ఇంటర్‌నెట్‌లోనో, వెబ్‌సైట్‌లోనో పెడితే దాని ప్రకారం ఎల్జిబులిటీ ఉందో లేదో చూసుకొంటారు. ఇదే విషయాన్ని పోయిన సారి అసెంబ్లీలో కూడా చెప్పాము. ప్రభుత్వం సరేనని వాగ్దానం చేసింది. కాని, ఇంతవరకు అమలు చేయలేదని చెప్పి మనవిచేస్తున్నాను. అసెంబ్లీ లైబ్రరీలో ఉన్న ఇంటర్‌నెట్‌లోచూస్తే లేటెస్టు జి.ఒ.లు ఏమి లేవు. అన్నీ విషయాలు ప్రజలకు తెలియచేయాలని, చెప్పిన ప్రభుత్వం ఆ దిశలో పోలేదని నేను చెప్పదల్చుకొన్నాను. ఎ.సి.బి వాళ్లు లంచం తీసుకొన్నవాళ్లను పట్టుకోవాలి, డిస్‌ప్రపోర్షనేట్‌గా ఆస్తులు సంపాదించుకొన్న వాళ్ల మీద యాక్షన్ తీసుకోవాలి. లేదా ఇతరత్రా సెక్షన్సు మార్చి ఫైలు గాయబ్ చేసే వాళ్ల మీద కేసులు పెట్టాలని స్పష్టంగా వుంది. డిఫరెంటు క్యాటగిరీస్‌ను ఐడింటిఫై చేసి వాళ్ల మీద కేసులు పెడితే మళ్లా ప్రభుత్వం దగ్గరకు పోవాలి. నేను క్రింది స్థాయిలో ఉన్న క్లర్క్స్ గురించి అంటెండర్ల గురించి మాట్లాడడం లేదు. డివిజన్, రీజియన్ స్థాయిలో ఐఎఎస్, ఐపిఎస్, అధికారులను ఎ.సి.బి. వారు ఐడింటిఫై చేసిన తరువాత పర్మిషన్ గురించి పభుత్వానికి పంపిస్తే, ఇంతవరకు పర్మిషన్ ఇవ్వలేదు. ఎసిబి వారు 220 కేసులు సెక్రటేరియట్‌కు పంపిస్తే ప్రభుత్వం ఎందుకు పర్మిషన్ ఇవ్వడం లేదు. ఎసిబి వారు పనిష్మెంటు ఇచ్చిన తరువాత ఆర్ ఆర్. యాక్టు క్రింద డబ్బులు రికవరీ చేయాలి. వారి దగ్గర డబ్బులు రికవరీ చేసినట్లు ఎక్కడా కనిపించడం లేదు. ఈ కరప్షన్‌ను అరికట్టడానికి డిపార్టుమెంటులో ఉన్నటువంటి చేతకాని వాళ్ల చేత ఎంక్వైరీ చేయిస్తే న్యాయం జరుగుతుందా? వాటి కొరకు

కోర్టులు ఉన్నప్పుడు వారి ద్వారా ఎంక్వైరీ చేయించాలే కాని, డిపార్టుమెంటు ద్వారా చేయడంవలన, తోడుదొంగలలాగా అందరూ సమర్థించుకొని, కప్పిపుచ్చుకోడానికే పనికి వస్తుందే, తప్ప ఇంకో దానికి పనికిరాదని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. కరప్షన్ ఫ్రీ గవర్నమెంటు అంటున్నాము, వాస్తవంగా ప్రభుత్వం ఆ రకంగా పరిశీలిస్తుందా లేదా అని ఆలోచించుకోవాలని కోరుతున్నాను. ఈ రోజు కమర్షియల్ డిపార్టుమెంటులో కరప్షన్ అరికట్టగలిగినట్లయితే వెయ్యి కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని చెప్పి చాలా మంది చెప్పారు. ఎందుకు కంట్రోల్ చేయలేకపోతున్నారని నేను అడుగుతున్నాను. విద్యుచ్ఛక్తి బోర్డులో కరప్షన్ అరికట్టగల్గితే, మొన్న పెంచిన విద్యుత్ చార్జీలు పెంచవలసిన అవసరం లేదని అనేకమంది నిపుణులు చెప్పారు. వాటి విషయంలో ఈ ప్రభుత్వం ఎందుకు వెనకంజ వేస్తుందని నేను అడగదల్చుకొన్నాను. అధికారులు సంవత్సరానికి కోటి రూపాయలు సంపాదించుకోవాలని టార్గెట్ పెట్టుకొన్నారు. జిల్లా అధికారులు, ఇక్కడి అధికారులకు డబ్బు ఇవ్వడానికి ఒక మీటింగ్ అనే పేరు మీద ఈ కార్యక్రమం పెట్టుకొన్నారు. దీని గురించి పేపర్లో వచ్చింది. మీరు ఎందుకు వాళ్ల మీద యాక్షన్ తీసుకోవడం లేదని నేను అడుగుతున్నాను. ఈనాడు పేపర్లో 'ట్రాన్సికో లీలలు' అని వచ్చినా ఎన్నో రకాలుగా చాలామంది చెబుతున్నా, ప్రభుత్వం ఎందుకు కరప్షన్ని కంట్రోల్ చేయలేకపోతున్నదని నేను అడుగుతున్నాను. ఈ రోజు హైద్రాబాదు సిటిలో వరదలు వచ్చి కొట్టుకుపోవడానికి కారణం నాలాలను కబ్జా చేయడమేనని ప్రభుత్వం చెప్పింది. కబ్జా చేసుకొనేందుకు పర్మిషన్ ఇచ్చింది ఈ మున్సిపల్ అధికారులు కాదా అని అడుగుతున్నాను. ఇక్కడ ఉన్న చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ దీనికి బాధ్యుడు కాదా అని అడుగుతున్నాను. వాళ్ల మీద ఎందుకు యాక్షన్ తీసుకోవడం లేదు? హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ప్రయివేటు స్థలంలో ఎవరైనా ఇల్లు కట్టుకొంటే దానిని కూల్చివేస్తారు. కాని ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకుంటే మాకు సంబంధం లేదని అధికారులు చెబుతారు. ఎంత ఆశ్చర్యమో చూడండి. ప్రయివేటు స్థలంలో ఇల్లు కట్టుకొంటే మీకు పర్మిషన్ ఉందా అని వారు అడగవచ్చు. కాని ప్రభుత్వ స్థలంలో ఇల్లు కట్టుకుంటే మాత్రం చీఫ్ సిటీ ప్లానింగ్ ఆఫీసర్, మాకు సంబందంలేదు మేము కూలగొట్టము అని చెబుతున్నారు. దానివలన ప్రభుత్వ భూములు కాని, పార్కులు కాని ఇప్పటికి కబ్జా అవుతున్నాయని నేను చెప్పదల్చుకొన్నాను.

మ.12.30

ఈరోజు హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్కు సంబంధించిన ప్రాపర్టీస్ గురించి కార్పొరేషన్వద్ద డాక్యుమెంట్స్ లేవు. ఉదాహరణకు ''నాంపల్లి స్టేషన్''వద్దగల ''సరాయి'' మునిసిపల్ కార్పొరేషన్ ప్రాపర్టీ. కాని దీనికి సంబంధించి మునిసిపల్ కార్పొరేషన్వద్ద డాక్యుమెంట్స్ లేవు. మునిసిపల్ కార్పొరేషన్ ప్రక్కన ఉండే ''మొగల్దర్బార్ హోటల్'' మునిసిపల్ కార్పొరేషన్ ప్రాపర్టీ. కాని మునిసిపల్ కార్పొరేషన్వద్ద దీని ప్రాపర్టీ డాక్యుమెంట్స్ ఈరోజు లేవు. ప్రభుత్వ సంస్థ అయిన మున్సిపల్ కార్పొరేషనే ఈ రకంగా ఉంది. మునిసిపల్ కార్పొరేషన్కు సంబంధించిన కనీసం 100 ఫైళ్లు ఈమధ్యన తగులబెట్టిన విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా, రాలేదా? సుమారు రూ.500 కోట్ల విలువగల ప్రభుత్వ ఆస్తులకు సంబంధించిన డాక్యుమెంట్స్ తగులబెట్టారు, మాయంచేశారు. దీనిమీద ఎందుకు ఎంక్వయిరీ వేయలేదు? ఎందుకు చర్య తీసుకోలేదు? దీనంతటికీ సి.సి.పి. బాధ్యులు కాదా అని నేను అడుగుతున్నాను. రెండు విషయాలు చెబుతాను. ముందు పర్మిషన్స్ ఇస్తున్నారు, పర్మిషన్ ఇచ్చిన తరువాత కేన్సిల్ చేశామని చెబుతున్నారు. కేన్సిల్ చేస్తే మరలా వారు వెళ్లి డబ్బులు కట్టి తెచ్చుకోవాలి. ఆరకంగా పరిస్థితులు లేవా? నావద్ద కావాలంటే ఉదాహరణలు ఉన్నాయి. హైదరాబాదు సిటీలో ఉన్న సర్ప్లస్ ల్యాండ్స్లో పర్మిషన్స్ ఎక్కడైతే ఇవ్వకూడదో అక్కడ పర్మిషన్స్ ఇస్తున్నారు, ఎక్కడైతే పర్మిషన్స్ ఇవ్వాలో అక్కడ ఇవ్వటంలేదు. బేగంపేటకు సంబంధించి ఒక ప్రత్యేక కేసులో ఎ.సి.బి. వారు స్పష్టంగా అది మిస్కాండక్ట్కు సంబంధించినది, దాని మీద యాక్షన్ తీసుకోవాలని చెప్పిన తరువాత కూడా యాక్షన్ తీసుకోలేదు. ఈరోజు హైదరాబాద్ సిటీలో ప్రతివారం విజయరామారావు, కృష్ణయాదవ్లు ఒక మిని ప్రోగ్రాం పెడుతున్నారు. ప్రతి వారం సి.సి.పి.కి సంబంధించి, ఆయన ఇల్లీగల్ వ్యవహారాలు మరియు కరప్షన్కు సంబంధించి అనేకసార్లు ప్రజలు ఫిర్యాదుచేశారు. ఆయన తన కొడుకు పేరు మీద ఒక మల్టీ స్టోరీడ్ బిల్డింగ్ కడితే అది తెలిసి దానిపై ఎంక్వయిరీ వేయించారు. ఇది వాస్తవమా, కాదా? ఒకవైపు ఎంక్వయిరీ వేస్తారు, ఎంక్వయిరీ వేసిన తరువాత రిపోర్ట్స్ అమలుజరపటానికి ఈ ప్రభుత్వం ఎందుకు వెనక్కుపోతోంది? ఇది సింపుల్ కేసు మాత్రమే. కేసు స్టడీచేయటానికి సి.సి.పి. గురించి చెప్పాను. ఇటువంటి కేసులు

రాష్ట్రంలో అనేకం ఉన్నాయి. ఇంతకు ముందు అసెంబ్లీలో చర్చ కూడా జరిగింది. ఏలేరు స్కాం, బంజారాహిల్స్ ల్యాండ్ ఇష్యూ, అదేవిధంగా అనేక కేసులు వెలుగులోకి వచ్చాయి. వాటి విషయంలో ఎటువంటి చర్యలు తీసుకున్నారు?

ఇదికాకుండా అవినీతిపరులైన అధికారులగురించి కాగ్ స్పష్టమైన రిపోర్ట్ ఇవ్వటం జరిగింది. వారిమీద వెంటనే యాక్షన్ తీసుకుంటామని చెప్పటం జరిగింది. కాగ్ రిపోర్ట్‌లో ఫలానా ఆఫీసులో ఫలానా ఆఫీసరు ఇన్‌వాల్వ్ అయ్యారని స్పష్టంగా చెప్పిన తరువాత కూడా ఎందుకు వారిమీద చర్య తీసుకోలేదు? వరదలు, కరువులు వచ్చి ఎమర్జన్సీ పనులు చేయాల్సి వచ్చినప్పుడు మన అధికారులకు, రాజకీయ నాయకులకు పండుగలాగా ఉంటుంది. ఎమర్జన్సీ, ఎమర్జన్సీ అని చెప్పి డబ్బులు ఖర్చుపెడతారు. నాయొక్క మనవి ఏమంటే మొన్న కరువు వచ్చింది, అదిపోయేసరికి వరదలు వచ్చాయి. కనీసం ఈ వరద సహాయం క్రింద వచ్చిన నిధులైనా అన్యాక్రాంతం కాకుండా ఈ ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవాలని, కరప్ట్ అఫిషియల్స్‌ను దూరంగా ఉంచాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. జన్మభూమి విషయంలో ప్రభుత్వ మంత్రులు, ముఖ్యమంత్రిగారే స్వయంగా అవకతవకలు జరిగాయని, అవినీతి జరిగిందని చెప్పారు. ఏ క్రొత్త స్కీమ్ తీసుకువచ్చినా అందులో ముందు అవినీతి వస్తోంది, ఆ తరువాతే స్కీమ్ వస్తుందనే అభిప్రాయం ఉంది కాబట్టి వీటి విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందో స్పష్టమైన వివరణ ఇవ్వాలి. ఇంతకుముందు ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. అధికారుల మీద ఎ.సి.బి. నుండి ఎటువంటి ప్రపోజల్స్ వచ్చాయో, వాటి మీద ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుందో చెప్పాలి. హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సి.సి.పి. మీద ప్రభుత్వం ఎంక్వయిరీ వేసింది. ఎ.సి.బి. వారు రిపోర్ట్స్ కూడా పంపించారు. ఇటువంటి వాడిని వెంటనే సస్పెండ్‌చేస్తారా, లేదా? ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పందించాలని కోరుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి: అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఈ రోజు మేము ఇచ్చిన 304 నోటీసు మీద ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. " The object of the State Government is to combat corruption and to punish the corrupt public servants without any fear or favour" అని ఆ స్టేట్‌మెంట్‌లో ఉంది. ఇది ఎంతవరకు కరెక్టో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. " without fear or favour" కాదు "with fear or favour" అనే విధంగా ఉందనేది నా భావన. అధ్యక్షా, వారు స్టేట్‌మెంట్‌లో " This year so far assets worth of Rs.9.78 crores have been unearthed in the disproportionate assets cases" అని అంటారు. ఎంత నవ్వులపాలవుతున్నామో ఒక్కసారి ఆలోచించుకోవాలి. రాష్ట్రంలో సంవత్సరానికి రూ.1500 కోట్ల ఆదాయం కరప్షన్ మూలాన పోతుందని ఒక అంచనా. ఈ సంవత్సరం ఎ.సి.బి. ద్వారా లేక వేరేవిధంగానైనా ప్రభుత్వం కష్టపడి అన్‌ఎర్త్ చేసింది రూ.9,78,00,000 మాత్రమే. ఈ రోజు చాలా మాట్లాడుతున్నారు. ప్రజల్లో ఈరోజు ఏవిధమైన భావన ఉందంటే, వారు తెలుగుదేశంవారుగాని, కాంగ్రెస్‌వారుగాని, కమ్యూనిస్టులుగాని, బి.జె.పి. వారుగాని, ఎమ్.ఐ.ఎమ్. వారుగాని లేదా మరెవరైనాగాని, ఈరోజు కేవలం అవినీతి అంతా రాజకీయ నాయకులకే పరిమితమైనదనే భావన ప్రజల్లో నాటుకుపోయింది. రాజకీయ నాయకుల్లో అవినీతిపరులు లేరని నేను చెప్పను, డెఫినెట్‌గా అవినీతిపరులు ఉన్నారు. కాని ఉన్న దానికంటే ప్రచారం చాలా ఎక్కువగా ఉంది. నీతిగా పనిచేసే రాజకీయ నాయకులను, రాజకీయ కార్యకర్తలను ఈరోజు ప్రజలు నమ్మలేని పరిస్థితి వచ్చింది. నాకు ఉన్నటువంటి కొద్ది అనుభవంతో మీ దృష్టికి ఒక విషయం తీసుకురాదలచాను. ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా రాజకీయ నాయకుల్లో కరప్షన్ ఎంత ఉందో దానికంటే వందరెట్లు ఈరోజు అధికారులయొక్క అవినీతి జరుగుతుందనే దాంట్లో ఎటువంటి అనుమానం లేదు. దానిని చెప్పటానికి నేను ఏమాత్రం సంకోచపడటంలేదు. అలా అని అధికారులందరూ అవినీతిపరులని చెప్పటానికి వీలులేదు. చాలా ప్రజాధనం, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతుంది. ఈరోజు మనం ఎంతో ఆశగా ఎన్నో ప్రాజెక్ట్‌ల కొరకు కొన్ని వందల, వేల కోట్ల రూపాయలు మన సోర్సెస్‌నుండి, అప్పుల రూపేణా ప్రపంచబ్యాంక్‌నుండి తెచ్చుకుంటున్నాము. నిజంగా నిర్దేశించిన లక్ష్యాలను ఆ పథకాలు సాధిస్తున్నాయా?

మ 12.40

మనం ఏ ఉద్దేశాలనైతే నిర్థేశించుకున్నామో, ఆ ఫలితాలు రావడం లేదు, మధ్యలో చాలామంది దీన్ని కాజేస్తున్నారు. స్వర్గీయ రాజీవ్‌గాంధీగారు ఒకసారి ఒకమాట చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం, పేదవర్గాల కోసం వంద రూపాయలను ఢిల్లీ నుంచి ఇస్తే, అందులో రూ.85 రూపాయలను మధ్యలోనే తినేస్తున్నారు, కేవలం రూ .15 రూపాయలు కూడా అందవలసిన వారికి అందడం లేదని చెప్పడం జరిగింది. పరిస్థితి ఆవిధంగా ఉన్నందువల్లే, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోజ్‌గార్ నిధులను నేరుగా సర్పంచులకు పంపించే దిశలో ఆయన ఒక అడుగు ముందుకు వేశారని ఈసందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈరోజు మనం చూస్తున్నాం, సర్పంచుల్లో నూటికి ఒక్కరో, ఇద్దరో తెలిసో తెలియకనో ఒక అయిదువేలో, పదివేలో కరప్షన్ తీసుకుంటే, ఇమ్మీడియేట్‌గా పై అధికారి అతనికున్న చెక్ పవర్‌ను తీసివేయడం లేదా సస్పెండ్ చేయడమో జరుగుతోంది. కాని ఈరోజు ఉన్నతాధికారుల్లో పేరుకపోయిన అవినీతి గురించి ఎంతవరకు చర్యలు తీసుకున్నారో ఒకసారి ఈప్రభుత్వం ఆలోచించాలి. ఈరోజు మనం ప్రజలకు బాధ్యులుగా వున్నాం, ముఖ్యమంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంటు చూసినట్లయితే 'Without fear or favour' అని అన్నారు. ఎసిబి గురించి చెప్పుకుంటున్నాము, నిజానికి అది అనుకున్నటువంటి ఫలితాలు ఇస్తోందా? ఒకసారి ఆలోచించాలి. ఎసిబి కి రాములు గారు డి.జి.గా వున్నారు, ఆయన చాలా నీతిపరుడు, I admit. వాళ్లు అనేకమైన కేసులను రిజిష్టర్ చేస్తున్నారు, వాళ్లు ఇచ్చిన స్టాటిస్టిక్స్ ప్రకారం 1990 నుంచి 2000 వరకు అంటే 10 సంవత్సరాల్లో 160 కేసులు ట్రాప్స్‌గాని, అసెట్స్‌కు సంబంధించిగాని, లేక మిగతా కేసులు గాని రిజిష్టర్ చేశామన్నారు. వీటి వివరాల్లోకి వెళ్లినట్లయితే, క్లర్క్స్, హెడ్ క్లర్క్స్, సూపర్‌వైజర్లు మొదలైన చిన్నచిన్న ఉద్యోగుల మీద చర్యలు తీసుకుంటున్నారు, వాళ్లను సస్పెండ్ చేస్తున్నారు, వాళ్లను సర్వీసుల నుంచి రిమూవ్ చేసిన సందర్భాలున్నాయి గాని మీరు పెద్దపెద్ద అధికారుల మీద ఎటువంటి చర్యలు తీసుకున్నారు? 36 మంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల మీద ఎసిబి వాళ్లు కేసులను బుక్ చేసి రిపోర్టులను మీకు పంపిస్తే, విజిలెన్స్ కమిషన్ వాళ్లు రెకమెండ్ చేస్తే, మీరు ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారని అడుగుతున్నాను. ఆ 36 మంది ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల మీద మీరు చర్యలు తీసుకోకపోగా, ఆ కేసులను విత్‌డ్రా చేయడానికో, లేకపోతే ఆ కేసులను క్లోజ్ చేయడానికో ఆసక్తి చూపుతున్నారు, వారిమీద ఎటువంటి చర్యలు తీసుకోలేదే? ఇది ఎంత సిగ్గు లేని విషయం . ఈవిధంగా జరగడానికి కారణమేమిటి? ఒకసారి ప్రభుత్వం ఆలోచించాలి. ఒక ఐఏఎస్ ఆఫీసరో, లేకపోతే ఒక ఐపిఎస్ ఆఫీసరో, హెడ్ ఆఫ్ ది డిపార్టుమెంటో కరప్షన్ యాక్టివిటీలో ఇన్‌వాల్వ్ అయ్యాడని చాలా క్రిస్టల్ క్లియర్‌గా తెలిసిన తర్వాత, చర్యలు తీసుకోమని ప్రభుత్వానికి ఎసిబి వాళ్లు రెకమెండ్ చేస్తే సదరు అధికారిని సస్పెండ్ చేయడం లేదు, అతని మీద ఎటువంటి చర్య తీసుకోవడం లేదు, అతన్ని కేవలం మరొక చోటికి ట్రాన్స్‌ఫర్ చేస్తునారు, అటువంటి అధికారులకు ప్రమోషన్లు ఇచ్చిన సందర్భాలు కూడా చాలా వున్నాయి . ఇది ఎంతవరకు సమంజసం?

(ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి ''షేమ్, షేమ్'' )

అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న పైఅధికారికి ప్రమోషన్ వచ్చినపుడు, క్రింది స్థాయిలో పనిచేసే ఉద్యోగులు మడికట్టుకుని కూర్చుంటారా? మా ఉన్నతాధికారి కరప్షన్ రూపేనా కోట్ల లక్షల రూపాయలను సంపాదించినా ప్రభుత్వం ఏమీ చర్యలు తీసుకోకపోగా, ఆయనకు ప్రమోషన్ ఇచ్చినపుడు మేము మాత్రం నీతిగా ఎందుకు పనిచేయాలనే ఆలోచన వారికి రాదా? అని అడుగుతున్నాను. ఈరోజు మీరు ఎసిబి ని యాంటీ కరప్షన్ బ్యూరోగా కంటిన్యూ చేయాలనుకుంటున్నారా? లేకపోతే యాంటీ పెట్టీ కరప్షన్ బ్యూరోగా చిన్నచిన్న కేసులను పెడుతూ, చిన్న చేపలను మాత్రమే పట్టి, పెద్దపెద్ద చేపలను, తిమింగిలాలను వదలిపెట్టి, వారి మీద చర్యలు తీసుకోవడానికి వీలు లేదనే భావన కల్పించే విధంగా మీరు వ్యవహరిస్తున్నారో లేదో ఒకసారి దయచేసి ఆలోచించవలసిందిగా మనవి చేస్తున్నాను.

హైదరాబాదులో మూడు సంవత్సరాల క్రితం లక్ష్మయ్య అనే వ్యక్తి ఎం .ఆర్.ఓ గా పని చేస్తున్నపుడు రూ.50వేలను కరప్షన్ గా తీసుకుంటుంటే రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయినా, అతన్ని సస్పెండ్ చేయలేదు. ఎసిబి వాళ్లు కరప్షన్ చేస్తున్న వాళ్లను ట్రాప్ చేస్తే, వాళ్లను ఇమ్మీడియేట్ సస్పెండ్ చేస్తారు, కాని ఇతని విషయంలో ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోగా, అంతకంటే మంచి పోస్టును ఇవ్వడం జరిగింది. ఉన్నతాధికార్లకు సపోర్టింగ్‌గా మంత్రులు, ఎంపి లు, ఎంఎల్ఏ లు వున్నారు, వాళ్ల మీద ఛార్జ్‌షీట్ కూడా ఫైల్ చేయనీయడం లేదు, అసలు ఈ ఎసిబి ను ప్రభుత్వం పనిచేయనీస్తున్నదా? దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. కేవలం అమాకులను, సంబంధం లేని వాళ్లను, పై అధికారులు తమ పనులు చెబితే చేయని వాళ్లను, నీతిగా పనిచేసే వారిని వేధించడానికే ఈ ఎసిబి ను వేదికగా ఉపయోగించుకుంటున్న విషయం వాస్తవమా? కాదా? ఆవిధంగా చేసే వారు లేరా? అని అడుగుతున్నాను. ఎసిబి, విజిలెన్స్ కమిషన్ ద్వారా కొంతమందిని వేధింపులకు గురి చేస్తున్నారే గాని, నిజమైన దోషులను శిక్షకు గురిచేయడ ంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని మనవి చేస్తున్నాను. అధ్యక్షా, ఈరోజు ప్రభుత్వం అవినీతపరులైన అధికారులను శిక్షించకుండా వాళ్లను ఎంకరేజ్ చేయడంలో ప్రత్యేకమైన ఆసక్తి కనబరస్తోందని చెప్పడంలో సంకోచ పడనవసరం లేదు . ప్రశాసన్ నగర్, జూబ్లీహిల్స్ లాంటి పోష్ ఏరియాల్లో వుండే బిల్డింగుల గురించి ఎంక్వైరీ చేయడానికి మీరు సిద్ధంగా వున్నారా? సిద్ధంగా వుంటే, ఒక్కొక్క బిల్డింగ్ వ్యాల్యూను అసెస్ చేయండి, ఐఏఎస్ ఆఫీసర్‌గాని, ఐపిఎస్ ఆఫీసర్‌గాని, లేకపోతే ఒక ఉన్నతాధికారి గాని వారందరి అసెట్స్‌ను అసెస్ చేసి ఎంక్వైరీ చేయడానికి ఒక టెక్నికల్ కమిటీని వేయడానికి మీరెందుకు భయపడుతున్నారని అడుగుతున్నాను. ఈరోజు ప్రజలు మిమ్ములను ఎన్నుకున్నారు , ఒకవేళ మిమ్ములను అధికారంలోంచి దించాలన్నా, మళ్లీ అధికారంలోకి తీసుకరావాలన్నా ఆ ప్రజలే చేయాలి గాని అధికారులు కాదు, అధికారులకు మీరు భయపడవలసిన అవసరం లేదు. మీరు ఇచ్చిన స్టేట్‌మెంటుపై స్టాండ్ కావాలనుకుంటే, మీకు ధైర్యం వుంటే, ఆ బిల్డింగులకు సంబంధించి ఎంక్వైరీ వేయడానికి రెడీగా వున్నారా? ఒక టైమ్‌లిమిట్ లో అంటే రెండు, మూడు నెలలో దీనిపై రిపోర్టును ఇవ్వడానికి తయారుగా వున్నారా? అని అడుగుతున్నాను. ఈ సంవత్సరం రూ.9కోట్ల అవినీతి సొమ్మును Unearth చేశామని చెబుతున్నారు, ఎన్ని వేల అడుగులు త్రవ్వారో ఈ అవినీతిని బయటకు తీసుకరావడానికి? ఎవరిని మోసం చేయడానికి? ఈవిషయంలో ఫెయిల్ అయ్యారు, పరోక్షంగానో, ప్రత్యక్షంగానో అవినీతిని ప్రోత్సహిస్తున్నారు,దయచేసి ఆలోచించండి , తప్పుడు విధానాలు అవలంబిస్తున్నారని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఇంతవరకు మీరు ఏ ఒక్క ఉన్నతాధికారిపైనైనా చర్యలు తీసుకున్నారా? దయచేసి చెప్పండి. ఈరోజు దురదృష్టం ఏమంటే, ఎసిబి కి జిఏడి కి మధ్య కోల్డ్‌వార్ జరుగుతోంది. చర్యలు తీసుకోండని ఎసిబి వారు రెకమండ్ చేస్తే, జిఏడి లో ముఖ్యమంత్రిగారి మీద నేరుగా ప్రెజర్స్ వస్తున్నాయి. ఐపిఎస్ అధికారుల్లో కోట్లకు కోట్లు గడించిన వారున్నారు, అటువంటి వారిమీద ఎసిబి వాళ్లు ఎటువంటి కేసులు పెట్టడం లేదు.

మ.12.50

వారి మీద ఎసిబి వారు ఎటువంటి కేసులు పెట్టడం లేదు. కేవలం ఐఎఎస్ ఆఫీసర్లమీద మాత్రమే పెడుతున్నారు. పక్షపాతంతో పనిచేస్తున్నారు. ఐఎఎస్ అధికారుల మీద ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వీలు లేదని, సాక్షాత్తు ముఖ్యమంత్రిగారి మీదనే ప్రెజర్స్ వస్తున్నాయి. హౌసింగ్ బోర్డులో పని చేస్తున్న లక్ష్మణదాసు మీద ప్రైమా ఫసీ కేసు ఉంది. దీని మీద పది రోజులలో చర్య తీసుకోమని ఆదేశాలు ఇస్తే, ఈ రోజు వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కారణమేమిటి? నాకు లక్ష్మణదాసు తెలియదు, లక్ష్మయ్య తెలియదు. ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాలు ఈ సంధర్భంగా గుర్తు చేస్తున్నాను. ఈ రోజు ఎసిబి వారు పంపిన వాటిని జిఏడి వారు తొక్కిపెట్టడం ఎంతవరకు సమంజసమని అడుగుతున్నాను. ఇట్ ఈజ్ ది డ్యూటీ ఆఫ్ ది గవర్నమెంట్. విజిలెన్సు కమీషన్ సిఫారసు చేసిన అధికారుల మీద చర్యలు ఎందుకు తీసుకోలేదో, దానికి సంబంధించిన వివరాలు అసెంబ్లీ ముందు పెట్ట వలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అటువంటి లిస్టు అసెంబ్లీ ముందు ఎందుకు ఉంచరు? ఇట్ ఈజ్ ది డ్యూటీ ఆఫ్ ది గవర్నమెంట్. ఇది ఒక ఫండమెంటల్ డ్యూటీ. దాని యొక్క వివరాలు ఇప్పటికైనా అసెంబ్లీ ముందు ఉంచుతారా? అని అడుగుతున్నాను. విజిలెన్సు కమీషన్ ఇచ్చిన నివేదికలు ఇక్కడ ప్లేస్ చేయలేదంటే ఫియరా, ఫేవరా అనేది ఖచ్చితంగా

అడుగుతున్నాను. (అశోక్ గజపతి రాజుగారిని ఉద్దేశిస్తూ ) పాపం అతను ఇక్కడికి సేరుగా వస్తున్నారు. రామ్ లక్ష్మణ్ ఐఎఎస్, వైస్ ఛైర్మన్‌గా హౌసింగ్ బోర్డులో చాలా మిస్‌యుజ్ చేశారు. రికార్డు కూడా ఉంది. ఆయన కోట్లు తగులపెడితే కూడా ఏమి చర్య తీసుకోలేదు. దీని గురించి పత్రికలలో కుడా వచ్చింది. ముఖ్యమంత్రిగారు హైటెక్ ముఖ్యమంత్రిగారు, ఇంకొక విధంగా అనడానికి వీలు లేదు. కరప్షన్‌ను తీసి వేస్తున్నానని ముఖ్యమంత్రిగారు జన్మభూమిలో, గ్రామ సభలలో అంగన్ వాడీ టీచర్స్‌ను, వి.ఎ.ఒలను అక్కడికక్కడే సెస్పండ్ చేస్తున్నారు. దీని గురించి గుమ్మడికాయంత అక్షరాలతో పేపర్లో వస్తున్నాయి, టివి లలో కూడా నాలుగైదు నిమిషాలు చూపిస్తున్నారు. అధికారి కూడా కాదు, ఒక సబ్‌సర్వెంట్ మాత్రమే. వారు వంద రూపాయల పిండి కాని రెండు వందల రూపాయల పిండి కాని అమ్ముకుంటారు. దానికి వారిని అక్కడికక్కడే సస్పెండ్ చేస్తున్నారు. అదే ఈ అధికారులు వందలు ,వేల కోట్ల రూపాయలు స్వాహా చేస్తున్నా, వారినెందుకు అడ్డుకొనరు? వారినెందుకు వెలుగులోకి తీసుకురావడం లేదు? విజిలెన్సు కమీషన్‌కు, ఎసిబి వారికి ఫ్రీ హ్యాండ్ ఎందుకు ఇవ్వడం లేదు. చిన్న చేపల మీద చర్య తీసుకొని, తిమింగలాలను వదలి వేస్తున్నారు. చాలా సమస్యలున్నాయి. మీరు భెల్ వైపు చూస్తున్నారు. కాబట్టి నేను క్యాటగారికల్‌గా 3,4 విషయాలు అడుగదలచుకున్నాను. దీని విషయంలో ముఖ్యమంత్రిగారు రాష్ట్ర ప్రజలందరికి ఈ మీడియా ద్వారా అభయాన్ని ఇస్తారని, మంచి గ్రీన్ సిగ్నల్‌ని పంపిస్తారని ఆశిస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి ఏమి పని ఉందో నాకు తెలియదు కాని రెవిన్యూ మంత్రిగారు సహకరిస్తారని నాకు నమ్మకం లేదు . ఆయన అంత సాహసం చేస్తారని అనుకోవడం లేదు. బట్ స్టిల్ ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం సిబిఐకి నేషనల్ అథారిటి స్టేటస్ ఇచ్చిందా? ఇండిపెండెంట్‌గా సిబిఐ పరిశోధన చేయడమే కాకుండా చర్యలను ఇనిషియేట్ చేయడమే కాకుండా యాక్షన్ తీసుకునే అధికారం సిబిఐకి రాష్ట్రప్రభుత్వం ఇచ్చిందా? సుప్రీంకోర్టుకు అదే విధమైన డైరెక్షన్సు ఇచ్చారు. రాష్ట్రాలలో ఎసిబికి, విజిలెన్సు కమీషన్‌కు కూడా అదే విధమైన నేషనల్ అథారిటీ స్టేటస్ ఇవ్వవలసిందిగా సుప్రీంకోర్టు చెప్పింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, కర్నాటక, మహారాష్ట్రలలో కూడా ఈ విధంగా నేషనల్ అథారిటి స్టేటస్ తీసుకురావటానికి ఆ ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకున్నాయి. మీరు కూడా ఆ విధంగా తీసుకురావడానికి తయారుగా ఉన్నారా? అని అడుగుతున్నాను.

రెండవది రైట్ టు ఇన్ఫర్మేషన్. ఈ రోజు వెబ్ సైట్‌లో ఉంచుతామన్నారు. దానికి సంబంధించిన కోడ్ కూడా ఇచ్చారు. మూడు, నాలుగు మాసాల క్రితమే డాట్ కామ్ చిరునామా కూడా ఇచ్చి అన్ని విషయాలు తీసుకోవచ్చని అన్నారు. నేను మూడు రోజులుగా ప్రయత్నం చేస్తున్నాను. ఏఏ అధికారులున్నారో? ఏమి పొందుపరిచారని చూస్తే వెబ్ సైట్‌లో ఏమి లేదు. కనీసం ఇప్పటికైనా పెట్టండి. 1600మంది ఉన్నారని, ఇప్పటి వరకు బుక్ చేసిన గెజిటెడ్ ఆఫీసర్సు 900 మంది ఉన్నారని మీరే చెప్పారు. మీరే ప్రెస్‌కు వెళ్లి ఫలానా అధికారి మీద పది రోజుల లోపల ఆదేశాలు ఇవ్వాలన్నారు. మీరు చెప్పిన ప్రకారం వెబ్‌సైట్‌లో ఆ ఇన్ఫర్మేషన్ ఇస్తారా, లేదా? ఈ బిల్‌ను ఈ సెషన్‌లో తీసుకువస్తారా? మీరు తీసుకురాకుంటే మైసూరారెడ్డిగారు ప్రయివేటు బిల్ తీసుకు వస్తున్నారు, దానిని అంగీకరించండి. యు కమ్ అవుట్. కర్నాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, కేంద్రప్రభుత్వం కూడా ఈ బిల్లును ఒప్పుకున్నాయి. ట్రాన్స్‌పరెన్సీ, ట్రాన్స్‌పరెన్సీ అంటున్నారు. మీరు తెచ్చే ఉద్దేశ్యం లేకపోతే మైసూరా రెడ్డిగారు తెచ్చే బిల్లును అయినా సమర్థించండి. మీ ట్రాన్స్‌పరెన్సీని నిలుపుకోండి. కేవలం చిన్న చేపలను పట్టి తిమింగలాలను వదలకుండా, యాంటీ పెట్టీ కరప్షన్ బ్యూరో కనిపిస్తుంది . ఆ విధంగా నామకరణం చేస్తారేమో. చిన్న వాళ్లను మాత్రమే పట్టుకుంటున్నారు. ఇది అందరికి ఒకే విధంగా వర్తిస్తుంది. ఎవరైనా, ఏమైనా అంటే మీరు ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేస్తారో, ఇన్‌టోటో చేసి ఫ్రీడమ్ ఇచ్చి ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పండి. లేదంటే, ఒక బాడ్ సిగ్నల్‌గా పోయే ప్రమాదం ఉంది. నాకు ఏమి నష్టం లేదు. అధికారంలో ఉన్న వారు కోట్ల రూపాయలు దిగమింగుతున్నారు. మీలో ఎవరికైనా వారిదానిలో భాగస్వామ్యం ఉందేమోనని అనుమానం వచ్చే ప్రమాదం ఉంది. ప్రజాస్వామ్యంలో అది మంచిది కాదు. ఆ విధంగా పూర్తి ట్రాన్స్‌పరెన్సీతో క్లియర్‌గా రెవిన్యూ మంత్రిగారు చెప్పాలని, చెప్పలేని పరిస్థితి ఉంటే ముఖ్యమంత్రిగారిని వెంటనే సమన్ చేయాలని అడుగుతున్నాను. బిజెపి శాసనసభా పక్ష నాయకులు గత అసెంబ్లీలో కూడా మాట్లాడారు. చీఫ్ సిటీ ప్లానర్, ఎమ్‌సిహెచ్ వందల

ఫైల్స్ లేకుండా చేశారు. ఈ రోజు కోట్ల రూపాయలు ఆర్జించారు. ఎందుకతనిని అక్కడ ఉంచవలసిన అవసరమేమిటి అని అడుగుతున్నాను. అతని మీద ఎందుకంత అవ్యాజమైన ప్రేమ అని అడుగుతున్నాను.

మ.1.00

రాజకీయం అంటారు – మీ సోదరుడు చెప్పినా కూడా మీ చెవిలో పడడం లేదు. ఈ విధంగా పెద్దపెద్ద ఆఫీసర్లు ఎవరు అయితే వున్నారో, వారి మీద చర్యలు తీసుకోండి. లేనిచో ఈ సంస్థలు వుండి వుండనట్లే. చివరకు ఈ ఎసిబి పనిచేయకపోతే, న్యాయంగా పనిచేయకపోతే ఏమి లాభం? పై అధికారులు బాగా క్లీన్‌గా వుండేవారిని పెట్టారో ఏమో నాకు తెలియదు కాని, ఎసిబికి పోవాలంటె, క్యూలో వుంటారు. అది ఆశ్రయంగా తయారవుతోంది. ఎసిబిలో క్లీన్ ఇమేజ్ వున్నవారిని పెట్టకపోతే మీరు ఎట్లా పనిచేస్తుంది అనుకుంటున్నారు? విజిలెన్సు గురించి కూడా రకరాలుగా చెపుతారు బయట. ఆ పోస్టింగు రావాలంటె, లక్షలాది రూపాయలు తీసుకొని వస్తున్నారు ఎందువల్లనో ఎస్ఐ – సి.ఐ. ఇన్‌స్పెక్టరుగా పోవాలంటె, 1 నుంచి 5 లక్షల వరకు డబ్బు ఇచ్చి పోస్టింగు తీసుకుంటున్నారని బయట జనం అంటున్నారు. నా దగ్గర అయితే సాక్ష్యం లేదు కాని, దానిని నిర్వీర్యం చేస్తే, ఎవరికి నష్టం? ఈ రాష్ట్రానికి నష్టం, రాష్ట్ర ప్రజలకు నష్టం. అందుకోసం దానికి ఇండిపెండెంటుగా, ఫంక్షనల్ అథారిటిగా స్టేటస్ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలి. Now the ball is in the court of the Chief Minister. .ముఖ్యమంత్రిగారు ఇవన్నీ బయటకు రాకుండా చేస్తున్నారని చాలా స్పష్టంగా కనిపిస్తున్నది. కాబట్టి, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఈ సందర్భంగా నేను డిమాండు చేస్తున్నాను.

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి:-(రాజమండ్రి) ఈ దేశాన్ని, ఈ దేశ భవిష్యత్తును నిర్వీర్యం చేసింది ఈ మహమ్మారి అవినీతి. పార్టీ రహితంగా అందరు కూడా చెప్తున్నది విశృంఖలమైన అవినీతి గురించి. దానికి ఆలవాలమైన అడ్మినిస్ట్రేషన్ విధానాలే కారణమని మనందరికి తెలుసు. ఈరోజు 304 లో ఎసిబి నడుస్తున్న విధానం, దానిని స్ట్రెంతెన్ చేసి, ప్రజలకు నష్టకరంగా వున్న అవినీతిని తొలగించడానికి ముందుకు రావడం జరిగింది. ప్రతిడిపార్టుమెంటులో కూడా కొంతమంది మంచివారు వుండవచ్చు కాని అధికసంఖ్యలో అవినీతి విశృంఖలంగా వుండడం వల్ల కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి. ప్రభుత్వం వెచ్చిస్తున్న కోట్లాదిరూపాయల, నిధులు దుర్వినియోగం అయిపోతున్నాయి. ఏది అయినా ఒక పనికి వెళితే, అక్కడ డబ్బులు చెల్లించనిదే, లంచాలు ఇవ్వందే పని జరగదు. ఆ పరిస్థితి దేశవ్యాప్తగా వుంది. అదేవిధంగా మహరాష్ట్రలో చూస్తున్నాం. దీంట్లో దాచాల్సిన అవసరం ఏమీ లేదు. సోదరుడు – శ్రీ రఘువీరారెడ్డిగారు చెప్పారు. పార్టీలకు అతీతంగా ఆలోచనచేయవలసిన అవసరం వుంది. ఇవాళ రాజకీయ నాయకులు అంటే, అవినీతి విధానాలు అవలంబించే వారుగా బావించే దౌర్భాగ్య పరిస్థితి వుండడం చాలా దురదృష్టకరం. ఎవరి వద్ద అయితే అడ్మినిస్ట్రేటివ్ పవర్స్ ఉన్నాయో, వారి దగ్గర వున్న అవినీతి తో మనం బేరీజు వేసుకుంటె, 10 శాతం మాత్రమే రాజకీయ నాయకుల్లో అవినీతి వుండవచ్చు. 90 శాతం ఎవరు అయితే అధికారాలు చెలాయిస్తూ, కార్యక్రమాలు అమలు చేస్తున్నారో అక్కడ అవినీతి వున్నదనే విషయాన్ని మరచిపోకూడదు. కమర్షియల్ టాక్సు డిపార్టుమెంటు, ఎక్సైజు డిపార్టుమెంటు, స్టాంప్సు అండ్ రిజిస్ట్రేషన్, మెడికల్ అండ్ హెల్తు, ఎలక్రిసిటి డిపార్టుమెంటు లాంటి వాటిలో మనం చూస్తున్నాము. ప్రతి డిపార్టుమెంటులో, బహుశ: కొంతమందికి వారికి వచ్చే జీతభత్యాలకు కొన్ని వందలరెట్లు నెలసరి వసూలు చేసే మామూళ్లు వుంటాయని మనం మర్చిపోకూడదు. ఉదాహరణకు –– తూర్పు గోదావరి జిల్లాలో ఎక్సైజు ద్వారా వచ్చే ఆదాయం ఏమిటో తెలియదు కాని, సాలీన ఎక్సైజు కానిస్టేబుల్ దగ్గర నుంచి ఎక్సైజు డిపార్టుమెంటు డి.సి.పి. కి, అలాగే పోలీసు శాఖలో కానిస్టేబుల్ నుండి డిఎస్‌పి వరకు సంవత్సరానికి వస్తున్న మామూళ్లు 8 కోట్ల రూపాయలదాకా వుంటాయి. ఎందుకు ఇస్తున్నారు?

(ప్రతిపక్ష సభ్యులు షేమ్ – షేమ్ అన్నారు .)

ఆ ప్రభుత్వం ఉన్నా, ఈ ప్రభుత్వం వున్నా ....

డా . వై .ఎస్ . రాజశేఖరరెడ్డి:– శ్రీ బుచ్చయ్య చౌదరిగారు చెప్పిన విషయంలో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము . ఈ చర్చ సందర్భంగా ఇటువంటి వాటిని అరికట్టడానికి నేను చర్యలు తీసుకుంటున్నాను – తీసుకోగలను అని ముఖ్యమంత్రిగారు సభలో వుండి సమాధానం చెబితే బాగుండేది . సభకు రాకపోవడం మరింత అన్యాయంగా వుంది . ఇది సభను తప్పుత్రోవ పట్టించేటట్లుగా వుందని నేను మనవిచేస్తున్నాను .

SRI P.ASHOK GAJAPATHI RAJU: What the Hon'ble Leader of the Opposition says is rather uncharitable. We are collectively responsible to this august House. వారికి ఇంత ప్రేమ దీనిపై వుంటె, నోటీసు వారే ఇచ్చేవారు . బిజెపి చేత ఇప్పించేవారు కాదు .

శ్రీ డి .నాగేందర్ :– పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్ –– మేము నోటీసు ఇచ్చాము . వాట్ ఈజ్ దిస్ ?
He is not supposed to talk like that.

DR.Y.S.RAJASEKHAR REDDY: I want to set the records straight. ఆయనగారు మరీ అంత కోపంగా చూడాల్సిన పని లేదు . దీనికి సంబంధించి నోటీసు మేము ఇచ్చాము . మాకు సంబంధించిన నోటీసు ఇందులో వుంది . ఆ నోటీసు వుంది . మా పార్టీ తరపున ఎన్ .. రఘువీరారెడ్డిగారు మాట్లాడారు . మీరు ఇవన్ని చూడకుండా చెపితే ఎట్లా? ...

SRI P.ASHOK GAJAPATHI RAJU: I am not disputing the fact that they might have got their names included . But in the original note, only the name of Sri Indra Sena Reddy Garu figured. Any Member can go and get his name included. There is no problem. I have nothing against that.

(అంతరాయం )

SRI J.C.DIWAKARA REDDY: In this House, every Member has got a right to participate in the Debate.

SRI P.ASHOK GAJAPATHI RAJU: It is the property of the House. The Government will answer to this House.

శ్రీ ఎన్ . ఇంద్రసేనారెడ్డి :– మా ఉద్దేశ్యం ఏమిటంటె, అసలు సబ్జెక్టును వదిలి పెట్టి, ఎందుకు డైవర్టు చేస్తున్నారు? డైవర్టు చేయవద్దు అని మంత్రిగారిని కోరుచున్నాను . ఈ హౌసులో 304 ఒక్కొక్క పార్టీకి

సంబంధించనది, ఒక్కొక్క రోజు వస్తుంది. ఎవరు అయితే, ఇస్తారో, వారి పేరు మీద వస్తుంది. తరువాత మిగతా వారు ఇస్తే అందులోనే వస్తుంది. మిగతా వారు –కూడా వున్నారు. ఇంటరెస్టు వున్నవారు పాల్గొంటారు. కాబట్టి మంత్రిగారు దానిని డైవర్టు చేయకుండా వుండాలి. అందరం యునానిమిటీగా వున్నాం కాబట్టి, దీని విషయంలో నిర్ణయం తీసుకున్నాము కాబట్టి, ఎవరో చెప్పితే, కాంగ్రెసు చెపితే, – బిజెపి వేసింది అని మంత్రిగారు చెప్పిన దానిని విత్‌డ్రా చేసుకోవాలని కోరుచున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Chairman Sir, I had no intention of pointing an accusing finger towards anybody. In fact, I am extremely happy that the House is one in fighting against corruption. I, therefore without any condition withdraw what I said.

మ.1.10

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః నేను కూడా ఇక్కడ దాచడం లేదు. దాచే అవసరం అంతకంటే లేదు. ఉన్నది చెప్పి, ఈతిబాధలు చెప్పి, ఎట్లా పరిష్కరించాలని మనందరం చూస్తున్నాము. దీనిలో హిపోక్రసీ లేదు. నేను చెప్పేది, ప్రాక్టికల్‌గా ఉన్న దానిని చెప్పి, డిపార్ట్‌మెంట్‌ను ఏ విధంగా స్ట్రెంగ్తెన్ చేసి, అవినీతిని రూపుమాపాలని చూడాలి. ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ గురించి చెప్పాను. కమర్షియల్ ట్యాక్స్ ఉంది. న్యాయబద్ధంగా వ్యాపారం చేసే వ్యాపారి, సంవత్సరం చివర రిటర్న్ వేసి, అసెస్‌మెంట్‌కు వెడితే, ఒక కొలమానం పెట్టారు. ఈ స్థాయిలో వ్యాపారం జరిగితే ఇన్ని వేలని మామూలు పెట్టారు. రు. 10 వేల నుంచి రు. 1000 వరకు డి. సిలు, ఎ.సిలు, ఎ.సి.టి.వొల లెవెల్‌లో పెట్టి, వసూలు చేస్తున్నారు. వారు ఎందుకు ఇస్తున్నారు అనేది కూడా ఆలోచించవలసిన అవసరం ఉంది. వందల కోట్ల రూపాయలు లంచాలు వెడుతున్నాయి. ప్రభుత్వ ఖజానాకు రావలసిన కోట్లాది రూపాయల ఎగవేతకు మార్గం సుగమనం అవుతున్నది. మనం ఎన్ని పన్నులు వేసినా, ఆ మేరకు డబ్బు ఖజానాకు రావడం లేదు. ప్రభుత్వ శాఖలకు రావలసిన ఆదాయం దీని వల్ల రానందున అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడుతున్నాయి.ప్రభుత్వం కేటాయించే డబ్బు గురించి కూడా చూద్దాము. కాంట్రాక్టర్లు ఎస్టిమేషన్స్ తయారుచేస్తారు. ముందుగానే ఒక అవగాహనకు వస్తారు. కొన్ని చోట్ల కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు కలసి అవగాహనకు వచ్చి, అబ్‌నార్మల్‌గా ఎస్టిమేషన్స్ వేసి, ప్రభుత్వ ధనాన్ని దోచుకుంటున్నారు. ఈ విధంగా అనేక డిపార్ట్‌మెంట్స్‌లో అవినీతిని మనం చూస్తున్నాము. ప్రభుత్వం కోట్లాది రూపాయలు పెట్టి, గవర్నమెంట్ హాస్పటల్స్ పెడితే, డాక్టర్లను, స్టాఫ్‌ను ఉంచితే, వారు సామాన్య రోగి వెడితే మామూలు ఇస్తే కానీ, వైద్యం చెయ్యని పరిస్థితిని చూస్తున్నాము. అటువంటి ఆవేదన కలిగించే కార్యక్రమాలను తగ్గించాలి అంటే మనందరం స్థిరచిత్తంతో ముందుకు వెడితే కానీ సాధ్యం కాదు. పరస్పర ఆరోపణలతో, తిట్టుకోవడం కంటే, ఈ జాతిని నిర్వీర్యం చేస్తున్న దానికి ప్రధాన కారణం అయిన అవినీతి మీద దృష్టి పెడితే దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడుతుంది. ఎ.సి.బి కి సంబంధించి గతంలో కంటే ఈ నాడు బాగా పని చేస్తున్నా, వారికి గల బాధలను గమనంలోకి తీసుకోవలసిన అవసరం ఉంది. వారికి మనం ఇచ్చిన స్ట్రెంగ్త్ ఎంత? జరుగుతున్న వాల్యూం ఆఫ్ కరప్షన్ ఎంత? తగిన విధంగా కేసులు పూర్తి చెయ్యడానికి స్పెషల్ కోర్టులను ఇచ్చామా, వాహనాలను ఇచ్చామా అనేది మనం ఆలోచించాలి. ఒక ఉద్యోగి తాను ఉద్యోగంలోకి ప్రవేశించడానికి ముందు గల ఆస్థి ఎంత, వచ్చే జీతం ఎంత, స్వంత ఆస్థి మీద సాలీనా వస్తున్న ఆదాయం ఎంత అనేది లెక్క వేస్తే, ప్రస్తుతం గల ఆస్థులను లెక్క వేస్తే, డిస్‌ప్యారిటీ చాలా భారీగా ఉంటోంది. ఉన్నత స్థానాలలో గల కొందరు, కొన్ని శాఖల అధికారులు, ఐ.పి.ఎస్, ఐ.ఎ.ఎస్‌లు ఎవరయినా కానీ వారి సంస్థలకు సంబంధించి వారిపై ఎన్నో ఆరోపణలను రోజూ చూస్తున్నాము. వారి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటున్నాము? ఉన్నత స్థానంలోని అధికారి మీద చర్య తీసుకోవాలి అంటే కేంద్రప్రభుత్వం నుండి పర్మిషన్ తీసుకోవాలి. అక్కడకు వ్రాసి, చర్య తీసుకోవాలంటే, పుణ్య కార్యం గడిచిపోతుంది. కొందరికి భయం కూడా ఉండదు. 'మమ్మల్ని ఏం చేస్తారులే, యూనియన్స్ ఉన్నాయి, ఏమయినా చెయ్యగలం' అనే భావంతో ఉంటారు. గతంలో బ్రిటిష్ గవర్నమెంట్ టైంలో ఒక తహసిల్దారుని పనిష్‌మెంట్‌గా ఒక లంకలో వేశారట. అక్కడ కూడా మేత కోసం వచ్చే వారి మీద పన్ను వేసి, అక్రమంగా సంపాదించాడట.

పనికిరాని పోస్టులో వేసినా దొడ్డిదారిలో సంపాదించే విధానాన్ని చూస్తున్నాము. ముందుగా డిపార్ట్‌మెంట్‌లో ఎటువంటి వారిని తీసుకోవాలి అనేది ఆలోచించవలసిన అవసరం ఉంది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో కానీ, ఎ.సి.బిలో కానీ ఎక్కడయినా క్యారక్టర్, కాండక్ట్ గల అధికారులను నియామకం చెయ్యాల్సిన అవసరం ఉంది. రాగద్వేషాలకు అతీతంగా మంచి అధికారులను వేస్తే ఫలితాలు బాగా వస్తాయి. కానీ అక్కడకు వెళ్లిన తరువాత బాగా వసూలు చేసే వారిని వేసే విధానాన్ని నిరశించాలి. అటువంటి వారిని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో కానీ ముఖ్యమైన శాఖలలో కానీ వెయ్యరాదు. కొందరు క్వాలిటీ కంట్రోల్ వంటి వాటిలో వేయించుకుంటారు. సంవత్సరానికి కోటి రూపాయలు సంపాదించుకుని ఇంటికి పోతారు. అటువంటి వారికి కీ పోస్టులను ఇవ్వకుండా ఉంటేనే మంచి ఫలితాలు వస్తాయి. ఎ.సి.బి.కి సంబంధించి దాదాపు 3 సంవత్సరాలలో 881 మంది నేరారోపణకు గురి అయినారు. దాదాపు 381 మంది ట్రాప్ కేసులలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు ఇచ్చిన వివరణలోనే ఉంది అసెట్స్ అదనంగా ఉన్న కేసులు 43, మిగతా కేసులు 140 అన్నారు. కానీ ఇప్పుడున్న వాల్యూతో పోలిస్తే, ఇది చాలా తక్కువ. భారీ స్థాయిలో ఆరోపణలు ఉంటే, విచారణ చెయ్యడానికి తగిన సిబ్బందిని, వాహనాలను, స్పెషల్ కోర్టులను ప్రొవైడ్ చెయ్యాలి. రాష్ట్రంలో 5 కోర్టులున్నాయి. అదనంగా 2, 3 కోర్టులయినా పెటి క్విక్‌గా కేసులను డిస్‌పోజ్ చెయ్యాలి. సాలీనా ఒక కోర్టు 10,15 కేసులు మాత్రమే డిస్‌పోజ్ చెయ్యగలదు. రిజిస్టర్ అవుతున్నవి 20 నుండి 25 వరకూ కేసులు ఉంటే, కోర్టులు సరిపోకపోతే, వాటి సంఖ్యను పెంచవలసిన అవసరం ఉంది. కేసుల విషయంలో వస్తున్న రికమండేషన్స్ చూస్తే, యాక్షన్ తీసుకోవలసిన అధికారి కూడా సరిగ్గా చర్య తీసుకోని పరిస్థితి ఉంది. డిపార్ట్‌మెంట్ హెడ్స్ కొల్యూడ్ అయి, సకాలంలో సరైన విధంగా చర్య తీసుకుని, సస్పెండ్ చెయ్యడం కానీ, ఇతర విధంగా యాక్షన్ తీసుకోవడం కానీ చెయ్యకపోవడం వల., నష్టపోతున్నాము. పేరుకే కేసులు ఉండడం, యాక్షన్ తీసుకోకపోవడం వల., సస్పెండ్ అయినా కానీ సస్పెన్షన్ పోయిన తరువాత ఎరియర్స్‌తో సహా జీతాలు ఇచ్చి, అల్లుడిని చూసినట్లు గౌరవంగా చూసే పరిస్థితి రావడం దురదృష్టకరం . వారిని నాన్ ఫోకల్ పోస్టులలో వెయ్యాలని డిపార్ట్‌మెంట్ రికమెండ్ చేసినా మళ్లీ క్రూషియల్ పోస్టులలో వేసి, ఇంకా అవినీతికి పాల్పడే విధంగా చేస్తున్నాము. ఆ విధంగా జరగకుండా పకడ్బందీ కార్యక్రమాలను తీసుకోవాలి. ఎ.సి.బిని స్ట్రెంగ్తెన్ చెయ్యాలి. ఈ సందర్భంగా ఒక విషయం మనవి చేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం ఈ మధ్యన తీసుకున్న కార్యక్రమాల వల్ల వచ్చిన మంచి ఫలితాలను చర్చించుకోవలసిన అవసరం ఉంది. గతంలో ట్రాన్స్‌ఫర్స్ అన్నీ కూడా ఇష్టానుసారంగా జరిగేవి. రికమండేషన్ ద్వారా అధికారులు, ప్రజాప్రతినిధులు చేసేవారు. రకరకాల ప్రలోభాలకు లోబడి జరిగేవి. ఉద్యోగ నియామకాలలో కూడా అర్హతలేని వారికి రికమండేషన్స్ గల వారికి ఇచ్చేవారు. కానీ ప్రస్తుతం కౌన్సిలింగ్ సిస్టం పెట్టడం వల్ల మార్పు రావడాన్ని గమనిస్తున్నాము. టీచర్ల నియామకాలలో కానీ, డాక్టర్ల నియామకాలలో కానీ కౌన్సిలింగ్ పెట్టడం వల్ల, అర్హత గల వారికే ఇవ్వడం వల్ల అవినీతి చాలా వరకూ తగ్గించాము. కనుకనే ఆరోపణలు తగ్గుతున్నాయి. చివరకు ఎ.ఎన్.ఎం వంటి పోస్టులలో కూడా కౌన్సిలింగ్ విధానం పెట్టడం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయి. మంచి కార్యక్రమంగా ఈ విధానం ఉపయోగపడింది. కనుక మనందరం దీనికి ప్రోత్సహించాలి. మెరిట్ ఉన్న వారిని కాదని, అర్హత లేని వారిని అందలం ఎక్కించకుండా ఉంటే బాగుంటుంది. మేము ఒక ఎక్స్‌పరిమెంట్ చేశాము. పీపుల్స్ ఎస్టిమేషన్ అని పెట్టి, మొత్తం మెటీరియల్ ఎంత కావాలి, ఎంత సిమెంటు పడుతుంది, ఎంత ఇటుక కావాలి అనేది ఎస్టిమేట్ చేసి, ప్రజల మధ్యన బోర్డు పెట్టి, అక్కడ వారందరికీ తెలిసేలా చేసి, ఆ ఊరిలో వారిని కొందరిని సభ్యులుగా పెట్టి, తనిఖీచెయ్యమంటే, మంచి ఫలితాలు వచ్చాయి. ఎస్టిమేషన్ విషయంలో జాగ్రత్త వహించాలి. మనది ప్రజాస్వామిక దేశం . ప్రజల భాగస్వామ్యం ఉంటేనే కార్యక్రమాలు అమలు జరుగుతాయి. రాష్ట్రంలో తీసుకున్న చాలా కార్య క్రమాలు – వన సంరక్షణ కమిటీలు కానీ స్కూల్ మేనేజిమెంట్ , పేరెంట్ కమిటీలు కానీ వేస్తే, చక్కటి ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంలో నేను మనవి చేసేది ఒకటే. ప్రజాస్వామ్యంలో ఎన్నికయిన ప్రజాప్రతినిధుల హక్కులు హరించకుండా చూడాలి. హక్కులను కుదించడం వల్ల అవినీతి పెరుగుతోంది. ప్రజాప్రతినిధుల అధికారాలను కుంచించకుండా చూసి, ప్రజల భాగస్వామ్యంతో వారు కూడా సక్రమంగా పని చెయ్యవలసిన అవసరం ఉంది.

మ.1.20

చివరిగా నేను కోరేది – ఇవ్వాళ విచ్చలవిడిగా ట్రిబ్యునల్స్ నుంచి, కోర్టుల నుంచి స్టేలు తీసుకు రావడం జరుగుతోంది. అవి అలాగే ప్రొలాంగ్ అవుతున్నాయి. స్టేలు తీసుకు వచ్చిన వాటి మీద ఎక్కడా చర్యలు తీసుకున్నట్లు చూడడం లేదు. వెంట వెంటనే ఫాలో అప్ యాక్షన్ రానందువల్ల వారి ఆటలు సాగుతున్నాయి. కనుక వీటి మీద ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుని చేయాలి. ట్రిబ్యునల్స్‌లో కాని, కోర్టులను కానీ ఆశ్రయించి, స్టేలు తెచ్చుకుని ఇంకా అవినీతి కార్యక్రమాలు చేసే వారి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఉంది.. తమరు చెప్పారు. ఇది దేశ వ్యాప్తంగా చర్చకు తీసుకోవడమే కాకుండా కేంద్రం నుంచి రాష్ట్రాలు అన్నీ కూడా ఉమ్మడి ప్రాతిపదికన వ్యతిరేక సమరం చేసిన రోజునే ఈ దేశం బాగు పడుతుంది. ఎన్ని కోట్లు అప్పు తెచ్చినా అభివృద్ధి చేయాలనుకున్నా దొంగల బారిన పడిపోతుంది. ఆ విధంగా జరగకుండా ఉండాలంటే ఉమ్మడి కార్యాచరణ మనం సక్రమంగా అమలు చేయాలి. కనుక నేను మనవి చేసేది ఏ.సి.బి లో మంచి అధికారులను నియమించండి. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో ప్రత్యేక తనిఖీ అధికారులను కూడా నీతిగా నిజాయితీగా ఉండే వారిని నియమించండి. వారి హేండ్స్ స్ట్రెంగ్తెన్ చేయడానికి స్పెషల్ కోర్టులు వేయండి. వాహనాలు కాని, ఎక్విప్‌మెంట్ కానీ అందించవలసిందిగా ఈ సందర్భంగా కోరుతున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నో ముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఏ.సి.బి కి సంబంధించి, అవినీతి నిరోధకం గురించి అనేక విషయాలు పెద్దలు చెప్పారు. ఏది ఏమైనా నేను ఎక్కువ సమయం తీసుకోను. ఈ రోజు ఉన్న పరిస్థితి గమనించినట్లయితే 1990 లో అవినీతికి ట్రాప్ అయిన వారి సంఖ్య ఎన్ని కేసులు అంటే పత్రికలలో వచ్చింది 69. అవి 2000 సంవత్సరానికి వచ్చేసరికి 75. అంటే 6 కేసులు పెరిగాయి. అవినీతి పెరిగిందో, తరిగిందో కాన్షస్ మీద ప్రశ్న వేసుకుంటే వాస్తవాలు అర్థం అవుతాయి. అందరమూ చెబుతున్నాము. అవినీతికి సంబంధించి దుర్మార్గమైన భూతానికి బోల్ట్‌ను తిప్పే ఏ.సి.బి అనే టూల్‌కు ఇది స్లిప్ అవుతోంది తప్ప సరయిన పద్ధతి లేని విధానంలో ఉంది. అందుచేత లోపభూయిష్టంగా ఉందని మనవి చేస్తున్నాను.

చివరిగా ఒకే ఒక విషయం చెప్పదలచుకున్నాను. అందరమూ చెబుతున్నాము. ఇక్కడ ఎక్కడ చూసినా సరే అనేక విషయాలు ఉన్నాయి. I.A.S., I.P.S ఆఫీసర్స్ మీద కేసులు పెడితే అవి శంకర గిరి మాన్యాలు పట్టిపోతాయి. వారికి ప్రమోషన్స్ వచ్చాయి. ఔనా, కాదా ప్రభుత్వాన్ని ఒకసారి చెప్పమనండి. అలాగే చిన్న ఉద్యోగస్థుల మీద కేసులు పెడితే వారు తప్పకుండా టర్మినేట్ అయిన వారు ఉన్నారు. దొరికిన వారు ఉన్నారు. ఈరోజు ఒకసారి అన్ని విషయాలు పరిశీలన చేస్తే ఈ అవినీతి భూతం అన్నది కొంతమంది ఏ.సి.బి వారు ప్రాపర్‌గా, కాన్షియస్‌గా పని చేయాలని చూస్తున్నా కానీ ఆ రకంగా వారిని పని చేయనివ్వడం లేదు. వారి పైన అన్ని రకాల ప్రెజర్స్ వస్తున్నాయి. అది వాస్తవమా, కాదాని ప్రభుత్వం చెప్పవలసిన అవసరం ఉంది.

అందరమూ అంటున్నాము. ప్రభుత్వానికి రావలసిన డబ్బు, ప్రజలకు రావలసిన డబ్బు , మన డబ్బు రాకుండా రోజు రోజుకూ తరిగిపోతున్నది. బుచ్చయ్య చౌదరి గారు ఇప్పుడే చెప్పారు. రిజిస్ట్రేషన్స్ విషయంలో మనకు వచ్చే ఫీజులు ఎంతో తక్కువ. వారు తినేది ఎక్కువ. అందువల్ల ఆర్ అండ్ బి కాని, ఐ. బి కానీ పంచాయతీ రాజ్ కానీ ఈ పూర్తిగా సాంకేతిక పరమైన వాటికి రేట్ వాల్యుయేషన్ విషయంలో పెద్దలు ఆర్థిక మంత్రి గారికి చెప్పాను. మోటారు మేము తీసుకుంటే రు.22 వేలకే వస్తుంది. అదే సర్కారు కొంటే రు. 35 వేలు అవుతుంది. ఈ దుర్మార్గం ఎందుకు జరుగుతున్నది? పర్సెంటేజ్ ఆల్‌రెడీ ఫిక్స్డ్. ఎవరెవరికి ఎంత ఇవ్వాలో వారికి అంతా ఇస్తున్నారు. చుట్టూ శాకాహారులే ఉన్నారు. కోడి మాత్రం మాయం అయినట్లు. ఎవరు తింటున్నారో ఎవరికీ తెలియడం లేదు. కాబట్టి ఇది చిత్తశుద్ధికి సంబంధించిన ప్రశ్న. యునానిమస్‌గా ఈ హౌస్ దీనిని గురించి ఆందోళన పడుతున్నది. ప్రజలందరూ బాధలకు గురవుతున్నారు. అధ్యక్షా, మా దగ్గర ఎమ్.ఆర్.ఓ ఆఫీసులో ఉన్న కరప్షన్ కంటే దానిని తల దన్నేది ఎక్సైజ్ ఆఫీసులో ఉంది. నిన్న ఎక్సైజ్ ఆఫీసర్‌కు ఫోన్ చేసి ఏమిటండీ ఒకాయన సూయిసైడ్ చేసుకున్నారంట, మీరు డబ్బులు తీసుకున్నారంట అంటే రు.500 లే ఇచ్చారు అన్నారు. అంటే రు.500 లకు చట్టబద్ధత ఉందా? ఎక్సైజ్ శాఖా మంత్రి గారిని వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. ఎక్కడ చూసినా అవినీతి మయం. పర్సెంటేజ్ లేకుండా ఏ ఒక్క

కంట్రాక్టర్‌కి అయినా బిల్ ఇచ్చారా అంటే వేళ్ల మీద లెక్కపెట్టవచ్చు. గౌరవ సోదరులు అధికార పక్షం వారు కానీ, ప్రతిపక్షం వారు కానీ వారికి తెలిసిన ఏ ఒక్క కంట్రాక్టరైనా ఉన్నారా చెప్పండి. 50 శాతం వర్క్ చేయమని చెప్పినా కుడా చేయలేని పరిస్థితి. దయచేసి ఐ.బి లో పరిస్థితి ఒకసారి చూడండి. పైన పైన ట్రాక్టర్ పెట్టి తవ్వుతాడు. లక్షలు, వేలూ మాయం అవుతున్నాయి. ఇది ప్రజల ధనం కాదా? మైనింగ్ విషయంలో నేను చెప్పాను. మైనింగ్ విషయంలో కోట్లాది రూపాయలు పోతున్నాయి. ప్రజల దగ్గర సొమ్ము లేదు. సర్కారు దగ్గర సొమ్ము లేదు అంటున్నారు. ప్రభుత్వం పోతున్న దానిని రాబట్టకుండా ఉత్తగా దొరికిన వారిని అందరినీ లోన పెడతాము అంటే ఇంత కంటే అన్యాయం ఉందా? దీనిని పోకుండా కాపాడవలసిన అవసరం ఉంది.

విద్యుత్ అవినీతి పైన కాగ్ రిపోర్టు గౌరవ మంత్రి వర్యులు చూసుంటారు. కాగ్ అనేకసార్లు నిర్దాక్షిణ్యంగా తేల్చి చెప్పింది. వాటిని ఒకసారి చూడాలని కోరుతున్నాను. ఆదరణ విషయం చూస్తే కోట్లు తిన్నారని మంత్రి గారు మంత్రివర్గ సమావేశంలో అన్నట్లు చూశాను. మా దగ్గర ఇ.డి రామిరెడ్డి ఉండేవారు. వారికి ప్రమోషన్ వచ్చిందో ఏమో తెలియదు కానీ ఆయన అయితే లేకుండా పోయారు. జన్మ భూమికి సబంధించిన తీరు ఒకసారి చూడండి. చిన్న సర్పంచ్ దగ్గర నుంచీ క్లాస్-1 కంట్రాక్టర్ దగ్గర అడిగితే రేటు వాల్యుయేషన్ ఏ రకంగా ఎంత డబ్బు ఎలా మింగేస్తున్నారో తెలుస్తుంది. తిమింగలాలు పట్టుపడడం లేదు. దానికి కారణం ఎవరు? దీని వెనకాల ఎవరు ఉన్నారో ఒకసారి గమనించండి. రెవిన్యూలో కూడా తక్కువ ఏమీ లేదు. ట్రైబల్ ఏరియాలో చెర్లమండలం ఎమ్.ఆర్.ఓ మైగ్రేషన్ సర్టిఫికేట్ ఇవ్వాలంటే గిరిజనుల దగ్గర నుంచీ రు. 5 వేలు తీసుకుంటాడు. ఐదు రూపాయలు వసూలు చేసే దగ్గర ఐదు వందలు తీసుకుంటాడు. ఏమంటే కంచే చేను మేస్తున్నది. ప్రశ్నించే వారు ఎవరూ లేరు. సోషల్ వెల్ఫేర్‌లో సప్లయ్ ఆఫ్ గూడ్స్ విషయంలో కోట్లాది రూపాయలు నష్టం వచ్చింది. రేటాఫ్ వాల్యుయేషన్‌లో వేరియేషన్ ఉంది. ఒకవైపు చెబుతున్నా పరిస్థితి ఇదంతా జరుగుతున్నది. Either collectively or individually we are all responsible. Especially , the Government is more responsible than us. ఎమ్.ఎల్.ఏ ట్రాన్స్‌ఫర్ చేయలేడు. ఎమ్.ఎల్.ఏ యాక్షన్ తీసుకోలేడు. అవినీతి పరులను ఏమీ చేయలేరు. జిల్లా కలక్టర్స్ విషయంలో ఒకసారి చూస్తే – రోస్టర్ సిస్టం ఉంది . క్రింది వారిని ఏమీ అనరు. వారు మాత్రం ఒక దగ్గర ఉన్నారు. అందరి మీదా ఛార్జెస్ ఉంటాయి. ఐ.ఎ.ఎస్, ఐ.పి.ఎస్ ఆఫీసర్స్ అందరి మీదా ఛార్జెస్ ఉన్నా వారి ప్రమోషన్స్ మాత్రం ఆగిపోవు. చిన్న వారు తప్పు చేస్తే వారిని మాత్రం పట్టుకుంటారు. పెద్దవారు కోటాను కోట్లు ఎవరెవరికి, ఎందరెందరికి పోతున్నదో ఎవరికి వారు ప్రశ్నించుకోవాలి. అవినీతి క్యాన్సర్‌ని తుద ముట్టించాలి. ముందు ఈ అవినీతి కోసం వ్యతిరేకంగా పని చేస్తున్న ఆఫీసర్స్‌కు అవినీతి క్యాన్సర్ లేకుండా చూడవలసిన అవసరం ఉంది. ప్రభుత్వం అవినీతి క్యాన్సర్ విషయంలో పని చేయవలసిందిగా కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

SRI ASADUDDIN OWAISI : Sir, I sincerely thank you for giving me this opportunity, despite the fact that Sri Ashoka Gajapathi Raju made an attempt from stopping us to speak on the subject. Of course, he had withdrawn his remarks later. That is a different matter.

( Laughter in the House)

Sir, the note which has been given to us explain the details such as the number of cases registered, the number of Government Servants involved, whether Gazetted or Non-Gazetted, and ultimately the total number of such cases. Sir, here I am sorry to say that I failed to find a mention

about the officers belonging to All India Services. Does the Government want to convey to us the message that the All India Officers such as the IAS, IPS and IFS Officers are the most straight forward ones and are the only ones without any marks on them ? Sir, this needs to be corrected. I hope at least now the Government would come forward and tell the House about the particulars such as how many inquiries are pending with regard to these Officers and how many of them were really trapped and for how many of them the Government have given promotions? That is what we expect from the Government. Sir, otherwise, there is no use of shouting from the housetops that we are taking action against these corrupt officers. What I mean to say to the Government is, that they are only catching the smaller fish. These smaller people are only acting at the behest of their higher officers, which are none other than the All India Service Officers. Sir, the point I am making over here is, till this point of time not a single officer from All India Servies was trapped.

మ.1.30

Why they have not been trapped? Why does this A.C.B. require years and years of time for investigation? The Government is not giving permission to A.C.B. to prosecute the accused. Why is that the Government is sleeping over those files? Thrice this Government had gone for file clearance and did not clear one particular file of Mr.Choudhary who is the Managing Director of Mining Corporation. During the last session Mr.J.C.Diwakar Reddy had raised about this issue. I remember very vividly. At that time, Hon'ble Chief Minister went on record and said that he will order for enquiry. The Anti Corruption Bureau has forwarded the file seeking permission for prosecution. Why this Government is sleeping over that file? Kindly act on that file and give permission to prosecute Mr.Choudhary.

Secondly, allegations were levelled against one I.F.S. officer viz., Chief Conservator of Forest in the last Assembly when Mr.Ramakrishnudu was the Speaker of the House. I had raised the issue that Junior Forest Officers have taken out a booklet accusing the Chief Conservator of Forest for various malpractices, corrupt practices, fraudulent practices and siphoning off public money. At that time a House Committee was also ordered. But I do not know the reasons as to why that House Committee was not constituted. In the year 1992 when Mr.Vijaya Bhaskara Reddy was the Chief Minister the A.C.B. has given a report against the Chief Conservator of Forest and sought permission to book a case against him. But permission was not given. I do not know the reasons. May be when the Hon'ble Minister for Revenue stands up to give his reply he will be able to say substantially on these issues. I understand that the State Government has written to the Central Government for suspension of one Mr.A.P.Rao belonging to I.A.S. cadre. Is it true? I do not want to name any officer but as far as my knowledge goes the A.C.B. sought permission of the Government for launching prosecution against four I.A.S. officers. The A.C.B. also sought permission to prosecute two I.P.S. officers but the Government did not give permission. The Government is going only to catch small fish leaving the big ones.

It is rightly pointed out by the Hon'ble Member from Congress party that Mr.Lakshmaiah who is presently the M.R.O. of Nampally is a corrupt official. He is the most corrupt M.R.O. in the State of Andhra Pradesh. It is a known fact that when he was the M.R.O. of Malakpet certain cases were booked against him. I want to know the grounds for withdrawing the cases against him. What is the point of having A.C.B? It has given report, it had done preliminary enquiry and established a prima facie case against the M.R.O. and requested the permission of the Government for prosecuting him. Why permission was not given? Infact the case is withdrawn. Are we giving encouragement to these people? Are they above the law? Let the Government get representations from various organisations and act on them. If there is law then it should be equal to each and every one of us.

There are rumours that the Government is considering the proposal for "Compulsory Retirement" of all the corrupt officers. We welcome any such move. Let the Government bring a legislation, we will support it. At the same time, it should cover gazetted, non gazetted officers, clerks along with the top officials of All India Services.

I would like to congratulate the A.C.B. for the recently conducted raids on all the Government Hospitals. Believe me, the people from all strata of society have appreciated them. I request them to conduct raids on the same lines in Revenue Department too. The Government talks about transparency. We are also for transparency. Let the people know as to what sort of affairs are happening in the Government Departments.

At the time of raid when no money is found with the particular officer, unnecessary harassment is also being taken place. It has to be stopped. When the money is found with the third person, once again that officer is put to unnecessary harassment and he is made to report in the A.C.B. Office for days together. What is the definition of "Litmus Test"? Let the whole House know about it.

We have seen in the newspapers that A.C.B. had raided the two houses of the Commissioner of Labour and found assets disproportionate to his income viz., nearly four crores of rupees. Where from are they getting this huge money?

Some times, some anti social elements are making false allegations, basing on which the A.C.B. is acting. My suggestion to A.C.B. is that before they conduct raid let them enquire about the

details  the officials because as a public servant many people may have grudge against the officials. This would avoid humiliation to the public servants.

Mr.Ramlakshman from Housing Department is also involved in the corrupt practices. I want to give specific instances of corruption. Before the last general election two rounds of Janmabhoomi have taken place. In Chandrayangutta constituency Mr.Karimullah, S.E., and executive authority of Quli Qutub Shah Authority was assaulted by the contractor for not releasing the money. I request the Hon'ble Minister to entrust the case for enquiry to know as to what sort of Janmabhoomi works have taken place, how much money was exchanged with the political persons who were there at that time. This needs to be enquired into.

In the note which was circulated to us, at page 3, it was stated that when the evidence collected is not adequate to launch  prosecution against the accused officer, he will be placed on his defence before the Tribunal for Disciplinery Proceedings or the Commissioner of Enquiries or the Commissioner of Departmental Enquiry. I would like to know from the Hon'ble Minister for Revenue as to how many officers have been placed on their defence, how many have been convicted, how many have been suspended and how much money was recovered from them. In case the A.C.B.decides that there is prima facie case then it recommends for prosecution to the Government. I suggest to the Government to follow their advice, arrest the accused  and permit them to launch prosecution even against the All India Officers.

Corruption has become the bane of our society. The Ethics Committee had recommended that every year all the M.L.As. have to file the details regarding their assets and liabilities. Why can't we have the same legislation and ask the gazetted, non gazetted officers and All India Officers who enjoy some sort of financial power to file their details of assets and liabilities every year? When all the M.L.As are being subjected to scrutiny then why can't these people? Are they above the M.L.As? They can't be above the legislators. Let legislation be made and I.A.S, I.P.S. and all the gazetted and non gazetted officers are compelled to file every year the properties held in their name, in the names of their wives and children, etc. so that it would be known to every body.

I thank you for giving me this opportunity.

మ.1.40

డా. వై. యస్ .రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఒక్క నిముషం .  It has been categorically decided in the B.A.C. that whenever there is a sitting at 4.30 p.m. the House should be adjourned sharply at 1.30 p.m. This was  the unanimous decision of the B.A.C.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, దురదృ ష్టం ఏమిటో కానీ ఈ హౌస్ ఎప్పుడూ మంత్రులు రిప్లయ్ యిచ్చేటప్పుడు ఎడ్జర్న్ చేయమంటారు. In the afternoon session we will be taking up the Government Bills.

(ఇంటరప్షన్స్ )

శ్రీ జె. సి. దివాకరరెడ్డి: రిప్లయ్ యివ్వడానికి ఛీఫ్ మినిష్టర్ రైట్ పర్సన్.

DR. Y.S.RAJASEKHAR REDDY: That might facilitate even the presence of the Chief Minister too in the House. We request the Revenue Minister to be kind enough to postpone his reply to 4.30 p.m. so that the gracious presence of Chief Minister will be there.

SRI P.ASHOK GAJAPATHI RAJU: As a Leader of the House, we always welcome his presence in the House. We have no doubt about it.

SRI J.C.DIWAKAR REDDY: The Chief Minister is the right person to give reply on this subject. Because there is House in the evening and the reply can be given in the evening session. బిఎసిలో ఖచ్చితంగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. సాయంత్రం హౌస్‌వుండే పక్షంలో ఎట్టిపరిస్థితుల్లో అయినా మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు క్లోజ్ చేసి సాయంత్రం తీసుకోవాలనుకున్నాము. మంత్రులకు కలెక్టివ్ రెస్పాన్సిబిలిటీ వున్న మాట నిజమే. కానీ ఎసిబి ఫైల్స్‌ను డె టు డె చూసేది ముఖ్యమంత్రిగారే. ఈరోజు ఆఫీసర్లు ఒకటో అరో ఫైల్సు చూపిస్తే తప్ప వీరు సమాధానం చెప్పలేరు. రామలక్ష్మణ్ గారి పేరు, మరొకరి పేరు చెప్పారు. ఫైలు వచ్చిందీ లేనిదీ ఎవరికీ తెలియదు. సాయంత్రం ముఖ్యంమంత్రిగారిని వచ్చి సమాధానం చెప్పమనండి. వారు సాయంత్రం రాకపోతే రేపయినా సమాధానం చెప్పమనండి . మాకు అభ్యంతరం లేదు.

SRI P.ASHOKGAJAPATHI RAJU: Sir, I am fully capable of giving reply. I may be permitted to proceed with my reply. అధ్యక్షా, వారు చెప్పింది నేను చాలా ఓపిగ్గా విని నోట్ చేసుకున్నాను. వీరి ప్రవర్తన న్యాయం కాదు.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: సాయంత్రం నాలుగున్నర గంటలకు లేనట్లయితే ఇప్పుడు కూర్చుందాము. మీరే డిసైడ్ చేయండి. అధ్యక్షా, ప్రతిదానికి లేచే రామకృష్ణుడు గారు మౌనంగా కూర్చున్నారు. వారిని చెప్పమనండి.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు షార్ప్‌గా ఎడ్జర్న్ చేయాలనేది ఒక అభిప్రాయం . సాయంత్రం ఎక్స్‌క్లూజివ్‌గా బిల్స్ తీసుకోవాలి. కానీ 304 క్రింద జవాబు ఎప్పటికప్పుడు చెప్పవలసిన అవసరం వుంది. ఈరోజు 304 ఈరోజు కంప్లీట్ చేస్తే రేపు వేరే 304 వుంటుంది. సాయంత్రం ఎక్స్‌క్లూజివ్‌గా బిల్స్ మాత్రమే తీసుకుంటాము. అందుకని పది నిముషాలు ఓపికపట్టవలసిందిగా గౌరవసభ్యులను కోరుతున్నాను.

డా . వై.యస్. రాజశేఖరరెడ్డి: సాయంత్రం నాలుగున్నర గంటలకు తీసుకుంటే ఏవిధమయిన యిబ్బంది వుండదు. సాయంత్రం అవసరమైతే అరగంట ఎక్కువసేపు కూర్చుందాము. సాయంత్రం ఏమాత్రం యిబ్బంది వుండదు.

శ్రీ పి. అశోకగజపతిరాజు: అధ్యక్షా, 304 క్రింద గౌరవసభ్యులు సుదీర్ఘంగా చెప్పారు. నేను సుదీర్ఘంగా మాట్లాడి కాలహరణం చేయకుండా క్లుప్తంగా మాట్లాడతాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, చిన్న సజెషన్. రామకృష్ణుడు గారు చెప్పినట్లు వారికి బిల్స్ ముఖ్యం . సాటర్‌డే, సండే కూడా కంటిన్యుయస్‌గా కూర్చుందామన్నప్పుడు మేము ఓకె చేశాము. మధ్యాహ్నం ఒంటిగంటన్నరకు క్లోజ్ చేయాలన్నాము తప్ప సాయంత్రం ఎన్నిగంటల వరకు జరగాలనేది మనం టైమ్ ఫిక్స్ చేసుకోలేదు. బిల్స్ ముఖ్యం అనుకుంటే ముందు బిల్స్ తీసుకోండి, తరువాత 304 మీద జవాబు చెప్పినా మాకు అభ్యంతరం లేదు. ఈరోజు బిజినెస్ ఈరోజే కంప్లీట్ చేసుకుందాము. మేము ఒంటిగంటన్నరకు వెళ్లి భోజనం చేసుకొని తిరిగి సాయంత్రం నాలుగున్నర గంటలకు రావాలి కదా. మాలో కొందరు డయాబెటిక్ కూడా వున్నారు. కనుక ఒంటిగంటన్నరకు క్లోజ్ చేయాలనే డెసిషన్ తీసుకున్నాము.

శ్రీ పి. అశోకగజపతిరాజు: ఇది మొదటిసారి 304 మధ్యలో విడిచిపెట్టడం .

(ఇంటరప్షన్స్ )

CHAIRMAN: Kindly cooperate with the chair. There is no point in arguing.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, అశోకగజపతిరాజు గారు చెప్పినట్లే నడవాలా? వాట్ ఈజ్ దిస్? చిన్న క్లారిఫికేషన్.

CHAIRMAN: Let us not waste the time of the House. Kindly cooperate with the Chair.

శ్రీ పి. అశోకగజపతి రాజు: అధ్యక్షా, గౌరవసభ్యులు పది నిముషాలు సహకరించకపోతే ఎలా?

SRI D.NAGENDER: Through you, I want to know from the Hon'ble Minister for Revenue as to whether he can eradicate the corruption within fifteen minutes. Is it possible?

CHAIRMAN: That is not the point.

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, బిఎసి మీటింగ్‌లో స్పష్టంగా మాట్లాడుకున్నాము. అంతే కాకుండా మూడ్ ఆఫ్ ది హౌస్ కూడా చూడవలసిన అవసరం వుంది. వారు తాను పట్టిన కుందేటికి మూడే కాళ్లు అన్న రీతిలో మాట్లాడడం మంచిది కాదు. బిల్స్ విషయంలో కూడా కోఆపరేట్ చేస్తాము. ఇంకా గంటో, అరగంటో కూర్చోబెట్టకుండా మూడ్ ఆఫ్ ది హౌస్ కూడా చూడండి . కావాలంటే మొదట బిల్స్ తీసుకొని తరువాత రిప్లయ్ యివ్వమనండి . వారు తాము చెప్పిందే సాధించాలనుకోవడం మంచిది కాదు.

మ.1.50

SRI ASADUDDIN OWAISI: Sir, as agreed in the BAC let the House be adjourned now. We will be back at 4-30 PM again.

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, అవినీతి అంశంపై అయిదుగురు సభ్యులు మాట్లాడారు....

(అంతరాయం)

శ్రీ కె.హరిబాబు: అధ్యక్షా, మనం ఈ సభను ఏ విధంగా నడుపుకోవాలనే విషయంలో ఒక స్పష్టమైన అవగాహన ఉండవలసిన అవసరం ఉంది. నేను ఈ సభకు ఎన్నిక కాకముందు, అనేక ఇంటర్నేషనల్, నేషనల్ సమావేశాల్లో పాల్గొన్నాను. ఏ సమావేశంలో కూడ ప్రాపర్ లంచ్ బ్రేక్ లేకుండా సమావేశం జరిగినట్లు నేను ఇంతవరకు చూడలేదు. ఈ శాసనసభలో మాత్రమే చూస్తున్నాను. బి.ఎ.సి. లో మీరు నిర్ణయించినట్లుగా మధ్యాహ్నం ఒకటిన్నరకల్లా ముగించుకోవాలని నిర్ణయం తీసుకున్న తరువాత కూడ ఈ విధంగా కంటిన్యూ చేయడం ఏ మాత్రం సమంజసంగా లేదు. ఏ సమావేశాల్లో కూడ ఇంటివంటి నార్మ్ లేదు . మన శాసనసభలో ఆ పద్ధతి లేకుండా మీరు సహకరించవలసిందిగా ఆ మేరకు మీరు నిర్ణయం తీసుకోవలసిందిగా ఈ సభాముఖంగా కోరుతున్నాను . నాలుగున్నరకు సమావేశాం కావాలంటే, ఒకటిన్నరకల్లా కంప్లీట్ చేయాలి. అలా కాకుండా రెండున్నర వరకు కంటిన్యూ చేసి, మళ్లీ నాలుగన్నరకు కూర్చోవాలంటే, మాలాంటి వాళ్లకు చాల ఇబ్బందికరంగా ఉంటుంది. మేము ఉదయం 8.30 నుండి ఈ సీటులోనే కూర్చొని, ప్రతి నిమిషం సమావేశాల్లో పాల్గొంటున్నాం . మాలాంటి వారికి ఇటువంటి ఇబ్బంది కల్గించి, సమావేశాల్లో పాల్గొనమంటే, మమ్మల్ని ఇబ్బంది పెట్టినవాళ్లవుతారు. మీరు చెప్పినట్లుగా బిల్లులకు తప్పకుండా తోడ్పడుతాం .

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు: ఈపాటికి రిప్లయ్ అయిపోయేది...

(అంతరాయం)

అధ్యక్షా, అవినీతిపైన ...

(అంతరాయం)

అధక్షా, మీరు నాకు మైక్ ఇచ్చారు . అవినీతిపైన ప్రభుత్వం నుండి జవాబు వచ్చే సమయానికి ఈ విధంగా అడ్డం కల్గించడం మంచి పద్ధతి కాదు. వారు మాట్లాడిదంతా మాట్లాడారు, అభాండాలు వేశారు...

శ్రీ జె.సి.దివాకర్‌రెడ్డి: చిన్న సజేషన్. నేను బిఎసి విషయమే చెపుతాను. I am not going into the subject. ....

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, అయిదుగురు గౌరవ సభ్యులు ఈ అంశం మీద మాట్లాడారు....

(అంతరాయం)

(ప్రతిపక్ష సభ్యులందరూ నో నో అన్నారు)

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, గౌరవ సభ్యుల ఆందోళనను చూస్తున్నారు. అయితే ఒకటి, మార్నింగ్ ఎజెండా మార్నింగే కంప్లీట్ చేసుకోవలసిన బాధ్యత కూడ గౌరవ సభ్యులందరి మీదా ఉంది. మార్నింగ్ పోస్ట్ చేసిన ఎజెండా సాయంత్రానికి, సాయంత్రంది రేపటికి పోస్ట్‌పోన్ చేయడం ఏమిటి? ఇది మంచిది కాదు. 304కు సంబంధించి మధ్యలో బ్రేక్ చేయడం మంచిది కాదు . ఇది కొత్త ప్రిసిడెంట్ కాకూడదు. కాకపోతే సభ్యుల ఆందోళన మీరు చూస్తున్నారు కాబట్టి, ఫైనల్‌గా మీరే నిర్ణయించండి.

CHAIRMAN: All the Members are requested to co-operate with the Chair.

(ప్రతిపక్ష సభ్యులంతా నో నో అనసాగారు)

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా, అయిదుగురు సభ్యులు చెప్పిన అంశాలను ....

శ్రీ ఎన్.ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, రామకృష్ణుడుగారు చెప్పారు, మరి మా అభిప్రాయాన్ని కూడ వినండి సార్..

శ్రీ ఎం .ధర్మారావు: అధ్యక్షా, సబ్జెక్టు యొక్క సీరియస్‌నెస్ పోతుంది . దయచేసి సాయంత్రం రిప్లయ్ ఇప్పించండి.

ఛైర్మన్: రిప్లయ్ అయిపోనీయండి..

(తిరిగి ప్రతిపక్షసభ్యులంతా నో నో అనసాగారు)

శ్రీ పి.అశోక్‌గజపతిరాజు: అధ్యక్షా .. అయిదుగురు సభ్యులు.....

(అంతరాయం)

శ్రీ ఎన్ .ఇంద్రసేనారెడ్డి: మా అభిప్రాయం వినండి సార్.. రామకృష్ణుడుగారు చెప్పారు మా అభిప్రాయం కూడ వినాలి కదా ..

మ.2.00

శ్రీ పి. అశోకగజపతిరాజు ః- అధ్యక్షా,

( అంతరాయం )

శ్రీ పి. అశోకగజపతిరాజు ః- ఈ విధంగా ఆటంకపరచడం బాధాకరం అధ్యక్షా.

CHAIRMAN: Please co-operate with the Chair. Let us finish the 304 now itself.

శ్రీ పి .అశోకగజపతిరాజు ః- అయితే అధ్యక్షా, ఈహౌసులో మనం డిబేట్ చేసుకునే ...

(INTERRUPTIONS)

CHAIRMAN: The House is adjourned to meet again at 4-30 PM today.

(The House then adjourned at 2-01 PM to meet again at 4-30 PM )

****

( సమావేశం సాయంత్రం **4 .30** లకు ప్రారంభమయింది )

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానంలో వున్నారు )

MADAM SPEAKER: I request Sri N. Narsimhaiah to move the resolution.

**శ్రీ ఎన్. నర్సింహయ్య** : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ .. ..

SRI Y. RAMAKRISHNUDU: Madam Speaker, it would be nice if the reply is completed.

MADAM SPEAKER: Still you want to be continue the discussion under Rule 304?

**శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి :** మేడమ్ స్పీకర్, చాలా రోజుల తరువాత మీరు సీరియస్‌నెస్ నుండి బయటపడి సస్పె న్షను బ్రేక్ చేస్తూ, మాట్లాడారు , ఈ సెషన్ ప్రారంభం అయిన తరువాత .

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, am I permitted to reply? ఎందుకో నా అదృ ష్టం అధ్యక్షా, నేను ఎప్పుడు లేచినా అందరూ లేచిపోతారు . నేను ఆ స్థాయిలో కేకలు వేయలేను .

**మేడమ్ స్పీకర్:** వద్దులెండి . మాట్లాడండి .

**శ్రీ ఆర్. రవీంద్రనా థ రెడ్డి** :(అలంపూర్) ముందు ఒక చిన్న క్లారిఫికేషను అడుగుతాను మేడమ్ .

**శ్రీ పి . అశోక గజపతి రాజు** : రిప్లయికి ముందే క్లారిఫికేషన్ అడిగితే ఎట్లా అధ్యక్షా, రిప్లయి కాకముందే ఏమి చెప్పబోతున్నారో వినక్కరలేకుండా ప్రి సెట్ మైండ్‌తో రావడం ఎలా ? అధ్యక్షా, డిజాసెస్టీ అనే జబ్బును గౌరవసభ్యులు ఆమోదించడం లేదని సుస్పష్టంగా తేలిపోయింది .

**మేడమ్ స్పీకర్:** సభ్యులంతా మీరు ఇంగ్లీషులో మాట్లాడాలని కోరుకొంటున్నారు .

**శ్రీ పి . అశోక గజపతి రాజు** : ఐదుగురు గౌరవసభ్యులు . . .

**శ్రీ వై . రామకృష్ణుడు** : అధ్యక్షా, అశోక్‌గారి తెలుగు చూస్తుంటే, నిన్న జరిగిన బిఏసి మీటింగ్‌లో రాజశేఖర రెడ్డిగారు ఒకటి మూవ్ చేశారు . ఈ హౌస్‌లో అశోక్‌గారు తెలుగులో మాట్లాడడానికి వీలులేదని చెప్పారు . కాబట్టి దానికి కట్టుబడి వుండాలి .

the Government for the past 5 years. The Government has not accepted our humble suggestions or advices . In order to bring in more transparency and more probity in Government Officials, we have requested the Government to constitute a House Committee. That proposal was also turned doun by the Government. Once again, the reply has been usual. The Government had said ...no... for the constitution of House Committee.

Sir, they are taking this issue in a lenient way. In a way they are trying to protect the corrupt people. The Hon'ble Minister himself accepted that a particular officer is a corrupt person. He himself is agreeing that corruption is there. Then, I do not know as to why they are not ordering for a House Committee. They are trying to protect those people who have taken away the public money. Madam, they have siphoned off not lakhs but crores of rupees of public money. But the Government is not accepting the constitution of a House Committee or allowing ACB to institute an inquiry against them. Therefore, Madam, we are staging a walk-out.

( The MIM Members then staged a Walk Out )

సా.6.00

శ్రీ నోముల నర్సింహయ్యః ప్రభుత్వం స్పెసిఫిక్‌గా చెప్పింది. ప్రధానంగా అనేక విషయాలలో అవినీతి ఉందని అధికార పార్టీ సభ్యులు కూడా చాలా ఇంట్రస్ట్‌గా,సైలెంట్‌గా విన్నారు. మా హంబుల్ సబ్మిషన్ ఏమంటే, అవినీతి ఉందని అంటున్నాము. ప్రధానంగా ఎక్సైజ్, కాంట్రాక్టర్ల విషయాలలో ఉంది. ప్రైమా ఫేసీ ఉందని అంటున్నాము. హవుస్ కమిటీకి అంగీకరించడం లేదు. నిద్రపోయే వారిని లేపవచ్చు కానీ నిద్ర నటించే వారిని లేపలేము. ఈ ప్రభుత్వం కావాలని కొందరు అవినీతిపరులను అందలం ఎక్కించే పద్ధతి కనిపిస్తున్నది. హవుస్ కమిటీకి భయపడుతున్నారు. పేరుకు మాత్రమే పారదర్శకత అని చెబుతూ గొప్పలు చెప్పుకుంటున్నారు. ఇందుకు నిరసనగా మా పార్టీ వాకవుట్ చేస్తున్నది.

(సిపిఐ ఃఎంః పార్టీకి చెందిన సభ్యులు వాకవుట్ చేశారు.)

డా. ఆర్. రవీంద్రనాధ్ రెడ్డిః ప్రభుత్వం దృష్టికి ఒక స్పెసిఫిక్ కేసు తీసుకువచ్చాము. ముఖ్యమంత్రి గారికి కంప్లయింట్ ఇచ్చాము. ఎసిబి ఎంక్వయిరీ వేసి, ఇన్వెస్టిగేట్ చేసినా, రిపోర్టు బయటకు రాలేదు. అతను ఈ విధంగా మేనేజ్ చేస్తున్నాడు. అతను చాలా పవర్‌ఫుల్. మంత్రిగారు ' లా విల్ టేక్ ఇట్ ఓన్ కోర్స్' అంటున్నారు. ఈ స్పెసిఫిక్ కేసులో మంత్రిగారిని సమాధానం చెప్పమనండి.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరిః వ్యవస్థను పటిష్టం చెయ్యడానికి సముద్రమంత అవినీతి ఉంది.సముద్రంలో కాకిరెట్టలాగా ఉంది. ఇది సరైనది కాదు. ఎ.సి.బి, విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిపార్ట్‌మెంట్‌లను స్ట్రెంగ్తెన్ చేసి, మంచి వారిని అధికారులుగా వేసి, అవసరమైన సౌకర్యాలు కల్పించి, యాక్షన్ తీసుకుంటే, అవినీతి తగ్గే అవకాశం ఉంటుంది అన్నాను. రెడ్ టేపిజం వల్ల కరప్షన్ పెరుగుతోంది. ఫైల్స్ ప్రక్కకు పెట్టి, డబ్బు ఇస్తేనే పని జరుగుతుందనే పద్ధతి ఎక్కువయింది. దాని వల్ల అభివృద్ధి కుంటుపడుతోంది. రెడ్ టేపిజాన్ని తగ్గించడానికి స్పెసిఫిక్‌గా తీసుకునే చర్యల గురించి చెప్పాలి. ఒక అధికారి గతంలో పంచాయతీరాజ్ శాఖలో ఇ.ఇగా ఉండి, మూడు సార్లు ఎసిబి ట్రాప్‌లో పడ్డాడు. తరువాత ఆయన పంచాయతీరాజ్ నుంచి ట్రయిబల్ వెల్ఫేర్ శాఖకు చీఫ్ ఇంజనీర్‌గా వచ్చి కూర్చున్నారు. అటువంటివి ఎందుకు జరుగుతున్నాయి? టి. పాపయ్యగుప్తా చీఫ్ ఇంజనీర్. వీటిపై ఎటువంటి చర్యలను తీసుకుంటారు?

శ్రీ గుమ్మడి నర్సయ్యః రెండున్నర గంటల నుండి ఈ విషయం మీద హవుస్ కమిటీ వెయ్యాలంటే భయపడుతున్నారంట్, ఖచ్చితంగా కరప్షన్‌ను కప్పిపుచ్చడానికి ఆలోచిస్తున్నారేమో? అందుకే ఈ విధానానికి మీద నిరసనగా నేను ప్రొటెస్ట్ చేస్తూ, వాకవుట్ చేస్తున్నాను.

(సి.పి.ఐ ఃఎం .ఎల్ః పార్టీకి చెందిన శ్రీ గుమ్మడి నర్సయ్య వాకవుట్ చేశారు.)

శ్రీ పి. అశోక్ గజపతి రాజుః కొన్ని విషయాలు ఉన్నాయి. సిసిపి – శ్రీరాంరెడ్డి 6 నవంబరు,1992లో కూడా ఆయన మీద కేసులు వచ్చాయి. It is unfortunate that I have been using the name of a dishonest person. జి.వో.ఎంఎస్ నెం . 605, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ క్రింద అప్పటి ప్రభుత్వం వాటిని విత్‌డ్రా చేసింది. అందుకే నేను చెబుతున్నాను. ఒకరి మీద ఒకరు అభాండాలు వేసుకుని, వెళ్లిపోవడం వల్ల ప్రయోజనం ఉండదు.
That is why I am saying, let us all work together to eradicate this evil. The corrupt officers know whom to tap. When Congress was in power, the said officers were also in power. But surprisingly, the Congress Members staged a walk out. These are paradoxes that are there. బుచ్చయ్య చౌదరిగారు చెప్పారు. రెడ్ టేపిజం తగ్గించాలన్నారు. తప్పనిసరిగా తగ్గించవలసిందే. But how ? We all have to work together. మరొక పేరు చెప్పారు. చీఫ్ ఇంజనీర్ అయినారని అన్నారు. నేను ఆశ్చర్యపడడం లేదు. Unfortunately, that is why India has been recognised as a corrupt country throughout the world. Transparency international has put it that way. So, we have all to work together to overcome it.

శ్రీ ప్రేమ్‌సింగ్ రాథోడ్ః ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకుంటే ఆ పేరు రాదు.

శ్రీ పి. అశోక్ గజపతిరాజుః గట్టిగా చర్యలు తీసుకోవాలి అందులో అనుమానం లేదు. దానికి మనందరం కలిసికట్టుగా పని చెయ్యాలి. దీనిపై ఆలోచించాలి. ఏం చేస్తే బాగుంటుంది, మంచి ఫలితం వస్తుంది అనేది చూడాలి. ఒక ఎగ్జాంపుల్ ఇచ్చాము. ఎస్ ఎస్ ఐ క్రింద హైదరాబాద్ సిటీలో డిస్క్రిషన్ తగ్గించాము. కరప్షన్ కొంత వరకూ తగ్గింది.
We have to keep thinking about it. So, I would request everybody to join us to wage a fight againt the evil of dishonesty.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః అధ్యక్షా, ఉదయం నుంచి ఈ ప్రభుత్వం ముందుకు పోవాలంటే, ఆర్ధికపరంగా బాగు పడాలంటే, కరప్ట్ ఆఫీసర్స్ మీద సరైన చర్యలు తీసుకోవాలని చెబుతున్నాము. దానికి సంబంధించిన జివోలను ఇంటర్‌నెట్‌లో పెట్టాలి, ఓపెన్‌గా అందిరికీ అందుబాటులో ఉండేలా చెయ్యాలి అంటున్నాము. హైదరాబాదు నగరంలో వరదలు వచ్చి వందల ఇళ్లు పోయాయి. ప్రజలు చనిపోయారు. కుటుంబాలు ఎన్నో రోడ్లపాలయినాయి. ప్రధాన కారణం టౌన్ ప్లానింగ్‌లో సి.సి.పి అన్నాము. అతని మీద విజయరామారావుగారినీ , కృష్ణా యాదవ్‌గారినీ ఎంక్వయిరీకి వేశారు. హైదరాబాదు సిటీలో 500 కోట్ల రూపాయల నుండి 1000 కోట్ల రూపాయల విలువ గల ఆస్థులకు సంబంధించిన ఫైల్స్‌ను మాయం చేశారు. తగలబెట్టారు. అటువంటి అధికారి మీద చర్య తీసుకోమంటే, వాస్తవమేనని మంత్రిగారు అని 1992లో కరప్షన్ ఛార్జెస్ విత్‌డ్రా చేశారని చెప్పారు. ఇప్పుడు మళ్లీ అదేరకంగా ఆయన చేస్తున్నట్లుగా కన్‌ఫర్మ్ అయింది. కానీ ఈ ప్రభుత్వం అతని మీద ఏ చర్యా తీసుకోడానికి సిద్ధంగా లేదు. సస్పెండ్ చెయ్యడానికి అంగీకరించడం లేదు. హవుస్ కమిటీ వెయ్యడానికి అంగీకరించడం లేదు. కరప్ట్ ఆఫీసర్స్ మీద వెంటనే యాక్ట్ చెయ్యడానికి ఒప్పుకోనందుకు నిరసనగా ప్రొటెస్ట్ చేస్తూ, కూర్చుంటున్నాము.

MADAM SPEAKER : Now, I will request Mr. Narasimhaiah to move the resolution.

సా.6.10

శ్రీ గుమ్మడి నర్సయ్య:- మేడమ్, హోం మినిస్టర్ గారు ఈ రోజు స్టేట్‌మెంట్ ఇస్తాము అన్నారు. ఇప్పిస్తారా మేడమ్?

మేడమ్ స్పీకర్:- ఇప్పుడా? రేపు ఉదయం చెబుతారు.

(అంతరాయం)

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:- మేడమ్ అతను చెయ్యి విరిగి ఉన్నాడు. స్టేట్‌మెంట్ ఇస్తామని మంత్రిగారు చెప్పారు. స్టేట్‌మెంట్ ఇప్పించండి.

మేడమ్ స్పీకర్:- రఘువీరా రెడ్డీ, నీ రన్నింగ్ కామెంటరీ కొంచెం ఆపుతావా? అందరికి మీరే సలహాలు ఇస్తాము అంటే ఎట్లా? అందరికీ మీరేనా సలహాలు ఇచ్చేది. కామెంటరీ ఆపండి.

## చట్టబద్ధ తీర్మానము

## 2000, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థలు మరియు దావాదాయాల (సవరణ) ఆర్డినెన్స్‌ను నిరాకరిస్తూ

SRI N.NARASIMHAIAH: Madam Speaker, I beg to move :

"That this House disapproves the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments [Amendment] Ordinance, 2000 (A.P. Ordinance No.7 of 2000) promulgated by the Governor on 15th July, 2000. "

SRI Y.RAMAKRISHNUDU: I would like to request you that the Statutory Resolution be put for voting. If the Statutory Resolution is disallowed then there is no question of Hon'ble Member deliberating on the subject.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, పార్లమెంటరీ సంప్రదాయంలో డిస్ అలౌ చేయడం అన్నది మామూలే. నేను తమరి ద్వారా మనవి చేసేది ఏమిటంటే అన్నిటికీ కలిపి ఒకే రకమైన ఔషధం జిందా తిలిస్మాత్ వాడినట్లు ప్రతి దానికి ఆర్డినెన్స్ పెట్టడం అన్నది ప్రజాస్వామ్య సంప్రదాయం కాదు అని చెప్పి తమరి ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ రోజు ఎన్ని చెప్పినప్పటికీ కూడా వారు చెబుతున్నారు. 18 సంవత్సరాల వయసు ఉండడం వల్ల దానికి చట్టంలో కొన్ని మార్పులు తెస్తున్నాము అన్నారు. అంటే ఈ సవరణ గురించి ఈ బిల్లు లేకుండా కూడా తీసుకు రావడానికి వీలు ఉంది. అయినప్పటికీ ఈ రకమైన ఆర్డినెన్స్, బిల్ పెట్టడం అంటే ఇది ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేయడం తప్ప మరొకటి కాదు. ఉన్నటువంటి చట్టాలను, శాసనాలను వాడుకోవడంలో సరయిన పద్ధతిలో వ్యవహరించకుండా అవసరాన్నిబట్టి, అక్కరను బట్టి వాడుకోవడం అంటే చాలా బాధాకరమైన విషయం. ఇది అన్ని రకాలుగా మనం సభను పరిగణనలోకి తీసుకోకుండా అవసరాన్ని బట్టి ఇస్తున్నది తప్ప మరొకటి కాదు. అందుచేత ఇది సరి అయినది కాదని చెప్పి తమరి ద్వారా మనవి చేస్తున్నా ను.

MADAM SPEAKER: The question is :

" That this House disapproves the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments {Amendment} Ordinance, 2000 (A.P. Ordinance No.7 of 2000) promulgated by the Governor on 15th July, 2000. "

[ PAUSE]

The motion was negatived and the Statutory Resolution was lost.

## ప్రభుత్వ బిల్లు

## 2000, ఆంధ్రప్రదేశ్ ధార్మిక, హిందూ మత సంస్థలు మరియు దావాదాయాల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 28/2000)

SRI D.SIVARAMA RAJU: Madam Speaker, I beg to move :

" That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments {Amendment} Bill, 2000 be taking into consideration. "

MADAM SPEAKER: Motion moved.

శ్రీ డి.శివరామరాజు:- మేడమ్ స్పీకర్, నేను ఈ బిల్లుకు ఎమెండ్‌మెంట్ తేవడంలో ప్రభుత్వానికి ఏ విధమైన ఆలోచనా లేదు. గౌరవ సభ్యులు ఒక సంవత్సరం వ్యవధిలో ఈ ట్రస్ట్ బోర్డు మెంబర్స్ ఏమీ చేయలేని స్థితిలో ఉన్నారని అన్నారు. అలాగే 18 సంవత్సరాల వయసులో ఈ హిందూ ధర్మాదాయ సంస్థకు ఈ 18 సంవత్సరాలు కాక 30 సంవత్సరాలుగా పెంచితే బాగుంటుందీ అనే ఉద్దేశ్యంతో గౌరవ శాసన సభ్యులు వారు మా దృష్టికి తేవడం మూలంగానే ఈ ఎమెండ్‌మెంట్ తీసుకు రావడం

జరిగిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అసలు ఈ బిల్లు తీసుకు రావడానికి ముందు ఆర్డినెన్స్ ఎందుకు తీసుకు రావాలీ అన్నట్లు ఆయన మాట్లాడారు. అసలు ఈ ఆర్డినెన్సు మూవ్ చేయడానికి ఆయనకు ఎక్కడ ఉందీ హక్కు? అని ఆయన అన్నారు. ఈ హక్కు ఉంది కాబట్టి మీరు ఈ రిజల్యూషన్ మూవ్ చేయగలిగారు. ఆ హక్కు ఉంది కాబట్టి గౌరవ శాసన సభ్యులు ఎమెండ్‌మెంట్ తీసుకు రావడం జరిగింది. ఈ ఎమెండ్‌మెంట్ గౌరవ సభ్యులు మూవ్ చేయకుండా ఉండవలసింది. ఇప్పుడైనా విత్ డ్రా చేసుకుంటే సంతోషిస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:– అధ్యక్షా, మంత్రిగారికి భగవంతుని మీద పూర్తిగా నమ్మకం ఉంది కాబట్టే వారిని ఆ యొక్క శాఖకు వేసినట్లుగా ఇప్పుడు నాకు పూర్తిగా అర్థం అవుతున్నది. కాబట్టీ ఈ సభలో హక్కుల గురించి చెప్పి సమయం వృధా చేయకుండా ఈ చట్టాన్ని ముందుకు తీసుకు వెళ్లాలి. ముందు రాబోయే స్పీచెస్ కూడా దీనిని దృష్టిలో పెట్టుకుని చెప్పాలి. వారి గురించి చాలా విన్నాము. ఏది దొరికినా ఆవు ఉపన్యాసంలా ప్రతి దానికి మాట్లాడతారు అని కాకుండా దయచేసి ఇది గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:– మంత్రి గారు చాలా వీరావేశంలో స్పీచ్ చెబుతున్నారు. పెద్ద మనిషి ఆయన. ఏదైనా సరే నేను ఈ ఆర్డినెన్స్ బిల్ వచ్చినందుకు మా పార్టీ తరఫున నేను అభ్యంతరం తెలియజేస్తున్నాను.

శ్రీ కె.ఆర్. సురేష్ రెడ్డి:– మేడమ్ స్పీకర్, మినిస్టరు గారు రీజన్స్ లో చూపిస్తూ ఈ టర్మ్ వన్ ఇయర్ నుంచి టూ ఇయర్స్‌కు సమయం పెంచుతూ ఆ ట్రస్టీస్ ఆ సంస్థకు సంబంధించి వారు సరిగా ఏదైనా కార్యక్రమం చేయడానికి వీలు ఉంటుందీ అనే ఉద్దేశ్యంతో పెంచాము అన్నారు. చాలా సంతోషం. కానీ ఇప్పుడు మీకు తెలుసు. ఈ దేవాదాయ శాఖకు సంబంధించి అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి మీరు ఏదైతే ఆలోచనతో సంవత్సరం నుంచీ రెండు సంవత్సరాలకు పెంచారో ఆ ట్రస్టీస్ ఆ దేవాలయాలలో అభివృద్ధి చేయడానికి కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దానికి ప్రధాన కారణం కామన్ గుడ్ ఫండ్ మీద బ్యాన్ పెట్టారు. ఆ బ్యాన్ పెట్టడం వల్ల ఈ రాష్ట్రంలో ఒక్క దేవాలయం కూడా అభివృద్ధి చేయడానికి వీలు పడని పరిస్థితులు మీరు బ్యాన్ వల్ల కల్పిస్తున్నారు కాబట్టి ఈ సంవత్సరం నుంచీ రెండు సంవత్సరాలకు పెంచినది టర్మ్ పెంచుతారు కానీ ఆ టర్మ్ ఏదైతే ఆశించి పెట్టారో దానికి వీలు పడని పరిస్థితులు ఉంటాయి. ఈ సి.జి.ఎఫ్ పైన ఉన్న బ్యాన్‌ను తొలగించి మళ్లీ ఫర్దర్‌గా అభివృద్ధి చేసుకోవడానికి వీలు కల్పించాలని ఒక సూచన మీ ద్వారా గౌరవ మంత్రివర్యులకు తెలుపుతున్నాను. ఏజ్ విషయంలో మాట్లాడుతూ ఏమి చెప్పారంటే in Statement of Object and Reasons it was stated that " the experience shows that expected maturity of thought can be found in Trustees at the age of thirty years for carrying out the administration of an institution. "

సా. 6.20

ఈరోజు ఒక ఆందోళనకరమైన, భయంకరమైన పరిస్థితి ఈ శాసనసభలో మంత్రివర్యుల స్టేట్‌మెంట్ వల్ల ఏర్పడింది.ఈ బిల్లును ఆంధ్రప్రదేశ్ శాసనసభ పాస్ చేసినట్లయితే, అనుభవంలేని వారితో ఈ బిల్‌ను పాస్ చేశారు అనుకునే పరిస్థితులు కల్పించారు. ఇక్కడున్న గౌరవసభ్యులలో కొందరు 30 సంవత్సరాల కంటే తక్కువ వయసున్నవారున్నారు. ఈనాడు 25 సంవత్సరాలకు రాజ్యాంగపరంగా ఎన్నికయి మనం రావడానికి అవకాశం వుంది. 30 సంవత్సరాలకు మెచ్యూరిటీ వస్తుందనే మాట సమంజసంగా లేదు. 26, 27 సంవత్సరాల గౌరవసభ్యులతో ఈ మాట చెబితే ఎలా వుంటుంది? దీనికి మేము మా అభ్యంతరం తెలుపుతున్నాము అధ్యక్షా. మంత్రిగారిని పునరాలోచన చేయవలసిందిగా కోరుతున్నాము. ఈ రోజు ఇటువంటి

సంస్థల్లో if you feel eighteen years of age is immature then twenty five years of age would be the appropriate age for consideration. అనేమాట నేను తమ ద్వారా మంత్రివర్యులతో మనవి చేస్తున్నాను.

ఈ ఆర్డినెన్స్ ఎందుకు జారీ చేయవలసి వచ్చిందనే విషయంలో శాసనసభ సెషన్స్ లేనందున, ఆర్డినెన్స్ తీసుకురావలసి వచ్చిందనే విషయం చెప్పారు. అంత అర్జెన్సీ ఎందుకు వచ్చిందనే విషయం తమ ద్వారా మంత్రివర్యులను తెలుపవలసిందిగా కోరుతున్నాను. ఎపాయింట్ చేసే వారి వయసుకు సంబంధించి రిట్రాస్పెక్టివ్‌గా వుంటుందా, ఏవిధంగా వుంటుందనే విషయం తెలియచేయవలసిందిగా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. మెచ్యూరిటీకి ప్రాధాన్యత యిస్తున్నట్లుగా చెప్పారు. ఒకటి నుండి రెండు సంవత్సరాలకు టెరం పెంచుతున్నట్లుగా బిల్‌లో చెప్పారు. ట్రస్టీస్‌ను ఎపాయింట్ చేయడానికి పారామీటర్స్ ఏమిటి? ప్రతి దేవాలయంలో కూడా రాజకీయ అపాయింట్‌మెంట్స్ కాకుండా ఆ ప్రాంతానికి చెందిన వారిని, భక్తిగల వారిని ఎపాయింట్ చేస్తే మీరు ఆశించిన ఫలితాలు లభిస్తాయి . ఈమూడు యిస్యూస్‌ను గవర్నమెంట్ కన్సిడర్ చేయవలసిందిగా కోరుతున్నాను. వయోపరిమితిని 30 సంవత్సరాల నుండి 25 సంవత్సరాలకు తగ్గిస్తూ ఎమెండ్ చేయవలసిందిగా మంత్రిగారికి సజెషన్ యిస్తున్నాను.

( శ్రీ యం . వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు )

శ్రీ అన్నె బాబూరావు (వుయ్యూరు): అధ్యక్షా, దేవాదాయశాఖ మంత్రిగారు బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. దేవాలయాల అభివృద్ధిలో గాని, వాటిని సక్రమంగా నడిపించడంలో గాని ఒక సంవత్సర కాలపరిమితి కంటే రెండు సంవత్సరాల కాల పరిమితి వుంటే బాగుంటుందనే వుద్దేశంతో సవరణ తేవడం జరిగింది. కానీ కొన్ని సందర్భాల్లో రెండు సంవత్సరాల కాలం ఎపాయింటెడ్ ట్రస్ట్ బోర్డ్ మెయిన్‌టెయిన్ చేసిన తరువాత కొన్ని కారణాల వల్ల గ్యాప్ వస్తుంది. దానివల్ల చేసే కృషిలో కంటిన్యుయిటీ లేకుండా పోతుంది . చిన్న దేవాలయాలయినా, పెద్ద దేవాలయాలయినా యాజమాన్యం లేకుండా వుండడం వల్ల కొన్ని యిబ్బందులు ఏర్పడతాయి . అందువల్ల మంత్రిగారు ఆలోచించి సవరణ చేయాలని కోరుతున్నాను. '' రెండు సంవత్సరాల కాలం లేదా క్రొత్త బోర్డ్ ఏర్పాటయ్యేవరకు '' అని సవరణ చేసే అవకాశం వుందేమో పరిశీలించవలసిందిగా కోరుతున్నాను. ఇందులో కంట్రావర్సీ లేకుండా ఇప్పటికే అపాయింట్ అయినవారు వుంటే రెండు సంవత్సరాల కాలం వారు కంటిన్యూ అయ్యేవిధంగా అవకాశం కల్పించడం మంచి విషయం . ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేషన్‌లో వున్న యిబ్బందులను కొన్నింటిని మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. ముఖ్యంగా ఒక్కొక్క ఇ. వో . క్రింద ఐదారు టెంపుల్స్ పెడుతున్నారు. అదీగాక టెంపుల్స్ అన్నీ గ్రూప్‌గా ఒకే ప్రాంతంలో వుండవు. దూర దూరంగా వుండే టెంపుల్స్‌ను ఒకే ఇ. వో . క్రింద వేయడంవల్ల , దేవాలయాలకు వచ్చే ఆదాయం జీతాల క్రింద, డిఎ, టిఎల క్రింద పోతోంది. ఉదాహరణకు ఏలూరులో ఒక టెంపుల్, గిద్దలూరులో ఒక టెంపుల్, గుడివాడలో మరో టెంపుల్ వుంటుంది. వాటన్నింటికి ఒకే ఇ. వో . వుంటాడు. అలా కాకుండా దగ్గరదగ్గర వున్న టెంపుల్స్‌ను గ్రూప్ చేసి ఇ.వో. ను నియమించడం వల్ల అడ్మినిస్ట్రేషన్ సులభంగా వుంటుంది. దేవాలయాలకు వచ్చే ఆదాయం అంతా దేవాలయం ఎకౌంట్‌లో జమ చేసి తీర్మానాల ప్రకారం ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షుడు, ఇ.వో . జాయింట్‌గా సంతకం చేస్తేనే డబ్బు డ్రా చేసేవిధంగా వుంటే బాగుండేది. అట్లా కాకుండా ఇ. వో . ఆధిపత్యంలో పెట్టడం వల్ల మిస్‌యూజ్ అయ్యే పరిస్థితులు మనం చూస్తున్నాము. ఆ రకంగా వుండకుండా చిన్న దేవాలయాల విషయంలో ఆడిటింగ్ వుండే విధంగా ఏర్పాటు చేస్తే బాగుండేది. 6 ఎ టెంపుల్స్ విషయంలో నా నియోజకవర్గంలోని ఒక టెంపుల్‌లో ఇ. వో . జాయింట్ కమిషనర్ ర్యాంక్ ఆయన వున్నారు. ఆయన క్రింద ర్యాంక్ ఆయన అయిన డెప్యూటీ కమిషనర్ రు. 2 లక్షల వరకు శాంక్షనింగ్ అథారిటీ. ఆయన పై అధికారికి రు . 2,000 శాంక్షన్ చేసే అధికారం మాత్రమే వుంది. ఆయన క్రింద పనిచేసే డిఇఓకి, రు. 20 వేలు శాంక్షన్ చేసే అధికారం వుంది. ఇటువంటి డిస్క్రిపాన్సీస్ వల్ల 6 ఎ టెంపుల్స్ విషయంలో ట్రస్ట్ బోర్డ్ తీర్మానాలు వుంటేతప్ప శాంక్షన్ కాని పరిస్థితి వుంది. యాత్రికులకు, భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో యాక్టివ్‌గా పనిచేయడం కోసం ట్రస్ట్ బోర్డ్‌కు కొన్ని అధికారాలు వుండే

విధంగా మార్పులు చేయవలసిందిగా కోరుతున్నాను. దేవాలయాల అభివృద్ధి కోసం కావలసిన అధికారాలను యివ్వడం వల్ల ప్రయోజనం కలుగుతుందనే విషయం తమ దృష్టికి తీసుకునస్తున్నాను. ఇవన్నీ రూల్స్‌లో వస్తాయి. రూల్స్‌లో సవరణ చేసి దేవాలయాల ఆస్థులను , దేవాలయాలకు వచ్చే ఆదాయాలను సక్రమ విధానంలో ఖర్చు చేయడానికి అవసరమైన అధికారాలను యిచ్చే విధంగా సవరణ చేయవలసిన అవసరం వుంది. ఈ అవకాశం యిచ్చిన తమకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యన్. ఇంద్రసేనారెడ్డి: అధ్యక్షా, దేవాలయ చట్టానికి చేస్తున్న మార్పుల్లో ప్రముఖంగా వున్నది వయోపరిమితి 30 సంవత్సరాలు వుండాలనేది. ఈ వయోపరిమితి కాస్త ఎక్కువగా కనబడుతోంది. దేవాలయ చట్టాల విషయంలో, ట్రస్టీస్ విషయంలో 24, 25 సంవత్సరాల వయసుగల జిల్లా కలెక్టర్లు అధికారులుగా వుంటారు. అటువంటి సందర్భంలో 30 సంవత్సరాల వయసు వుంటే తప్ప ట్రస్ట్ బోర్డ్ మెంబర్ కాకూడదు అని నిబంధన పెట్టడం సమంజసంగా లేదు. వయోపరిమితిని 25 సంవత్సరాలకు తగ్గిస్తే బాగుంటుందనేది నా అభిప్రాయం . దేవాలయ ట్రస్ట్ బోర్డ్ విషయంలో, మెంబర్స్ విషయంలో రిట్రాస్పెక్టివ్‌గా కాకుండా ప్రాస్పెక్టివ్‌గా యికముందు వేసే వారి దగ్గర నుండి, రెండు సంవత్సరాలు క్రొత్త కమిటీలు వుంటాయనేది పెడితే బాగుంటుందనేది నా అభిప్రాయం . దేవాలయ కమిటీలను వేసేటప్పుడు చాలా సందర్భాల్లో మనం రాజకీయ నాయకులకు వేరే పదవులను యివ్వలేనప్పుడు ఇందులో వేస్తూ వున్నట్లుగా కనబడుతోంది. వారికి దేవుని పట్ల భక్తి వుందా, లేదా అనేది మనం ఆలోచన చేయడం లేదు. కొన్ని సందర్భాల్లో నాస్తికులను కూడా వేయడం జరుగుతోంది. వారు టిఎ, డిఎ తీసుకోవడం విషయం, అవకాశాన్ని బట్టి డబ్బు సంపాదించడం తప్ప మరొక విషయం ఆలోచించడం లేదు. ఎవరైతే దేవుని భక్తితో విశ్వసిస్తారో, అటువంటి వారిని వేయాలే తప్ప నాస్తికులను వేయకూడదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.
సా. 6-30

అదే రకంగా ఈ దేవాలయాలలో పని చేసే వారు హిందువులు గాకుండా నాన్ హిందువులను అప్పాయింట్ చేస్తున్నారు.మరి వారికి ఆ గుడి మీద అక్కడ జరిగే కార్యక్రమాల మీద భక్తి ఎలా వుంటుంది? కాబట్టి దేవాలయాలలో పని చేసేవారు ఖచ్చితంగా దేవాలయం మీద విశ్వాసం వున్న వాళ్లను , పర్టిక్యులర్‌గా హిందువులను వేయాలి. నాన్ హిందువులను వేయవద్దని మనవిచేస్తున్నాను. దేవాలయాలలో భక్తులు ఇచ్చే విరాళాలలో కామన్‌గుడ్‌ఫండ్ క్రింద కొంత మనం తీసి హరిజన వాడలలో కానీ, చిన్న, చిన్న పల్లెలలో కానీ గుడులు కట్టించాలి. ఇంతకు ముందు కామన్‌గుడ్‌ఫండ్ నుంచి ఎంకరేజ్ చేసి రామాలయాలు, ఇలా దేవాలయాలను కట్టించే వాళ్లు. ఇప్పుడు అది స్టాఫ్ చేశారు. అందుచేత ఈ కామన్‌గుడ్‌ఫండ్‌ను రెస్టోర్ చేసి హరిజన వాడలలో కానీ, చిన్న, చిన్నపల్లెలలో కానీ దేవాలయాలు కట్టించడం కానీ, అదే రకంగా వాళ్లకు కావలసిన ఫెసిలిటీస్ క్రియేట్ చేయడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను. అదే రకంగా ఈ రోజు తిరుపతిలో కోట్ల కొలది రూపాయలు దేవుని సొమ్మును ఇతరత్రా వేరే డిపార్ట్‌మెంటులలో నేషనలైజ్డ్ బ్యాంకులలో గాకుండా వేరే దగ్గర డిపాజిట్ చేస్తున్నారని , గవర్నమెంట్ ఎకౌంట్‌లోకి పోతున్నదని పేపర్లలో వస్తున్నది. అలా గాకుండా దేవుని సొమ్ము పూర్తిగా దేవుని కొరకే, ధర్మ ప్రచారం కొరకే వినియోగించాలని కోరుతున్నాను. ఆధ్యాత్మిక ప్రచారం కొరకు మాత్రమే యుటిలైజ్ చేయాలని , దేవుని సొమ్ము వున్నది కాబట్టి మిగతా కార్యక్రమాలకు స్పెండ్ చేయడం అనేది సరైనది కాదని మనవిచేస్తున్నాను.

ట్రస్టీలో సభ్యులు ఖచ్చితంగా నాన్ పార్టీ మెంబర్లే వుండాలని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తున్నాను. కాబట్టి ఎవ్వరయితే ట్రస్టీగా వుండదలచుకుని దరఖాస్తు పెడతారో వాళ్లు విధిగా ఏ ఒక్క రాజకీయపార్టీలో సభ్యుడిని కాదని ఒక అఫడవిట్ తీసుకోవాలని , ఆ రకంగా వున్న వాళ్లకే దీనిలో ప్రాధాన్యత ఇవ్వాలని మనవిచేస్తున్నాను.

శ్రీ డి. శివరామరాజు:- అధ్యక్షా, డిమాండ్స్ మీద తరువాత మాట్లాడవచ్చు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- వారు కమిటీ వేస్తున్నారు కాబట్టి, కమిటీలో ఎలాంటి వాళ్లను వేస్తున్నారు, ఏమి చేస్తున్నారనే దీని మీద చెబుతున్నాను. ఇది కమిటీకి సంబంధం లేదా? ఈ రోజు ఈ కమిటీకి వచ్చే వాళ్లు అక్కడ వుండే ఆస్తులను కొల్లగొట్టడానికి, అక్కడ వుండే ప్రాపర్టీలను అమ్ముకోడానికి , అక్కడ వుండే ఫండ్స్‌ను మిస్‌యూజ్ చేయడానికి చాలా మంది దుర్బుద్ధితో వస్తున్నారు కాబట్టి వాటిని కంట్రోల్ చేయవలసిన అవసరం వున్నది. దీనికి ఒక ఉదహరణ చెబుతాను. మచిలీపట్టణంలో కాలేజీ కన్‌స్ట్రక్షన్ కొరకు ఫ్రీడం స్ట్రగులప్పుడు 700 ఎకరాలు వుంటే అక్కడ కాలేజీ రన్ చేయడం లేదని, ఎండోమెంట్స్‌కు కాలేజీకి సంబంధించిన 700ల ఎకరాలలో 350 ఎకరాలు అమ్ముకున్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికి మూడు సార్లు అంటే ఎన్.టి. రామారావుగారి హయాంలో దీని మీద విచారణకు వేశారు. మరల తరువాత వచ్చిన వాళ్లు కూడా విచారణ వేశారు. 350 ఎకరాలు ఎక్కడకు పోయిందో తెలియదు. ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టు ఏమి చేయవలయునో తెలియదు. ఈ రకమైన కరప్టెడ్ పీపుల్స్‌ను వేయవద్దని , అలాంటి ఆఫీసర్ల మీద వెంటనే చర్య తీసుకోవాలని మనవిచేస్తున్నాను. టెంపుల్స్‌ను పొలిటికలైజ్ చేయవద్దని , పొలిటికల్ పీపుల్స్‌ను టెంపుల్ కమిటీలలో వేయవద్దని , సరైన వాళ్లను కమిటీలలో వేయాలని, టెంపుల్ ప్రాపర్టీలను, రోడ్ల మీద, ఇంకో దగ్గర, ఇంకో దగ్గర ఆక్కుపై చేసే దందా కార్యక్రమం క్రింద జరగకుండా అరికట్టాలని కోరుతున్నాను. దీనికి ప్రభుత్వం వెంటనే స్పందిస్తుందని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ నోముల నరసింహయ్య:- అధ్యక్షా, మంత్రిగారేమో చాలా ఉధృతంగా వున్నారు. ఏమయినా సరే ఈ దేవాలయాల పేరుతో జమ అవుతున్న సొమ్ము విషయంలో , అదే రకంగా దేవాలయాలను సక్రమమైన పద్ధతులలో నడపడం కోసం ట్రస్టీలలో మెంబర్లను అప్పాయింట్ చేయడానికి 18 సంవత్సరాల వయస్సు వుంటే సరిపోవడం లేదని 30 సంవత్సరాలు అంటే ఏమయినా పోటీ పెరిగిందేమో అర్థం గాకుండా వున్నది. మరి ఏజ్ రిస్ట్రిక్షన్ వలన కొంత కాంపిటీషన్ తగ్గుతుందని ఏమన్నా వున్నదేమో అర్థం గాకుండా వున్నది. మరొక విషయం ఏమిటంటే గౌరవ సభ్యులు ఇంద్రసేనారెడ్డిగారు నాన్ హిందువులను దేవాలయాలలో పెట్టవద్దని చెబుతున్నారు. సర్వమత సమ్మేళనం కాబట్టి ఎవరికి భక్తి వున్నదో, ఎవరికి భక్తి లేదో, భక్తి పేరుతోటి , భక్తి, ముక్తి మార్గమని కోట్లాది రూపాయలు దేవుని సొమ్మును కాజేసిన ఉదంతాలు అనేకం వున్నాయి. అందుకని నేను వాటి జోలికి వెళ్లను. కానీ ఆ విషయాలను మాత్రం మరొకసారి ఆలోచించాలని మా అభిప్రాయం చెబుతున్నాను. మరొక విషయం ఏమిటంటే దేవాలయాలకు సంబంధించిన ట్రస్టీల సభ్యులు రాజకీయాలకు అతీతంగా వుండాలంటే, ఉదాహరణకు యాదగిరిగుట్ట దేవాలయం ట్రస్టీ సభ్యులు మండల పార్టీల నాయకులు వున్నారు. వారు ఏమి చేస్తున్నారనేది దయచేసి మంత్రిగారు నా మీద ఆవేశపడకుండా ఒక్కసారి పరిశీలించమని కోరుతున్నాను. పేర్లు చెబితే కుదరదు కానీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, అక్కడున్న సాంకేతికపరమైన ఆఫీసర్ అక్కడనే అప్పాయింట్‌మెంట్, అక్కడనే రిటైర్ కాబోతున్నాడు. అక్కరలేనివి కూడా వీరి అక్కర కోసం, వీరి స్వార్థం కోసం ఆ దేవుని పేరుతో కొంటూ వున్నారు. అందుచేత నాన్ పార్టీ వుంటేనే ఉపయోగం జరుగుతుంది. చట్టం వున్నది. చట్ట సవరణ తెస్తున్నారు. ఏదయినా సరే దేవుని పేరుతో నమ్మిన వాళ్లు ఇచ్చిన సొమ్ము దుర్వినియోగం గాకుండా దేవునికి సంబంధించి నిర్దేశించిన దాని కోసం ఖర్చు పెట్టడానికి ప్రయత్నం జరగాలని మనవిచేస్తున్నాను. వీటన్నిటికి అనుకూలంగా ఖచ్చితమైన నిబంధనలతో బిల్లు వుంటుందని ఆశిస్తూ తమరి ద్వారా నేను చెప్పిన కొన్ని విషయాలను పరిశీలించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి:- అధ్య క్షా, వారు నా పేరు తీశారు కాబట్టి మాట్లాడుతున్నాను. నరసింహయ్యగారు మాట్లాడుతూ నాన్ హిందువులను ట్రస్టీ సభ్యులుగా వేయవచ్చు, ప్రాబ్లం లేదని చెప్పారు. దేవుని మీద విశ్వాసం వున్నా, లేకున్నా రాజకీయలబ్ది కొరకు సి.పి.ఎం. పార్టీ వాళ్లు బెంగాల్‌లో దుర్గా పూజ చేస్తూ వుంటారు.అందుకనే ఆ యొక్క క్యాటగరీ ఇక్కడ లేకుండా చూడాలని, ఆ రకమైన ఆలోచన ఇక్కడ చేయకుండా వుండాలనే ఉద్దేశ్యంతోటి నేను చెప్పాను. వాళ్లను దృష్టిలో పెట్టుకునే చెప్పానని కూడా నేను చెప్పదలచుకున్నాను. ఇక్కడ వినాయక చవితి సందర్భంగా ఇప్పుడు కమ్యూనిస్ట్ జెండాలను పెట్టుకుని

వున్నారు. వాళ్లకు దేవుని మీద నమ్మకం లేదు. అక్కడ వుండే ప్రజల మీద, వాళ్ల ఓట్లు రావాలి, వాళ్ల పార్టీ పెరగాలనేది తప్ప వేరే కాదనేది వారు గుర్తు వుంచుకోవాలి.

శ్రీ నోముల నరసింహయ్య:- అధ్యక్షా, తమరి ద్వారా నేను గౌరవ సభ్యునికి మనవిచేసేదేమిటంటే మేము తాంబాళములో ఇటుకలు పెట్టుకుని ఊరూరు తిరగలేదు. తిరగము కూడా. మసీదులను మేము వారి మాదిరి కూలగొట్టలేదు. కూలగొట్టము కూడా. కూలగొడుతున్నారని ముందుగా చెప్పినది ఎవరయ్యా అంటే బెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసుగారే. సుప్రీం కోర్టు నుంచి కమీషన్ వచ్చింది, అయినా సరే కూలగొడుతున్నారని ఫోర్‌కాస్ట్ చేసి చెప్పింది ఎవరయ్యా అంటే సి.పి.ఎం.పార్టీనే అని చెబుతున్నాను. కేరళలో పద్మనాభస్వామి దేవాలయం సి.ఐ.టి.యు. పేరుతో వున్నది. హక్కులు కావాలని అంటున్నాము. హక్కులను ఇవ్వడంలో కమ్యూనిస్టులు, కాంగ్రెస్ వారు అనేది కాదు ఇక్కడ. దయచేసి గౌరవసభ్యులు మరొక విధంగా భావించవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

సా.6.40

శ్రీ ఎ. వివేకానందరెడ్డి: అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ బిల్లులో వయస్సు గురించి ప్రస్తావన చేశారు. ఈనాడు చట్ట సభలైన లోక్‌సభ, శాసనసభలకే 25 సంవత్సరాల వయస్సు కల్గిన వారినే ఎన్నుకొంటున్న ఈ తరుణంలో ట్రస్టీబోర్డు మెంబర్లుకు 30 సంవత్సరాల వయస్సు ఉండాలని, 30 సంవత్సరాలు వచ్చిన వారే పరిణతి చెందిన వారని చెప్పడం అసందర్భంగా ఉంది . 18 సంవత్సరాల వయస్సు గల వారు దేవాలయాల ట్రస్టీలుగా ఉండకూడదని, ఆ వయస్సులో దేవాలయాల పరిపాలనా విధానాన్ని అలవరచుకోలేరనే మాట మాత్రం అవాస్తవం . సందోర్భచితంగా లేదని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

అలాగే ట్రస్టీల కాలపరిమితిని 3 సంవత్సరాల నుండి 1 సంవత్సరానికి, ఒక సంవత్సరం నుండి 2 సంవత్సరాలకు ఎందుకు చేస్తున్నారో మాకేమి అర్థం కావడం లేదు అని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఈనాడు ఈ దేవాలయాల ట్రస్ట్ బోర్డులను చూస్తూ ఉంటే, రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయనిపిస్తున్నాయి. రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు రాజకీయ ఆశ్రయం కల్పించడానికే సంవత్సరం కాలపరిమితి పెట్టడం, ఆ కాలపరిమితి దాటిన తరువాత ఆ రాజకీయ నాయకులు మళ్లీ పైరవీలు చేసుకొనే దానికి అవకాశం కల్పించే విధంగా ఇది ఉందని మీ ద్వారా తెలియచేస్తున్నాను.

కనీసం వారానికి ఒకసారి అయినా దేవాలయాలకు వెళ్లని వారిని ఈనాడు మనం ట్రస్ట్ బోర్డు మెంబర్లుగా వేస్తున్నాం . రాజకీయ కార్యకర్తలకు, నాయకులకు కేవలం రాజకీయ పునరావాసానికి కల్పించడం తప్ప, వారికి దేవస్థానం మీద గాని, భగవంతుడు మీద గాని ఎటువంటి భక్తి, శ్రద్ధ లేనటువంటి వారని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను . ఈ రెండింటికి తోడు అధికారుల పెత్తనం కూడ ఎక్కువవుతున్నది. ట్రస్టీ కాలపరిమితి సంవత్సరం దాటాక, వెంటనే కొత్త బోర్డును వేయకపోవడం వల్ల గ్యాప్ వస్తున్నది . ఆ గ్యాప్ పీరియడ్‌లో దేవాలయానికి వచ్చే ఆదాయాన్ని, దేవస్థానానికి చెందిన ఆస్థుల్ని కొల్లగొట్టడానికి అధికారులు ప్రయత్నిస్తుంటారు. కాబట్టి ఆ గ్యాప్ లేని విధంగా ఉంటే చాల మంచింది. అదే విధంగా ట్రస్టీ కాలపరిమితి ఒకటి, రెండు సంవత్సరాల మాత్రమే పెట్టడం వల్ల సదరు ట్రస్ట్ సభ్యులకు ఆ దేవస్థానానికి సంబంధించిన విషయాలను అర్థం చేసుకోవడంలో కాని, దేవస్థానం యొక్క ఆస్థిపాస్థుల వ్యవహారాల గురించి కాని, బ్రహ్మోత్సవాల గురించి గాని ఎట్టి పరిస్థితుల్లోనూ తెలుసుకొనే అవకాశం ఉండదు . కాబట్టి కనీసం మూడు సంవత్సరాలు, కాని నాలుగు సంవత్సరాలు కాని పెడితే సమంజసంగా ఉంటుందని మీ ద్వారా మంత్రిగారికి సూచిస్తున్నాను. అదే విధంగా ట్రస్ట్ బోర్డు సభ్యులుగా రాజకీయ నాయకులను గాని, రాజకీయాలకు సంబంధించిన వ్యక్తులను కాని నియమించకుండా, ఎవరికయితే భక్తి, భగవంతుడు మీద నమ్మకం, కనీసం వారానికి ఒకసారి అయినా దేవాలయానికి వెళ్లే వారిని నియమిస్తే దేవస్థానాలు, వాటికి చెందిన ఆస్థిపాస్థుల్ని కాపాడగల్గిన వారమవుతామని మీ ద్వారా మంత్రిగారికి తెలియచేస్తున్నాను.

శ్రీ డి.శివరామరాజు: అధ్యక్షా, హిందూ రిలీజియస్ యాక్ట్‌ను 1987లో కొత్తగా తీసుకొని వచ్చినప్పుడు ట్రస్టీల కాలపరిమితిని మూడు సంవత్సరాలుగా , ట్రస్టీల వయస్సు 30 సంవత్సరాలుగా ఆనాటి ప్రభుత్వం నిర్ణయించింది. తదుపరి 1991 లో ఆ యాక్ట్‌కు అమెండ్‌మెంట్ తీసుకుని వస్తూ ఈ 3 సంవత్సరాల కాలపరిమితిని రెండు సంవత్సరాలకు, 30 సంవత్సరాల వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించడం జరిగింది. తదుపరి 1995లో తిరిగి 2 సంవత్సరాల కాలపరిమితిని ఒక సంవత్సరానికి తగ్గిస్తూ, అప్పుడు మళ్లీ అమెండ్‌మెంట్ తీసుకొని రావడం జరిగింది . కాలపరిమితి గురించి,ట్రస్ట్ బోర్డు మెంబర్ల వయస్సు పరిమితి గురించి పార్టీలకతీతంగా చాల మంది శాసనసభ్యులు , ఒక సంవత్సరం కాలపరిమితి అయితే చాలదు, వాళ్లు కూర్చొని లేచే లోపలే వారి కాలపరిమితి పూర్తవుతుంది, కాబట్టి దేవాలయాలన్ని కొద్దోగొప్పో అభివృద్ధి చేయాలంటే, కొంత వ్యవధి పెంచితే బాగుంటుందనే అభిప్రాయం వెలిబుచ్చడంతో, వారి సూచన మేరకు రెండు సంవత్సరాలుగా అమెండ్‌మెంట్‌ను తీసుకొనిరావడం జరిగింది .అదే విధంగా బోర్డు మెంబర్ల వయస్సు గురించి ఇప్పుడే చాల మంది చెప్పారు. సుప్రీంకోర్టు, హైకోర్టు జడ్జీల వయస్సు ఎంత ? ఎందుకు వారి వయస్సులో అంత వ్యత్యాసం తీసుకొనిరావడం జరిగింది? అదే విధంగా సర్వీసు కమీషన్ మెంబర్ల వయస్సు అంతగా ఎందుకు పెట్టారు ? 30 సంవత్సరాల వయస్సులో ఉన్న వారయితే హిందూ మతాన్ని గురించి కాని, హిందూ సాంప్రదాయాల గురించి కాని అర్థం చేసుకోవడం, అవగాహన వస్తుందనే సదుద్దేశ్యంతో గతంలో గౌరవ సభ్యులు చెప్పిన సూచన మేరకే 30 సంవత్సరాల వయస్సు నిబంధనను పెట్టడం జరిగిందని సవినయంగా గౌరవ సభ్యులందరికీ తమరి ద్వారా మనవి చేస్తున్నాను.

ప్రస్తుతం ఈ అమెండ్‌మెంట్ బిల్లు కేవలం కాలపరిమితి, బోర్డు సభ్యుల వయస్సుకు సంబంధించినది. అయినా కూడ చాల మంది సభ్యులు చాల అభిప్రాయాలు వ్యక్తం చేశారు. వారు వ్యక్తపరిచిన అభిప్రాయాల మీద చాల చాల మాట్లాడవచ్చు. వాటి గురించి డిమాండ్స్ మీద మాట్లాడుతాను.

సురేష్‌రెడ్డిగారు మాట్లాడుతూ, వయస్సును 30 సంవత్సరాలుగా ఎందుకు పెట్టారని అడిగారు. దానికి ఇప్పుడే సమాధానం చెప్పాను. అదే విధంగా భక్తి గల వారినే ట్రస్ట్ బోర్డు సభ్యులుగా వేయమన్నారు. అదే విధంగా నరసింహయ్య గారు, లోగడ మాతో ఉండి వాళ్లను తిట్టారు, ఇప్పుడు వాళ్లతో ఉంటూ, మమ్మల్ని తిడుతున్నారు. ఇక ముందు ఎవరిని తిడతారో వారికే తెలియాలి. వయస్సు తగ్గించడం, పెంచడం అనేవి లోగడ ప్రభుత్వాలు చేసినవే. ఇప్పుడు ఈ బిల్లు ద్వారా కొత్తగా గొప్ప మార్పులు ఏవీ తీసుకొనిరావడం లేదు.

బాబూరావుగారు మాట్లాడుతూ, గ్యాప్ లేకుండా చూడమన్నారు. గ్యాప్ రాకుండా చూడటం మంచిదే. ఎందుకంటే, పాలకపక్షంలో ఉండి, అక్కడ ఉండే ఇ.ఓ. ఈ ట్రస్ట్ బోర్డుతో సమన్వయంగా ఆలోచించి, అక్కడి డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్‌ను గాని, అట్లాగే ఇతరత్రా వచ్చే ఇన్‌కమ్‌ను పెంచుకొనే దానికి తప్పనిసరిగా వారు చెప్పిన సలహా ఉపయోగపడుతుంది. అదే విధంగా అధికారాలను కేవలం ఒక్క ఇ.ఓ.కే కాకుండా, డీసెంట్రలైజ్ చేస్తే, అధికారులందరికీ పంచితే, దేవాలయ మనుగడకు చాల ఉపయోగపడుతుందని వారు సెలవిచ్చారు. అట్లాగే వారు ఇంకా మాట్లాడుతూ, జాయింట్ కమీషనర్ కన్నా, ఆయన కింద పనిచేసే అధికారులకే ఎక్కువగా అధికారాలున్నాయని చెప్పారు. పవర్స్‌ను డీసెంట్రలైజ్ చేసి సరైన పద్ధతిలో అడ్మినిస్ట్రేషన్ జరిగే దానికి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను.

ఇక ఇంద్రసేనారెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని విషయాలు చెప్పారు. అది వేరే సంగతి అనుకోండి. ఆ తగాదాలోకి నేను తల దూర్చను. అదే విధంగా ట్రస్ట్ బోర్డు ఛార్జ్ తీసుకున్నప్పటి నుండి 2 సంవత్సరాలు పూర్తయ్యేవరకు గ్యాప్ ఉండకూడదని

చెప్పారు. అది ఈ బిల్లులోనే ఉంది . కాబట్టి దాని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే భక్తి భావాలు గల వారినే వేయమని, నాన్--హిందూస్‌ను వేయకూడదనే మాట న్నారు.

సా.6.50

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2000 be taken into consideration"

(Pause)

Motion was adopted and the Bill was considered.

**CLAUSES**

CHAIRMAN: There are no amendments to Clauses 2, 1, Enacting Formula and Long Title. The question is:

"That the Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and the Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill"

SRI D. SIVARAMA RAJU: Mr. Chairman, Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2000 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Bill, 2000 be passed"

(Pause)

The Motion was adopted and the Bill was passed.

## చట్టబద్ధ తీర్మానము
## 2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) ఆర్డినెన్సును నిరాకరిస్తూ

CHAIRMAN; Now, I request Sri N. Narsimhaiah to move the resolution.

శ్రీ ఎన్.నరసింహయ్యః-అధ్యక్షా, నేను ఈ క్రింది విధంగా ప్రతిపాదిస్తున్నాను '' జూలై, 31 వ తేదీ, 2000 నాడు ప్రభుత్వం జారీ చేసిన రెండవ పంచాయతీ రాజ్, 3 వ సవరణ ఆర్డినెన్స్‌ను, ఆంధ్ర ప్రదేశ్ ఆర్డినెన్స్‌ను ఈ సభ నిరాకరిస్తున్నది''.

దయచేసి దీనిని డివిజను చేయవలసిందిగా కోరుతున్నాను.

CHAIRMAN: Resolution moved.

శ్రీ ఎన్. నరసింహయ్యః- ఈ ఆర్డినెన్స్‌కు సంబంధించి , శాసన సభకు సంబంధించి నటువంటి ఎన్నికల లిస్టులను, ఓటర్ల జాబితాలను మన స్థానిక సంస్థల కోసం వాడుకోవాలని చెప్పి, ఇందువల్ల ఇంకా అర్హులైన ఓటర్లు కొందరు తమ అర్హతను కోల్పోతున్నటువంటి పరిస్థితి వుంది. ఈ మధ్య కాలంలో ఓట్లు .......

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, both have to go simultaneously.

## ప్రభుత్వ బిల్లు
## 2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 30 /2000)

CHAIRMAN: Now, I request the Minister for Mines and Geology to move the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill, 2000, on behalf of the Chief Minister.

SRI P. SRINIVAS REDDY : ( Deputising the Chief Minister), Mr. Chairman, Sir, with your permission, I beg to move:

"That the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill, 2000 be taken into consideration."

CHAIRMAN: Motion moved. Mr. N. Narsimhaiah, please speak on the resolution moved by you.

శ్రీ ఎన్. నరసింహయ్యః- అధ్యక్షా,డ్రాఫ్ట్, ఎలక్ట్రోల్ పబ్లిష్ చేయకుండా, దానికి సంబంధించిన అభ్యంతరాలకు వీలు లేకుండా స్థానిక ఎన్నికలు జరిగి, అవినీతికి సంబంధించి జరిగే విషయాలను విశ్లేషించకుండా, ఆఖరికి శాసన సభ ఎన్నికలలో అనేక రకాల అవినీతి జరిగింది. దీనిని మనం ఏవిధంగానూ కంట్రోలు చేయలేని పరిస్థితి వచ్చింది. స్థానిక సంస్థలలో ఎన్నికలకు సంబంధించి అవినీతిని నిరోధించాలి. అది మనం చెప్పినంత తేలిక కాదని తమరి ద్వారా సభ దృష్టికి తెస్తున్నాను. ఇప్పుడు పాలక పక్షాలు ఎన్నికల ప్రక్రియను దాదాపుగా అవినీతి మయం చేసిన మాట మాత్రం వాస్తవం . ఏది ఏమైనా సరే కనీసం కొన్ని ప్రాంతాలలో ఎన్నికల ఏజెంట్లు కూడా కూర్చోలేని పరిస్థితి వుంది. అటువంటి ప్రాంతాలలో అయినా పోటీ చేసే అభ్యర్థులకు, వారు కోరినట్లయితే వీడియో రికార్డింగ్ ఏర్పాటు చేయడానికి కూడా ప్రయత్నం చేయాలని తమ ద్వారా కోరుతున్నాను. అందువల్ల ఈ రోజు దీనిని సవరించాలన్న, ఆలోచన వచ్చినప్పుడు, ఈ శాసన సభ ఎన్నికలలో ఎన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేయడం

జరిగిందో, ఎంత హంగామా, ఎంత ఆర్బాటం జరిగిందో గమనించాలి. కోట్లాది రూపాయల ఖర్చుతో ఈశాసన సభకు వచ్చి న వారున్నారు. వారు ఒక సారి ఆత్మ విమర్శ చేసుకుంటే తెలుస్తుంది. ఈ బిల్లును ఓటింగ్‌కు పెట్టాలని కోరుతున్నాను .

రా . 7 .00

CHAIRMAN: The question is:

"That this House disapproves the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Ordinance, 2000"

(Pause)

The Motion was negatived and the Resolution was lost.

శ్రీ నోముల నర్సింహయ్య : దయచేసి ఉన్న పరిస్థితిని గురించి ఆలోచించాలని తమరిని కోరుతున్నాను .

శ్రీ పి . శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, గ్రామ పంచాయతీ ఎన్నికల కోసం ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం, 1994 ప్రకారంగా, ఎన్నికలు జరపడానికి ఓటర్ల జాబితాను సంవత్సరానికి రెండు సార్లు ఇదివరకు ప్రచురించడం జరిగేది . జనవరి, జూలై మాసాలలో ప్రచురింపబడే ఈ జాబితా వలన రాష్ట్ర ఖజానాకు అదనంగా వ్యయం కావడమే కాకుండా అదనపు పనిభారం వుండేది . దీనిని తగ్గించడానికి ఇదివరకు డ్రాఫ్ట్ నోటిఫికేషన్, ఫైనల్ నోటిఫికేషన్ అని రెండువిధాలుగా నోటిఫికేషన్ ఇచ్చేవారు . దానివలన సమయం వృధా అయేది . ఆ విధంగా కాకుండా జనవరి మాసంలో ఏదయితే పబ్లిష్ చేస్తున్నామో దానినే గ్రామపంచాయతీ ఎన్నికలలో అమలు చేసుకోవచ్చు . ఆ విధమయిన సవరణ ఇప్పుడు మీద్వారా ప్రతిపాదించడు జరుగుతోంది .

రెండవది ఎవరయితే వెనుకబడిన కులాలకు చెందిన వ్యక్తులు వున్నపుడు వారు దోషి అని నిర్ధారించబడినపుడు, అది రుజువు చేయబడితే ఆ తేదీ నుండి 6 సంవత్సరాల వరకు ఎన్నికల చట్టప్రకారం పోటీ చేయకుండా, అనర్హులుగా చేయడం కోసం ఈ అంశం ప్రతిపాదించబడింది . మూడవ అంశంలో రాష్ట్ర శాసనసభకు గానీ , పార్లమెంటుకు గాని ప్రజాస్వామ్యయుతంగా ఎన్నిక కావడానికి ఉద్దేశించి గ్రామపంచాయతీ సర్పంచిగా, వార్డు మెంబరుగా, స్థానికసంస్థలలో ప్రజా ప్రతినిధులకు నిర్దేశించబడిన సీలింగ్ కంటే ఎక్కువగా ఖర్చు చేసినపుడు దానిని ఎలక్షన్ కమీషన్ రూల్స్ ప్రకారం మూడు సంవత్సరములు ఎన్నికలలో పోటీ చేసేందుకు అనర్హులుగాను, వెనుకబడిన వారికి నిర్దేశిపబడిన స్థానం అయితే ఆ సీటును వారు వదులుకోవాలని ఈ బిల్లులో ప్రతిపాదించడం జరిగింది . నాలుగవ అంశం ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానాన్ని, శాసనసభ, పార్లమెంటు ఎన్నికలలో ఏ విధంగా ప్రవేశపెట్టామో గ్రామపంచాయతీలకు కూడా ఎలక్ట్రానిక్ ఓటింగ్‌ను ప్రవేశపెట్టాలని ఈ బిల్లు ప్రవే శపెట్టడం జరిగింద ని తమద్వారా తెలియజేస్తున్నాను .

డా . ఎం . వి . మైసూరా రెడ్డి : స్పీకర్ సర్, ఈ ఆంధ్రప్రదేశ పంచాయతీ యాక్ట్, 1994 ఎమెండ్‌మెంట్‌లో మంత్రిగారు చెప్పారు పంచాయతి ఎన్నికలకు కూడా అసెంబ్లి ఎన్నికలకు తీసుకొన్న రూల్స్‌ను యధాతథంగా అమలుపరచడానికి అవసరమైన బిల్లును ప్రవేశ పెడుతున్నాను చెప్పారు ఇందులో మాకు ఏలాంటి అభ్యంతరం లేదు . డ్రాఫ్టు ఫైనల్ పబ్లికేషన్ అవుతుంది కాబట్టి యధాతథంగా తీసుకొంటే అభ్యంతరం లేదు అయితే మంత్రిగారిని అడిగేది

ఒకమాట . ఇది రెవిన్యూ విలేజ్‌వైజ్ వుంటాయా ? ఏ విధంగా ఉంటాయి . అసెంబ్లీకి ఉన్న ఓటర్స్‌లిస్ట్ రెవిన్యూ విలేజ్‌వైజ్‌గా తీసుకొంటాము కానీ గ్రామపంచాయతీకి పంచాయతీని యూనిట్‌గా తీసుకొంటాము . కాబట్టి ఇప్పుడు మీరు దేనిని యూనిట్‌గా తీసుకొంటారు ? తరువాత 19 (ఎ) సెక్షను ప్రవేశపెట్టారు . Any person who is convicted of any offence punishable under chapter 19 (a) of Indian Penal Code, 1860. ఇది మంచి ఉద్దేశ్యమే ఎవరయితే ఆ సెక్షను క్రింద పనిషబుల్ అవుతారో వారు ఎన్నికలలో పాల్గొనకుండా ఆరు సంవత్సరాలు నిషేధం మంచి ఉద్దేశ్యంతో పెట్టిందే మంత్రిగారిని మరొకమాట అడుగుతున్నాను . Again, Section 171 (g) of Indian Penal Code - **False statement in connection with an election** - who ever with an intent to

affect the result of an election makes or publishes any statement purporting to be a statement of facts

which is false and which he either knows or believes to be fales or does not believe to be true in relation to the personal character or conduct of any candidate shall be punished with fine. నేను అడుగుతున్న విషయం ఏమిటంటే, ఫాల్స్ స్టేట్‌మెంట్స్‌నీ, ఎలక్షన్ రిజల్ట్సు మార్చడానికి ప్రయత్నం చేస్తే అది ఐపిసి ప్రకారం నేరం అవుతుంది మరి చాలా రాజకీయపార్టీలు ఎన్నికలకు ముందు ఒక మ్యానిఫెస్టో చెప్పి గెలిచిన తరువాత ఆచరించడం లేదు . మన శాసనసభ ఎన్నికలలోనే బియ్యం పథకం కంటిన్యూ చేస్తామని చెప్పడం జరిగింది తరువాత ఎత్తి వేశారు ఇటువంటి వ్యక్తులు పంచాయతీ ఎన్నికలలో, ఈచట్టం ప్రకారం అయితే టిడిపి విషయంలో పచాయతీ ఎలక్షన్లలో కంటెస్ట్ చేయడానికి అవకాశం ఉండదు దీనిప్రకారం గ్రామ పంచాయతీ సర్పంచులుగానీ, ఎంపిపి లుగా గానీ, జడ్‌పిపి లుగా గాని కంటెస్ట్ చేయడానికి అవకాశం లేదు దీనిని గురించి క్లియర్‌గా చెప్పాలని మంత్రిగారిని కోరుతున్నాను

రా.7.10

పార్టీ మానిఫెస్టోలో ప్రామిస్ చేసి, ఆ ఎన్నికల వాగ్దానాన్ని విస్మరిస్తే వారు కూడా ఈ సెక్షన్‌కు అట్రాక్ట్ అయ్యేటట్లు పెడతారా? తరువాత డిస్-క్వాలిఫికేషన్‌కు సంబంధించి, సెక్షన్ 19 (బి)లో 3 సంవత్సరాలు డిస్-క్వాలిఫై అవుతారు, గెలిస్తే, ఆ సీటు వెకేట్ చేయవలసి వస్తుందని మంత్రిగారు చెప్పారు. ఆ ప్రకారం దీనిని మంచి ఉద్దేశ్యంతోనే పెట్టారు. ఎందుకంటే రాజకీయాలలో ధన ప్రభావం లేకుండా, అవినీతికి తావు లేకుండా వుండడానికి, గ్రామ పంచాయతీలలో కాని, పంచాయతీరాజ్ వ్యవస్థలు కాని స్వచ్ఛంగా వుండాలనే సదుద్దేశ్యంతో ఈ క్లాజ్‌ను పెట్టారు. మంచిదే. కాని ఈ పంచాయతీరాజ్ యాక్ట్ అమెండ్‌మెంట్ ప్రకారం మనం రిజర్వేషన్స్ కల్పించాము. అందులో బి.సి.లు, ఎస్.సి.లు, మహిళలు వున్నారు. వీరందరూ చట్టాలను తెలుసుకుని ఎలక్షన్ ఎక్స్‌పెన్సెస్ గురించి ఎలక్షన్స్ అధికారికి ఇవ్వకపోతే సెక్షన్ 19 (బి) (1) ప్రకారం to be ineligible for a period of three years from the date of the said order to contest any election held for any office under this Act; .........గెలిస్తే సెక్షన్ (2) ప్రకారం to have ceased to hold office; in case he is elected...... నేను ఎందుకు చెబుతున్నానంటే మీరు మంచి ఉద్దేశ్యంతోటే పెట్టారు కాని రాజ్యాంగ సవరణ జరిగిన తరువాత ఒకసారి ఎలక్షన్లు జరిగాయి, రెండవ సారి జరగబోతున్నాయి. అటువంటి సమయంలో ఈ రిజర్వేషన్లు వుండడంవల్ల చట్టాలు కొందరికి తెలిసీ, తెలియకా ఏమైనా పొరపాట్లు చేస్తే ఇంత పెద్ద శిక్ష విధించడం బాగుంటుందో, బాగుండదో ఒకసారి ఆలోచించమని కోరుతున్నాను.

ఉద్దేశ్యం మంచిదే అయినా, పంచాయతీ రాజ్ సంస్థలలో అవినీతి వుండకూడదని ఈ సెక్షన్ ఉద్దేశించినా కాని, అమలు జరగడం విషయంలో చాలా వరకు రిజర్వేషన్స్ వుంటాయి కాబట్టి ఈ ప్రజా ప్రతినిధులు ఇది అర్థం చేసుకుని సక్రమంగా ఫైల్ చేయగలుగుతారా, లేకపోతే వారు అనర్హులుగా అయిపోయే ప్రమాదం వుంది. కాబట్టి ఈ బిల్లును పాస్ చేయమని అనడం లేదు కాని, ఆలోచన చేయమని కోరుతున్నాను.

ఇక 230 (ఎ)లో, సబ్ సెక్షన్ (సి)లో వున్న ప్రొవిజన్ ఏమిటంటే ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్‌కు ఏమేమి అట్రాక్ట్ అవుతారు, ఏమేమి కారు అనేది ఇచ్చారు. ...........

"(c) incurred by any -political party, by which the candidate is set up, so as to promote or procure his election:

Provided that any expenses incurred by any political party as part of its general propaganda, (which is distinguishable from its election campaign, for the promotion or procuring the election of a particular candidate), by words, either written or spoken, or by signs or visible representations, or by audio-visual devices, or through print or electronic media or otherwise, shall not constitute 'election expenses' for purposes of this Act--" అని చెప్పారు. నేను అంటున్నాను, మీరు అవినీతి వుండకూడదని అన్నారు. ఇంతకు ముందే ఎ.సి.బి. మీద చర్చ జరుగుతున్నపుడు అవినీతి అధికారుల మీద చర్య తీసుకోవాలని అనుకున్నాము. సరే, మంచిదే. ఈ ఎలక్షన్ ఖర్చులు ఖర్చు పెట్టాలంటే, ఎలక్ట్రానిక్ మీడియాలో కాని, ప్రింటింగ్ అయితే కాని, కోట్లాది రూపాయలు డబ్బు ఖర్చవుతుంది. అధికారంలో వున్న పార్టీ అధికారాన్ని దుర్వినియోగం చేసి, ఎలక్ట్రానిక్ మీడియాను వాడుకుని, వారి పార్టీ అభ్యర్థులను గెలిపించుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇది అవినీతిని మరొక విధంగా, దొడ్డిదారిన అమలు చేసినట్లవుతుంది. ప్రతిపక్షంలో వున్న పార్టీలు, వారి క్యాండిడేట్లకు ప్రొపగేట్ చేసుకోవాలంటే, వారికి అన్ని అవకాశాలు వుండవు. ఈ రోజున ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రొపగేట్ చేసుకోవాలంటే ఎక్కువ ఖర్చులు అవుతాయి. అది ఎగ్జెంప్ట్ చేసుకోవాలంటే, అది కూడా ఎక్స్‌పెన్సెస్‌లో పెట్టడం వుత్తమం . లేకపోతే ప్రభుత్వమే ఈ ఖర్చును భరాయించి అన్ని రాజకీయ పార్టీలకు సమానావకాశాలు కల్పించేటట్లయితే ఈ విధంగా ఎగ్జెంప్షన్ ఇవ్వడం న్యాయంగా వుంటుంది. అలా కాకుండా ప్రత్యేకంగా దీనికి ఎగ్జెంప్షన్ ఇస్తే అధికార పార్టీ దుర్వినియోగం చేయడానికి ఎక్కువ ఉపయోగపడుతుంది. కాబట్టి మా పార్టీ దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తోంది. ఈ క్లాజును మేము ఒప్పుకోవడం లేదు. మీరు సదుద్దేశ్యంతోనే ఈ అమెండ్‌మెంట్‌ను తీసుకొచ్చినా, ఇందులో ప్రభుత్వ నిధులతో ప్రొపగేషన్ అని లేకపోతే మేము పూర్తిగా దీనిని వ్యతిరేకిస్తాము.

అయితే మరొక కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్ డౌన్ వచ్చింది పంచాయతీరాజ్ వ్యవస్థలో. గతంలో ఒక ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చారు పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి. మండల ప్రజా పరిషత్, జిల్లా పరిషత్‌లకు ఎన్నికలు జరిగేటంతవరకు, రాజ్యాంగంలో వున్న చట్టం ప్రకారం స్పెషల్ ఆఫీసర్స్‌ను వేయాల్సిన అవసరం వుంటుందని ఒక ఆర్డినెన్స్‌ను పాస్ చేసారు. ఆర్డినెన్స్ 5-2-2000 నాడు పాస్ చేసారు. అంటే ఇప్పటికి దాదాపు 6 మాసాలు పూర్తయింది. ఇది పర్మనెంట్‌గా వుండాలంటే, సాంప్రదాయాల ప్రకారం చూసినా బిల్లు ఇంట్రడ్యూస్ చేయాలి. ఈ శాసన సభలో బిల్ ఇంట్రడ్యూస్ చేసి మొన్ననే విత్‌డ్రా కూడా చేసారు. 3-4-2000 న బిల్ ఇంట్రడ్యూస్ చేసి మొన్ననే విత్‌డ్రా కూడా చేసారు. ఇప్పుడు మండల ప్రజా పరిషత్తులలో కాని, జిల్లా పరిషత్తులలో కాని, స్పెషల్ ఆఫీసర్స్ వుండే వీలే లేదు. అటు ఆర్డినెన్స్ 'నల్ అండ్ వాయిడ్' అయింది, ఇటు బిల్లే లేదు. మరి స్పెషల్ ఆఫీసర్స్‌ను ఈ ప్రభుత్వం ఏ విధంగా కంటిన్యూ చేస్తోంది? దానికి కూడా మంత్రిగారు సమాధానం చెప్పాలి. ఇది కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్ డౌన్. లేకపోతే స్పెషల్ ఆఫీసర్స్‌ను తీసివేయమనండి, విత్‌డ్రా చేయమనండి. వారు కంటిన్యూ అవడానికి ఏ చట్టమూ లేదు.

ప్రభుత్వం శాసన సభ లేనపుడు ఈ విధంగా ఆర్డినెన్స్‌లను పాస్ చేస్తోంది. ఆర్డినెన్స్ పాస్ చేయడం తప్పని కాని, వారికి హక్కు లేదని కాని చెప్పడం లేదు. రాజ్యాంగ ప్రకారం ఆర్డినెన్స్‌ను వారు పాస్ చేసుకోవచ్చు. చట్ట సభల మీద, చట్టాల మీద నిర్లక్ష్య భావంతోనూ, చట్ట సభల మీద ఏ మాత్రం గౌరవం లేకుండా, ఎప్పుడు కావాలంటే అప్పుడు ఆర్డినెన్స్ తీసుకురావడం, బిల్లులను విత్‌డ్రా చేసుకోవడం, అటు స్పెషల్ ఆఫీసర్లను ఫంక్షన్ చేయించడం ఏ మాత్రం చట్ట సమ్మతం కాదు, చట్ట విరుద్ధమైనది. అందుచేత స్పెషల్ ఆఫీసర్లను వెంటనే విత్‌డ్రా చేయవలసిన అవసరం వుంది.

ఈ సభలోనే ప్రభుత్వం హామీ ఇచ్చింది, సరియైన సమయంలో ఎన్నికలు జరుపుతామని. డైరక్ట్ ఎలక్షన్ కాని, ఇన్‌డైరక్ట్ ఎలక్షన్ కాని, ఈ చట్టసభ కాలపరిమితిలోనే మేము ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చి, అది నిలబెట్టుకోకుండా సుప్రీం కోర్టుకు ప్రభుత్వమే వెళ్లింది. పంచాయతీరాజ్ సంస్థల మీద ప్రభుత్వానికి ఏమాత్రం కూడా శ్రద్ధ లేదు, చిత్తశుద్ధి లేదు. కేవలం ఇటువంటి యాక్ట్‌లు తీసుకొచ్చినంత మాత్రాన పంచాయతీరాజ్ వ్యవస్థలో వారికి శ్రద్ధ వుంది, చిత్తశుద్ధి వుంది, ఈ సంస్థలు పరిపుష్టం చెందాలి అనే దాంట్లో నమ్మకం కుదరడం లేదు. పంచాయతీరాజ్ సంస్థలను నీరు కారుస్తున్నారు. ఎన్నికలు జరపకుండా వాయిదా వేస్తూ, కాలయాపన చేయడానికి సుప్రీం కోర్టులో కేసు వేసారు. ఆ పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకుని ఎన్నికలు జరిపితే ఎవరూ అడ్డు పడేది లేదు.

అటువంటిది ఎన్నికలు జరపాల్సింది జరపకుండా కాలయాపన చేస్తూ కేవలం ఇటువంటి ఆర్డినెన్స్ తీసుకొచ్చి కంటినీరు తుడవడం న్యాయం కాదు. ఇప్పుడైనా మంత్రిగారిని అడిగేదేమంటే, స్పెషల్ ఆఫీసర్‌ను ఏ విధంగా కంటిన్యూ చేస్తున్నారు, కంటిన్యూ చేయడం న్యాయ సమ్మతమైంది కాదని మనవి చేస్తూ, మేము మాత్రం ఈ సెక్షన్‌ను అపోజ్ చేస్తున్నాము. అలాగే గవర్నమెంట్ డబ్బులు ఖర్చు పెట్టి అన్ని పార్టీలకు ప్రచారం చేసుకోడానికి అవకాశం కల్పిస్తే, ఆ ఎగ్జెంప్షన్‌కు మాత్రం ఒప్పుకుంటాము, లేకపోతే వ్యతిరేకిస్తాము.

రా.7.20

శ్రీ జి. రామకృష్ణారెడ్డి :- అధ్యక్షా, గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని కొత్త చట్టం తెచ్చి, ఎన్నికలలో కొన్ని మార్పులు తేవాలని ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. మనం తెచ్చే చట్టాలు అమలులోకి తెస్తే నిజంగా ప్రభుత్వాన్ని అభినందిస్తాను. గతంలో 1994లో 73వ రాజ్యాంగ సవరణ జరిగేక , ఎన్నికల ముందు ముగ్గురు పిల్లలున్న వారు ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులని చట్టం తెచ్చారు. కాని అనేకమంది, ముగ్గురు కాదు నలుగురు పిల్లలున్నవారు, 1995 తర్వాత పిల్లలు పుట్టిన వారు కూడా పోటీ చేశారు. కాని వారెవ్వరూ అనర్హులు కాలేదు. అలా ఆ చట్టం అమలు కాలేదు. మనం చేసిన చట్టం ఆ విధంగా వైఫల్యం చెందింది. మరి అది ఇప్పుడైనా వైఫల్యం చెందకుండా చర్యలు తీసుకునే అవకాశం ఉందా? ఆలోచించాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఖర్చులు తగ్గించాలని, ఎక్కువ ఖర్చులు పెడితే చర్య తీసుకోవాలని, ఎన్నికలు చెల్లకుండా చేయాలని చెప్పారు. వాస్తవంగా పేదవారు కూడా ఎన్నికలలో గెలిచే విధంగా చట్టం తేవడానికి ప్రయత్నం చేశారు. కాని ఏ విధంగా ఖర్చులు నిరోధించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందో, అదెలా సాధ్యం చేస్తారో స్పష్టం చేయలేదు. మనం పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు చూశాం. ఖర్చులు తగ్గిస్తే బాగుంటుందని వత్తిడి తెచ్చాం . అయినా విచ్చలవిడి ఖర్చులు పెడుతున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఖర్చులు తగ్గించడానికి ఏ విధంగా చర్యలు తీసుకుంటారో, ఎట్లా దానిని అరికడతారో చెప్పాలి. అది సాధ్యపడని విషయమని తెలియజేస్తున్నాను.

అలాగే ఒక రెవెన్యూ విలేజి పరిధిలో రెండు మూడు గ్రామ పంచాయతీలున్నాయి మా దగ్గర . ఆ విలేజికి వచ్చే రెవెన్యూ అంతా ఆ విలేజి పేరు మీదనే జమ అవుతుంది. దాని పేరుతో ఉండే గ్రామ పంచాయతీకి అన్యాయం జరుగుతోంది. గ్రామ పంచాయతీ కొరకు రెవెన్యూ విషయం ఆలోచించి, వాటి వాటి పరిధిలో రెవెన్యూ ను విభజించే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా? ఆ విధంగా చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

అట్లాగే పోయినసారి గ్రామ పంచాయతీలు బైఫర్‌కేషన్ చేశారు. పెద్ద పెద్ద గ్రామ పంచాయతీలను వాటికి ఆనుకునున్న శివారు గ్రామాలను విడదీసి గ్రామ పంచాయతీలు చేశారు. కాని కొన్ని రాజకీయ ప్రమేయాల వల్ల అప్పుడున్న గ్రామ పంచాయతీలు అలాగే కొనసాగుతున్నాయి. కరీంనగరు జిల్లాలో తక్కలపల్లి గ్రామాన్ని, బసంతనగర్ సిమెంటు ఫ్యాక్టరీని విభజించినప్పటికీ, రాజకీయ ప్రమేయంతో ఒకే గ్రామ పంచాయతీగా నడుస్తోంది. అట్లాగే మెదక్ జిల్లాలో ఆమనగడ్ పంచాయతీ, సంగారెడ్డి గ్రామపంచాయతీలో బీరంగూడాను బైఫర్‌కేట్ చేశారు. అక్కడున్న ఎమ్మెల్యే స్టాటస్కో చేసి, మళ్లీ దానిని బైఫర్‌కేట్ చేయకుండా ఆపేరు. ఇట్లా అనేక గ్రామ పంచాయతీలున్నాయి. గ్రామ పంచాయతీలను అప్పుడు బైఫర్ కేట్ చేసి, ఇప్పుడు బైఫర్‌కేషన్ చేయడానికి వీలులేదని అంటున్నారు. కాబట్టి దీనిని గురించి ఆలోచించి, గతంలో చేసిన వాటినైనా ఈ ఎన్నికలలో ప్రత్యేకమైన గ్రామ పంచాయతీలుగా తీసుకురావడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారికి ఆ అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

గ్రామ పంచాయతీలలో రిజర్వేషను తీసుకు వచ్చారు. 8 శాతం ఎస్‌టిలకు, 15 శాతం ఎస్‌సిలకు, 34 శాతం బిసిలకు గ్రామ పంచాయతీలలో తీసుకు వచ్చారు. అయితే గ్రామ పంచాయతీలలో రొటేషను పద్ధతిలో రిజర్వేషను అమలు చేయాల్సిన అవసరం ఉంది. కాని ఈ ప్రభుత్వం అధికారులకు ఇచ్చిన ఆదేశాల ప్రకారం రిజర్వేషను రొటేషను ఏ పద్ధతిలో అమలు చేయాలో ఆ పద్ధతులు ఎక్కడా స్పష్టం చేయలేదు. ఈ విషయంలో గ్రామ పంచాయతీలకు ఉన్న యాక్టునే తప్పు పట్టే అవకాశం ఉంది. మరి మీరు ఏ విధంగా రిజర్వేషను చట్టం తెస్తారో ఈ సభలో తెలియజేయాలని కోరుతున్నాను. ఒక వేళ రిజర్వేషను రొటేషను పద్ధతిలో జరగకపోతే వెంటనే అధికారుకు ఆదేశాలు ఇచ్చి, ఆ విధంగా రిజర్వేషన్సు చేయడానికి ఆదేశించవలసిందిగా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. వార్డు లెవెల్లో గ్రామపంచాయతీ లెవెల్లో ఇవి జరగాలి. అట్లాగే వోటర్సు లిస్టుల్లో గ్రామ పంచాయతీలలో క్యాస్టు ఉంది. కాని దీనిలో లేదు. ఇది ఎంతవరకూ సరైనదో ఆలోచించాలి. దీనిని గురించి వివరణ ఇవ్వాలి.

అట్లాగే మండల స్థాయిలో కంప్యూటర్ సి.డి .లు అన్ని పార్టీల వారికీ ఇవ్వాలి. అన్ని పార్టీల వారికీ ఫ్లాపీలు ఇవ్వవలసిన అవసరం ఉంది.

వోటర్సు లిస్టులో ఎప్పటి వర కూ పేర్లు నమోదు చేసుకోవచ్చునో చెప్పాలి. కొంతమంది గ్రామపంచాయతీలలో రాజకీయకక్షల వల్ల, ముందు చూపు వల్ల కొందరి పేర్లను ఉద్దేశపూర్వకంగానే తొలగిస్తున్నారు. వాటినన్నింటినీ ఎప్పటిలోగా చేర్పించుకునే అవకాశం ఉంది? ఎప్పటిలోగా చేర్చుకోవచ్చునో చెప్పాల్సిన అవసరం ఉంది.

తదుపరి, ఎప్పటిలోగా ఎన్నికలు పెడతారు? ఇప్పటికే గ్రామాలలో ఉత్కంఠ ప్రారంభమైంది ఎన్నికల విషయంలో. రాజకీయాలు నడుస్తున్నాయి. ఫలానా తేదీ అని ఇప్పుడే చెప్పాలి. తేదీ చెబితే బాగుంటుందని మనవి చేస్తున్నాను.

గ్రామ పంచాయతీల విభజనపై అందరి అభిప్రాయాలు తీసుకుని వాటిని పరిశీలిస్తే బాగుంటుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారు కొన్ని గైడ్‌లైన్సు ఇచ్చారు, విభజన వద్దని, హద్దులు మార్చవద్దని అన్నారు. గతంలో చేసిన వాటి విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే పరిశీలించాల్సిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

SRI ASADUDDIN OWAISI: Hon'ble Chairman Sir, the Bill specifically deals with publication of electoral rolls, qualifications of candidates, use of computers as electronic voting machines and election expenditure. As far as our party is concerned, we have no objection for the contents of the Bill. When the Bill is brought before the House and when the measures which are envisaged over here are

adopted by this august House, it will automatically lead to election. My point is that the House is going to pass the Bill so that elections can be conducted. Sir, the 73rd Constitutional amendment makes it a mandatory requirement that before the completion of five years or after the dissolution six months time is given for the election to be held. In the month of February, an Ordinance was issued. The Collectors and the Revenue Divisional Officers were appointed as Special Officers. I want to know from the Government as to how they can issue an Ordinance. Is this Government following the model of Bihar? In Bihar also for twenty years the local self-government elections were not held. Is the Government going on the same path? The issue of an Ordinance, in my opinion, tantamounts to rape of the Constitution. The 73rd Costitutional amendment is a mandatory requirement.

(Interruptions from Sri K.Vidyadhara Rao)

Vidyadhara Rao Garu, if you think you do not know, I have to cast aspersions on your intellect. It is a clear fact. Now six months have passed You enlighten me. There is a vacuum now.

రా.7.30

You enlighten me. Six months have elapsed.There is a vacuum now. That ordinance has become infructuous. Who is governing us in this respect? The month of August also has expired. The Assembly is in Session now. Are you, now, issuing another Ordinance? Constitutionally, you cannot issue another Ordinance.Then, why did you withdraw your Bill? What is the need to withdraw Bill No.24 of 2000?You made a mess of the whole thing. The Father of the Nation envisaged local self-government. What has been happening over here now? Are you going to bring another Bill to hold the elections? For the last nine years elections to the MCH were not held. Why did not you hold the elections? You know that BJP and MIM will sweep the elections if elections are held. You hold the elections. BJP will come second to MIM. Similarly, other municipal elections are not held.For co-operative elections also another requirement like bank account is added. Where are you going now?

Sir, this Government wants more federalism. You talk about federalism. But, you have forgotten the point of local self-government. I request the Minister that let him speak about the point raised by the Hon'ble Member, Dr. Mysoora Reddy. He has rightly pointed out that there is constitutional break-down.

(Interruptions)

CHAIRMAN: No running commentary. Please resume your seat. When chance comes to you then, you may explain. Mr. Owaisi, please continue.

డా.ఎం . వి. మైసూరారెడ్డి ః– రాజ్యాంగం నుంచి డీవియేట్ అయ్యారా? అడిగేది దాన్ని గురించి .

SRI K. VIDYADHARA RAO: Sir, my good friend Mr. Owaisi was referring to Mr. Mysoora Reddy regarding conduct of elections. I still hold on my stand that the Congress Party has no moral right to defend themselves as far as conducting of elections to the local bodies is concerned. T hey have no right to blame us. It is TDP and TDP alone, which has been conducting elections to the local bodies regularly. It is the Congress Party that took shelter in co-operative elections by appointing two directors through back door. The TDP when it came to power wiped out that system and conducted free and fair elections and got persons elected through the mandate of the people.Mr. Owaisi should know that even now, we stand and we are committed to conduct elections. We will be conducting elections in the near future and my friend who made the naked allegations will be proved to be wrong.

డా. ఎం . వి. మైసూరారెడ్డి ః– స్పీకర్ సర్, 73, 74 రాజ్యాంగ సవరణ తెచ్చింది మా పార్టీయే.

( అంతరాయం )

వాళ్ల పరిజ్ఞానానికి నమస్కారం పెట్టాలి. కాకపోతే నేను చెప్పేది, పంచాయతీ రాజ్ యాక్టు తెచ్చింది కూడా మేమే. అయితే, ఇప్పుడడిగేది ఒకటి, సమాధానం చెప్పేది వేరేది. కానిస్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ జరిగిందా అని అడుగుతున్నాను. దానిని గురించి పక్కకు పోయి షెల్టర్ తీసుకోవడం తప్పు . కానిస్టిట్యూషను ఎమెండుమెంటు అయినాక 5 సంవత్సరాలకొకసారి ఎన్నికలు జరగాలి. కాని, ఎన్నికలంటూ జరిగితే, అవి రామారావు గారు జరిపారు. కాని చంద్రబాబునాయుడు గారి కింద ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మాత్రం కాదు.

SRI K. VIDYADHARA RAO: My good friend, Mysoora Reddy, should know that recently elections to the local bodies were held. The municipal elections also took place on schedule. We know already that Panchayathi Raj reservations are going on and the elections will be held soon. As righty said that ...

(Interruptions)

I am not trying to deviate from the subject. He cleverly raised the issue. When allegations are made and when I was answering he said that we took shelter.Is it not a fact that Congress Party never had the courage to hold elections to the local bodies? After late Sri Rajiv Gandhi they never held elections and the constitutional amendment also they did not bring in. After the constitutional amendment what did they do in Andhra Pradesh?My good friend, Mr. Samarasimha Reddy how length of time did he take to ratify the act by the Andhra Pradesh Legisative Assembly? After that did they conduct elections? On

some execuse or the other - on some lame execuse they always postponed and they had never the courage and the result was that they did face the people and they knew what the result was.

డా.ఎం. వి మైసూరారెడ్డి :– సార్, నాకు తెలియడం లేదు. తెలుగుదేశం పార్టీ పెట్టక ముందు సమితి ఎలక్షన్సు, జడ్‌పి ఎలక్షన్సు, పంచాయతీరాజ్ వ్యవస్థలను పరిపుష్టం చేసింది కాంగ్రెసు పార్టీయే. ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోతే నేనేమీ చెప్పలేను. పంచాయతీరాజ్ వ్యవస్థను పరిపుష్టం చేయడం, కోఆపరేటివ్ మూవ్‌మెంటు కాంగ్రెసు పార్టీ హయాములోనే జరిగాయి. కాలపరిమితి లేకపోయినప్పటికీ ఎన్నికలు జరిగాయి. It is a serious allegation on our Party.

SRI ASADUDDIN OWAISI: Sir, as far as my memory tells me it was the former Prime Minister of India, the late Sri Rajiv Gandhi who questioned the authenticity of democratic system in so far as it concerned the local bodies. He observed that 5,500 Members of the State Legislative Assemblies and the Parliament were deciding the fate of 900 million people of India. Consequently, 73rd and 74th amendments were brought in.In 1994 Vittal Committee was appointed. In 1994 Panchayathi Raj elections were held when you were in power.In the Bill which you have withdrawn you said that this particular thing has become superfluous. It was convenient for you. I am not saying NTR is different. Yes.You are rightful successor of the late N.T. Rama Rao. Sri Chandrababu Naidu was the Finance and Revenue Minister during 1994 when the Panchayathi Raj elections were held. Now, you are saying that it has become superfluous. You did not realise this thing at that time. That is why, I am saying that you are playing around. You are not really interested in the grassroots democracy. We want grassroots democracy to survive. We want the people to come up. But, you are not interested in that.

(Interruptions)

If you want to say anything you stand up and say.

SRI K. VIDYADHARA RAO: Sir, since my friend has cast allegations on the Government I would like to set the record straight. He says that the Act which has been implemented during 1994 has become superflous. How it has become superfluous now? My good friend knows and many Members are very well aware that at the time when the amendment was brought in and when we were in the Opposition we tried to raise objections late in the night at 9.30 PM the then Minister requested us by saying that since it was accepted all over the country it was only *fait accompli* that we approved or not we have approved the amendment. Now, there is re-thinking. All over the country, five States have not conducted elections for the local bodies. That is why, on that score we are going to conduct. It is not that we have no commitment or faith in local bodies. They are very well aware that recently, municipal elections were held to the municipalities. They are also aware that even if we have power to appoint or nominate persons to the self-help groups like Water Users' Associations, Vana Samrakshna Samithis,

School Education Committees we conducted elections for them because we have faith. We felt that there should be decentralisation of power and that the people should be involved in the day-to-day administration of the local bodies. We have conducted elections at every stage. In these circumstances, where is the question of running away? Did they have courage to conduct elections? Including the period of late Sri T. Anjaiah for a distant span of time of 15 to 16 years there were no elections. It is only TDP after coming to power conducted elections to the local bodies. They have to bear this in their minds.

రా7.40

డా. ఎం .వి.మైసూరారెడ్డి : అధ్యక్షా, స్పెషల్ ఆఫీసర్సును వేసేదానికి ఆర్డినెన్సు తెచ్చారు.6 నెలు దాటి పోయింది,బిల్లు రాలేదు. దాని గురించి చెప్పమంటే మంత్రిగారు ప్రక్కదారి పట్టిస్తున్నారు. సమస్యను ప్రక్కదారి పట్టించేందుకు తెలుగు దేశం పార్టీ మంత్రులకు బాగా అలవాటు అయిపోయింది.

CHAIRMAN:When Mr.Owaisi said that it is something like in Bihar then, the whole controversy came up.Mr. Owaisi, please continue.

SRI ASADUDDIN OWAISI: Sir, I respect Mr. K. Vidyadhara Rao a lot. Just I want to remind him. He is saying that electins were held for School Education Committees. Fine. I do not disagree. Similarly, you hold municipal elections. If you are so brave enough you hold elections to the MCH. Why don't you hold elections to the MCH? You have raised the point. I am questioning you.

CHAIRMAN: No challenges.

SRI T. DEVENDER GOUD: Sir, they went to the Court and because of their Court case we were not able to conduct elections to the MCH. Mr. Owaisi must know it.

SRI ASADUDDIN OWAISI: Sir, he is the Home Minister. He should speak in a responsible way. We have gone to the Court in January, 1995. The order came on 30th January,1995.You know what was the order? Before you stand up to speak you kindly go through the records. Do not speak for the sake of records. The Hon'ble High Court gave direction to the State Government asking for the constituencies of the municipal wards to be delimited on the basis of the population proportionately. They used the word 'proportionately'. It is there. For five years you are not able to delimit the constituencies on the basis of the High Court order. Who is responsible? Is it because of your hi-tech governance? You have not delimited the constituencies on the basis of the population proportionately. You are telling MIM to go through the records.Coming to the High Court Judgement ... if you do not

have the judgement I will supply a copy of the judgement tomorrow.You can go through it. It is there in the Office of the MCH. Our stand is very clear.

CHAIRMAN: Mr.Owaisi, you have sufficiently deviated. Come to the subject.

SRI ASADUDDIN OWAISI: He has raised the point and I am clarifying. I have not deviated. My last point is that I would like the Hon'ble Minister for Legislative Affairs to reply. He is the most qualified person. He has LL.B Degree. He was the Speaker of the Tenth Legislative Assembly. He has been a senior Member and he is now the Legislative Affairs' Minister. Please correct me if I am wrong. In the light of the 73rd Constitutional Amendment the Ordinance which you have promulgated is unconstitutional. Okay. Let it be. But, ever since, six months have elapsed. Can the Government promulgate another Ordinance? Constitutionally, you cannot. That is the question which has been asked over here. Your Collector is working as the Special Officer. What is there? There is a big vacuum. He(Dr.M.V. Mysoora Reddy) has rightly pointed out that there is constitutional break down. You answer that.

Regarding the contents of the Bill we welcome them. But, as the Bill pertains to holding of elections we have raised these points. We have a right to know from the Government that in the light of the constitutional break-down what steps they are going to take. It is a simple thing. Let the Minister specifically answer this point.

శ్రీ ఎస్. చంద్రమోహన్‌రెడ్డి: అధ్యక్షా, శాసన సభలకు వేరుగా స్థానిక సంస్థలకు వేరుగా ఓటర్ల లిస్టులు తయారు చేస్తూవుంటారు. ఈ రోజు శాసనసభకు స్థానిక సంస్థలకు 18 సంవత్సరములు మాత్రమే వయస్సు ఉన్నప్పటికి అనవాయితిగా రెండు లిస్టులు తయారు చేసేవారు. ఈ బిల్లు ద్వారా శాసనసభకు ఓటర్ల లిస్టులు తయారు చేస్తే అదే స్థానిక సంస్థలకు వర్తిస్తుంది . ఈ బిల్లు తేవడం ఎంతో ముదావహం . దీని వలన ఖర్చు తగ్గుతుంది, అనుఉత్పాదక వ్యయాన్ని తగ్గించడానికి ఇది ఒక చర్య అని మనవిచేస్తున్నాను. శాసన సభ ఎన్నికల్లో బూత్సు ప్రకారంగా ఓటర్ల లిస్టులు తయారు చేస్తారు. పంచాయితీ ఎన్నికల్లో దానికి భిన్నంగా చిన్న చిన్న పంచాయితీలకు సపరేట్‌గా ఓటర్ల లిస్టులు తయారు చేస్తారు. రెవెన్యూ పంచాయితీ హెడ్ క్వార్టర్సుకు శాసనసభ ఎన్నికల బూత్సు ఉంటాయి, చిన్న గ్రామం నుంచి రెవెన్యూ గ్రామానికి వెళ్లి ఓటు చేయవలసి వుంటుంది. శాసనసభ ఓటర్ల లిస్టును బట్టి వెళ్లవచ్చు కాని 300,400 ఓట్లు ఉండే పంచాయితీలకు ఓటర్సును అనుసరించి సపరేట్‌గా ఓటర్సు లిస్టు తయారు చేయవలసిన అవసరం ఉంటుందని నేను భావిస్తున్నాను. అధికార వికేంద్రీకరణకు స్థానిక సంస్థలను బలోపేతం చేసేందుకు ఫండ్సు యాలకేషన్‌కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొంటున్నాయి. అవినీతిని అరికట్టడానికి ఈ బిల్లు తేవడం చాలా సంతోషం . మిస్‌అప్రాప్రియేషన్ చేసిన వారు రుజవు అయిన పక్షంలో వారు ఎన్నికల్లో పోటీ చేయకుండా చేసే పరిస్థితి ఈ బిల్లు ద్వారా వస్తుంది. ఇప్పటికి అనేక మంది సర్పంచులు కాల పరిమితి అయిపోయిన తరువాత రికార్డ్సు హ్యాండ్‌ఓవర్ చేయకుండా సర్‌చార్జీ ఆర్డర్స్ పాస్ అయిన తరువాత వాళ్ల మీద చర్య తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలం అవుతుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. రాష్ట్ర వ్యాప్తంగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం అవుతున్నాయి. చక్ పవర్ ఉంది కాబట్టి డ్రాచేసి ఖర్చు పెట్టకుండా ఉండే సర్పంచులు చాలామంది ఉన్నారు. ప్రభుత్వం ఆ డబ్బును రాబట్టుకోడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పి ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. ఎన్నికల ఖర్చు మీద

ఎన్నికల కమీషన్ విధించిన పరిమితులు వైలేట్‌చేస్తే 3 సంవత్సరాలు ఎన్నికల్లో పోటీ చేసేదానికి అనర్హులు అవుతారని ఈ బిల్లు తెల్పుతున్నది. ఫ్యాక్షన్ విలేజస్‌లో వెయ్యి, రెండు వేల జనాభా వున్నా పంచాయితీలలో 5,10 లక్షల రూపాయలు అభ్యర్థులు ఖర్చు పెట్టే పరిస్థితులు ఉన్నాయి. వాటిని కంట్రోల్ చేయవలసిన అవసరం వున్నది. ఈ రోజు అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నా ఎక్కడా కూడా ఎన్నికల కమీషన్ నిర్ణయించిన దాని కంటే మించి ఖర్చు పెట్టినా అనర్హులుగా ప్రకటించిన పరిస్థితులు కన్పించడం లేదు. చట్లాలు చేస్తున్నా వాటిని ఇంప్లిమెంటు చేయడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది. ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ తేవడం ఎంతో సంతోషించ తగిన విషయం . ఈ ఎమెండుమెంటు బిల్లును నేను మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను.
రా.7.50

అధ్యక్షా, వార్డ్ మెంబర్స్‌ను ఎన్నికల రిటర్న్స్ ఫైల్‌చేసేదాంట్లో నుండి ఎగ్జంప్ట్‌చేయాలి. ఆవిధంగా చేయకపోతే వార్డ్ మెంబర్స్ రూల్స్ ప్రకారం ఎలక్షన్ ఎక్స్‌పెండిచర్ ఫైల్‌చేయలేకపోతే వారందరూ మూడు సంవత్సరాలు అనర్హులుగా అవుతారు. కాబట్టి వార్డ్ మెంబర్స్‌ను మాత్రం దీనినుండి ఎగ్జంప్ట్ చేయాలని మీద్వారా మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహయ్య: అధ్యక్షా, నేను ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేసేముందే చెప్పాను. ప్రధానంగా నాలుగు మాసాలుగా ఒక నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకుపోతున్నట్లుగా కనిపిస్తుంది. ఎన్నికల వ్యయం, ఎలక్ట్రానిక్ మీడియా, ఎన్నికలలో ఉన్న నిబంధనలు, మెంబర్స్ లిస్ట్‌కు సంబంధించి తమరిద్వారా ప్రభుత్వానికి మనవిచేసేదేమంటే ఈ బిల్లును మేము స్థూలంగా బలపరుస్తాము. అయితే విస్తారమైన సంస్కరణలు తీసుకురావటానికి వీలుగా ఈ బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపించాలి. 73, 74 రాజ్యాంగ సవరణల ప్రకారం క్రమం తప్పకుండా పంచాయితీరాజ్ ఎన్నికలు నిర్వహించాలని రాజ్యాంగంలో నిర్దేశించబడింది. దురదృష్టవశాత్తు ఈ శాసనసభద్వారా మనం ఒక రిజల్యూషన్ పాస్‌చేసినప్పుడు నేను మాపార్టీ పక్షాన వ్యతిరేకించాను. జడ్.పి.టి.సి.లు, ఎమ్.పి.టి.సి.లు అదనంగా ఉండటంవలన పొట్లాటలు జరుగుతున్నాయనడం సరైనది కాదు. ఇది జాతీయంగా ఉన్న సమస్య. దీనిని అడ్డుపెట్టుకుని ఎన్నికలు జరపకుండా రాజ్యాంగప్రక్రియకు విఘాతం కల్పిస్తున్నారని చెప్పాము. ఇదే విషయాన్ని మన ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ కూడా ధృవీకరించింది. ఈ విషయాన్ని గమనించాలి. ఈ బిల్లుకు సంబంధించి నేను తమరిద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకురాదలచిందేమంటే యాక్ట్‌ను చాలా స్ట్రెంగ్థెన్ చేస్తామని, అవినీతికి సంబంధించి అప్రూవ్‌డ్ పర్సన్స్ మీద యాక్షన్ తీసుకుంటామని చెబుతున్నారు. ఇటువంటి సంఘటనలు నేటి చరిత్రలో ఎప్పుడైనా జరిగాయా? శాసనసభ ఎన్నికల సందర్భంలోగాని, స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంలోగాని ఎన్నడూ జరగలేదు. ఇప్పుడు పాలకపక్షం స్థానికసంస్థల అవినీతికి సంబంధించిన ఎకౌంట్స్ సబ్‌మిట్ చేసే విషయంలో చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. ఇక్కడ ఒకటి మాత్రం అందరూ ఆలోచించాలి. ''గాజుమేడలో ఉండి మంది మీదకు రాళ్లు విసురుతున్నట్లు''గా ఉంది పాలకపక్షం చేస్తున్నది. పంచాయితీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయాలని, విస్తృతమైన అధికారాలు ఇవ్వాలని ప్రభుత్వం అనేకమార్లు జపం చేస్తూ వచ్చింది. 29 అంశాలను స్థానికసంస్థలకు డెలివర్‌చేస్తున్నట్లుగా చెప్పారు. కాని అది మాత్రం కార్యరూపం దాల్చలేదు. దానికి కారణం తెలియదు. పైగా స్థానికసంస్థలంటే మాకు తప్ప ఇంకెవరికీ భక్తిలేదని అంటున్నారు. గౌరవసభ్యులు స్థానికసంస్థలకు సంబంధించిన అనేక విషయాలు తెలియచేశారు. ఉన్న వాస్తవం అధికారపక్షంలో ఉన్న మీకు, ప్రతిపక్షంలో ఉన్న మాకూ తెలుసు. అదేమంటే ఈరోజు నోడల్ అధికారులనే పేరు మీద వ్యవస్థ ఒకటి పెట్టారు. దానిద్వారా స్థానికసంస్థల అధికారాలన్నింటినీ బైపాస్ చేశారు. స్థానికసంస్థల అధికారాలను ఏదోరకంగా హరించటం జరుగుతోంది. కాని దాని పేరు మీద జపం చేయటం మాత్రం జరుగుతూనే ఉంది. ఇది ప్రభుత్వం గమనించాలి. స్థానికసంస్థలు ఈ రకమైన బాధలను అనుభవిస్తున్నాయి.

ట్రైబల్ ఏరియాస్‌కు సంబంధించిన సమస్య ప్రధాన సమస్య ఇందులో ఇమిడి ఉంది. ట్రైబల్స్ సమాజానికి దూరంగా ఉన్నారు. స్థానికసంస్థలంటే ఏమిటో, పరిపాలన అంటే ఏమిటో పూర్తిగా తెలియనివారు వారు. కోర్టు అడ్డంగా ఉందంటూ

పుణ్యకాలం 5 సంవత్సరాలూ వెలిబుచ్చారు. సరైన పద్ధతిలో కోర్టుకు ఇవ్వవలసిన వివరణ ఇచ్చి ట్రైబల్ ఏరియాస్‌కు ఇవ్వవలసిన..................

(అంతరాయం)

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, రూల్ 119 చాలా క్లియర్‌గా ఉంది. ఏదైనా బిల్లు సభలో ప్రవేశపెట్టినప్పుడు ఆ బిల్లు క్లాజెస్ ఏవైతే ఉన్నాయో వాటి మీద డిస్కస్‌చేయాలి. ఈ బిల్లులో ఉన్న ఆర్.ఓ.పి. యాక్ట్ ప్రొవిజన్స్ ఉన్నాయి. ఎలక్షన్ ఎవిడెన్స్ ఏవైనా ఉన్నట్లయితే కోర్టులో పరిశీలించటానికి అవకాశం ఉంది. ఎలక్టొరల్ లిస్ట్ తయారుచేయటంలో అసెంబ్లీ కాన్‌స్టిట్యుయెన్సీ పరిధి అప్లై అవుతుంది. డిఫరెంట్‌గా అప్లై అవ్వాలని, అదేవిధంగా డిఫరెంట్ డేట్ కూడా పెట్టాలని ఇందులో ఉంది. దీంట్లో ఉన్న క్లాజెస్‌ను సపోర్ట్ చేస్తూగాని లేక రిజెక్ట్ చేస్తూగాని మాట్లాడాలి తప్ప అన్ని ఇస్యూస్‌లోకివెళ్లి మాట్లాడటం మంచిది కాదు. పంచాయితీరాజ్ సబ్జెక్ట్‌కు లిమిట్ ఉండదు. దీని స్కోప్ చాలా విస్తృతమైనది. ఇప్పటికే 8.00 గంటలు అయినది. ఇంకా మూడు బిల్స్ ఉన్నాయి. అవి కూడా పాస్ అవ్వాలి.

శ్రీ ఎన్. నరసింహయ్య: గౌరవ మంత్రిగారు చెప్పిన విషయం వాస్తవమే. కాని ఇతర సభ్యులందరూ చెప్పిన విషయాన్నే నేను కూడా చెప్పాను, అధికారాలు బైపాస్ చేస్తున్న విషయం చెప్పానుగాని మరొకటి కాదు. ట్రైబల్స్ విషయంలో కూడా అదే చెప్పాను. వార్డ్ మెంబర్స్ ఎలక్షన్‌లో శాసనసభకు ఉన్న ఓటర్ల లిస్ట్‌ను ఒప్పుకునేట్లుచూడాలి. క్రొత్తగా చేర్చుకోవలసిన ఓటర్లను కూడా ఆలస్యంచేయకుండా చేర్చాలి. అది జరగకుంటే నష్టం జరిగే పరిస్థితి వస్తుంది. ఇంతేకాకుండా ఎలక్ట్రానిక్ యంత్రాలను వాడతామని చెబుతున్నారు. ఎక్కడైతే పోలింగ్‌బూత్‌లలో కనీసం ఏజంట్స్‌ను కూడా కూర్చోనీయని పరిస్థితులు ఉన్నాయో దయచేసి అక్కడ వీడియో రికార్డింగ్ ఎక్విప్‌మెంట్ ఏర్పాటుచేయండని చెప్పాము. ఏదిఏమైనప్పటికీ ఈ బిల్లు ఉద్దేశించిన సంస్కరణలు తీసుకరావాలంటే అన్ని అంశాలు విస్తృతంగా చర్చించాలి. అందువలన సెలెక్ట్ కమిటీకి ఈ బిల్లును పంపాలి తప్ప దీనిని యధాతథంగా పాస్ చేసుకుంటే నష్టం జరుగుతుందని మేము సి.పి.ఎం. పక్షాన భావిస్తున్నాము.

శ్రీ పి. శ్రీనివాసరెడ్డి: అధ్యక్షా, గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు, ఓవైసిగారు, చంద్రమోహనరెడ్డిగారు, నరసింహయ్యగారు ఈ బిల్లుగురించి చాలా విషయాలు చెప్పారు. గౌరవసభ్యులు మైసూరారెడ్డిగారు మాట్లాడుతూ ఓటర్ల లిస్ట్ రెవెన్యూ విలేజ్ ప్రకారం ప్రకారం కాకుండా గ్రామపంచాయతీవారీగా ఏవిధంగా చేస్తారని అన్నారు. స్థానికసంస్థల ఎన్నికల కోసం ఖచ్చితంగా ఓటర్ల లిస్ట్‌ను గ్రామపంచాయితీవారీగా బైఫర్‌కేట్ చేసి నోటిఫికేషన్ చేయటం జరుగుతుందని మీ ద్వారా వారికి తెలియచేస్తున్నాను.

రా.8.00

అదేవిధంగా ఎన్నికల్లో నిలబడే వ్యక్తి వ్యయ నియంత్రణ గురించి తెలుసుకోకపోతే ఇబ్బందుల పాలవుతారని అంటున్నారు. దీని ముఖ్య ఉద్దేశ్యమేమంటే గ్రామ పంచాయితీలకు ఈనాడు నిస్వార్థంగా, నిజాయితీతో పనిచేసే వ్యక్తులు రావాలని, ఎన్నికల్లో విపరీతంగా ఖర్చుపెట్టి దాన్ని రాబట్టుకోవడానికి దురుద్దేశపూర్వకమైన చర్యలు తీసుకోవడానికి అవకాశం వుంది కాబట్టి ఎన్నికల వ్యయంపై నియంత్రణ పెట్టడం జరిగింది. ఈవిషయాన్ని ఎన్నికల్లో నిలబడే వ్యక్తి తెలుసుకోవలసిన బాధ్యత వుంది.

అదేవిధంగా కొంతమంది సభ్యులు మాట్లాడుతూ, ఎన్నికలు జరపడానికి ప్రభుత్వానికి చితుశుద్ధి లేదని అన్నారు. ఈ విషయంలో చిత్తశుద్ధి తెలుగుదేశం ప్రభుత్వానికి లేదో లేకపోతే వారికి లేదో ఆలోచిస్తే తెలుస్తుంది. గతంలో వారు పరిపాలనలో

వున్నపుడు 14 సంవత్సరాలైనా ఎన్నికలు జరుపలేదు. 1989లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పార్టీ 1992లో ఎలక్షన్స్ డ్యూ వున్నప్పటికీ జరపకుండా, 1994లో తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఎన్నికలు జరపనటువంటి విషయం బహుశా వారికి గుర్తు లేదేమోనని మనవి చేస్తున్నాను. స్థానిక సంస్థలను బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో, 1995లో అధికారంలోకి వచ్చిన తెలుగు దేశం ప్రభుత్వం వెంటనే ఎన్నికలు జరిపిన విషయాన్ని ఈసందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. స్థానిక సంస్థలకు ప్రత్యక్ష ఎన్నికలు జరపడానికి నిర్ణయం తీసుకుని, పకడ్బందీగా జరిపి, వాటిని బలోపేతం చేసిన విషయాన్ని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా ఎన్నికల ప్రచారానికి సంబంధించిన ఎక్స్‌పెండిచర్ విషయం గురించి గౌరవసభ్యులు అడిగారు. దీని విషయంలో అధికారంలో వున్న పార్టీ అయినా, ప్రతిపక్షంలో వున్న పార్టీ అయినా అందరూ ఒకేవిధంగా చేయవలసి వుంటుంది. మొన్న జరిగిన శాసనసభ ఎన్నికల్లో చూశాం, ఒక పార్టీ ప్రచారం కోసం, పోస్టర్స్ కోసంగాని, బ్యానర్స్‌గాని, జండాలుగాని ఏ అభ్యర్థి పేరు లేకుండా కామన్ పోస్టర్స్ ప్రింట్ చేసినపుడు, అవి ఒక ప్రత్యేకమైన అభ్యర్థికి వర్తించవు కాబట్టి, ఇదే పద్ధతి స్థానికసంస్థలకు కూడా వర్తిస్తుందని తెలియజేస్తున్నాను.

స్పెషల్ ఆఫీసర్స్ నియామకానికి సంబంధించిన ఆర్డినెన్స్ గురించి సభ్యులు అడిగారు. కాంగ్రెస్ పార్టీ రెండు నాలుకల ధోరణితో వ్యవహరిస్తోంది. ఐదంచెల పద్ధతిని మూడంచెల పద్ధతిగా మార్చడానికి ఇదే సభ ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని గౌరవసభ్యులు మరచిపోయారా? అని అడుగుతున్నాను. ఐదంచెల పద్ధతిలో వున్న ఇబ్బందులను, నష్టాలను దృష్టిలో పెట్టుకుని 73వ ఆర్టికల్ యధాతథంగా వుండే విధంగా సవరణ చేయాలని కోరుతూ ఈ శాసనసభ ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపడం జరిగింది, అయితే వీరు రాష్ట్ర స్థాయిలో ఒక మాట మాట్లాడి, జాతీయ స్థాయిలో– ఢిల్లీలో మరొక మాట మాట్లాడుతూ, సవరణ కేంద్రం ఆమోదం పొందకుండా ప్రయత్నం చేశారు. స్థానికసంస్థలకు మూడంచెల పద్ధతిపెట్టి ఎన్నికలు జరపాలనే ఉద్దేశ్యంతో ఈ ఆర్డినెన్స్‌ను తీసుకరావడం జరిగింది, ఎన్నికలు జరపడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. జిల్లాపరిషత్‌లకు, మండల పరిషత్‌లకు సంబంధించిన ఈ స్పెషల్ ఆఫీసర్స్ కంటిన్యూ అవుతారా? అని గౌరవ సభ్యులు అడిగారు. ఈ స్పెషల్ ఆఫీసర్స్‌కు సంబంధించిన ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చిన తర్వాత, స్పెషల్ ఆఫీసర్స్‌ను కంటిన్యూ చేయాలని హైకోర్టు చెప్పిన విషయాన్ని గౌరవ సభ్యులకు గుర్తు చేస్తున్నాను. ఇదేవిషయంపై సుప్రీం కోర్టు కూడా హైకోర్టు తీర్పును సమర్థిస్తూ, కలెక్టర్లను, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్స్‌ను స్పెషల్ ఆఫీసర్స్‌గా కంటిన్యూ చేయాలని చెప్పిన విషయాన్ని ఈసందర్భంగా గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

రామకృష్ణారెడ్డిగారు మాట్లాడుతూ, చట్టాలను సరిగా అమలు చేయాలన్నారు. చట్టాల అమలు విషయంలో ఈప్రభుత్వం వెనకంజ వేసే ప్రసక్తే లేదని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. స్థానికసంస్థలకు పోటీ చేసే వారికి ముగ్గురు పిల్లలకంటే ఎక్కువ ఉండకూడదనే విషయాన్ని కూడా గౌరవ సభ్యులు చెప్పారు. 1995లో జరిగిన ఎన్నికల సమయంలో కూడా ఈ నిబంధన వుంది, సాక్ష్యాధారాలతో, ఆ పిల్లల జన్మపట్టికలు వగైరా వివరాలతో ప్రభుత్వ దృష్టికిగాని, అధికారుల దృష్టికి గాని తీసుకొస్తే, అలాంటి వారిపైన చర్యలు తీసుకుని, భవిష్యత్తులో మళ్లీ అది పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు గురించి చెప్పారు . స్థానిక సంస్థలకు మంచి వాళ్లు రావాలనే ఉద్దేశ్యంతో, గ్రామ పంచాయితీల నిధుల దుర్వినియోగం కాకుండా వుండాలని ఈ సీలింగ్‌ను పెట్టడం జరిగింది. తర్వాత బైఫర్‌కేషన్ గురించి కూడా సభ్యులు చెప్పారు, ప్రస్తుతానికి దానిగురించి ఎటువంటి ఆలోచన లేదు, బైఫర్‌కేషన్ చేయడానికి వీలు పడదని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

అదేవిధంగా స్థానికసంస్థల్లో రిజర్వేషన్ల గురించి చెప్పారు. ఈనాడు స్థానిక సంస్థలకు సంబంధించి మండలాన్ని యూనిట్‌గా తీసుకోవడం జరుగుతోంది. పాప్యులేషన్ బేసిస్ మీద రిజర్వేషన్ కేటాయించడం జరుగుతుంది. ఎస్.టి.లకు రిజర్వ్ చేయబడిన స్థానాన్ని మళ్లీ వారికే ఇవ్వకుండా వేరే క్యాస్ట్ వాళ్లకు కేటాయించడం, అదేవిధంగా ఎస్.సి .లకు రిజర్వ్ చేయబడిన స్థానాన్ని మళ్లీ వారికే ఇవ్వకుండా వేరే క్యాస్ట్ వాళ్లకు, బి.సి..లకు కేటాయించిన స్థానాన్ని వేరే వారికి, ఓ.సి.లకు కేటాయించిన స్థానాన్ని ఇతరులకు రిజర్వ్ చేయడం, ఈవిధంగా రొటేషన్ పద్ధతిలో స్థానాలను కేటాయించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

ఓటర్స్ నమోదు గురించి కూడా అడిగారు. నోటిఫికేషన్ జారీ చేసే తేదీ వరకు కూడా ఓటర్స్ నమోదు చేసుకోవచ్చు. ఎన్నికలు కచ్చితంగా షెడ్యూల్ ప్రకారమే జరుగుతాయి. తెలుగుదేశం ప్రభుత్వం మొదటి నుంచీ కూడా ఇదే చెబుతోందని తెలియజేస్తున్నాను. స్థానిక సంస్థలకు ఎన్నికలు జరపడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంది, ఇటీవల మున్సిపల్ ఎన్నికలు జరిపాము , మిగతా వాటికి కూడా సక్రమంగానే ఎన్నికలు జరుగుతాయని మనవి చేస్తున్నాను.

చంద్రమోహన్‌రెడ్డి గారు రెండు విషయాలు చెప్పారు. నిధుల దుర్వినియోగం గురిం చి చర్యలు తీసుకోవాలని చెప్పారు. జెఆర్‌వై, 10 వ ఫైనాన్స్ కమిషన్ నిధులు గాని, ఏ నిధులు వచ్చినా అవి దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకొంటాం, వాటిని దుర్వినియోగం చేసే వ్యక్తులు ఎంతటి స్థాయిలో వున్నా, వారి మీద చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. వార్డ్ మెంబర్‌యొక్క ఎలక్షన్ ఖర్చుకు మినహాయింపు ఇస్తే బాగుంటుందని ఆయన అన్నారు . సర్పంచుకు సీలింగ్ పెట్టి వార్డ్ మెంబర్‌కు సీలింగ్ పెట్టకపోతే బాగుండదని, ఎందుకంటే సర్పంచ్‌కు, వార్డ్ మెంబర్‌కు ఒకేసారి ఎలక్షన్ జరుగుతుంది కాబట్టి సర్పంచ్ తాను ఖర్చు పెట్టకుండా, వార్డ్ మెంబర్‌తోటే ఎక్కువ ఖర్చు పెట్టించే అవకాశం వుంది కాబట్టి పైస్థానుంచి క్రింది స్థాయి వరకు సీలింగ్ పెట్టాలని ఉద్దేశ్యంతో ఆవిధంగా చేశాము.

రా.8.10

ఈ సీలింగును టాప్ టు బాటమ్ వరకు పెట్టడానికి ఉద్దేశ్యం వుందని గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను . గౌరవ సభ్యులు శ్రీ ఎన్ . నర్సింహయ్య మాట్లాడుతూ, 5 టైర్ సిస్టమ్ పెట్టనవసరం లేదన్నారు . 3 టైరు సిస్టమ్ ద్వారా ఎన్నికలు మార్చిలో జరపడానికి ఆనాడు ప్రభుత్వం ఆలోచించింది . దానికి గౌరవసభ కూడా ఏకగ్రీవంగా ఆమోదము తెలుపడం జరిగింది . డీవియేషన్ గురించి ఈనాడు ఎలక్షన్ కమీషన్ తప్పనిసరిగా చర్యలు తీసుకుంటుందని మీద్వారా మనవిచేస్తున్నాను . ఇంకా కొన్ని విషయాలు చెప్పారు . వాటి జోలికి నేను పోదల్చుకోలేదు . ఈ ఎమెండుమెంటు గురించి చర్చ జరుగుతున్నది కాబట్టి, వాటి జోలికి పోవడం లేదు . నాలుగు ప్రధాన అంశాలు స్థానిక సంస్థలకు సంబంధించి గౌరవ సభ్యులు అనేక సూచనలు కూడా ఇచ్చారు . ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎన్నికలు జరుపుతుందని తెలియపర్చుకుంటూ ఈ అంశాలను అందరు ఏకగ్రీవంగా సవరణను ఆమోదించవలసిందిగా కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను .

డా . ఎం వి . మైసూరారెడ్డి :- మేము అడిగిన విషయాలకు మంత్రిగారు కప్పదాటు వేశారు . అసలు సమస్య జోలికి పోకుండా మంత్రిగారు ఏదో చెప్పారు . కాంగ్రెసుది కప్పదాటు వైఖరి అన్నారు . నేను సూటిగా అడుగుచున్నాను . స్పెషల్ ఆఫీసర్స్ వాలిడిటి ఉందా లేదాయని అడిగాము . దాని గురించి చెప్పకుండా, ఏదో చెప్పారు . ఇప్పుడు మేము అడిగింది ఏమిటంటె, 73 –74 వ అమెండ్‌మెంట్స్ గురించి చెపుతున్నారు . ఎప్పుడు 73 74 ఎమెండుమెంట్సు జరిగింది? 74 ఎమెండుమెంటు అయిన తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత 5 సంవత్సరాల తరువాత దానికి డైరెక్టు ఎన్నికలు జరుపడానికి ఎందుకు ప్రయత్నం చేయలేదు . తీరా పంచాయతీల

ఎన్నికల సమయం వచ్చినప్పుడే ప్రత్యక్ష ఎన్నికలు కావాలని గుర్తుకు వచ్చిందా? మంత్రిగారు మాట్లాడేదాంట్లో ఏమైనా న్యాయం వుందా? మేము అంటెనేమో బాధపడతారు. రెజల్యూషన్ పాసు చేసినంతమాత్రాన ఎమెండుమెంటు ను పాసు చేయిస్తామని హామీ ఇచ్చామా? మీరు పాసు చేయించకపోవడం మీ చేతగానితనం. మీరు ఎందుకు తెచ్చారు ఎమెండుమెంటు – ఎమెండుమెంటు ప్రకారం – కాన్స్టిట్యూషన్ ప్రకారం 5 సంవత్సరాలలో ఎన్నికలు జరుపాలి. కాలయాపన చేసి, నిద్ర పోయారు. ఎన్నికల సమయం ఆసన్నం అయినప్పుడు ఒక రెజల్యూషన్ పాసు చేసి, పార్లమెంటు మీద వేసి, అడ్డుపడుతున్నారు. అది ఒక కుంటిసాకుగా చెప్పిడం అన్యాయమైన విషయం .. సభను తప్పుతోవ పట్టిస్తున్నారు. మంత్రిగారు ఈ సభలో సత్యదూరమైన విషయాలను చెబుతున్నారు. దీనిని ఈ సభ ఆమోదించడం అన్యాయమైన విషయం. ఏమాత్రం కూడా మంచి సాంప్రదాయం కాదు. హైకోర్టుకు వెళ్లినది ఎవరు? మంత్రిగారిని చెప్పమనండి?

(అంతరాయం)

మంత్రిగారు పాట వల్లించినట్లు వల్లించారు. మంత్రిగారి దగ్గర కూలంకషంగా సమాచారం వుండాలి. ఎలక్షన్ కమీషనర్ వెళ్లారా? 5 సంవత్సరాలు కాలపరిమితి అయింది కాబట్టి, ఎన్నికలు జరుపాల్సిన అవసరం వుంది – ప్రభుత్వానికి డైరెక్షన్ ఇవ్వాలని వెళ్లారా? హైకోర్టు ఎన్నికలు జరిపించాలని చెప్పింది. వద్దు అని చెప్పలేదు. ఎన్నికలు జరుపమనండి – కాకపోతే, ఒక మాసం టైమ్ ఇచ్చారు. ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లినది దీని కోసం కాదు ఆర్డినెన్సు కొరకు, మీకు పార్లమెంటులో ఎమెండుమెంటు ఇప్పుడు పాసుకాదు. ప్రత్యక్ష ఎన్నికలు అంటూ ఎన్నికలు జరుపకుండా వుంటారా? ఎందుకు? ప్రభుత్వం విత్‌డ్రా చేసుకోకపోవడం చేతగానితనము కాదా? సమస్యను ప్రక్కదారి పట్టిస్తున్నారు. సుప్రింకోర్టు జడ్జిమెంటు కు, ఈ ఆర్డినెన్సుకు ఏమాత్రం సంబంధం లేదు. ఇవి తెలుసుకుని మాట్లాడాలి. సమాధానం చెప్పకుండా ఊరికే చెపుతూ పోతే సరిపోదు.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి:– అధ్యక్షా, గ్రామ పంచాయతి ఎన్నికల రిజర్వేషన్ గురించి మంత్రిగారు ఒక సమాధానం సభలో చెప్పారు. కాని, ప్రభుత్వం ఇచ్చే ఆదేశాకు, మంత్రిగారు చెప్పిన సమాధానానికి పొంతనలేదు. రేపో, మాపో రిజర్వేషన్స్ చేస్తున్నారు .. 10వ తారీఖున ఫైనల్ చేస్తున్నారు. మీరు చెప్పినట్లు మండల్ యూనిట్‌ను తీసుకుని, అక్కడున్న ఎస్‌సి – ఎస్‌టి తీసుకుని, సెకండ్ హయెస్టు పాపులేషన్ ప్రకారం చేస్తున్నారు – అది వాస్తవం. బిసి రిజర్వేషన్స్‌ను ఛేంజ్ చేసి, జనరల్‌గా చేస్తామన్నారు. అక్కడ వున్న అధికార యంత్రాంగం మొత్తం జనరల్‌గా వున్నవాటికి డ్రా సిస్టమ్ చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి .. కలక్టరుతో, డిపిఓతో మాట్లాడితే, ప్రభుత్వం నుంచి ఇంకా ఆదేశాలు రాలేదు ఈరోజు వరకు అన్నారు. దయచేసి, మీరు చెప్పిన విషయం కరెక్టా? ఆ పద్ధతిలో ఆదేశాలు ఇవ్వాలి. 10 తారీఖులోపల రిజర్వేషన్స్ ఫైనల్ అవుతున్నాయి .ఈ విషయాలన్నిటిని వెంటనే అధికారులకు కమ్యూనికేట్ చేస్తే రిజర్వేషన్స్ సక్రమంగా జరిగే అవకాశం వుంటుంది.

శ్రీ పి. రాములు :– ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను ప్రారంభించడం జరిగింది. ఇందులో రిజర్వేషన్స్ చేయడం జరుగుతున్నది. మా జిల్లాలో అచ్చంపేటకు సంబంధించి 27 నొటిఫైడ్ ఏజెన్సి గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అందులో 3 గ్రామాలలో ఎస్‌టి సభ్యులు లేరు. అక్కడ సర్పంచ్‌కు పోటీచేయడానికి

ఎస్‌టి క్యాండిడేట్ దొరకడం లేదు. గ్రామపంచాయతి సవరణ ప్రకారం సభలో సగం మంది ఎస్‌టిలు వుండాలి. సగం మంది వేరే కాస్టువారు వుండాలి. అక్కడ ఎస్‌టి అభ్యర్థి దొరికితేనే గ్రామపంచాయతి ఎన్నికలు జరుగుతాయి. దానికి ప్రత్యామ్నాయంగా, ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నది? దీనికి క్లియర్‌గా క్లారిఫికేషన్ కావాలి. జిల్లాకలక్టరుకు వెళ్లాల్సిన అవసరం వుంది. గతంలో ఒక గ్రామంలో ఎస్‌టి మహిళగా ఆ గ్రామపంచాయతికి ఎన్నిక జరిగింది. అనివార్య కారణాలవల్ల ఒకరిద్దరి ద్వారా ఎన్నిక అక్కడ నిర్వహించనందున అది అమలు కాలేదు. మహిళగా వున్నవి ఈనాడు ఏ క్యాటగిరి కింద ట్రీట్ చేస్తున్నారు? ఎస్‌టి మహిళా రిజర్వేషన్ కింద నిర్ణయించడం జరుగుతుందా? దానికి సరైన నియమావళి, గైడ్‌లైన్స్ ప్రభుత్వం నుంచి కలక్టరుకు పోలేదు. కాబట్టి, చాలా ఇబ్బంధిగా వుంది. పోయినసారి, గ్రామపంచాయతిలో వుమెన్ క్వోటా కింద రిజర్వేషన్స్ చేస్తే ఈరోజు అది ఎన్నిక జరుగనప్పుడు మళ్లీ అదేసీటు ఆడవారికి కేటాయిస్తారా? లేక వేరే వారికి కేటాయిస్తారా? మంత్రిగారు చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ రమేష్ రాథోడ్ :- అధ్యక్షా, ఆంధ్ర రాష్ట్రంలో 9 జిల్లాలలో గిరిజన ఏజెన్సి ప్రాంతాలలో ఈరోజు వరకు ఎన్నికలు జరుగలేదు. రాబోయే ఎన్నికల్లో ఏజెన్సి ఏరియాలో ఎన్నికలు జరుపుతారా? 1995లో ఎంపిటిసి, జడ్‌పిటిసి లకు ఎన్నికలు జరిగాయి. కోర్టు స్టే రావడం వల్ల ఈరోజువరకూ రిజల్టు రాలేదు. రాబోయే రోజుల్లో ఏజెన్సి ప్రాంతాల్లో ఎంపిటిసి, జడ్‌పిటిసిలకు ఎలక్షన్స్ జరుపుతారా లేదాయని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ బి. జనార్దన్ :- అధ్యక్షా, మంత్రిగారు ఎలక్షన్స్ ఎక్సుపెండిచరు సీలింగు పెడుతున్నామని చెప్పడం జరిగింది. 300 ఓటర్సు వున్న పంచాయతి మరియు 30 మంది ఓటర్సు వున్న గ్రామపంచాయతి సర్పంచ్ ఎన్నికల్లో ఖర్చు చేసే విషయంలో చాలా వ్యత్యాసం వుంటుంది. దయచేసి, ఒటర్సును దృష్టిలో పెట్టుకుని చేయాలి. ఈ విషయంలో ఆలోచించి నిర్ణయం తీసుకుంటె బాగుంటుంది అని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ జి. అప్పల సూర్యనారాయణ :- గ్రామపంచాయతి సర్పంచులకు సంబంధించిన రిజర్వేషన్స్‌ను ఆర్‌డివొ - అధికారులు కండక్టు చేస్తున్నారు. బాగానే వుంది. ట్రాన్సుపరెన్సితో వుంది. ఎస్‌టి, ఎస్‌సి . బిసి లకు సంబంధించి ఆర్‌డివొ ఇంటర్‌ప్రిట్ చేస్తున్నారు. ప్రమాదకరంగా వుంది . ఆర్‌డివొ ఇంకో రకంగా ఇంటర్‌ప్రిట్ చేస్తున్నారు. So, anybody can challenge it in the court of law. క్లారిఫికేషన్ మీద్వారా మంత్రిగారిని అడుగుచున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య :- బైఫర్‌కేషన్ వల్ల రిజర్వేషన్స్ కాలేదని చెపుతున్నారు. స్పెసిఫిక్ క్వశ్చన్ ఏమిటంటె, ఇంతకు ముందు వున్న బిసి. గ్రామపంచాయతిల్లో మళ్లీ రిజర్వేషన్స్‌లో నిర్దుష్టమైన యునిట్లుగా వుంటాయా? ఏది అయినా సర్క్యులర్ ఇస్తారా? లేదా ? మళ్లీ కోర్టుపాలు అయి మరొకరకంగా ఇబ్బంధికాకుండా వుండడానికి వివరణ ఇస్తారా? జడ్‌పిటిసి, ఎంపిటిసిల టరమ్ అయిపోయిందా. పేపర్లో నిన్న చూస్తే, కొన్నిటికి కుదించినట్లుగా , ప్రభుత్వం ధ్యేయంగా వున్నట్లు తెలుస్తున్నది. దీనితోబాటు ఎన్నికలు జరిపించేవరకూ దానిని తగ్గిస్తున్నారా? ఈ బిల్లుకు సంబంధం కాకపోయినా దయచేసి ఈ రెండువిషయాలకు వివరణ ఇవ్వాలని తమద్వారా కోరుచున్నాను.

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- మంత్రిగారిని రెండు విషయాలు అడుగదలచుకున్నాను. మండలాలకు స్పెషల్ ఆఫీసర్స్‌ను పెట్టారు. స్పెషల్ ఆఫీసర్స్‌ను తీసివేసి ఎలెక్టు అయిన ఎంఎల్‌ఏ లను మండల పరిధిలో రెవ్యూ

మీటింగులలో అధ్యక్షునిగా పెట్టే ఆలోచన వుందా? అది చేయండి? అధికారుల పెత్తనం తీసివేసి నిజంగా డెమొక్రటిక్ నారమ్స్ మీద నమ్మకం వుంటె, ఎంఎల్ఏలను అక్కడ బాధ్యతగా పెట్టి రెవ్యూ మీటింగులు జరుపాలి. రెండవ విషయం -- పంచాయతి ఎలక్షన్స్‌లో ఎవరి దగ్గర అయితే డబ్బులున్నాయో వారు ఎలెక్టు అయ్యే అవకాశం వుంది. ప్రభుత్వం చాలా విప్లవాత్మకమైన మార్పులు చేస్తున్నదని ఒక సూచన చేస్తున్నది. మేము కుడా పూర్తిగా సపోర్టు చేస్తాము. కామన్ ప్లాట్‌ఫామ్‌గా పెట్టిఎన్నికలు జరిపే ఆలోచన వుందా? అది చేయండి? సంపూర్ణంగా చేస్తాము.

శ్రీ జి. రామకృష్ణారెడ్డి:- అధ్యక్షా, మంత్రిగారు మేము బైఫర్‌కేషన్ గురించి అడిగినప్పుడు సరైన సమాధానం చెప్పలేదు. గతంలో బైఫర్‌కేషన్ చేసిన వాటికి ఎలక్షన్స్ జరుపకుండా పెండింగులో పెట్టారు - వాటికి ఈసారి అయినా సెపరేట్ గ్రామపంచాయతిగా గుర్తించి వాటికి ఎన్నికలు జరుపుతారా లేదా అనే విషయాన్ని మీద్వారా మంత్రిగారిని సమాధానం చెప్పాలని కోరుచున్నాను.

శ్రీ ఎం. పెద రత్తయ్య :- అధ్యక్షా, గతంలో, బిసి. రిజర్వేషన్స్‌లో డిసైడ్ చేశారు. కొన్ని గ్రామాలో బిసి రిజర్వేషన్స్ జరిగాయి. ఆ గ్రామంలో బిసి. క్యాండిడేట్ లేడు. ఆరు సంవత్సరాలు అయిన తరువాత ఎలక్షన్స్ జరిపారు. అప్పుడు కూడా దొరుకలేదు. మళ్లీ అలా రిజర్వేషన్స్‌తో వచ్చినందువల్ల, అలాంటి పరిస్థితుల్లో ఏమిచేస్తారు?

శ్రీ పి. రాములు :- అధ్యక్షా, మిస్ అప్రొప్రియేషన్ విషయంలో సర్‌ఛార్జికి సంబంధించి, 10 -15 అయినా రికార్డు ఇవ్వడంలేదు. గెలిచిన సర్పంచు కు రికార్డ్సు ఇవ్వకపోవడం వల్ల ఆయన కొత్త పుస్తకాల్లో రికార్డు స్టార్టు చేశారు. వారిపై టైమ్ బౌండ్ ప్రొగ్రామ్ ఫిక్సు చేసి ఏక్షన్ తీసుకోవాలి. కొన్ని లక్షల రూపాయలు రికవరి కాకుండా ఇబ్బంధి పడే అవకాశం వుంది. స్పెసిఫిక్‌గా ఆక్షన్ తీసుకునే విషయం చెప్పండి?

శ్రీ పి. శ్రీనివాస రెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ మైసూరారెడ్డిగారు మానిఫెస్టో గురించి చెప్పారు. ఇది పార్టీ రహితంగా ఎన్నిక జరుగుతుంది. ఇది పార్టీ మేనిఫెస్టోకు ఎలాంటి సంబంధం లేదని మీద్వారా తెలియచేస్తున్నాను. స్పెషల్ ఆఫీసర్స్ విషయం క్లియర్‌గా చెప్పాను. ఆర్డినెన్సును స్ట్రక్ డౌన్ చేస్తూ హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. మండల్‌కు, జిల్లాపరిషత్తుకు, స్పెషల్ ఆఫీసర్స్‌ను కొనసాగించడానికి డైరెక్షన్ ఇవ్వడం జరిగింది. సుప్రింకోర్టు కూడా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన నిర్ణయాన్ని సమర్థించి, వారిని కొనసాగించడానికి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రిజర్వేషన్స్ విషయంలో కూడా గౌరవసభ్యులు శ్రీ రామకృష్ణారెడ్డిగారు, శ్రీ పెదరత్తయ్యగారు, శ్రీ పి. రాములుగారు అనుమానాలు వ్యక్తంచేశారు. రేపు ఆరవ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరిపే ప్రక్రియ గురించి, రిజర్వేషన్ గురించి వీడియో కాన్‌ఫరెన్సు ఏర్పాటు చేయడానికి అధికారులకు స్పెసిఫిక్‌గా అదేశాలు ఇవ్వడం జరిగింది. ఎంఆర్‌వొకు హేండ్ ఓవర్‌చేయడం జరుగుతుందని మీద్వారా తెలియచేస్తున్నాను. గౌరవసభ్యులు శ్రీ రమెష్ రాథోడ్ గారు చెప్పారు -- రాష్ట్రంలో మొత్తం 219o4 గ్రామ పంచాయతీలు వున్నాయి. 1205 గ్రామ పంచాయతిలు షెడ్యూలు ఏరియాలో వున్నాయి. వాటికి కుడా వీటితోపాటు ఎన్నికలు జరుగుతాయి.
గౌరవసభ్యులు జనార్దన్‌గారు, గ్రామపంచాయతిల్లో ఒటర్లు ఎక్కువ తక్కువ వుంటుందని, ఎలక్షన్స్ ఖర్చు కూడా మారాలని అన్నారు. డీవియేషన్ ఉందని అడిగారు. ఈనాడు పెద్ద గ్రామపంచాయతీలకు 40 వేలు, మేజర్ అయితే 20 వేలు, చిన్న గ్రామపంచాయతీలు 5 వేలు, 3 వేలు వుంటుంది. అందరికి సరిసమానంగా లేదు. ఈ విధంగా ఎన్నికల ఖర్చు నిర్ణయించడం జరిగిందని మీద్వారా గౌరవసభ్యులు తెలియచేస్తున్నాను.
రా. 8.30

అదే విధంగా పెద రత్తయ్య గారు రిజర్వేషన్ విషయం చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా రేపు 6 వ తేదీన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి, ఈ రిజర్వేషన్‌కు సంబంధించిన అనుమానాలు అన్నీ కూడా పూర్తిగా నివృత్తి చేయడం జరుగుతుంది అని మీ ద్వారా మనవి చేసుకుంటున్నాను. అదే విధంగా రఘువీరా రెడ్డి గారు ఎమ్.ఎల్.ఏ లకు మండల స్థాయిలో ఉన్న బాధ్యతల నిర్వహణకై అప్పచెప్పాలని అడిగారు. ఒక్కొక్క నియోజక వర్గంలో 4, 5 మండలాలు ఉంటాయి. ఆ యొక్క బాధ్యతలను శాసన సభ్యునిగా అన్ని చోట్లకు తిరగడం కష్ట సాధ్యం కాబట్టి దానికి ఈ విధంగా స్పెషల్ ఆఫీసర్స్‌ను వేయడం జరిగింది. ఈ స్పెషల్ ఆఫీసర్స్‌ను ఎన్నికలు అయ్యే వరకు కొనసాగించడానికి సుప్రీం కోర్టు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కాబట్టి ఆ విధంగా కొనసాగుతారని చెప్పి తెలియ జేసుకుంటున్నాను. ఈ నాడు రిజర్వేషన్ గురించి మరొకసారి తెలియజేస్తున్నాను. 6 వ తేదీన వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి జిల్లా అధికారులకు అందరికీ స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది అని తెలియ జేస్తున్నాను. ఈ బిల్లును ఆమోదించవలసిందిగా కోరుతున్నా ను.

**CHAIRMAN:** The question is :

"That the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill, 2000 be taken into consideration."

( PAUSE)

The motion was adopted and the Bill was considered.

**<u>CLAUSES</u>**

**CHAIRMAN:** The question is :

" That the Clauses 2-8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

**( PAUSE )**

The motion was adopted and the Clauses 2-8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

**SRI P.SRINIVAS REDDY**: Sir, I beg to move:

" That the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill, 2000 be passed. "

**CHAIRMAN:** Motion moved. The question is:

" That the Andhra Pradesh Panchayat Raj (Third Amendment) Bill, 2000 be passed. "

( PAUSE )

The motion was adopted and the Bill was passed.

శ్రీ నోముల నర్సింహయ్య:– సార్ మేము మా ప్రొటెస్ట్ తెలియ జేస్తాము. అవకాశం ఇవ్వండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి:– మిగిలిన బిల్స్ రేపు తీసుకోండి సార్. మళ్లీ ఉదయం 8.30 గంటలకు రావాలి కదా?

డా. ఎమ్. వి. మైసూరా రెడ్డి:- ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా? మీరు రాంగ్ ప్రిసిడెంట్ క్రియేట్ చేస్తున్నారు.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- ఆల్‌రెడీ బిల్ పాస్ అయింది. ఫైర్ సర్వీసెస్‌కు సంబంధించి చిన్న బిల్ ఉంది. అది కూడా పాస్ చేసుకుంటే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పాస్ అయిపోయిన బిల్ మీద మళ్లీ ఇప్పుడు ప్రొటెస్ట్ ఎందుకు?

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:- స్పీకర్ సార్, బిల్లు మీద చర్చ జరిగేటప్పుడు కూడా మేము చెప్పాము. సుప్రీం కోర్టు స్టేకు ఈ ఆర్డినెన్స్‌కు సంబంధం లేదు. ఎప్పుడైతే ఆర్డినెన్స్ పాస్ చేశారో ఆ ఆర్డినెన్స్ పిరియడ్ 6 నెలల టైం అయిపోయింది. ఈ డెమొక్రటిక్ స్థానిక సంస్థల మీద ప్రజాస్వామ్యం లేకుండా కాల రాచే పద్ధతిలో అధికారులను స్పెషల్ ఆఫీసర్స్‌గా వేయడం మంచి సంప్రదాయం కాదు. అప్రజాస్వామికం. ఈ స్పెషల్ ఆఫీసర్స్‌ను పంచాయతీ రాజ్ వ్యవస్థలో వేయడం పట్ల నిరస న తెలియజేస్తూ మేము వాకౌట్ చేస్తున్నాము.

(కాంగ్రెస్ పార్టీ సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, మేము ఇంతకు ముందే చెప్పాము. విస్తృతంగా చర్చ జరగాలీ సెలెక్టు కమిటీకి పంపమని చెప్పాము. కానీ అన్ని ఎన్నికలు జరపడానికి సిద్ధంగా ఉన్నాము, ఎప్పుడైనా మా కంటే ఎన్నికలు జరిపేవారే లేరు అంటున్నారు. మీరే జరపడం లేదు అని ఇవతల వైపు చూపిస్తున్నారు. ఇది అన్యాయం. మా తాతలు నేతులు తాగారు, మా మూతులు వాసన చూడండి అన్నట్లుఉంది. కీర్తిశేషులు ఎన్.టి. రామారావు గారు చేశారు తప్ప మీరు ఏ మాత్రం చిత్తశుద్ధి లేకుండా బైపాస్ చేస్తున్నారు. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారు. కాబట్టి దానికి నిరస నగా మా పార్టీ తరఫున మేము వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ (ఎమ్) సభ్యులు వాకౌట్ చేశారు)

**SRI ASADUDDIN OWAISI:** Chairman sir, the Ministers are commenting that we have no role in Panchayat Raj system. They need not worry, " Inshah Allah ", we will grow and we will get the Chairman post of Zillaparishad also.

**( INTERRUPTIONS FROM TREASURY BENCHES )**

The Ordinance itself is unconstitutional. The Government has no power to pass the Ordinance, despite that they have issued Ordinance. Six months have elapsed. It speaks about the Supreme Court judgement which itself is against the Constitution. We requested the Government to hold elections but the Minister has given a different answer. In protest, our party is staging a walk out.

**(The Members of M.I.M. Party staged walk out )**

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- అధ్యక్షా, దీనిలో సర్‌ప్రైజ్ ఏమంటే బయట ఒకటి మాట్లాడుతున్నారు. లోపల ఒకటి మాట్లాడుతున్నారు. దీనికి సంబంధించి ఆల్ పార్టీ మీటింగ్ మాధవ రెడ్డి గారు కండక్ట్ చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ వారు దానికి వచ్చారు. కానీ ఆ రోజు ఉన్న ఆల్ పార్టీ మీటింగ్‌లో మేము ఒక్కరమే అపోజ్ చేశాము. ఈ స్పెషల్ ఆఫీసర్స్‌ను పెట్టడం సరైన పద్ధతి కాదని, మంచిది కాదని చెప్పాము. ఉన్నటువంటి వారినే కంటిన్యూ చేయమన్నాము. కానీ ఆ రోజు ఉన్న కాంగ్రెస్ సభ్యులు అప్పుడు మాత్రం దానిని మీరు రూలింగులో ఉన్నారు కాబట్టి అలాగే చేస్తారు. ఉన్నటువంటి వారు ఎందుకు? ఆఫీసర్స్‌ను పెట్టమని చెప్పారు. ఇప్పుడు వాకౌట్ చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. కాబట్టి వెంటనే ఎన్నికలు జరపాలని చెప్పి మా పార్టీ తరపున కోరుతున్నాము. దానికి డేట్ కూడా ఎనౌన్స్ చేయాలని కోరుతున్నాము.

## 2000, ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల (సవరణ) బిల్లు

(ఎల్.ఎ.బిల్లు 25/2000)

**SRI T.DEVENDER GOUD:** Sir, I beg to move :

" That the Andhra Pradesh Fire Services (Amendment) Bill, 2000 be taken into consideration. "

**CHAIRMAN:** Motion moved.

**SRI T.DEVENDER GOUD**: It is a very small amendment. లాస్ట్ టైం బిల్ పాస్ చేసినప్పుడు టెక్నికల్‌గా చిన్న ఎమెండ్‌మెంట్ ఉంది. కాబట్టి దీనిని ప్రవేశ పెట్టడం జరిగింది. లాస్ట్ టైం బిల్ పాస్ చేసినప్పుడు ప్రెసిడెంట్ ఎసెంట్‌కి పోయిన సందర్భంలో అక్కడ నేషనల్ బిల్డింగ్ కోడ్ 1983 అని ఆ బిల్లులో పడిపోయింది. మీన్‌వైల్‌గా రివిజన్ జరుగుతున్న సందర్భంలో ఈ బిల్ పాస్ అయింది. తరువాత ఇక్కడ నేషనల్ బిల్డింగ్ కోడ్ ఆఫ్ ఇండియా 1997 అని చెప్పి – స్మాల్ ఎమెండ్‌మెంట్ మాత్రమే అని తెలియ జేసుకుంటున్నాను. రెసిడెన్షియల్ హౌస్ కుడా 15 మీటర్లు అని కూడా అమలు చేయాలని – దీసీజ్ ది ఓన్లీ ఎమెండ్‌మెంట్. ఇంతకు మించి ఇందులో ఏమీ లేదు. ఇటీజ్ ఎ టోటల్లీ టెక్నికల్ వన్. కైండ్లీ పాస్ ది బిల్.

రా.8.40

శ్రీ పి. లక్ష్మయ్య:- అధ్యక్షా, ఈ రోజుల్లో ఫైర్ సర్వీస్ డిపార్టుమెంట్‌ను మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్ గురించి యాక్ట్ తీసుకు రావడం చాలా సంతోషం. నేను కాదు అనడం లేదు. కానీ 1999 లో బిల్లు తీసుకు వచ్చి మళ్లీ 2000 సంవత్సరం అంటే ఇప్పుడు ఒక ఎమెండ్‌మెంట్ పెట్టారు. దురదృష్టం ఏమిటంటే ఈ బిల్లు మీద సమగ్రంగా చదువుదామంటే ఈ అసెంబ్లీ సెక్రటేరియట్‌లో ఒరిజినల్ బిల్లు అందజేయమని అడిగినా కూడా లభ్యం కాలేదు. ఈ ఎమెండ్‌మెంట్స్‌లో " proposed building for any purpose other than the residential purpose. " అని ఒక క్లాజు ఉంది. ఎ.పి బిల్డర్స్ అని ఇక్కడ ఉంది ఈ యాక్ట్ మొత్తం ఆంధ్ర దేశానికి సంబంధించింది అని నేను అనుకుంటున్నాను. కేవలం ఒక పట్టణానికే కాదు. ఇలాంటి పదాలు ఇక్కడ ఉంటే రేపు ఫైర్ డిపార్టుమెంట్ చుట్టూ తిరగడానికి గ్రామీణ ప్రాంతాలలో బిల్డింగ్స్ కట్టుకునే వారు కూడా మామూలుగా నివాస యోగ్యం కాకుండా కమర్షియల్ పర్పస్ చేసే వాటికి మీరు పర్మిషన్ కావాలి అనే అవకాశం ఉంటుంది. కాబట్టి ఇది కాస్త చూడవలసిన

అవసరం ఉంది. ఈ బిల్లు లో పూర్తిగా ఇనిషియల్ పర్మిషన్ కావాలి అని ఏదైతే అంటున్నారో అది చాలా జాగ్రత్తగా చూడాలి. మన వ్యవస్థ గురించి మనకు బాగా తెలుసు. చాలా బ్రహ్మాండంగా ప్లాన్స్ సబ్మిట్ చేస్తారు. చేసిన తరువాత అప్రూవల్ తీసుకుని నివాస యోగ్యానికి లేకపోతే ప్రజలు మూవ్ అయ్యే ముందు ఆ బిల్డింగ్‌లో ఈ ప్రపోజల్స్‌కి సబంధించి అన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని అమలు చేశారా, లేదా అన్నది మీరు బిల్డింగ్ ఆక్యుపేషన్ కంటే ముందు ఎలక్ట్రిసిటీ, వాటర్ కనెక్షన్ ఇచ్చేముందు ఫైనల్ రిపోర్టు ఉండవలసిన అవసరం కూడా ఇందులో ఉండి ఉంటే బాగుంటుందని నా సలహా.

అలాగే ఈ రోజు జీరో బేస్డ్ బడ్జెట్ ఈ ప్రభుత్వం దగ్గర రీసోర్సెస్ లేవు అని ఈ డిపార్టుమెంట్‌ను చిన్న చూపు చూసే అవకాశం ఉంది కాబట్టి స్ట్రెంగ్తెన్ చేయడానికి నా సలహా ఏమంటే most of the buildings are insured by the insurance companies. నేను ఏమంటున్నానంటే a part of the insurance payment must be diverted towards the cost of the services rendered by the Fire Services Department. ఎందుకంటే ఈ డ్యామేజ్‌ని తక్కువ చేయడానికి, తక్కువ డ్యామేజీ కవర్ చేయడానికి చేసే ప్రయత్నంలో ఫైర్ డిపార్టుమెంట్ ఉంది. కాబట్టి కంపల్సరీ ఇన్స్యూరెన్స్ క్లాజును ఈ ఫైర్ సర్వీస్ డిపార్టుమెంట్ తగిన విధంగా కాంపన్సేట్ చేయడానికి యాక్ట్ పెట్టినట్లయితే ఫైర్ సర్వీసు డిపార్టుమెంట్ హితోధికంగా సేవ చేయడానికి అవకాశం ఉంటుంది. ఈ మూడు విషయాలు క్షుణ్ణంగా పరిశీలించిన తరువాత సరయిన ఎమెండ్‌మెంట్ తీసుకుని వస్తే తప్పని సరిగా మీరు తీసుకు వచ్చే ఎమెండ్‌మెంట్‌ను బలపరుస్తాము. హై రెయిజ్ డెఫినిషన్ సరిగా లేదు. దీనిని మిస్ యూజ్ చేసే అవకాశం ఉంది.. కాబట్టి సరయిన పద్ధతిలో మళ్లీ 2001 లో దీనికి ఎమెండ్‌మెంట్ చేయకుండా ఈ ఎమెండుమెంటులోనే పొందుపరచి క్షుణ్ణంగా పరిశీలన చేసినట్లయితే బాగుంటుందని ప్రభుత్వదృష్టికి
తీసుకు వస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి:- ఈ బిల్లు కాన్సెప్ట్ మంచిగా ఉంది. కానీ దీనిలో చిన్న మార్పు చేయవలసిన అవసరం ఉంది. ఈ పర్మిషన్స్ కొరకు అనేక డిపార్టుమెంటులకు తిరిగే పద్ధతి, ఈ యొక్క ఫైర్ సర్వీస్ డిపార్టుమెంట్ చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా ఉండాలంటే నా సజెషన్ ఏమంటే ఎక్కడైతే హుడా కానీ, మునిసిపల్ కార్పొరేషన్ కానీ బిల్డింగ్ పర్మిషన్ కొరకు అప్లయ్ చేస్తారో, అక్కడే మనం ఇంకో ఎక్స్‌ట్రా కాపీ పెట్టి అన్ని డిపార్టుమెంటుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకోవాలి అన్ని డిపార్టుమెంటులకు సంబంధించిన అన్ని కాపీలు ఒక దగ్గరే ఇచ్చి ఒక టైం బౌండ్ ప్రోగ్రామ్ పెట్టి చేయాలి. ఎవ్రీ మంత్ ఒకటి, రెండు సార్లు అన్ని డిపార్టుమెంటుల వారు కలుసుకుని ఎస్ ఆర్ నో క్రింద క్లియర్ చేసే పద్ధతి పెట్టాలి. కానీ మనం డైరెక్టుగా ఫైర్ సర్వీస్ డిపార్టుమెంటు చుట్టూ తిరగడం అంటే ఎక్స్‌ట్రా డబ్బులు, లంచాలూ, ఇవన్నీ అవుతాయి కాబట్టి ప్రొద్దున చెప్పినట్లు దానిని తగ్గించడం కొరకు సింగిల్ విండో సిస్టం క్రింద దీనిని ఒక దగ్గర ఫ్రేమ్ చేయాలని మనవి చేస్తున్నాను. అదే రకంగా ఈ రోజు ఫైర్ స్టేషన్ కావాలంటే రెండు ఎకరాలు అని చెబుతున్నారు. దానిని కొంత తగ్గించాలి. ఆ యొక్క క్లాజు మీరు కన్సిడర్ చేయాలని నేను మనవి చేస్తున్నాను.

అదే రకంగా ఈరోజు హైదరాబాదు సిటీలో ఎక్కడైతే ఫైర్ జరుగుతున్నదో అక్కడ నీళ్లు దొరకడం లేదు. మళ్లీ తిరిగి నీళ్లకు పోవాలంటే ఇబ్బంది అవుతున్నది కాబట్టి మధ్య మధ్యలో సంప్స్ కానీ వెల్స్ కానీ దీని కోసం ప్రత్యేకమైన లైన్స్ కానీ వేయాలని చెప్పి కోరుతున్నాను. ఈ డిపార్టుమెంట్‌కు వైర్‌లెస్ సెట్స్ గురించి కూడా ఆలోచించాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య:- అధ్యక్షా, ఈ బిల్లును సపోర్టు చేస్తున్నాను. కానీ బిల్డర్స్ మోసాలను ఆపు చేయాలి. ప్లాన్ ప్రకారంగా నిర్మాణం జరిగిందా, లేదా అని చూసే యంత్రాంగం లేదు. ఇన్ టైంలో చెకింగ్ లేదు. బిల్డింగ్ నిర్మాణం అయ్యే సమయంలో కనీసం ప్రతి నెలకు ఒకసారి సూపర్‌వైజింగ్ కమిటీ నిర్మాణ ప్రదేశాలకు వెళ్లి అబ్జర్వేషన్ రికార్డులు పరిశీలించ వలసిన

అవసరం ఉంది. ప్లాన్ అప్రూవల్ సరిగా ఉందా, లేదా అని సరిచూడవలసినఅవసరం ఉంది. ఓపెన్ ప్లేస్ లే ఔట్ ప్రకారం ఉండా లేదా అని చూడాలి. మునిసిపల్ శాఖ బాధ్యత వహించేలా చూడాలి. మునిసిపల్ అధికారులకు సబంధించి కొన్ని నియమ నిబంధనలు పెట్టవలసిన అవసం ఉంది. స్పేస్ విషయంలో ఇప్పుడు ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పారు.

ఇక్కడ సందర్భం కాకపోయినా మంత్రి గారి దృష్టికి ఒక విషయం తీసుకు వస్తున్నా ను. నేను అన్ని ఏర్పాట్లు చేసి పెట్టాను. ప్రజల దగ్గర డబ్బు వసూలు చేసి డిపాజిట్ పెట్టి టెంపరరీగా బిల్డింగ్ కట్టాము. దానిని ఇమీడియట్‌గా చూడాలని, ఒక దరికి చేర్చాలని ఇమీడియట్‌గా చేసే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. సందర్భం కాకపోయినా మంత్రి గారు గమనించ వలసినదిగా కోరుతున్నా ను.

శ్రీ పి. వేణుగోపాల రెడ్డి:-(రాయదుర్గ్) అధ్యక్షా, ఈ రోజు మనకు ఉన్న శాఖలలో అగ్నిమాపక శాఖ చాలా చిన్నది. కానీ ఈ శాఖ మనకు ఇస్తున్న సేవ అపారమైనది. అగ్ని ప్రమాదం వచ్చినప్పుడు జన నష్టం నుంచీ, ఆస్థి నష్టం నుంచీ కాపాడేది ఈ శాఖే. రోజు రోజుకూ దీని అవసరాలుపెరుగుతున్నాయి. అవసరాలకు తగినట్లుగా దానికి ఉన్న చట్టానికి కూడా సవరణలు చేయవలసిన అవసరం ఉంది. పోతే నర్సింహయ్య గారు ఈ అసెంబ్లీలో నేను చూసిన తరువాత మొట్టమొదటి సారిగా ఈ బిల్లును ఓ. కే చేశారు. చాలా సంతోషం అయిన విషయం. అదే విధంగా మనం అందరమూ ఒక విషయం గమనించాలి. అగ్ని ప్రమాదం హై రెయిజ్డ్ బిల్డింగ్స్‌లో, మల్టీ స్టోరీడ్ బిల్డింగ్స్‌లో ఎక్కువగా జరుగుతున్నాయి. వాటికి పర్మిషన్ ఇచ్చే ముందే మునిసిపాలిటీలో కానీ, డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్‌లో కానీ ఒకసారి పర్మిషన్ ఇస్తే దానికి కావలసిన ఇన్‌ఫర్మేషన్ ఈ అగ్ని మాపక శాఖకు వచ్చే అవకాశం లేదుకాబట్టి వారు చెప్పిన ఈ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఈ అగ్నిమాపక శాఖ నుంచే తీసుకోవడం కరక్టయిన పద్ధతి. ఇంద్రసేనా రెడ్డి గారు చెప్పినట్లు అన్నీ సింగిల్ విండో కాకుండా సపరేట్‌గా ఈ శాఖకు పోయినప్పుడు ఆ శాఖకు అన్ని రకాలైన ఇన్‌ఫర్మేషన్ ఉంటుంది. ఆ ఇన్‌ఫర్మేషన్ ప్రకారం దానికి కావలసిన ఎక్విప్‌మెంట్ సమకూర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అని తెలియజేస్తున్నాను. 100 అడుగులు, 150 అడుగులు ఉన్నా కూడా దానికి కావలసిన హై టెక్నాలజీ, ఎక్విప్‌మెంట్ సేకరించవలసిన అవసరం అగ్ని మాపక శాఖకు ఉంది కాబట్టి తప్పని సరిగా ఆ శాఖకు వెళ్లి అక్కడ రికార్డు చేసుకుని ఎన్.ఓ.సి తీసుకున్న తరువాతనే మునిసిపల్ ఆఫీసు కానీ, డైరెక్టర్ ఆఫ్ ప్లానింగ్ కానీ పర్మిషన్ ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ హై టెక్నాలజీ ఎక్విప్‌మెంట్ కొనడానికి ఎమౌంట్ కావాలి కాబట్టి వాటికి పర్ స్క్వేర్ ఫీట్, పర్ స్క్వేర్ మీటర్ కు ఇంత అని ఫీజు వసూలు చేసే పద్ధతి ఈ నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ కంటే ముందే పెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఈ బిల్లు ఈరోజు ఏదైతే పెట్టారో దానిని సమర్థిస్తూ ఒక సూచన ఇస్తున్నాను. చాలా మటుకు అన్ని జిల్లాల్లో అగ్ని మాపక కేంద్రాలకు సరయిన ఎక్విప్‌మెంట్ కానీ, వెహికల్స్ కానీ లేవు. కాబట్టి మంత్రి గారు శ్రద్ధ వహించి ఉన్న కేంద్రాలను సక్రమంగా పని చేసే విధంగా చూడాలని కోరుతున్నాను. ఈ బిల్లును బలపరుసన్నాను.

రా. 8-50

శ్రీ పి. కిష్టారెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడున్న పరిస్థితులలో రాష్ట్రంలో ఫైర్ స్టేషన్లు చాలా తక్కువగా వున్నాయి. ఉన్న స్టేషన్లలో ఫైర్ ఇంజన్లు సరిగ్గా లేవు. ఫైర్‌మెన్ సరిగ్గా పని చేయడం లేదు. జిల్లాలలో మూడు, నాలుగు ఫైర్ స్టేషన్లు కూడా లేవు. ఒక్కొక్క జిల్లాలో దాదాపు 56 నుంచి 60 మండలాల వరకు వున్నాయి. వాళ్లకు పని భారం పెరిగింది. వాళ్లకు పని తక్కువగా వున్నదని పర్మిషన్ ఇచ్చి అధికారులు లంచాలు పంచుకుంటున్నారు. ఫైర్ స్టేషన్ వాళ్లకు తక్కువ దొరుకుతున్నదని, వాళ్లకు ఏదయినా పని కల్పించాలనే ఉద్దేశ్యం వుంటే మేము ఏమి చెప్పలేము కానీ ఒక వేళ ఈ పర్మిషన్ ఇచ్చే అధికారం ఫైర్ స్టేషన్లకు ఇవ్వాలని అనుకుంటే వాళ్లకు మొదలే పని కల్పించాలి. స్టాఫ్‌ను, ఇంజన్స్‌ను ప్రొవైడ్ చేయాలి. ప్రభుత్వం దగ్గర ఇంజన్స్‌కానీ, మోటార్స్ కానీ సరిగ్గా లేవని నేను వేరే చెప్పవలసిన అవసరం లేదు. హైదరాబాదులో మొన్న 28వ తారీఖునాడు ఉద్యమకారుల మీద ఫైరింగు చేసినప్పుడు

నీళ్లు లేక, నీళ్ల ఇంజనులు లేక బుల్లెట్స్‌తోటి ఫైర్ చేసిన సంగతి ఒప్పుకున్నారు. అంటే ప్రభుత్వం దగ్గర నీళ్ల ఇంజనులు లేవు, నీళ్లు లేవు. అడిషనల్ బర్డన్ వాళ్ల మీద మోపడం జరుగుతున్నది కాబట్టి మొదలే స్టాఫ్‌ను, తగిన మిషన్లను ప్రొవైడ్ చేయాలి.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గత సంవత్సరం ఫైర్ సర్వీసెస్ యాక్ట్ వచ్చింది. ఆ యాక్ట్ సందర్భంలో ఒక చిన్న అమెండ్‌మెంట్ మాత్రమే. దీనికి పెద్దగా ఇందులో చేయగలిగింది ఏమీ లేదు. ఆల్‌రడీ కేంద్ర ప్రభుత్వానికి చట్టం అమలుచేసే ముందే ఈ అమెండ్‌మెండ్ తీసుకువస్తామని చెబితే ఆ కండిషన్ మీద వారు అనుమతి ఇచ్చారు. అందుకోసం ఈ అమెండ్‌మెంట్ తీసుకురావడం జరిగింది. పెద్దలు గౌరవనీయులు లక్ష్మయ్యగారు ఇన్సూరెన్స్ గురించి , మిస్‌యూజ్ గురించి చెప్పారు. ఈ డిపార్ట్‌మెంట్‌ను ఇంకా కొంత స్ట్రెంగ్తన్ చేయవలసిన అవసరం వున్నది. ఎందుకంటే మనకు చాలా హై రెయిజ్డ్ భవనాలు వస్తున్నాయి. కార్యక్రమాలన్నీ పెరుగుతున్నాయి కానీ దీనిలో ఇన్సూరెన్స్ ఎమౌంట్ నుంచి మనం తీసుకోవడం సాధ్యం కాదు గనుకనే కొంత ఫీ కలెక్ట్ చేసుకోడానికి ఇందులో మనం ప్రొవిజన్ పెట్టడమే. ఆ డబ్బులు వచ్చిన దానిలో ఇంకా ఎక్కువ చేసుకోవడానికి అవకాశం వుంటుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. అదే విధంగా 15 ఫీట్లు కాదు, 15 మీటర్లు. ఆ విధంగా ఎక్కడ మిస్‌యూజ్ గాకుండా ఇది పెద్ద భవనాలకే వర్తిస్తుంది గనుక ఆ సమస్య రాదని నేను వారికి చెబుతున్నాను. గౌరవనీయులైన ఇంద్రసేనారెడ్డిగారు చెప్పినది కూడా నిజమే. ఎందుకంటే ఏదయినా పర్మిషన్ అవసరం వున్నప్పుడు ప్రతి డిపార్ట్‌మెంట్ చుట్టు తిరగాలంటే కష్టంగా వుంటుంది గనుక సింగిల్ విండోలో వున్నట్లుగా మున్సిపాలిటీలో కానీ, లేకపోతే ఏదయినా ఆప్రోప్రియేట్ అథారిటీ దగ్గర పెడితే బాగుంటుందని వారు కోరడం జరిగింది. మేము రూల్స్‌ను ఫ్రేమ్ చేసేటప్పుడు తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకుంటామని తెలియజేస్తున్నాను. అదే విధంగా వాటర్ గురించి, వైర్‌లెస్ సెట్స్ గురించి చెప్పారు. ప్రాబ్లం వున్నది, లేదు అని కాదు. దానికి తగిన డబ్బులు ఈ బడ్జెట్‌లో కొంత పెట్టామని తెలియజేస్తున్నాను. నరసింహయ్యగారు ఫైర్ స్టేషన్స్ గురించి అడిగారు. మాధవరెడ్డిగారు వున్నప్పుడే అది శాంక్షన్ చేశారు. ఖచ్చితంగా త్వరలో దానిని మనం ప్రారంభం చేద్దాము. వారు సహకరించినా మేము కూడా ఈ సారి గట్టిగా సహకరిస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహయ్య:- అధ్యక్షా , గౌరవ మంత్రిగారిని నేను కోరేది ఏమిటంటే ఇంతకుముంది శాంక్షన్ అయింది. దివంగత మంత్రిగారు మంజూరు ఇచ్చిన తరువాత దానికి టెంపరరీ షెడ్స్ లేవు. టెంపరరీ షెడ్స్ కోసం ప్రజల నుంచి విరాళాలు సేకరించి ఏర్పాటు చేశారు. ఫైర్ ఇంజనులు అక్కడ పెడతామని అన్నారు. షెడ్ వేసిన తరువాత స్టాఫ్ లేదని చెబుతున్నారు. దయచేసి కనీసం రెండు మిషన్లను అయినా పెట్టించమని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- వారి సమస్య పరిష్కారం అవుతుంది. తప్పకుండా చేసి పెడతాము. వేణుగోపాలరెడ్డిగారు మాట్లాడుతూ కొన్ని పర్మిషన్స్ గురించి, ఎక్వ్యూప్‌మెంట్స్ గురించి చెప్పడం జరిగింది. ఈ ఎమౌంట్స్ వస్తే ఆ ఎక్వ్యూప్‌మెంట్స్ కూడా తీసుకుంటామని తెలియజేస్తున్నాను. కిష్టారెడ్డిగారు మాట్లాడిన విషయమై ఫైర్ స్టేషన్స్ వీటి గురించి జనరల్ డిమాండ్ చర్చకు వచ్చినప్పుడు ఈ సమస్యల మీద మనం మాట్లాడుకోవచ్చని తెలియజేస్తూ గౌరవ శాసనసభ్యులు దీనిని పాస్ చేయవలసినదిగా నేను అందరిని రిక్వస్ట్ చేస్తున్నాను.

CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Fire Servies (Amendment) Bill, 2000 be taken into consideration."

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES**

CHAIRMAN: The question is:

"That Clauses 2, 3 and 1 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2,3 and 1 were added to the Bill.

**ENACTING FORMULA**

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That in Enacting Formula for the words "Fiftieth Year" substitute the words "Fifty-first Year."

CHAIRMAN: Motion moved. The question is:

"That in Enacting Formula for the words "Fiftieth Year" substitute the words "Fifty-first Year."

(Pause)

The motion was adopted and the amendment was carried.

CHAIRMAN: The question is:

"That Enacting Formula, as amended, do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Enacting Formula, as amended, was added to the Bill.

**LONG TITLE**

CHAIRMAN: The question is:

"That Long Title do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Long Title was added to the Bill.

SRI T. DEVENDER GOUD: Sir, I beg to move:

"That he Andhra Pradesh Fire Service(Amendment) Bill, 2000 be passed."

CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Fire Servie (Amendment) Bill,2000 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

CHAIRMAN: The House is adjourned to meet again at 8.30 A.M tomorrow.

(The House then adjourned at 8.56 P.M to meet again at 8.30 A.M on Tuesday, the 5th September,2000.)

****